
THE LARGEST CIRCULATED TELUGU WEEKLY
స్వాతి
₹20
23.2.2018
సచిత్ర వారపత్రిక
లగ్జరీ
SMYFRIENDS.COM


ENERGISE
BY
duroflex
READY FOR TOMORROW
Wake up energised with 3-Zoned Body Support from Active NRG Layer.
Authorized Distributors: Hyderabad: Delta Coir Products Lakadikapul Ph: 040-23398333, 9182655039, Tirumala Enterprises Ph: 040-64561545, 9246992424 | Khammam: Sri Sai Furniture Ph: 8897660186 | Mahboobnagar: Hafsa Agencies Ph: 8801761222
For Trade Enquiry: Karimnagar-Nizamabad-Adilabad-Warangal Ph: 8099935422, Hyderabad Ph: 8099935472,3,8, Nalgonda Ph: 8099935472, Medak Ph: 8099935478 | WWW.DUROFLEXWORLD.COM

THE LARGEST CIRCULATED TELUGU WEEKLY

స్వాతి

సపరివార పత్రిక

FOUNDER PROPRIETOR EDITOR : VEMURI BALARAM

గీతాధ్యయనం

సమాజంలో బద్ధులు, ముముక్షువులు, ముక్తులు,నిత్య ముక్తులు అని నాలుగు విధాలైనవారు ఉన్నారని శ్రీరామ కృష్ణులు తెలిపారు. 'బద్ధ' బంధంలో చిక్కుకున్నవారు 'ముముక్షువు', బంధంనుంచి విడిపడాలని భావించేవారు 'ముక్తులు', స్వేచ్ఛను పొందినవారు 'నిత్యముక్తులు' పూర్తిగా ఎల్లప్పుడూ స్వేచ్ఛను పొందినవారు.

దీనిని చక్కగా వివరిస్తూ బెస్తవాని వలకు చిక్కకుండా పారిపోయే చేపలు నిత్యముక్తులు అని, పట్టుపడినవాటిలో కొన్ని తప్పించుకోవాలని ప్రయత్నించేవి ముముక్షువులని, కొన్ని తప్పించుకుపోతాయి. వాటిని 'ముక్త' అని,ఇంకొక రకం పూర్తిగా బురదలో ఉండి వలను కొరుకుతూ పట్టు పడ్డాం అన్నదికూడా తెలియకుండా హాయిగా ఉండేవాటిని 'బద్ధ' జీవులుగా చెప్పారు.

ఈ నాలుగు రకాల జీవులున్నారని చెప్పి,నరేంద్రుని చూపి, ఇతడు 'నిత్యముక్తుడు'- మాయ ఇతన్ని బంధించ లేదు అన్నారు. శ్రీరామకృష్ణులు జగన్మాత మాయలో చిక్కుకున్న జీవుల పరిస్థితిని పైవిధంగా పోల్చి చక్కగా చెప్పారు. మనం పైవిషయంనుంచి యుక్తులు, అయుక్తులను చూడవచ్చు. యుక్తుడు శాంతిని పొందుతాడు. అయుక్తుడు కర్మఫలితాల్లో చిక్కుకొనిపోతాడు.

యోగికానివానికి వర్తమాన దృష్టే తప్ప ముందుచూపు, దూరాలోచన ఉండదు.

మానవునికి దైవం ఇచ్చిన ప్రత్యేక కానుక ముందుచూపు కానీ, అది వారు వాడుకోరు. సమాజంలో ఈ కోవకు చెందిన వ్యక్తులు ఎక్కువగా ఉన్నట్లయితే, సమాజం క్రిందస్థాయికి దిగజారుతుంది.అప్పుడు అన్ని విలువలూ నశిస్తాయి. గీతను అభ్యసించి అందరం 'పారయోగులం'గా మారాలి. మానవత్వమంతా ఈ స్థాయికి చేరాలి.

స్వామి రంగనాథానంద



పాఠక దేవుళ్ళకు నమస్కారం

ఎడిటర్

వేమూరి బలరామ్

ESTABLISHED 1984 | సంపుటి 34 | 23.2.2016 | సంచిక 34

అనిల్ బిల్డింగ్స్ సూర్యారావుపేట పోస్ట్ బాక్స్ 339 విజయవాడ 520 002

A leader's success is in making others succeed

సీరియల్స్

కథలు



ముఖచిత్రం అపూర్వ

Photography : Srinivasan, My South Diva Calander 2018

స్పెషల్ ఫీచర్స్

శీర్షికలు

E-mail: advtswati@gmail.com swativja@eth.net

Editor : VEMURI BALARAM Swati Publications Anil Buildings Suryaraopet Vijayawada 520 002 Printed and Published by the owner VEMURI BALARAM

Printed at Anil Swati Press Autonagar Vijayawada Cover at Kala Jyothi Process Pvt.Ltd., Hyderabad

Tel.: (0866) 243 1862 243 4017 Advt. 243 1233 Mktg. 243 3938 Fax: 0866-243 0433



సాక్షి

9.2.2018

ఓ స్వాతిముత్యమా
తియ్యని తెలుగుదనమా
ఇంత ఆనందం ఎందుకని
మీరు స్వాతిముత్యము కనుక.
ఈ ముత్యాలన్నిటినీ ఏర్చికూర్చి
మాలగా అందరి హృదయాలలో
మంచి ముత్యమై వెలుగులు
చిమ్ముతుంది స్వాతి.

సరోజినీదేవి పెద్దాపురం

అమృతం తాగిన స్వాతి.

నిజం!... స్వాతి సంపాదకులు ఏ అమృతం తాగుతున్నారోగానీ...

ఎన్నేళ్ళు అయినా... స్వాతి గ్లామర్ తగ్గడం లేదు! ప్రతి వారం చూడగానే ఆకర్షిస్తుంది. ఎంత హడావుడిగా వున్నా చదవాలనిపిస్తుంది.

గీతా సుబ్రావ్ హైదరాబాద్

'హృదయం ఎక్కడున్నదీ...' బొమ్మదేవర నాగకుమారిగారి సీరియల్ చదివి ఆనందించాం.

'అసమానతలే అసలు సమస్య' వ్యాసం ఆలోచింపజేసింది.

జ్ఞానబుద్ధ సిద్ధార్థనగర్

కొత్త సీరియల్ 'హృదయం ఎక్కడున్నదీ...' ఆరంభంలోనే ఆకట్టుకుంది. 'సెల్ఫ్‌గోల్', 'వేటాడే దెయ్యం' కథలు చాలా బాగున్నాయి.

'జైభారత్' సీరియల్ చాలా వారం వారం ఆసక్తికరంగా సాగుతోంది.

'నేనెవరో తెలుసా!' శీర్షిక బాగుంది. అలాగే 'చివరిరోజుల్లో...' శీర్షికద్వారా వారం వారం మహానుభావులగురించి తెలుసుకుంటున్నాం.

యాకూబ్ పాషా ఖమ్మం

'హృదయం ఎక్కడున్నదీ....' సరికొత్త సీరియల్ ప్రారంభమే బాగుంది.

కామెడీ కథ 'సెల్ఫ్ గోల్' చదివి హాయిగా నవ్వుకున్నాం.

'కృత్తికా మనోగతం' కథ వెరైటీగా వుంది. 'క్యాన్సర్ రాకుండా చూసుకోవాలి' స్పెషల్ ఫీచర్‌లో సూచనలు అమూల్యమైనవి.

'ఈ శీర్షిక మీదే', 'B హ్యాపీ' జోక్స్ చాలా బాగున్నాయి.

సి.వి.ఎస్.రావు సికింద్రాబాద్

నిక్లాజ్ శామ్యూల్ స్విస్ ఎమ్.పిగా ఎన్నికై భారతీయుల సత్తా చాటడం గర్వకారణం. సక్సెస్ స్టోరీ ముందు ముందు అందించనున్న ఇటువంటి కథనాలకొరకు ఎదురుచూస్తాం.

వచ్చేవారం స్పెషల్

రెడ్ కార్పెట్

'అనిల్' శీర్షికలో ప్రతివారం అందిస్తున్న దేశాల పరిచయంద్వారా చాలా విషయాలు తెలుసుకుంటున్నాం.

'సత్యాన్వేషణ' శీర్షిక బాగుంది. గురువు అనుగ్రహం లేనిదే ఏదీ లభించదనే సత్యాన్ని చెప్పి గురువు ప్రాధాన్యతను మరోసారి ఎరుకపరిచింది.

ఇంటిపని వాయిదా వేయని ఇల్లాలు మనకు తగలదని ఘంటాపథంగా చెప్పొచ్చు. ముఖ్య కారణం బద్ధకం. ఇంటిపనిని మనసుపెట్టి చేస్తే స్వచ్ఛ గృహము ఏర్పడుతుంది అని 'ఇంటి పని సులువుగా, శుభ్రంగా' అనే స్పెషల్ ఫీచర్ ప్రయోజనకరంగా ఉంది.

ఘంటా శ్రీ ధనలక్ష్మీ హైదరాబాద్

ఇది మంచి సమయం



15.2.2018- శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు, మాఘమాసం. 16.2.2018 నుండి వసంత ఋతువు, ఫాల్గునమాసం, శుక్లపక్షం.

15.2.2018 గురువారం
తిథి: బహుళ అమావాస్య రా. 2.35 వరకు
నక్షత్రం: శ్రవణం ఉ. 7.31 వరకు
వర్జ్యం: ప. 11.53-1.38 వరకు
దుర్ముహూర్తం : ప. 10.23-11.08 వరకు. మ. 2.53-3.40 వరకు
రాహుకాలం: మ.1.41-3.06 వరకు
మంచి సమయం: లేదు
సూర్యోదయం: 6.31కి
సూర్యాస్తమయం: 6.03కి

16.2.2018 శుక్రవారం
తిథి: శుద్ధ పాడ్యమి రా.3.57 వరకు
నక్షత్రం: ధనిష్ఠ ప. 9.42 వరకు
వర్జ్యం: సా. 5.26-7.09 వరకు
దుర్ముహూర్తం: ప.8.52 నుండి 9.37 వరకు. మ. 12.39-1.24 వరకు
రాహుకాలం: ప.10.52-12.17 వరకు
మంచి సమయం: లేదు
సూర్యోదయం: 6.30కి
సూర్యాస్తమయం: 6.03కి

17.2.2018 శనివారం
తిథి: విదియ తె. 4.51 వరకు
నక్షత్రం: శతభిషం ప. 11.27 వరకు
వర్జ్యం: సా. 6.12 నుండి 7.53 వరకు
దుర్ముహూర్తం: ఉ. 6.36-8.07 వరకు
రాహుకాలం: ప. 9.27-10.52 వరకు
మంచి సమయం: ప. 9.40 నుండి 11.10 వరకు
సూర్యోదయం: 6.30కి
సూర్యాస్తమయం: 6.04కి

18.2.2018 ఆదివారం
తిథి: తదియ తె. 5.17 వరకు
నక్షత్రం: పూర్వాభాద్ర మ. 12.46 వరకు
వర్జ్యం: రా. 10.43-12.23 వరకు
దుర్ముహూర్తం: సా.4.26-5.12 వరకు
రాహుకాలం: సా.4.34-5.58 వరకు
మంచి సమయం: ఉ.7.50-9.20 వరకు
సూర్యోదయం: 6.30కి
సూర్యాస్తమయం: 6.04కి

19.2.2018 సోమవారం
తిథి: చవితి తె. 5.15 వరకు
నక్షత్రం: ఉత్తరాభాద్ర మ. 1.38 వరకు
వర్జ్యం: రా. 1.50 నుండి 3.28 వరకు
దుర్ముహూర్తం : మ. 12.40 నుండి 1.26 వరకు. మ. 2.56-3.42 వరకు
రాహుకాలం: ఉ. 8.02-9.27 వరకు
మంచి సమయం: ఉ. 7.50 నుండి 9.20 వరకు
సూర్యోదయం: 6.29కి
సూర్యాస్తమయం: 6.05కి

20.2.2018 మంగళవారం
తిథి: పంచమి తె. 4.46 వరకు
నక్షత్రం: రేవతి మ. 2.03 వరకు
వర్జ్యం : లేదు
దుర్ముహూర్తం: ప. 8.52 నుండి 9.38 వరకు. రా. 11.01-11.47 వరకు
రాహుకాలం: మ. 3.07-4.42 వరకు
మంచి సమయం: లేదు
సూర్యోదయం: 6.29కి
సూర్యాస్తమయం: 6.05కి

21.2.2018 బుధవారం
తిథి : షష్ఠి రా. 3.50 వరకు
నక్షత్రం: అశ్విని మ. 2.01 వరకు
వర్జ్యం: ప.10.01 నుండి 11.37 వరకు. రా. 11.25 నుండి 12.59 వరకు
దుర్ముహూర్తం : ప. 11.54 నుండి 12.40 వరకు
రాహుకాలం: మ. 12.17 నుండి 1.42 వరకు
మంచి సమయం: ఉ. 7.45 నుండి 8.15 వరకు
సూర్యోదయం: 6.28కి
సూర్యాస్తమయం: 6.05కి

* మీ ఇంట శుభకార్యమంటే అది దైవకార్యమే.

ఒక చిన్నమాట



డాక్టర్ జె.భాగ్యలక్ష్మి
E-mail: jbhagyalakshmi43@yahoo.in

నమ్మి చెడినవారు లేరు, నమ్మకపోతే చెడిపోతారు" అనే తత్త్వంలో ఎంతో అర్థం ఉంది. ఎవరి గురించి నమ్మకముండాలి? జీవితంలోనే నమ్మకం ముఖ్యమైనదా? జీవించటానికి దైవాన్ని నమ్ముకోవాలా? గురువును నమ్ముకోవాలా? వారు మనకు సరయిన దారి చూపిస్తారా?

"ఈ కాలంలో ఎవరినీ నమ్మలేము" అనే మాట ఈ రోజుల్లో తరచూవినవస్తుంది.ఈ అభిప్రాయానికి రావటానికి కారణం ఏమయివుంటుంది?

నిద్రలేచింది మొదలు ఎన్నో విషయాలలో మన నమ్మకాన్ని వమ్ము చేసినవారిని ఎదుర్కొంటుంటాం. ఇంట్లో ఏదో రిపేరు అవసరమవుతుంది.

ఎలెక్ట్రీషియన్‌కు ఫోను చేస్తాము. అరగంటలో వస్తానంటాడు. ఇక్కడ పని ఆగిపోయింది. టెన్షన్. ఎదురుచూపులు. మళ్ళీ ఫోను చేస్తాం. ఫోను దొరకదు. లేదా స్విచ్ ఆఫ్. ఇది సాధారణ విషయమే. కాని నమ్మకం వమ్ము అయిందా, లేదా?

ఇదొక్కటే కాదు. గ్యాస్ వస్తుందంటారు. రాదు. తూకం వేసేటప్పుడు వస్తువులు తక్కువ తూగుతాయి.ఇలాంటి సంఘటనలకు అందరం అలవాటు పడిపోయాం. "అది అంతే" అనుకొంటాం.

పట్టు వదలని విక్రమార్కుల్లా వీరి వెంట వారి వెంటపడి, ఒకటికి పదిసార్లు వాళ్ళకు గుర్తుచేసి ఏదో విధంగా పనులు జరిపించుకొంటాం. ఇందులో ఎంత సమయం వ్యర్థమౌతుందో ఎవరూ పట్టించుకోరు.

సమయానికి విలువ ఉందనే ఎవరూ గ్రహించరు. విలువలు పడిపోయాయని అంటుంటాం. ఏమిటా విలువలు? ఈ మాట ఇంగ్లీషు మాట 'వాల్యూస్' నుండి అరువు తెచ్చుకొన్నామనుకోవచ్చు.

మన మాటల్లో నైతికత, సహజస్పందన, కర్తవ్యం, సంస్కారం అని చెప్పుకొందాం.

కలి(యుగం) రాకముందు త్రేతాయుగంలో పరాయి సొమ్ము ముట్టేవారు కాదట. ఇద్దరు రైతులు ఒక రాజు వద్దకు ఫిర్యాదుకు వెళ్తారు. ఒకతనిపొలంలో పాతరవేసిన ధనం లభిస్తుంది. ఆ భూమి మరో రైతునుండి అతను కొనుక్కొని ఉంటాడు.

అందుకని భూమి అమ్మిన వ్యక్తికే ఆ సంపద చెందాలనేది అతని వాదన. భూమి అమ్మినవ్యక్తి ఒక సారి తాను అమ్మినతర్వాత అందులోని సర్వస్వమూ అవతలివ్యక్తికే చెందాలని వాదిస్తాడు. ఇంతలో కలి ప్రవేశిస్తాడు. వాదనలు మారిపోతాయి.

"భూమి మాత్రం అమ్మాను కాని అందులోని సంపద కాదు. ఆ ధనం నాదే"అని భూమి అమ్మిన రైతు అంటాడు. "ఒకసారి భూమి కొనుక్కొన్నతర్వాత దానిలోని సంపద నాదే అవుతుంది" అని కొనుక్కొన్న రైతు అంటాడు. ఈ విలువలు మారటం, నైతికత దిగజారిపోవటం కలిప్రభావమేనేమో!

వీటి గురించి ఆవగింజంతైనా చింతలేకపోవటం, ఈ ధోరణులు సహజంగా స్వీకరించటం కలిప్రభావమా, మనుగడ పోరాటంలో భాగమా?

విశ్వాసం, విశ్వాసఘాతుకం, నిజాయితీ ముసుగులు ఈ విధంగా ఉంటున్నాయి.ఒకాయన మరణ శయ్యమీద తనదగ్గరున్నతొంభై వేల రూపాయలను ముప్పయి వేల చొప్పున ముగ్గురికి పంచుతాడు. వారు ఒక పూజారి, ఒక వైద్యుడు, ఒక లాయరు.



అతని ఆఖరి కోరిక, "నా దహనమప్పుడు ఈ డబ్బు చితిలో వేయండి" అని ఆయన చనిపోయాక కాష్టంలో ముగ్గురూ మూడు కవర్లు వేస్తారు. తిరిగి వస్తున్నప్పుడు పూజారి కన్నీటి పర్యంతమై, "నేను ఇరవై వేలే కవరులో పెట్టాను. పదివేలు గుడిలో మరమ్మతులకు ఖర్చుపెట్టాను" అని చెపుతాడు.

వైద్యుడు "నేనూ తప్పుచేశాను. ఇరవై వేలు కొత్త పరికరానికి వాడాను. కవరులో పది వేలే పెట్టాను" అంటాడు. లాయరు ఆశ్చర్యపోతాడు. "మరీ ఇంత నమ్మకద్రోహమా? నేనయితే కవరులో పూర్తిగా ముప్పయి వేలకు చెక్కు పెట్టాను" అంటాడు.

జీవితంలో నమ్మకం లేక విశ్వాసం అత్యంత ప్రముఖపాత్ర వహిస్తుంది. అది కుటుంబంలో కావచ్చు.ఇరుగుపొరుగు సంబంధాలలో కావచ్చు. క్రీడలలో కావచ్చు. ఉద్యోగాలలో కావచ్చు. జీవన గమనంలో ఎన్నిదారులున్నాయో అన్ని దారుల లోనూ విశ్వాసం ఎంతో అవసరమవుతుంది.

దేశవిదేశ వ్యవహారాలలోనూ నమ్మకం అవసరం. దేశాలమధ్య, ప్రజలమధ్య, వర్గాలమధ్య, సమాజాల మధ్య శత్రుత్వానికి, ద్వేషానికి, యుద్ధాలకు, పోరాటాలకు కారణం విశ్వాసం లేకపోవటమే.ప్రేమకంటే విశ్వాసం ముఖ్యమౌతుందా? చెప్పలేం. ప్రేమించటంలోనే నమ్మకం ఉంటుంది.

విశ్వాసంతో ముడిపడని ఏ సంబంధమైనా కష్టసుఖాల తాకిడికి నిలబడదు. ఇతరులతో మన సంబంధాన్ని అంచనా వేయటం కూడా విశ్వాసం ద్వారానే జరుగుతుంది. మనల్ని అవతలివారు నమ్మతారనే నమ్మకంతోనే మనం ఇతరులను నమ్ముతాం.ఇదెన్నటికీ వన్‌వే కాదు.కాకూడదు.

నమ్మకం ఉన్నచోట ఆత్మస్థైర్యం ఉంటుంది. ధైర్యం ఉంటుంది. నిబ్బరం ఉంటుంది. ఈమధ్య బాగా ప్రచారంలోకి వచ్చిన కథ విమానప్రయాణానికి సంబంధించినది.

అనుకోకుండా విమానం విపరీతమైన వాతావరణ పరిస్థితులకు లోనౌతుంది. ప్రయాణీకులను బెల్టుకట్టుకొని ధైర్యంగా ఉండమని ప్రకటనలు వినిపిస్తుంటాయి. ఆ ఊగిసలాటలో పానీయాలు, భోజనాల సేవలు కూడా ఉండవు.

ప్రయాణీకులంతా భయంభయంగా ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకున్నట్టుంటారు. ఒకచిన్న పాప నిబ్బరంగా ఏదో పుస్తకం చదువుకొంటూ ఉంటుంది. విమానం క్షేమంగా విమానాశ్రయంలో దిగినతర్వాత ఒకతను ఆ పాపను అడుగుతాడు.

"విమానం అలా ఊగిపోతుంటే, ఉరుములు మెరుపులు ఉంటే నీకేం భయం కాలేదా?"

"భయమెందుకు? విమానం నడుపుతున్నది మా నాన్న. నన్ను ఇంటికి తీసుకువెళ్తున్నారు" అని జవాబు చెపుతుంది పాప. అదీ విశ్వాసమంటే.

ఇద్దరి మధ్య, భార్యాభర్తల మధ్యయినా సంబంధాలు గట్టిగా ఉండాలంటే విశ్వాసం ప్రముఖంగా ఉండాలి. ఒకరిమాట మరొకరు వినాలి. ఒకరికి మరొకరు ఆసరాగా ఉండాలి.పరస్పర గౌరవం తమ తమ స్పేస్, ప్రైవసీ, హద్దులు తమకు ఉండేటట్లు ఉండాలి. తగాదాలు, భిన్నాభిప్రాయాలు నిర్మొహమాటంగా చర్చించుకోవాలి. ఒకరిపై మరొకరి నియంత్రణ విశ్వాసమున్న చోట పనికిరాదు.

మాటలకు చేతలకు సామరస్యముండాలి. ఇతరులతో మనం వ్యవహరించేటప్పుడు నిజాయితీగా ఉండాలి. ఏదైనా మాటిస్తే నిలబెట్టుకోవాలి.


దేవుణ్ణే మాత్రం నమ్ముతామంటే కుదరదు. విశ్వాసమే విశ్వాసానికి జన్మనిస్తుంది. విశ్వాసం మీదే బతుకు నిలబడుతుంది.

హెల్త్ బిట్స్

కొత్త శీర్షిక ప్రారంభం



Courtesy : HEALTH ACTION



» గుడ్డుతో మెదడు మెరుగు

ఎదిగే పసిపిల్లలకు గుడ్డును ఆహారంగా ఇస్తే కీలక పోషకపదార్థాలన్నీ అందటమేకాక మెదడు చురుకుగా పనిచేస్తుంది.

అన్నప్రాశన నాటినుండి గుడ్డు పెట్టటంలో తప్పు లేదంటున్నారు పరిశోధకులు. గుడ్డు తిన్నవారిలో మెదడు ఎదుగుదల, పనితీరుకు మేలుచేసే కోలిన్, డోకోసాహెక్సోనిక్ యాసిడ్‌లు రెండూ ఎక్కువగా తయారవటం గమనించారు. పాలు, విత్తనాలలాగానే గుడ్డు కూడా మెదడు పెరుగుదలకు, అది మెరుగైన పనితీరుకు సహకరించేలా చేస్తుంది. ◆

» బట్టతల ఇక సమస్య కాదు

బట్టతలతో బాధపడేవారందరికీ జపాన్ దేశపు పరిశోధకులు ఒక శుభవార్త వినిపిస్తున్నారు.అది ఇక సమస్య కాదని, అత్యంత వేగంగా తలమీద జుట్టు మొలిపించటం సాధ్యమేనని నిరూపించారు. ఇప్పటి వరకు బ్యూటీ క్లినిక్స్‌లో తల వెనకభాగంలో వున్న రోమాలను ముందువైపు అమర్చేవారు.

అయితే దీనివలన కొత్తగా వెంట్రుకలు రావు. దట్టంగా వుండవు. దీనికి పరిష్కారంగా కొత్త వెంట్రుకలను మొలిపించే ప్రక్రియకోసం పరిశోధన చేస్తున్నారు. నేటివరకు 50 కొత్త శిరోజ మూలాలను మాత్రమే ఒక్కసారిగా రూపొందించగలిగారు.

కాని జపాన్‌దేశపు పరిశోధకులు ఏకకాలంలో శిరోజ మూలాలు 5000 వరకు తయారుచేయగలిగిన ప్రక్రియను రూపొందించారు.

తమ ప్రక్రియను మరింత మెరుగుపరిచి వచ్చే ఐదేళ్ళలో వెంట్రుకలు పలచబడటం, బట్టతల వంటి సమస్యలేని ప్రపంచాన్ని చూపిస్తాం అంటున్నారు యోకోహామా విశ్వవిద్యాలయ పరిశోధకులు. ◆

» అమ్మాయిల్లో రక్తలేమి

రక్తలేమి సమస్య, ఐరన్ లోపం అనేవి అమ్మాయిల్లో అధికం.గర్భిణీలలో ఇది మరింత అధికంగా కనిపించే ఇబ్బంది. సులభంగా అలసిపోవటం, నీరసం, ఊపిరి అందకపోవటం, కొన్ని సందర్భాలలో గుండెదడ వంటివి రక్తలేమివల్ల తలెత్తే సమస్యలు.

అమ్మాయిల్లోనే రక్తలేమికి కారణం బహిష్టు సమయంలో అధిక రక్తస్రావం. కడుపుతో వున్నప్పుడు ఎదిగే సమయంలో అధికంగా ఉపయోగించుకున్నందున తల్లిలో ఐరన్ లోపం వస్తుంది.

పొట్టలో ఏర్పడిన ఆమ్లలోపంవల్ల ఐరన్‌ని శరీరం గ్రహించటం తగ్గిపోతుంది.



Courtesy : HINDU

రక్తం ఏర్పడటానికి ఐరన్ అవసరం.రక్తంలోని హిమోగ్లోబిన్ నిర్మాణంలో ఐరన్ ముఖ్యం. రక్తంలోని హిమోగ్లోబిన్, ఎర్రరక్తకణాలలో వుండి శ్వాసక్రియ ద్వారా వచ్చిన ఆక్సిజన్‌ని గ్రహించి ఆ ఆక్సిజన్‌ని తీసుకువెళ్ళి శరీర భాగాలకు అందిస్తుంది.

ఐరన్ లోపిస్తే హిమోగ్లోబిన్ తగ్గుతుంది. రక్తకణాల పనితీరు లోపం వస్తుంది. ఫలితంగా శరీరంలో బలహీనత, నీరసం కనిపిస్తాయి. అటువంటి సమయంలో ఐరన్ టానిక్‌లను ఇవ్వటం లేదా రక్తాన్ని ఎక్కించటం జరుగుతుంది.

ఐరన్‌తో పాటుగా సి విటమిన్, లవణాలనందించి నందున ఐరన్ గ్రహించటం శరీరంలో మెరుగై బలం వస్తుంది. రక్తలేమిని, ముఖ్యంగా ఐరన్ లోపంతో వచ్చిన రక్తలేమిని చక్కదిద్దకపోతే గర్భిణీస్త్రీలు పలు రకాల అనారోగ్యాలకు గురవుతారు. ఎదిగే పిండం వృద్ధి సరిగ్గా వుండకపోవచ్చు.

తల్లి, బిడ్డ క్షేమం కోరి ఐరన్‌పడేటుంటి ఆహార పదార్థాలను గర్భిణీ స్త్రీలకు ఇవ్వాలి. ◆

» పిల్లలు నేర్పు పాఠాలు

పెద్దలను చూసి పిల్లలు నేర్చుకోవాలనుకుంటారు కాని పిల్లలను చూసి పెద్దలు నేర్చుకోవాల్సిన విషయాలు చాలా వున్నాయి. పిల్లలు ప్రతిరోజూ కొత్తగా కనిపిస్తారు.అది చూస్తాం కాని వారు అందించేసందేశం అర్థంచేసుకోరు. వారిలో వచ్చే రోజువారి మార్పు ఏదీ శాశ్వతం కాదంటుంది.

ప్రతిక్షణం కొత్తదనమే. ప్రతి అనుభవం అనుభవిస్తూ ముందుకెళ్ళాలన్నది పిల్లలు నేర్పే పాఠం.

- ఆకలివేస్తేనే ఏడుస్తారు.ఆహారంపెట్టగానే హాయిగా ఆడుకుంటారు. అది జీవితంలో పెద్దలు అనుసరించాల్సినది. అనవసరంగా ఏదీ తినకండి. అవసరంమేరకే తినండి.
- పిల్లలు ఆడుకుని, నిద్రపోయి లేచి అటూఇటూ తిరుగుతారు. అది పని, విశ్రాంతి, నిద్ర అనేవి ఎంత అవసరమో తెలియచెప్పటం.
- ప్రతిదీ ఒక వింత... అన్నీ విశేషాలే అన్నట్టుగా పిల్లలు వుంటారు. పెద్దలుకూడా ప్రతి అంశాన్ని మెచ్చుకుని, విశేషంగా చూడగలగాలి.
- నవ్వుకున్న విలువ పిల్లలను చూసి నేర్చుకోవాలి.
- ఇబ్బంది కలిగినప్పుడు అటూ ఇటూ చూడకుండా గట్టిగా ఏడవటం అనేదానిలో భావోద్వేగాల ప్రదర్శనకు ఏమాత్రం వెనకాడకు అని పిల్లలు పెద్దలకు తెలియచెపుతున్నారు.



ఏ విలాసవస్తువులయినా అనేకానేక బ్రాండ్లతో మార్కెట్‌లో విస్తరించివుంటాయి. కొద్దిపాటి ఇంటర్నేషనల్ లగ్జరీ బ్రాండ్స్ లూయిస్ వుట్టన్,గుస్సి, టాడ్స్, క్రిస్టియన్ లోబౌటిన్, బొట్టెగ వెనెట, వర్సాస్, చానల్, బర్బెర్రి, ఫెండివంటివి ఢిల్లీ, ముంబయి, కోల్‌కతా వంటి పెద్ద నగరాల్లో కొలువై తమ విని యోగదారులను ఆకర్షిస్తూంటాయి.

ఢిల్లీలోని జన్‌పథ్ లేదా ముంబయి ఫ్యాషన్ స్ట్రీట్‌లలో విలాసవంతమైన బ్రాండ్స్‌కు డిమాండ్ ఎక్కువ. వీటికంటూ ప్రత్యేక షాపింగ్ ప్రియులుంటాయి.

వీరికి ఖరీదైన బ్రాండ్ అయితేనే నచ్చుతుంది.విలాసవంతమయిన వస్తువుల షాపింగ్‌ను ఇష్టపడే స్త్రీ, పురుషులు ఎవరైనా తమ జీవితంలో ఉత్తమోత్తమ వస్తువులకే ఓటు వేస్తుంటారు.

వారి విలాసవంతం వారసత్వంగా వచ్చింది కావచ్చులేదాస్వంతంగా సమకూర్చుకున్నది కావచ్చు.

వారికిగల లక్షణాలు ఇతరులకు భిన్నంగా ఉంచుతాయి. వారిలోని విలాసగుణం ఇతర చిన్నతరహా బ్రాండ్ల జోలికి అస్సలు పోనీయదు.

లగ్జరీ షాపింగ్



Courtesy : MAAJHI SAHELI

వారి షాపింగ్ అంతా 'లగ్జరీ'గా సాగిపోతుంటుంది. లగ్జరీ షాపర్లకు కొన్ని లక్షణాలుంటాయి.

* ధనవంతులు

స్త్రీ పురుషులెవరైనా లగ్జరీ షాపర్లు ప్రపంచంలోని విలాస బ్రాండ్లవైపు మాత్రమే కన్నెత్తి చూస్తారు. ఇటువంటి లగ్జరీ షాపర్లు లేకపోతే ఏ లగ్జరీ బ్రాండ్ కూడా మనుగడ సాగించలేదు. ఎందుకంటే ఈ రకం షాపర్లు ధనవంతుల కుటుంబంలో ఐనా జన్మించి వుండాలి లేదా స్వయంకృషితో కోట్లకు పడగలైనా ఎత్తివుండాలి.ఈ రకం షాపర్ల బ్యాంక్ బ్యాలెన్స్‌లు ఎప్పుడూ నిండుగా వుంటుంటాయి.

బ్లాక్ అయినా వైట్ అయినా డబ్బుకు అస్సలు కొదవలేకుండా వుంటారు. వారి కుటుంబాలు భారీ పారిశ్రామికవేత్తలు కాని, వ్యాపారవేత్తలు కాని అయి వుంటారు లేదా ఏదో ఒక రంగంలో ప్రముఖులై వుంటారు.అటువంటివారికి కుటుంబపరంగా వచ్చిన డబ్బుకు కొదవ వుండదు.

ఇవేమీ కాకుండా మరో రకం లగ్జరీ షాపర్లు ఇటీవలకాలంలో ఒక్క ఇండియాలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా తారసపడుతున్నారు. ఈ కొత్తరకం షాపర్లు యువతరం, లక్ష్యాలు ఎక్కువ.

ఎగువ మధ్యతరగతికి చెంది, ఏ పారిశ్రామిక రంగంలోనో ముందున్నవారు. ప్రముఖ కంపెనీల అధినేతలూ కావచ్చు. మంచి వేతనాలు పొందే ఇతర వృత్తిదారులూ కావచ్చు. వీళ్ళెప్పుడూ కూడా లగ్జరీ బ్రాండులపట్లే మొగ్గుచూపుతుంటారు.

అందుకోసం ఆర్థిక స్థోమతవారికి పుష్కలంగా వుంటుంది. లగ్జరీ బొటిక్స్‌లోకి ప్రవేశించగల ధైర్యం, చొరవ వీరికే వుంటాయి. కేవలం విండో షాపింగ్‌కోసం కాకుండా నిజమైన కొనుగోళ్ళకోసం వెళ్తుంటారు.

* చక్కని వస్త్రధారణ

లగ్జరీ బొటిక్‌కు వెళ్ళిన ప్రతిసారీ లగ్జరీ షాపర్ల వస్త్రధారణ చక్కగా, షార్ప్‌గా, ఖరీదుగా కనపడుతుంది. వారికి గుస్సికి వెళ్ళడమన్నది షాపింగ్ చేయడానికి మించిన అర్హత వారికి అదో ఆహ్లాదకర సమయం. వారి విలాసవంతమైన రూపాన్ని బాగా ట్రీట్ చేస్తారు. ప్రత్యామ్నాయాలతో ప్రశంసించుకునేలా వుంటారు.లగ్జరీషాపర్లు తమ వస్త్రధారణకు అత్యంత ప్రాముఖ్యం ఇచ్చి మరీ షాపింగ్‌కు వెళ్తారు.

ఒకవేళ సరైన దుస్తులు ధరించకపోతే బొటిక్‌లలో ఉండే సేల్స్ అసోసియేట్స్ మనస్సులపై ప్రభావం ఉండవచ్చును అనేది వారికి బాగా తెలుసు.

సీరియస్‌గా కొనుగోళ్ళు జరపరేమోనన్న అపోహ వారిపై పడే అవకాశం వుంటుంది.

కాబట్టి,కలర్ కాంబినేషన్లలో, రంగుల ఎంపికలో ఆ సీజన్‌కు, సందర్భానికి ఏది

అనువుగా వుంటుందో వారికి బాగా తెలుసు.

వీరు ఊరికే, సరదాగా ఫ్యాన్సీ ఫ్యాషన్, యాక్స సరీలను మాత్రమే లగ్జరీ బ్రాండ్స్‌నుంచి కొని వది లేయరు. లగ్జరీ ఫ్యాషన్‌లోగల తాజా పోకడలు, అంతర్జాతీయ ఫ్యాషన్ వీక్స్‌పట్ల వారెప్పుడూ దృష్టి సారించేవుంటారు.

ఏది ముందున్నది, ఏది లేదు అన్న విషయంలో చాలా ఎలర్ట్‌గా వుంటారు. ఫ్యాషన్‌పట్లగల అసక్తి, విలాసవంతమైన ఫ్యాషన్ వారిని మరింత ఫ్యాషనబుల్ వ్యక్తులుగా నిలుపుతుంటాయి.

అయితే, కేవలం తాము ఆర్థికంగా భరించగలం అన్న ధోరణితో మాత్రమే ఫ్యాషన్, యాక్సరీలపై మక్కువ చూపరు-తమకుకావాల్సినవాటిని అత్యంత జాగ్రత్తగా, ఏమాత్రం రాజీలేని ధోరణితో కొంటారు. బాగా నచ్చిన బ్రాండ్ మాత్రమే కొంటారు కాబట్టే, వారి బాగా బ్రాండ్ ఛాయిస్ ఏదిపడితే అది కాకుండా పరిమితంగా వుంటుంది.

కేవలం ఎంపికచేసుకున్న లగ్జరీ బ్రాండ్ జాబితాను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు.

బ్రాండ్ హెరిటేజ్, వస్తువు నాణ్యత, కొనుగోళ్ళ తర్వాత పరిస్థితి, బొటిక్‌లో సేల్స్ సిబ్బంది నుంచి అందేటువంటి గౌరవ మర్యాదలువంటి అంశాల న్నింటినీ వారు పరిగణనలోకి తీసుకుంటారు.

* పరిరక్షణ, మన్నిక

ఛానల్ క్విల్టెడ్ ఫ్లాప్ బ్యాగ్ రెండు లక్షల రూపా యలు కావచ్చు. హెర్మెస్ బిర్కిన్ బ్యాగ్ ధర 15 లక్షలు కావచ్చు లేదా లూయిస్ వుట్టన్ మోనోగ్రామ్ షైన్ షాల్ ధర 50 వేల రూపాయలు కావచ్చు.

బాలీవుడ్ తారలవంటివారు ఇవి తమకు అదనపు ఫ్యాషన్ యాక్సరీగా, ఫ్యాషన్ ట్రెండ్‌గా భావించి కొనుగోలు చేస్తారు. వాడతారు. కొన్నాళ్ళకు వదిలే స్తారు. కాని, లగ్జరీ షాపర్ల విషయం అలా కాదు.

వారు తాము కొనే ప్రతి లగ్జరీ కొనుగోలుకూ ఎంతో విలువ ఇచ్చే వ్యక్తులు. అది పదిహేనువేల రూపాయలకుపైబడిన ఉలెన్ గుస్సిస్టోల్ కావచ్చు లేదా అరలక్ష ఖరీదైన క్రిస్టియన్‌లో బొటిక్ హీల్స్ కావచ్చు. ఏ విలాస వస్తువును కొన్నా వారికది బోర్ కొట్టడమో, నిర్లక్ష్యం చేయడమో జరగదు.

డబ్బు వెచ్చించి కొనేయడంతోనే కాక, ఆ వస్తు వును పదిలపరుచుకోవడం వారి లక్షణం.తమ విలాస వంతమైన కొనుగోళ్ళు ఎక్కువకాలం ఇంకా చెప్పా లంటే ఆ యా వస్తువుల జీవితకాలం భద్రపరుచు కోవడంలో తప్పనిసరిగా శ్రద్ధ వహిస్తారు.

తమ లగ్జరీ వస్తువుల్ని మెయిన్‌టెయిన్ చెయ్య డంలో రెగ్యులర్‌గా బ్రెస్పోక్ డ్రైక్లీనర్స్ వంటి వారిని విజిట్ చేస్తుంటారు కూడా. అవసరం అయితే కొను గోలుచేసిన బొటిక్స్‌కు కూడా వెళ్తుంటారు.

అంటే, తాము కొన్న వస్తువులపట్ల కొన్నప్పుడు ఎంతటి ఆసక్తి, ఇష్టం, క్రేజ్ వుంటాయో వాటిని మెయిన్‌టెయిన్ చేయడంలోనూ మన్నికగా కాపాడు కోవడంలోనూ అంతే వుంటాయన్నమాట.

వాటిని ఎల్లవేళలా మంచి కండిషన్‌లో ఉంచుకుం టారు.ఇంకా చెప్పాలంటే స్వంత బిడ్డలంత జాగ్రత్తగా చూసుకుంటారు. వీళ్ళు తమ పిల్లలధోరణిని లగ్జరీ బ్రాండ్లపట్ల ఆసక్తిదాయకంగా చేస్తూ, ఓ వారసత్వాన్ని పరోక్షంగా అందిస్తుంటారు.

అంటే తల్లిదండ్రులు కొనుగోలు చేసిన విలాస వంతమైన వస్తువులపట్ల ఆసక్తి, పరిరక్షణ విషయం లోనూ వారు వారసులవుతారు.

లగ్జరీ షాపర్లకు తమ వస్తువులను పరిరక్షించు కోవడం, జాగ్రత్తపరచడం, ప్రమోట్ చేయడం బాగా తెలుస్తుంది. అదే దృక్పథం వారిలో ఎప్పుడూ వుంటుంది.నచ్చింది, కొనేశాం, పక్కన పడేశాం అన్న ధోరణి వారిలో లేశమాత్రం అయినా వుండదు.

ధరలు ఎక్కువ, డబ్బుంది అన్న ధోరణితో వారు షాపింగ్ చెయ్యకపోవడమే ఇందుకు ప్రధాన కారణం. అసాధారణంగా, పరిమితంగా వుండే విలాసవంతమైన వస్తువులను ఓ స్టేటస్ సింబల్‌గా మాత్రమే వాళ్ళు కొనరు. తమకు ఎంతో నచ్చి, మరెంతో మెచ్చి మాత్రమే కొంటారు కాబట్టి, జాగ్రత్తపరుచుకోవడం లోనూ అంతే ఆసక్తి చూపుతారు.

ఇటువంటి వస్తువులు వారికి సంతృప్తిని, సంతో షాన్ని ఇస్తాయి. పైగా, వారి దృష్టిలో ప్రతి వస్తువు కొనుగోలుపట్ల ఓ స్వీయచరిత్ర వుంటుంది. లగ్జరీ షాపర్లలో అంతర్గతంగా వుండే సృజనాత్మకధోరణి వారిని ఆ యా వస్తువులకు మరింత దగ్గరచేస్తుంది.

అందుకే వీరంతా విలాసవస్తువుల బ్రాండ్లకు మహారాజపోషకులు. వారిలోని సృజనాత్మకధోరణి వల్లనే ఈ విలాసవస్తువులకు మంచి మనుగడ వుంటుంది. డబ్బుంది కదా అని ఎడాపెడా వస్తువుల్ని కొనే ధోరణి వీరిలో వుండదు.

ఎంతో ఇష్టంగా షాపింగ్‌చేస్తూ, అదే ఇష్టాన్ని కొన్న వస్తువుపై కొనసాగించే నైజం వారిలో వుంటుంది. అందుకే వారు 'లగ్జరీ షాపర్లు'.

వి.ప్రసన్న





Courtesy : VANITHA

నీళ్ళుండవు నగరాలలో

"అప్పిచ్చువాడు, వైద్యుడు, ఎప్పుడు నెడతెగక పారు నేరును.." ఊరుకు వుండాల్సిన ముఖ్య అంశాలుగా సుమతీ శతకకారుడు ఎప్పుడో చెప్పాడు. నీరు లేకపోతే జీవితం లేదు.

మానవ వికాసమంతా నీటి ఆధారంగానే జరిగింది. గొప్ప సంస్కృతులన్నీ నదీ ఆధారంగానే విలసిల్లాయి.

సింధునదీ నాగరికత, నైలునదీ నాగరికత, గంగాతీరం నాగరికత... అంటూ మన నాగరికతలకు నదుల పేర్లతోనే గుర్తింపు వచ్చింది. ఇక నవీనకాలంలో మహా నగరాలన్నీ సముద్రతీరంలోనే ఏర్పడ్డాయి.

నీటి ఆధారంగా పెరిగిన ఆ నగరాలు ఇప్పుడు నీటి ఇబ్బందిని ఎదుర్కొంటున్నాయి.

ఒకనాడు గ్రామాలన్నీ నీటిని ఆధారంచేసుకునే ఏర్పడ్డాయి. నదుల సమీపంలో లేదా ప్రకృతి సహజ సరస్సులు, కొలనులు మనుషుల అవసరాలను తీర్చాయి. వ్యవసాయం నేర్చుకున్న తర్వాత మనిషి పెద్ద పెద్ద చెరువులను తవ్వి, నీటిని నిలవచేసుకుని దానిచుట్టూ తన జనాభాని పెంచుకున్నారు.

జలవనరులకు పరిమితి ఉంటుందని గ్రహించినందునే మానవ సమూహాలు ఒకేచోట గుమిగూడక నీటి ఆధారంగా విస్తరించాయి. ఒకచోటనుండి మరో చోటుకు వెళ్ళి కొత్త గ్రామం నిర్మాణం చేసుకున్నాడు. గ్రామంలో నీటివనరు, గ్రామంచుట్టూ వ్యవసాయ భూమి... అదీ ఒకనాటి మానవ నివాసం.

క్రమంగా పట్టణీకరణ మొదలైంది. గ్రామాలు పట్టణాలుగా, పట్టణాలు నగరాలుగా, నగరాలు మహా నగరాలుగా మార్పుచెందాయి. ఒకప్పుడు వందల జనాభా ఒకచోట ఉంటే నేడు మహానగరాలు కోటి జనాభాను దాటుతున్నాయి.

ఆ జనాభా అంతా అక్కడే పెరిగింది కాదని తెలిసింది. పాలకులు అభివృద్ధి మొత్తాన్నీ ఒకేచోట కేంద్రీకరించటంవలన పెట్టుబడులన్నీ ఒక ప్రాంతంలోనే కుమ్మరించటంవలన వివిధ ప్రదేశాలలో ఉన్న ప్రజలు ఉపాధిని, ఉద్యోగాలను వెతుక్కుంటూ నగరాలకు వలస వచ్చారు. క్రమంగా నగరాలు పెరిగాయి.

జనాభా అధికమయింది. నేడు మనం చూస్తున్న మనదేశ మహా నగరాలకు,నాలుగైదు దశాబ్దాలక్రితం ఉన్న ఆ నగర స్వరూపాలకు తేడా చెప్పలేనంతగా ఉంది.

నగర ప్రాంతాల్లో విచ్చలవిడిగా జనాభా పెరిగిపోతే ఏమవుతుందో అనేదానికి తాజా ఉదాహరణ దక్షిణాఫ్రికాలోని కేప్ టౌన్ నగరం.

ప్రస్తుతం భారత క్రికెట్ జట్టు దక్షిణాఫ్రికా పర్యటనలో ఉంది. ఆ క్రికెట్ జట్టు ఆట, జయాపజయాల వార్తలు మాత్రమే పట్టించుకుంటున్న భారతీయ అభిమానులకు, ఆ దేశంలోని కేప్ టౌన్ నగర ప్రజల కష్టాల గురించిన కథనాలు చదివేంత తీరిక లేకపోయివుండవచ్చు. వాస్తవంలో కేప్ టౌన్ జనాభా నీటి ఎద్దడికి సిద్ధమవుతున్నది.

తాగేందుకు నీరు దొరకటంలేదు. నలభై లక్షల జనాభామాత్రమే ఉన్న ఆ నగరానికి నీరు ఎక్కడ నుండి సరఫరా చెయ్యాలో తెలియటంలేదు నగర పాలకులకు. ఇప్పుడు దక్షిణాఫ్రికా ప్రజలందరూ చర్చించుకుంటున్న విషయం 'డే జీరో' గురించి.

'డే జీరో' అనేది ఏప్రిల్ 12న వస్తోందని పాలకులు నిర్ధారించారు. 'డే జీరో' అనేది ఉత్సవంగా జరుపుకునే రోజు కాదు. ఆ రోజుతో కేప్ టౌన్ నగరంలో నీటిసరఫరా ఆగిపోయే రోజు. ఏప్రిల్ 12 తరువాత ఇళ్ళలో పంపుల ద్వారా నీరు అందచేయబడదు.



నీరు కావాల్సినవారు వీధిలోకివచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ట్యాంక్‌లదగ్గర క్యూలో నిలబడి పరిమితంగా నీటిని పట్టుకువెళ్ళాల్సిందే. అంటే 'నీటి రేషన్' అమలవుతుంది.

మనిషికి అవసరమయ్యే కనీస నీటి అవసరంమాత్రమే తీర్చగలుగుతుంది ప్రభుత్వం.

మిగిలిన నీటిని ఎవరు ఎలా సమకూర్చుకుంటారన్నది వారిష్టంగా వదిలేస్తున్నారు. ప్రతి నగరానికీ జలవనరు ఏదో ఒకటి ఉంటుంది. అలా మంచినీటి రిజర్వాయర్లలో నీరు నిలవచేసి, ప్రజలకు గొట్టాల ద్వారా పంపించే వ్యవస్థ నిర్మించారు.

కేప్ టౌన్ నగరంలో నీటిసరఫరా వ్యవస్థ కోసం ఆరు రిజర్వాయర్లున్నాయి. అయితే గత నాలుగు సంవత్సరాలుగా వర్షాలు సక్రమంగా పడనందున అక్కడి రిజర్వాయర్‌ల సామర్థ్యం క్రమంగా పడిపోయింది. రిజర్వాయర్ల నిలువ 25 శాతంనుండి క్రమంగా 13 శాతంవైపుకు తగ్గిపోతుంది.

ఫలితంగా నీటిసరఫరాని నిలిపివేయటంతప్పించి ఆ నగర పాలకులకు మరో మార్గం కనిపించటం లేదు. 'డే జీరో'కి కేప్ టౌన్ ప్రజలు సిద్ధంగా ఉండాలని ప్రభుత్వం ప్రకటించింది.

నలభై లక్షల జనాభా,పదిలక్షల ఇళ్ళు వున్న ఆ నగరంలో ఇంటికి నీరు అనే సౌకర్యం ఆగిపోతుంది. ప్రత్యామ్నాయంగా నగరంలోని 200 ప్రదేశాలలో నీటిసరఫరా కేంద్రాలను ఏర్పాటుచేస్తారు.

ప్రతి ఒక్కరూ అక్కడికి వచ్చి ప్రభుత్వం ఇచ్చే కనిష్ట 25 లీటర్ల నీటిని తీసుకునివెళ్ళాలి. వారు వుంటున్న ఇంటికి అరకిలోమీటరుకన్నా తక్కువ దూరంలోనే నీటిసరఫరా కేంద్రం ఉండేలా చూస్తామని ప్రభుత్వం హామీ ఇస్తున్నది. ఐతే పాతిక లీటర్ల నీటితో మనిషి జీవితం గడుస్తుందా! అనేది ప్రశ్న.

నగర జనాభాలో ప్రతి ఒక్కరికీ రోజుకు కనీసం 135 లీటర్ల నీరు అవసరమవుతుందనేది అంచనా. అందులో తాగటానికి, వంట చేసుకోవటానికి కలిపి పది లీటర్లే అవసరం. కాని స్నానానికి 50 లీటర్లపైన, టాయిలెట్స్‌లో 30 లీటర్లు, బట్టలు ఉతికేందుకు 20 లీటర్లు నీరు అవసరమవుతుంటుంది.

అలా 135 లీటర్లు అవసరమయ్యేచోట 25 లీటర్ల నీరు ఇచ్చి ప్రభుత్వం వదిలించుకుంటానంటే ఎలా అనేది ప్రజలు వేస్తున్న ప్రశ్న. ఈ ప్రశ్నకు సమాధానం ఎవరిదగ్గరా లేదు. ప్రస్తుతానికి అది కేప్ టౌన్ నగర ప్రజల సమస్యగా అనిపించవచ్చు. కాని అది ప్రపంచ నగరాలన్నింటి సమస్య.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహానగరాలలో నీటిసమస్యగురించి జరిపిన అధ్యయనంలో నీటి ఎద్దడి ఎదుర్కోబోతున్న టాప్ 20 నగరాల జాబితాలో ఐదు భారతీయ నగరాలు

ప్రతి ఎన్నిక గెలిచే యంత్రం బి.జె.పి. అనే అపోహకు రాజస్థాన్ ఉపఎన్నికలతో సమాధానం చెప్పాము. -సచిన్ పైలెట్, కాంగ్రెస్ నేత

ఉండటం గమనించాల్సిన విషయం.

నీటి సరఫరా కష్టమవుతున్న నగరాలలో టోక్యో ప్రథమ స్థానంలో ఉండగా ఢిల్లీ రెండవ స్థానంలో ఉంది. మన దేశానికి సంబంధించినంతవరకు కోల్‌కతా ఆరవ స్థానంలో ఉండగా 18, 19, 20వ స్థానాలలో చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌లు వరసగా ఉండటం ఆందోళన కలిగిస్తున్న విషయం.

ఈ నగరాలన్నీ ఒకప్పుడు నది ఆధారంగా ఏర్పడిన నివాస ప్రాంతాలే. నదిలేని బెంగళూర్ నగరంలో లెక్కలేనన్ని విశాలమైన చెరువులు ఉండేవి.

ఆ చెరువులలో ఒకదానినుండి మరో చెరువుకు నీరు ప్రవహించే మార్గాలను ఏర్పాటుచేశారు.

ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి భూమి ఆకర్షణతో నీటి ప్రవాహం జరిగేలా ఏర్పాటుచేసుకుని జీవించారు. రాజస్థాన్, గుజరాత్‌లలో నీటిని ఇంటికింద నిలువ చేసుకునే పద్ధతి ఉండేది.

చెరువులు, కుంటలు దాదాపుగా దేశమంతా కనిపిస్తాయి.వాటన్నిటినీమించి నీరుపట్ల భక్తి, గౌరవం కలిగిన సంస్కృతిని అలవరచుకున్నారు.నీటిని పరిమిత వనరుగా గుర్తించి వృధా అనేది లేకుండా చూసుకుంటూ జీవించారు. నీటి వనరుల్ని పూజించారు. నదులను దేవతలుగా గౌరవించారు.

పారు నీరు లేనిచోట బావులు ఉండేవి. బావి తవ్వించి నీటివనరు కల్పించటం దాతృత్వంలో భాగంగా భావించిన సంస్కృతి. బావిలోని నీరు తోడుకోవాలి.

పొలానికి నీరు యాతం వేసి తోడాలి. అవన్నీ కష్టంతో కూడుకున్నవి. అందుకే అవసరంమేరకే నీటిని తోడారు, వాడారు. యాంత్రికత నీటి వినియోగాన్ని మార్చింది. నీరు తోడేందుకు యంత్రాలు వచ్చాయి. బోరుబావులు వెయ్యటం మొదలైంది.

ఫలితంగా ఇళ్ళలో బావులు మాయమయ్యాయి. ఇలా స్విచ్ వేస్తే అలా నీరు వస్తుందన్న భావనతో నీరు పరిమిత వనరు అనే ఆలోచన పోయింది.నీటిని పవిత్రంగా చూడటం ఆగిపోయింది.

పట్టణ, నగర విస్తరణకు చెరువులు, కుంటలు బలయ్యాయి. చెరువులను పూడ్చి ప్రభుత్వాలు బస్‌స్టాండ్‌లు, స్టేడియమ్‌లు కడితే, రియల్ ఎస్టేట్ వారు చెరువులను ఆక్రమించి వ్యాపారసముదాయాలు నిర్మించారు. నగరాలలో కొన్నిచోట్ల అక్కడక్కడ భారీ చెరువులు ఉండవచ్చు.

కాని వాటిలోకి నీటిప్రవాహ మార్గాలన్నింటినీ అడ్డుకునే భవనాలు వచ్చాయి. క్రమంగా నీటివనరు తరిగిపోయి, ఒకనాటి నీటివనరు చెరువులు కాలనీలుగా జనావాసాలుగా మారిపోయాయి.

ఇదంతా గడచిన 50 సంవత్సరాల కాలంలో ఎదిగిన నగరాల చరిత్ర. నీటి ప్రవాహ మార్గాలను ఆక్రమించి ఇళ్ళు కట్టుకుని, వర్షాకాలంలో తమ ఇళ్ళలోకి నీరు చేరుతోందని గగ్గోలుపెడుతున్న జనాభాని ఎలా అర్థంచేసుకోవాలి! అటువంటి ఆక్రమణలను అనుమతించిన ప్రభుత్వాలది కాదా బాధ్యత.

నదులను ఆధారం చేసుకుని ఎదిగిన నగరాలు ఆ నదులనే మింగేస్తున్నాయి. నగర వ్యర్థాలను నేరుగా నదుల్లోకి వదులుతున్నారు. మూసీనది ఇప్పుడొక పెద్ద మురుగుకాలువ.యమునానది నీళ్ళు తాగేందుకు పనికిరావు. కావేరీ నది కిందికి ప్రవహించి వస్తుంటే కాలుష్యం పెరుగుతోంది.

తమ ప్రదేశంలో జలవనరులను మింగేసిన నగరాలు ఇప్పుడు తాగునీటికోసం సుదూరంలోని జలవనరులను కొల్లగొడుతున్నాయి. ఇప్పుడు మహానగరాల జనాభా అవసరాలకోసమే నదీజలాలన్నట్టుగా తయారైంది పరిస్థితి. ఏ నగరం తీసుకున్నా సుదూర ప్రాంతంనుండి నీటిని తరలించటమే.

హైదరాబాద్‌కోసం కృష్ణానదీ జలాలు తరలించాలి. చెన్నైకోసం కృష్ణ నుండి నీరు పంపాలి. ఇప్పుడు ఢిల్లీ నగరానికి నీటిని 237 కి.మీ. దూరంలో నుండి జలవనరులను తరలిస్తున్నారు. ముంబయికి నీరు 100 కి.మీ. దూరంనుండి తేవాల్సివస్తున్నది.

నదిపక్కన నివాసం ఉండేవారికి నీటిసరఫరా

- నీరులేని నగరం కేప్ టౌన్
- నీటి ఎద్దడి టాప్ 20 నగరాల్లో హైదరాబాద్
- నీటివనరులను కబళిస్తున్న నగర విస్తరణ
- నీటిపట్ల ప్రజల దృక్పథం మారాలి

సరిగా ఉండదు. వారి నీటి అవసరాలు సక్రమంగా తీర్చరు. కాని వారి కళ్ళముందునుండి నీరు నగరాలకు వెళ్ళిపోతోంది. ఆ గ్రామాల జనాభా కూడా ఆ నీటివెనకాలే కూలి జనాభాగా నగరానికి రావాల్సివస్తున్నది. ఇది నేడు మనదేశ నగరాల పరిస్థితి.

జలవనరులు తగ్గుతున్నాయి. ప్రతి మనిషికీ అందుబాటులో ఉండే నీరు దేశంలో తగ్గుతున్నది అని ప్రభుత్వ గణాంకాలు చెపుతున్నాయి.

స్వాతంత్ర్యం సిద్ధించిన తొలి సంవత్సరాలలో ప్రతి మనిషికీ అందుబాటులో ఉన్న నీరులో ఇప్పుడు మూడోవంతుమాత్రమే అందుబాటులో ఉంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే మరో 30 ఏళ్ళలో అది నాలుగోవంతుకు పడిపోతుంది.

జనాభా పెరగటం ముఖ్యకారణం. అదే సమయంలో జలవనరులమీద దాడి. జల వినియోగ విధానంలో వచ్చిన తేడాలను కాదనలేరు. కేప్ టౌన్‌లో నగరం నేడు ఎదుర్కొంటున్న భయానక స్థితినే రేపు ప్రపంచంలోని నగరాలన్నీ ఎదుర్కోనాల్సివస్తుంది. మిగిలిన దేశాలలోకన్నా భారతదేశంలో మరింత త్వరగా ఆ పరిస్థితి వచ్చే అవకాశముంది.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం కేప్ టౌన్‌లో నీటియుద్ధాలు మొదలవుతాయని భయపడుతున్నది. నీరు అందుబాటులో లేక పారిశుద్ధ్య వ్యవస్థ దెబ్బతింటుంది.

టాయిలెట్స్‌కి నీరు సరిగా సరఫరా అవక ప్రతి ఇల్లూ భయంకరంగా తయారవుతుందన్నది ప్రజల భయం. క్షీణించిన పారిశుద్ధ్య పరిస్థితులవల్ల అంటురోగాలు ప్రబలుతాయనే భయం ఉంది.

నీటికోసం వీధికి ఎక్కిన జనాభా ఆవేశకావేశాలకు లోనయి, నీటిబొట్టుకోసం ప్రాణాలు తీసుకునే పరిస్థితి రాకుండా చెయ్యటం ఎలాగా అనే ఆలోచనలో దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఉంది.

ఆ దేశంలో ఒకప్పుడు వర్ణవివక్షత ఉండేది. నల్లవారిని ఊరికి దూరంగా ఇరుకు కాలనీలకు పరిమితం చేశారు. తెల్లవారు విలాసమైన భవనాలలో, ఆరోగ్యకర వాతావరణంలో ఉండేవారు.

వర్ణవివక్షత నిషేధించినా ఆ కాలనీల వ్యవహారం అలాగే కొనసాగుతున్నది. తెల్లవారి కాలనీలకు మెరుగైన నీటిసరఫరా ఉంది. నీటిని వారు విలాసవంతంగా వాడుకుంటున్నారు. ఆ తెల్లవారు చిరకాలంగా చేసిన నీటివృథావల్లే తమ బ్రతుకులు ఇలా నీటికోసం వీధిన పడేలా చేశాయన్నది నల్లవారి ఆరోపణ. మరచిపోతున్న వర్ణవివక్షత తిరిగి నీటి ఎద్దడివల్ల మరోసారి భగ్గుమంటుందా! అనే భయాందోళనలు లేకపోలేదు.

అనేక అసమానతలతోపాటు నీటి వినియోగ అసమానత అన్నిసమాజాల్లోఉన్నాయి. భారతీయ సమాజం మినహాయింపుకాదు.

ప్రస్తుతానికి నీటి ఎద్దడి వేసవికి పరిమితమైనందున, ఏదో ఒక రకంగా జీవితాన్ని నెట్టుకువచ్చేందుకు అవసరమైన సహనం భారతీయులలో ఉన్నందున పరిస్థితులు అదుపులో ఉన్నట్టు కనిపించినా, నీటి వినియోగ అసమానత అంశం నీటి ఎద్దడి తీవ్రమయినపుడు భగ్గుమనితీరుతుంది.

నీటి ఎద్దడికి కారణం వాతావరణ మార్పులా! ఆ మార్పులే రుతుపవనాలను దెబ్బతీస్తున్నాయా! రుతుపవనాలు గతి తప్పితే భారతదేశం పరిస్థితి ఏమిటి! ఇవన్నీ వెనువెంటనే సమాధానం దొరకని ప్రశ్నలు. అయితే నీటి సమస్యకు, ఆర్థిక వ్యవస్థకు సంబంధం ఉంది.

కేప్ టౌన్ నగరం భయపడుతున్న అంశంలో ఆర్థికవ్యవస్థ కుప్పకూలటం కూడా ఒకటి.

ప్రజల సమయమంతా నీటి క్యూలలో గడిచిపోతే ఆఫీసులు, వ్యాపారాలు నడిచేదెలా! పాఠశాలలుపని చేయటం ఎలా! ఇటువంటి సమస్యలను భారతీయ నగరాలు ముందుగానే అర్థంచేసుకోవాలి.

నీటిపట్ల గౌరవం, నీటి వినియోగంలో మెరుగయిన విధానం, నీటిసరఫరాలో వృథాని అరికట్టటం అవసరం. కేవలం ప్రభుత్వ బాధ్యతగా భావించి నిర్లక్ష్యం చెయ్యటం తప్పు.

సరఫరా బాధ్యత పాలకులదే కాని, వినియోగదారునిగాకూడా ప్రజలకు ఉండే బాధ్యతను గుర్తించాలి. సమస్య నెత్తిమీదికి వచ్చేవరకు వేచిచూడక ముందుగానే సిద్ధమయ్యే దీర్ఘదర్శిగా వ్యవహరించాలి భారతీయులు.

డా॥ దుగ్గరాజు శ్రీనివాసరావు

ఆటాడే బొమ్మ

వయస్సు ఏదైనా ఆటలన్నవి అందరికీ ముఖ్యమే కాని, ఇవి పిల్లలకు అత్యవసరం.


ముఖ్యంగాపిల్లలు ఎదిగేక్రమంలో వయస్సుకు తగినట్లు ఆటలు ఆడుకోవాల్సిన అవసరం ఉంది.

ఆటలు శారీరక, భావోద్రేక, మేథాశక్తి పరిణతికి దోహదపడతాయి. పూర్తి బాల్యంలో ముఖ్యంగా తొలి సంవత్సరాలు మిగతా భావికి పునాదివంటివి. బాల్యం పూర్తి జీవిత కాలానికి పునాదివంటిది. ఎందుకంటే ఈ దశలో అనేక ప్రవర్తనా సంబంధిత అంశాలకు బీజం పడుతుంది.

ఎన్నో దృక్పథాలు, ఎన్నో భావోద్రేక ప్రదర్శనలు ఏర్పడతాయి. మానవ వికాసంలో, అభ్యాసంలో ప్రవర్తన దృఢంగా ప్రభావం చూపుతుంది.

తొలి బాల్యంలో కలిగే వికాసంలో ఆటలు అంతర్భాగం. ఆటలకు ఎటె





శారీరక నైపుణ్యాలు

పాపాయిని ఉయ్యాలలో వేసినప్పుడు ఊయల కడ్డీకి ఏదోక తిరిగే బొమ్మలు కడతారు.

ఇవి వారి దృష్టిని ఆకర్షిస్తాయి. అవి తిరుగుతున్నప్పుడు వాటిపై దృష్టి నిలుపుతూ, చేతులు, కాళ్ళు ఆడిస్తూకేరింతలు కొడుతుం టారు. అంటే పిల్లల శారీరక నైపుణ్యాల మెరుగుదలకు బొమ్మలు అప్పటి నుంచే దోహదపడుతుంటాయన్న మాట. శారీరక చురుకుదనానికి బొమ్మలు పనిముట్ల వంటివి.

బొమ్మలతోఆడుకుంటూ వాళ్ళు వ్యాయామాలు చేస్తారు కాబట్టి శారీరక నైపుణ్యాలు పెరుగుతాయి. తమచేతులు, కాళ్ళు, కళ్ళు, చెవులకు బాగా పనిపెడతారు.

ఆకృతులు, రంగులు, శబ్దాలు తెలుసుకుంటారు. వాటిని అందుకోవడానికి పాకుతారు, నిలబడతారు, అడుగులేస్తారు, అరుస్తారు, పరిగెత్తుతారు. ఈ కార్యకలాపాలు అన్నింటివల్లా వారి శారీరక పరిణతి జరుగుతుంది.

న్షన్, ఏకాగ్రత కావాలి. సమస్యల పరిష్కారంలో, నిర్ణయాలు తీసుకోవడంలో అభ్యాస నైపుణ్యాలలో ఆటలు ఎంతగానో మానసిక పరిణతిని ఇస్తుంటాయి. ఆటలు బాంధవ్యాలను పిల్లల్లోనూ, తల్లిదండ్రులలోనూ పెంపొందిస్తాయి.

పిల్లలకు మలుపులు ఎలా తీసుకోవాలో, ఏ విధంగా సహకరించాలో తెలుసుకుంటారు. నిబంధనలు నేర్చుకుంటారు. విషయాలను చెప్పగలుగుతారు. విభేదాలను పరిష్కరించుకోగలుగుతారు. పిల్లల పరిణతి అనేది నిరంతర పురోగతి ప్రవాహం.

శారీరక నైపుణ్యాలు, సామాజిక, ఎమోషనల్ ప్రవర్తనా పరిణతి, జ్ఞాపక శక్తి, చురుకుతనం మొదలైనవన్నీ అభివృద్ధి చెందుతూ వుంటాయి.

వాతావరణ ఉద్దీపనలు మెదడు శక్తినిపెంచడంలో కీలకంగా ఉంటాయి. ఆలోచనాశక్తి, విభిన్న శారీరక భాగాల ద్వారా అందుకునే సమాచార ప్రక్రియను అవగాహన చేసుకోవడం వంటివన్నీ మెదడు చురుకుదనంలో భాగంగా ఉంటాయి.

ఈ పరిణతులన్నింటినీ పెంపొందించుకోవడానికి, నరాల నడుమ అనుసంధానాన్ని రూపొందించుకోవడానికి ఆటలు సహకరిస్తాయి.

ఈ ఆటలలో బొమ్మలదే కీలక పాత్ర. అందుకే బొమ్మల మార్కెట్‌లో వయస్సుకుతగినట్లు బొమ్మలు అందుబాటులో ఉంటాయి.

ఆలోచనా నైపుణ్యాలను ప్రాక్టీస్ చెయ్యడంలో, సమస్యల పరిష్కారంలో,

Courtesy : Mother and Baby

భావోద్రేక పరిణతి

బొమ్మలు పిల్లల ఊహాశక్తిని పెంచుతాయి.వాటితో ఆటలు ఆడుకుంటూ రోల్ప్లే అభ్యసిస్తారు. విభిన్న ప్రజల పాత్రలను, వారు వాడే వస్తువులను తెలుసుకుంటారు.

ఇటువంటి ఆటలు పిల్లలు తమ అంతర్గత, బహిర్గత ఎమోషన్లను వ్యక్తీకరించడానికి ఉపయోగపడతాయి.

పిల్లలు పెన్ను విమానంగా ఊహించుకుంటారు.

తాము పైలెట్గా ఊహించుకుంటూ ఆ పాత్ర కొనసాగిస్తారు. ఇటువంటి పాత్రల ధారణవల్ల అనేక రకాల భావోద్రేకాలను వెల్లడిచేయగల అవకాశం వారికి లభిస్తుంది.



పిల్లల ఊహాశక్తిని పెంపొందించడంలో, సందర్భానుసార ఆలోచనలకు బొమ్మలపాత్ర ఎంతగానో ఉంటుంది.

అలాగే భాషాపరమైన, సామాజిక నైపుణ్యాలను కూడా పెంపొందిస్తాయి. ఆటలువారిఊహాలతో కనెక్టవుతాయి. వాతావరణం, వారి తల్లిదండ్రులు, ఇతర కుటుంబసభ్యులతో అనుసంధానం అవుతాయి.

సామాజిక అభివృద్ధి

సామాజిక నైపుణ్యాలు తెల్సుకోవడానికి బొమ్మలు ఉపకరిస్తాయి. తాము నివసించే సమాజానికి సంబంధించిన అవగాహన ఇస్తాయి.

ముందుగా పెద్దవాళ్ళతో, ఆ తర్వాత తమ వయస్సు పిల్లలతో ఇంటరాక్ట్ అవడానికి బొమ్మలు తగిన అవగాహన కల్పిస్తాయి. తోటివారితో ఆడుకునే కార్యకలాపాలు, అలాగే పరిస్థితులకు అనుగుణమైన ఛాలెంజ్లు పిల్లలకు గౌరవం, పరస్పర సహకారం, షేరింగ్, ఆమోదంవంటి ముఖ్యమైన అంశాలు నేర్చుకునేలా చేస్తాయి.

మెదడు వికాసం

ఇది పిల్లల ఎదుగుదలలో అతి ముఖ్యమైన విషయం. చాలా బొమ్మలు ముఖ్యంగా బోర్డుగేమ్స్ పిల్లల్లో ఏకాగ్రత, ఇతరులతో సంప్రదించగల నైపుణ్యాలు, విజయం సాధించాలన్న పట్టుదల, సృజనాత్మకత, కొత్తను అన్వేషించే తత్వం పెంచుతాయి.

అలాగే వైఫల్యాన్ని ఎదుర్కొనేగుణం కూడా చిన్నప్పుడే అలవడే అవకాశం ఉంటుంది. లెక్కలు, భాషానైపుణ్యాలు పెరగడానికి మెదడు చురుకుదనం అవసరం. మెదడు శక్తివంతంగా పని చేస్తున్నప్పుడు వారిలో నేర్చుకోవాలన్న జిజ్ఞాస ఏర్పడుతుంది.

మానవుల్లో ఎదుగుదల, మెదడు, జ్ఞాపకశక్తి అనేవి నిరంతర ప్రక్రియగా సాగుతుంటాయి. పిల్లల్లో తెలివితేటలన్నవి శాశ్వతం కావు, వయస్సుతోపాటు పెరుగుతూవుంటాయి.

కాబట్టి పిల్లల వయస్సు ఆధారంగా ఎప్పటికప్పుడు వారికి బొమ్మలు కొని ఇస్తుండాలి. అలాగే ఆడుకునే పిల్లలు కూడా ఇంచుమించు ఒకే వయస్సు అయితే బావుంటుంది.

ఒకే వయస్సు పిల్లలు అయినప్పటికీ అందరిలోనూ ఒకే రకమైన గ్రహణశక్తి ఉంటుందనుకోకూడదు.

శారీరకంగా ఒకే వయస్సు అయినప్పటికీ వారి మానసిక వయస్సు విభిన్నంగా ఉంటుందికాబట్టి పిల్లల అసలు వయస్సునుమాత్రమే దృష్టిలో ఉంచుకుని బొమ్మలు కొనకూడదు.

వారి మానసిక స్థితినీ అంచనా వేసుకుని కొనాలి. వారి మానసిక నైపుణ్యాలను అనుసరించి ప్రత్యేక బొమ్మలు ఇస్తుండాలి.

వారిలోని ఎదుగుదల అవసరాల దృష్ట్యా ఇస్తుండాలి. తనచుట్టూ వున్న ప్రపంచాన్ని అర్థంచేసుకోవడానికి బొమ్మలు ఉపకరిస్తాయి.

రంగులు, టెక్చర్, శబ్దాలు గ్రహించడానికి దోహదపడతాయి.

గిరగిర తిరిగే బొమ్మలు చిన్నపిల్లలకు దృష్టి, శారీరక నైపుణ్యాలు ఎదగడానికి ఉద్దీప్తం చేస్తాయి.

ప్రీ స్కూల్కు వెళ్ళే పిల్లలు ఆల్ఫాబెట్స్, నెంబర్లు, భాషా నైపుణ్యాలు అలవరచుకోవడానికి బొమ్మల ఆవశ్యకత చాలా ఉంటుంది.

సింపుల్ ఆల్ఫాబెట్స్ నుంచి పజిల్స్, హైటెక్ఎలక్ట్రానిక్ పరికరాలు దాకా బొమ్మలు పిల్లల మానసిక ఎదుగుదలకు ఉపకరిస్తాయి.

స్కూల్లో నేర్చుకున్న విషయాలను మరింతబాగా అవగాహన చేసుకోవడానికి ఇవి అవసరం. పిల్లల అభివృద్ధిలో బొమ్మలు, ఆటలు ప్రాథమిక భాగం అని గుర్తుంచుకోవాలి.

వాళ్ళకు ఎప్పుడూ వయస్సుకు తగినట్లు పరిణతిని అందించే బొమ్మలను ఎప్పటికప్పుడు తప్పని సరిగా ఇస్తుంటే సత్ఫలితాలు ఉంటాయి.

టి.అనుపమ



Courtesy : Vanitha

సూర్యప్రసాదరావు

నవరాత్రి

అతను నిజంగానే మంచి బాలుడనిపిస్తున్నాడు. అమాయకమైన ముఖాన్ని, సున్నా చుట్టిన పెదవులను చూస్తే ముద్దుపెట్టుకోవాలనిపించింది. తమాయించుకున్నాను. "బుద్ధిగా పాలు తాగి మీరు అలా కూర్చుంటే నేను పరీక్ష ప్రారంభిస్తాను!" చిలిపిగా అందామె.

"ఏమిటే... అల్లుడుగారిని రాత్రి పస్తు పడుకోబెట్టావా?" మొదటిరాత్రి తర్వాత తలారా స్నానం చేసి డ్రస్సప్ అయి మేడమీది బెడ్‌రూమ్‌లోంచి కిందకుదిగుతుంటే అమ్మఅడిగింది.

రాత్రి అల్లుడుగారికి ఓ పరీక్షపెట్టాను. నెగ్గడానికి ఎనిమిది రాత్రుల సమయమిచ్చి తొమ్మిదవ రాత్రికి స్వంతమౌతానని వాగ్దానం చేశాను"

"అతడు ఒప్పుకున్నాడా?" అడిగింది తల్లి.

"ఎవరికోసం ఒప్పుకోడు? మన సంప్రదాయాల మీద, పద్ధతులమీద మక్కువఉన్నవాడు...అవి పాటించాలని చూసేవాడు.ఎలాంటి పరీక్షపెట్టినా ఒప్పుకుంటాడు. మనసంప్రదాయాలపై అతడి అభిమానాన్ని, ఆరాధనాభావాన్ని గుర్తించాను. అందుకే ప్రబంధ అష్టవిధ నాయికల గురించి అడిగాను. ఒక్కోరాత్రి ఒక్కోనాయిక గురించి అడుగుతాననిచెప్పాను"

"అయితే.. ఎనిమిది రాత్రుళ్ళు అల్లుడిగారికి ఉపవాసమన్నమాట! నెగ్గాడనుకో నువ్వు అతడి స్వంతమౌతావు! నెగ్గకపోయాడనుకో!" సందేహంగా నావైపు చూసింది. చిరునవ్వునవ్వేసి సమాధానం దాటవేశాను.

"జాబిలిలోనే జ్వాలలు రేగే... వెన్నెలలోనే చీకటి మూగె పలుకగ లేక పదములు రాక...

మనసే లోలో విలపించేనా..." పడక మీద పరుచుకున్న మల్లికలతో, చుట్టూకట్టిన మాలికలతో నా గురించి మొరపెట్టుకుంటున్నాడు రాఘవరాం.

రాఘవరాం నిజంగానే మంచి బాలుడనిపిస్తున్నాడు. అమాయకమైన ముఖాన్ని, సున్నా చుట్టిన పెదవులను చూస్తే ముద్దు పెట్టుకోవాలనిపించింది. తమాయించుకున్నాను."బుద్ధిగా పాలు తాగి మీరు అలా కూర్చుంటే నేను పరీక్ష ప్రారంభిస్తాను!" పాల గ్లాసు అందుకుంటూనే అతడివ్రేళ్ళు నా వేళ్ళపై చిలిపితనం చూపించాయి. బుద్ధిగా మంచం మీద బాసింపట్టు వేసుకొని కాళ్ళు ముడిచి కూర్చున్నాడు.

"మొత్తానికి నీ తెలుగు టీచర్ బుద్ధి పోనిచ్చుకున్నావుకాదు. అడుగు! త్వరగా సమాధానాలు చెబుతాను!" అన్నాడు రాఘవరాం.

"మన కావ్యాలలో, ప్రబంధాలలో కవులు నాయికల లక్షణాలను, హావభావాలను అద్భుతంగా వర్ణించారు.వారిని ఏమనిపిలుస్తారో?"ఓరకంట చూశాను.

"వారిని కావ్యనాయికలని, ప్రబంధనాయికలని పిలుస్తారు. వారిని అష్టవిధ నాయికలని కూడా అంటారు. మొదటి నాయిక పేరు పోషితభర్తృక! రెండవ ఆమె పేరు ఖండిత! ఇక్కడున్న రెండు రాత్రులూ వీరితో సరిబుచ్చుకుందామా!" ఆశగా అన్నాడు.

"అదేమీలేదు అందరిపేర్లూ చెప్పాల్సిందే! వారిలో ఇద్దరిని అభినయిస్తాను. వారికి సంబంధించిన పాట పాడతాను.మీరువారినిగుర్తించి కరెక్టుగాచెప్పాలి!"

"అయితే... సరే! మూడవ నాయిక "కలహాంతరిత..."నాల్గవనాయిక పేరు "విప్రలబ్ధ"అని చెబుతారు అవునా!" నావైపు చూశాడు. అవునన్నట్లు తల పంకించాను "మిగిలిన వారెవరోచెప్పండి"

"ఐదవ నాయిక పేరు వాసకసజ్జిక! ఆరవ నాయిక స్వాధీన పతిక అవుతుంది. ఏడవ నాయిక అభిసారిక అయితే.. ఎనిమిదవ నాయిక పేరు విరహోత్కంఠిత!" గబగబా అష్టవిధ నాయికల పేర్లు వల్లె వేసినట్లు చెప్పేశాడు. నాకు ఆనందం కలిగింది.

ప్రబంధనాయికలెవరో తెలుసుకోవాలనుకున్న అతడి జిజ్ఞాసకు పులకించిపోయాను. మొదటి దశలోనే విజయం సాధించాడు.

"చాలా సంతోషం శ్రీవారూ! ఈరోజు ఓ నాయికను వర్ణిస్తాను, అభినయిస్తాను. మీకు ఆమె పేరుచెప్పిన తరువాత నా దేహంలో ఒక ప్రాంతాన్ని ముట్టుకునే అవకాశం కల్పిస్తాను. సరేనా!" అని లేచి నించున్నాను.

నేను కష్టపడి అలంకరించు కున్న ప్రబంధనాయికా అలం కరణకు ముగ్ధుడైపోతున్నాడు. అతడిచూపులకు మనసు వివశమవుతోంది. అయినా... తమాయించుకున్నాను. "నేను ఒకకావ్యనాయికను వివరిస్తాను. అభినయిస్తాను. ఒక చక్కనిపాటతో చిన్న క్లూ కూడా ఇస్తాను... సరేనా?" ప్రశ్నించాను.

"సరే!" అని బుద్ధిమంతుడిలా చేతులు కట్టుకుని కూర్చున్నాడు రాఘవరాం.

"ఈమధ్యనే ఆమెకు వివాహమైంది. తామిద్దరినీ





పోషించుకోవడానికై భర్త ఉదయాన్నే బయలుదేరి పొరుగూరు వెళతాడు. తిరిగి రావలసిన సమయానికి రాలేదు. సూర్యుడు అస్తమించాడు. పక్షులు గూళ్ళు చేరుకున్నాయి. మేతకు వెళ్ళిన జంతువులు ఇళ్ళకు చేరుకున్నాయి. రాత్రి చంద్రుడు ఉదయించాడు.

అయినా ఇంకా ఇల్లు చేరని భర్త కోసం ఆమె ఆవేదన చెంది అతడి రాకకోసం వ్యాకులపడుతోంది. మనో వేదన పాట రూపం దాల్చింది.

"నిన్ను చూచింది లేదు... నిన్ను మరచింది లేదు... నీతోడు కన్నుమూసింది లేదు... కన్ను తెరిచింది లేదు... నీ తోడు" భావగర్భితంగా పాట ముగించి రాఘవరాంవైపు ప్రశ్నార్థకంగా చూశాను. ఎనిమిది మంది నాయికలలో మొదటివారెవరో తెలుసుకోవడానికి అతడు ఆలోచనలోపడ్డాడు. ఐదు నిమిషాలు గడిచాయో లేదో అరచినంత పని చేశాడు.

"ఆమె పేరు పోషిత భర్తృక! భర్తచేత పోషింపబడేది. భర్తసంపాదనపై ఆధారపడి జీవించేది. భర్త రాకకోసం పున్నమి చకోరిలా ఎదురుచూసేది ఆమె మాత్రమే అవుతుంది. అవునా! వేదేహీ!" ఆనందంగా చూశాడు. నేను 'ఔన'ని తల ఊపడం ఆలస్యం...నా కుడిచేయి అందుకుని పెదవులకందించాడు. సన్నని మీసకట్టు స్పర్శ ఒంటిని జలదరింప చేసినా... చేయి విడిపించుకున్నాను.

"స్టాప్! శ్రీవారూ! ఈ రాత్రికింతే! రేపు రాత్రి రెండవ ప్రశ్నతో మా ఇంట మొదటి మూడు రాత్రులు పూర్తవుతాయి. పడుకోండి! గుడ్‌నైట్!" మంచానికి మరోవైపు తిరిగి లైట్ ఆర్పివేశాను. మరునాడు రాత్రి రెండవ నాయికను వర్ణించాను. అభినయించాను.

"ఆమె కూడా పోషితభర్తృక లాంటిదే! సంపాదన కోసం ఉదయాన్నే బయలుదేరి వెళ్ళిన భర్త రాకకోసం కనులుకాయలు కాచేలా చూస్తుంది.చంద్రుడు ఆకాశంలో ఉదయించాడు!

బాగా పొద్దుపోయిన తరువాత బాగా అలసిసొలసి పోయిన భర్త ఇంటికి తిరిగివస్తాడు! అతడి శరీరంపై ఏవేవో సువాస నలతో శృంగారపు చిహ్నాలు కనిపిస్తాయి.తనే లోకమని భావించే ఏకపత్నీవ్రతుడు తన భర్త కాదని అనుమానిస్తుంది.

అతడి ప్రవర్తనను శంకిస్తుంది. ఆలస్యానికి కారణమడుగుతంది. శృంగార చిహ్నాలెక్కడివని, ఎలా వచ్చాయని ఆరా తీస్తుంది. 'నీ మేన సరసాల చిన్నెలు... అవి ఏ కొమ్మ కొనగోటి ఆనవాలు...' అని నిలదీస్తుంది. 'దోబూచులాడితి నీతోనే... అవి ఈ కొమ్మ గురుతులు కాబోలు...' అని సమర్థిస్తాడు.

'నేను నమ్మనులే... నీ మాటలు... అవి కమ్మని పన్నీటి మూటలు...' అనగానే ఆమె అంతరంగంలో అనురాగానికి నిర్వచనాలైన రాధామాధవులు సాక్షాత్కరిస్తారు. మరి ఆమె ఎవరో?" ఓరకంట రాఘవ రాంను చూశాను.

"సందేహం లేదు! భర్త తనకు మాత్రమే అంకితం కావాలని, స్వంతం కావాలని, ఆకాంక్షించే, ఆరాధించే, శాసించే ఆమె 'ఖండిత' అవుతుంది"

మంచి పాత్రలకే

'ఎక్కడికి పోతావు చిన్నదానా' సినిమా విజయం తర్వాత నందితాశ్వేత తనదైన ప్రభావం చూపగల పాత్రలవైపే దృష్టి సారించింది.

'నన్ను వదిలి నీవు పోలేవులే' సినిమాకు సంతకాలు చేసిన నందిత తర్వాత ఇప్పుడు మరో తెలుగు సినిమాకు పచ్చజెండా ఊపింది.

నితిన్ సరసన 'శ్రీనివాస కల్యాణం' సినిమాలో నటిస్తుంది. గత చిత్రంలో ఆమె నటన చూసిన దర్శకుడు ఈ సినిమాలో ఓ హీరోయిన్‌గా అవకాశం ఇచ్చాడు. నందితకు కూడా పాత్ర బాగా నచ్చిందని ఆమె సన్నిహితులు పేర్కొన్నారు.



నేను ఔనని తలపంకించగానే రాఘవరాం చేతులు నా భుజాలపైకి పాకడంతో మా ఇంట మూడు రాత్రులు ముచ్చటగా గడిచిపోయాయి.

మా అత్తవారింట మూడు నిద్రలు ప్రారంభమైనాయి. అత్తామామయ్యలు నన్ను కూతురిలా చూసుకోవడం ప్రారంభించారు. చిన్నవాళ్ళయిన మరిదీ, ఆడబడుచు నా చుట్టూ తిరుగుతూ కబుర్లు చెబుతూనే ఉన్నారు. వారిని తప్పించుకొని ఏకాంత సేవకు ఆయన బెడ్‌రూమ్ చేరుకునే సరికి రాత్రి పదకొండు దాటింది. “డియర్! ఇప్పుడు మూడవ కావ్య నాయిక గురించి అడగవూ?”

పాలగ్లాసుతో గదిలోకి ప్రవేశించడం ఆలస్యం... నన్ను భుజాలు పట్టి మంచం మీద కూర్చోబెట్టి అడిగాడు. “స్వామీ! అంత తొందరెందుకు? ఇప్పుడేగా వచ్చింది?” చిరాకుపడడం గమనించి నెమ్మదిగా అన్నాను.

“అది కాదు... డియర్! త్వరగా పందెం గెలిస్తే నీ వాడనౌదామని ఆశ!” నీళ్ళు నమిలి ఓరగా చూశాడు. అతడి ఆత్రుతకు నవ్వు వచ్చింది. నిజమే! ఇంకా ఆరు రాత్రులున్నాయి.

“బుద్ధిగా.. దూరంగా కూర్చుంటే... నేను మూడవ కావ్యనాయిక గురించి చెబుతాను. సరేనా!” ఆయన నుండి దూరంగా జరిగాను.

“అలాగే... డియర్! అడుగు!” ఆదుర్దా గొంతులో తొంగిచూసింది.

“ఆమె కూడా భర్త చాటు భార్యే! భర్తే తన సర్వస్వమని, ఏకపత్నీవ్రతుడని భావించే భార్యే! సంపాదన కోసం బయటకు వెళ్ళి రాత్రి బాగా ప్రొద్దు పోయేంతవరకూ రాకపోతే మరో భామిని దగ్గరకు వెళ్ళాడేమోనని అనుమానిస్తుంది.

కానీ మల్లెలతో, సంపెంగలతో, సన్నజాజులతో తిరిగి వచ్చిన భర్త వానికోసం తానెక్కడ తిరిగిందీ, ఎలా సంపాదించిందీ చెప్పడంతో ఆమె అనుమానం పటాపంచలవుతుంది. ఆమె కళ్ళలో పశ్చాత్తాపంగా ఆనందబాష్పాలు జాలువారుతాయి” అని ముగించాను. “ఈ సందర్భంగా నేను ఓ పాట పాడనా?” రాఘవరాం అకస్మాత్తుగా అన్నాడు.


“పాడండి! మహానుభావా! అంతకంటే భాగ్యమా?” నేను ప్రోత్సహించాను.

“సందేహించకుమమ్మా... రఘురాము ప్రేమను సీతమ్మా! ఒకేబాణమూ...ఒకటేమాట... ఒక్కభామకే రాముని ప్రేమా...” మంద్రంగా హాయిగా సాగిన ఆ గానంలో క్షణంనన్ను నేను మరిచిపోయాను.

“ఆ కావ్యనాయికపేరు...కలహాంతరిత! అవునా!” సందిగ్ధంగా చూశాడు. నేను ఔననగానే స్పర్శించాల్సిన మూడవస్థానం కోసం వెదకసాగాడు.

“పెదవులు, హృదయం తప్పఎక్కడైనాముట్టుకోవచ్చు!” చిన్న క్లూ ఇచ్చాను. ముఖాన్ని రెండు చేతుల్లో పొదిగి చెక్కిళ్ళపై పెదవులానించి క్షణకాలం నన్ను పరవశింపచేశాడు.నాల్గవరాత్రి వచ్చేసింది. నాల్గవ కథానాయిక ప్రస్తావన వచ్చింది!

“ఆ కథానాయికను సంకేత స్థలానికి రమ్మని ప్రియుడు కబురుపంపుతాడు. తాను అక్కడకు వచ్చేస్తున్నానని... సాధ్యమైనంత త్వరగా రమ్మని చెబుతాడు. నిర్ణీత సమయానికి ముందే ఆమె సంకేతస్థలానికి చేరుకుంటుంది.



ప్రియునిరాకకోసం ఎదురు తెన్నులు చూస్తుంది. అదికార్తీక మాసపు పున్నమి రాత్రి!

“వస్తాడు నా రాజు... ఈ రోజు... తానె వస్తాడు నెలరాజు ఈరోజు కార్తీక పున్నమి వేళలోన... కలికి వెన్నెల కెరటాలపైన...” నా పాటకు పరవశించి కనులు మూసుకున్న అతడి సమాధానం కోసం ఎదురు చూడడం నా వంతయింది! “శ్రీవారూ!” భుజాలు కుదిపి ఈ లోకంలోకి రప్పించాల్సి వచ్చింది!

“అమందానంద కందళిత హృదయారవిందంతో ఆ కథానాయిక పేరుచెప్పేస్తున్నాను... కాచుకో! ఆమె పేరే విప్రలబ్ధ! అవునా!”

సంతోషంగా నావైపు చూశాడు రాఘవరాం. నేను ఔననగానే నావీపు చుట్టూ రెండు చేతులు వేసి సున్నితంగా హృదయానికి హత్తుకొని క్షణకాలం కౌగిలి మాధుర్యం చవిచూపి దూరంగా జరిగాడు.

మరునాడు ఐదవ కథానాయిక ప్రస్తావన రానే వచ్చింది. అదే అత్తవారింట నా మూడవ రాత్రి!

“ఆమెను ప్రేమించిన ప్రియుడే భర్త అవుతాడు. వారిద్దరి ప్రేమ ఫలించి భార్యాభర్తలౌతారు. పనిమీద పొరుగూరు వెళ్ళిన భర్త రాకకోసం ఎదురుచూస్తోంది. సూర్యుడు అస్తమించి సంజె చీకట్లు ముసురుకున్నాయి.చక్కగా అలంకరిచుకుని పడకగదినిసర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది భర్తకై ఎదురుచూస్తోంది.

'కొమ్మల గువ్వలు గుసగుసమనినా... రెమ్మ గాలులు ఉసురుసురివినా నీవువచ్చేవని...నీ పిలుపే విని... కన్నుల నీరిడి కలియజూచితిని...”

దగ్గరవుదామని తాపత్రయపడుతున్న తన ఆరాధనా దైవాన్ని దూరంగా ఉంచుతున్నందుకు 'గడియయేని ఇక విడిచిపోకుమా... ఎగిసిన హృదయము పగులనీకుమా!' గుండెగొంతుల్లోకి వచ్చేయడంతో గద్గద స్వరంతో రాఘవరాం ఒడిలో తలదాచుకుని ఉండిపోయాను. అతడు కూడా అంతే ఆర్ద్రంగా జవాబు చెప్పాడు నా చెవిలో... “ఆమె పేరే వాసన సజ్జిక” అనడం వినిపించింది.

“ప్లీజ్ ! వైదేహీ కంట్రోల్ యువర్ సెల్ఫ్! నేనెప్పుడూ నీ వాడినే! గడియ కూడా నిన్ను విడిచి ఉండలేనివాడినే! ఈ పందెం మనిద్దరికీ విడదీయలేని బంధంతో బంధిస్తుంది సుమా! అదే శాశ్వతమైన దాంపత్యబంధం అవుతుంది!” కొనగోటితో నా చెక్కిళ్ళపై జాలువారే కన్నీటి బిందువులు తుడిచేశారు.

మిగిలిన మూడురాత్రులు మా ఇంట్లో జరగడంతో నా జీవితంలో నవరాత్రి సంబరం చేసుకుంది.

మా మేడమీది గదిలో...సర్వసాధారణ శోభనపు గదిలో ఆరవ కథానాయిక ప్రస్తావన రానే వచ్చింది!

“ఆమె కోరుకున్నవాడినే వివాహం చేసుకుంది. అతడి ప్రేమ, సంపాదన తన స్వంతం కావాలనుకుంది. వ్యాపారం నిమిత్తం అత్తామామలనుండి వేరు చేసి మరో ఊరిలో కాపురం పెట్టింది.

సంపాదనకోసం వెళ్ళిన భర్త ఎప్పుడు

ఇంత కాలానికి నేను చేసిన వ్యవసాయరంగ సూచనలను అంగీకరించిన కేంద్ర బడ్జెట్ ఇది.

-స్వామినాథన్, వ్యవసాయరంగ నిపుణుడు

వస్తాడో, ఎప్పుడు తన సంపాదన తనచేతిలో పెడతాడోనని ఎదురుచూస్తోంది. భర్త తను గీచిన గీటు దాటరాదు తన మాటను జవదాటరాదని తన చెప్పు చేతల్లోనే ఉండాలని ఆరాటపడుతోంది.

'మీరజాలగడా... నా యానతి వ్రత విధాన మహిమన్... సత్యావతి... మీరజాలగలడా... "నేను పాడడం పూర్తి చేయడం ఆలస్యం రాఘవరాం వెంటనే జవాబు చెప్పాడు... 'ఆమె స్వాధీనపతిక' అని!

అంతటితో ఆగలేక నేటి వధువుల మనోభావాలు ఆవిష్కరించాడు. "వైదేహీ! నాడు అష్టవిధనాయికలలో ఒకరుమాత్రమే భర్తను అధీనంలో ఉంచుకునేస్వాధీన పతిక! మరి నేడో పెళ్ళయిన ఎందరో యువతులు స్వాధీన పతికలవుతున్నారు. ఎందరో యువకులు భార్యావిధేయులుగా బ్రతుకుతూనే ఉన్నారు" అని నిట్టూర్చాడు రాఘవరాం. ఏడవ కథానాయిక మా మధ్యకు వచ్చేసింది. అది ఎనిమిదవ రాత్రి...

"ఆమె అద్భుత సౌందర్యరాశి! ప్రియుని మెప్పు పొందాలని అందంగా అలంకరించుకుని ఏకాంత స్థలానికి బయలుదేరింది. కన్నుల విందుచేసే సింగారంతో ప్రియుని సాన్నిహిత్యంకోసం సంకేత స్థలంలో నిరీక్షిస్తుంది.

ఆమె అసాధారణ సౌందర్యానికి ప్రకృతి పులకించిపోయింది. దూరంనుండి వస్తోన్న ప్రియుని హృదయం పరవశించింది. ఆమె గమనించకుండా... అతడు దరిచేరాలని... "నేను ముగించేంతలో మరో పాటతో రాఘవరాం ప్రియుని గొంతు పారవశ్యంతో వినిపించాడు. "ఖయ్యూము కొలిచేసాకీవి నీవే... కవి కాళిదాసు శకుంతల వీవే కవి విశ్వనాథ చెలి కిన్నెరుంది... మా బాపిరాజు శశికళ ఉంది!

సాహిత్యంలో ఎందరో నాయికల్ని నీ ముందుంచిన ఆమె పేరు చెప్పలేనా! ఆమే... అభిసారిక! అవునా!" నా దగ్గరకు వచ్చేశాడు... మరో స్పర్శకోసం!

రాఘవరాం చేతులు నా నడుం చుట్టూ బిగుసుకున్నాయి. క్షణకాలమే!

ఆఖరి రాత్రి వచ్చేసింది. ఎనిమిదవ కావ్య నాయిక గురించి చెప్పగలడో లేదో అనుమానమొస్తోంది. ఏడు రాత్రులుగా అతడి చేతులు గిలిగింతలు పెట్టిన స్థానాలన్నీ ఆ స్పర్శ మళ్ళీ మళ్ళీ కావాలనుకుంటున్నాయి. "చెప్పు డియర్! ఎనిమిదవ కథానాయిక గురించి. ఆమె పేరు కూడా చెప్పి నిన్ను నా స్వంతం చేసుకుంటాను!" రాఘవరాం.

బుద్ధిమంతుడిలా చేతులు కట్టుకున్నాడు.

"ఆమె కూడా అందమైనదే! అంతకంటే అందంగా అలంకరించుకున్నదే! తనకు మనసిచ్చిన వాడు, తను మెచ్చినవాడు రమ్మన్న సంకేత స్థలానికి బయలుదేరింది! మంచమలయమారుతాలు' తొలి వెన్నెల సోనలు విరహాగ్నిని రాజుకొలుపుతున్నాయి.

అలముకున్న చందన గంధలేపనాలు ఆ అగ్నిని చల్లార్చలేకపోతున్నాయి.

ఇంతలో దూరంలో ప్రియుని పాట వినిపించింది.... అదే...." ప్రశ్నార్థకంగా చూశాను.

"విరహము కూడా సుఖమే కదా... నిరతము చింతన మధురమె కాదా వియోగ వేళల విరిసే ప్రేమల... విలువలు కనలేవా?"

అతడి రాకకోసం ఆరాటపడే, విరహాగ్నిలో రగిలిపోతూ అతడి శీతల కరస్పర్శకోసం నిరీక్షించే అష్టవిధకథానాయికలలో ఆమే ఆఖరు కథానాయిక. ఆమె పేరు విరహోత్కంఠిత' అవునా!" అమితానందంతో నా కళ్ళల్లోకి కళ్ళుపెట్టి చూశాడు.

నేను ఔననగానే అతడు చేసిన శృంగార చేష్టలన్నీ కళ్ళముందు కదలాడాయి. బుగ్గలు సిగ్గుతో ఎరుపెక్కాయి. ఔనని తలాడించి నేనే అతడి స్వంతమని చేతులు సాచాను.

అంతే! పందెం గెలిచాననే అమితానందంతో నా పెదవులను కదలనీయలేదు. సర్వాంగాలను తన బిగికౌగిలితో స్తంభింపచేశాడు. లైట్లారిపోయాయి.

యుగాలు క్షణాలైనాయి! మెలకువ వచ్చేసరికి బారెడు పొద్దెక్కింది.

హాయిగా అభ్యంగనస్నానం చేసి కురులారబెట్టుకుంటూ మేడమెట్లు దిగి వస్తున్న నన్ను చూసింది. "ఇప్పుడు నిజంగా శోభనం జరిగిన పెళ్ళి కూతురిలా ఉన్నావే!" అమ్మ అభిమానంగా అన్నది.

"అవునమ్మా! ఎనిమిది రాత్రుల శోభనం ఒక్క రాత్రే జరిగిపోయింది. మీ అల్లుడుగారు నవరాత్రులు ఒక్క రాత్రిలోనే చూపించాడమ్మా!" అనకుండా ఉండలేకపోయాను!

ఆత్రుతగా ఉంది

అమ్మ లిజితో కలిసి నటించే అవకాశం కోసం ఎదురుచూస్తున్నానని, అందుకు ఎంతో ఆత్రుత పడుతున్నానని కూతురు కళ్యాణి ప్రియదర్శన్ చెప్తున్నది. "నాకు చిన్నప్పటినుంచి హీరోయిన్ అవ్వాలన్న కోరిక ఉంది.

మా నాన్న పెద్ద దర్శకుడు కాబట్టి అదేమంత కష్టం కాదని సాధారణంగా అనుకుంటారు. కాని, హీరోయిన్ కావాలనుకుంటున్నానని నాన్నకు చెప్పినప్పుడు, చిత్రరంగంలో నేనేంటో నిరూపించుకున్నాకే నాతో కలసి సినిమా చేస్తానని చెప్పారు.

నాన్నకు సినిమా తీయడం అంటే ఎంతటి నిబద్ధత వుందో దీన్నిబట్టి తెలుస్తుంది. మా నాన్నే నాకు స్ఫూర్తి" అని చెప్పింది.



అంతా రాజకీయమే

దక్షిణాన గుజరాతీయం

తమిళనాడులో గుజరాతీ జనాభా తగినంత వుంది. తమిళనాడులోని ద్రవిడ పార్టీల రాజకీయంగా దూరంగా వున్నారు ఇప్పటివరకు.

అటువంటి గుజరాతీయులు బి.జె.పి. అధ్యక్షుడికి ఇప్పుడు గుర్తుకువచ్చారు.

వారందరినీ ఒక వేదికమీదికి తెచ్చే ఆలోచన బి.జె.పి.చేస్తున్నది.వీరందరికీ వారి గతచరిత్ర గుర్తుచెయ్యటం బి.జె.పి. ఉద్దేశ్యం.

నేడు తమిళనాడులో కనిపించే ఆ గుజరాతీయుల 600 సంవత్సరాలక్రితం, సోమనాథ్ దేవాలయంమీద విదేశీ ముస్లిమ్‌లు దండయాత్ర చేసినప్పుడు, ప్రాణాలు అరచేతపట్టుకుని దక్షిణానికి వెళ్ళిపోయినవారు.

వారు పలు దక్షిణ రాష్ట్రాలలో స్థిరపడినా, తమిళనాడులో మాత్రమే మంచి వ్యాపారులుగా ఎదిగారు. అలా వ్యాపారం చేసుకుంటూ, కష్టపడి, తమిళనాడులో స్థిరపడినవారిని తమ వైపుకు తిప్పుకుని బి.జె.పిని తమిళనాడులో ఎదిగేందుకు నిచ్చెనగా వాడుకోవాలన్నది అమిత్ షా ఆలోచన. ◆

మేం వెళ్తున్నాం... మీరు రండి

ఢిల్లీ నగరం నడిబొడ్డున రాజకీయ పార్టీలన్నింటికీ బంగళాలున్నాయి. అవన్నీ ప్రభుత్వ బంగళాలు. ఆ బంగళాలను ఎంతకాలానికి లీజు ఇచ్చారు,ఎంత ఆదాయం వస్తున్నది ఎవరికీ తెలియదు. పైగా ఢిల్లీ నగరం బాగా ఇరుకైంది. సెక్యూరిటీని పెంచాల్సివచ్చింది.

పార్టీ కార్యాలయాల ముందు హడావుడి ఎక్కువైంది. అందువల్ల బి.జె.పి. కేంద్రంలోకి రాగానే సొంతంగా పార్టీ కార్యాలయాన్ని విడిగా నిర్మించుకుంది. నేటివరకు వున్న బంగళాని ప్రభుత్వానికి ఇచ్చేస్తున్నట్టు ప్రకటించింది.

బి.జె.పి. కొత్త ఆఫీసుకి స్థలం ఇచ్చిన రోడ్డులోనే మిగిలిన పార్టీలకు స్థలాలు కేటాయించారు. కాని ఏ పార్టీ కూడా బిల్డింగ్ కట్టుకోలేదు.

కాని తాము అశోక రోడ్డులోని బంగళాని ఖాళీచేయగానే కాంగ్రెస్ పార్టీమీద ఒత్తిడిపెంచి, చాలాకాలంగా ఆ పార్టీ ఆఫీసువున్న అక్బర్ రోడ్డు ఆఫీసు బంగళాని వెనక్కి ఇచ్చేలా ఒత్తిడి పెట్టాలన్నది ఆలోచన. ◆

బ్రహ్మచారులే మేలు

నాలుగైదేళ్ళక్రితం బ్రహ్మచారులుగా వున్న నలుగురైదుగురు శక్తివంతమయిన ముఖ్యమంత్రుల పేర్లు చర్చించేవారు.

వారిలో జయలలిత మరణించింది. మాయావతి వెనకపడిపోయింది. నవీన్‌పట్నాయక్ రాజకీయంగా ఇబ్బందుల్లో వున్నాడు. ఇక తిరుగులేని నేతగా నిలిచింది మమతా బెనర్జీమాత్రమే. ఈలోగా ఆమెకు పోటీనా అన్నట్టుగా ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదిత్య నాథ్‌దాస్ పేరు బయటకు వస్తున్నది. ఆయన బ్రహ్మచారే కాదు. సన్యాసదీక్ష తీసుకున్నవాడు కూడా.

అందుకు భిన్నంగా అందరి అభిప్రాయాలూ విని, మంత్రులు అందరినీ మాట్లాడనిచ్చి ఆ తర్వాత నిర్ణయాలు తీసుకునే ముఖ్యమంత్రి అయ్యాడు యోగీ ఆదిత్యనాథ్.

అందుకే మంత్రులు, అధికారులు అంతా హ్యాపీగా వున్నారు. ఇలా బ్రహ్మచారులు, సన్యాసులు పాలకులు ఐతే రాష్ట్రాలు, దేశం బాగుపడుతుంది అనుకుంటున్నారువారు. ◆

బడ్జెట్ గోల

కేంద్ర బడ్జెట్ సమర్పించిన ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీకి ఆందోళన పెరిగేలా చేశాయి పరిస్థితులు. నిజానికి ఈ బడ్జెట్ మెరుగైన బడ్జెట్. దేశ ప్రజలకు మేలుచేసే బడ్జెట్. ప్రతిపక్షాలు కూడగట్టగా విమర్శించని బడ్జెట్.

ఐతే నా బడ్జెట్ ఆధారంచేసుకుని ఎన్.డి.ఎ. మిత్రపక్షాలు చేపట్టిన మాటల యుద్ధం అరుణ్ జైట్లీ బడ్జెట్‌విశేషాలను పక్కదోవ పట్టించింది.

ఆంధ్రప్రదేశ్‌కి అన్యాయంజరిగిందని చంద్రబాబునాయుడు ఎత్తిన గళం, ఆయన పార్టీ ఎమ్.పిలు పార్లమెంట్‌లో చేసిన నిరసన ప్రదర్శనలు, ఆ విషయం అందిపుచ్చుకుని అకాలీదళ్, శివసేనల నిరసన గళాలు జాతీయ మీడియాలో ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

అరుణ్‌జైట్లీ ఇచ్చే వివరణలకు మీడియా స్థానం ఇవ్వలేనటువంటి పరిస్థితి. ఆ ఇరకాటంలోకి నెట్టబడిందే నా చివరి బడ్జెట్ అంటూ అరుణ్ జైట్లీ వాపోతున్నాడు. మరో బడ్జెట్ సమర్పించే అవకాశం అరుణ్‌జైట్లీకి లేదు.

ఆ సమయానికి ఎన్నికలు వచ్చేస్తాయి. మహా సమర్పించినా అది కేవలం ఓట్ ఆన్ ఎకౌంట్ మాత్రమే అవుతుంది. ◆

నడిపేది ఎవరు

గుజరాత్‌లో బి.జె.పికి గట్టి పోటీ ఇవ్వటం, రాజస్థాన్ ఉపఎన్నికల్లో విజయం సాధించటం తర్వాత నరేంద్రమోడీ హవా తగ్గిందనే అభిప్రాయం ప్రతిపక్షాలకు కలిగింది.

గట్టిగా పనిచేస్తే అధికారం మనదే అనుకుంటున్నారు వారు. ఐతే ఆ ప్రతిపక్ష నావను ఎవరు నడిపించాలన్నదే పెద్ద ప్రశ్న.

మేము రాహుల్‌గాంధీని అధ్యక్షుడిగా ఎన్నుకున్నాం. అయనే నరేంద్రమోడీని ఢీకొనగలిగిన వీరుడు అని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. రాహుల్‌నేతృత్వం కింద మేము పని చెయ్యలేం అంటున్నారు సీనియర్ ప్రతిపక్ష నేతలు.

శరద్‌పవార్ వంటివారు తన సీనియారిటీకి గుర్తింపు ఇవ్వాలని కోరుకుంటుంటే, నన్ను నేతగా పెట్టుకోండి అని ములాయంసింగ్ యాదవ్ అంటున్నాడు.

మమతా బెనర్జీని ముందుపెట్టటానికి మిగిలిన పార్టీలు సిద్ధంగా లేవు.

ఐతే ఇప్పుడు నరేంద్రమోడీని ఢీకొనేందుకు తగిన ప్రతిపక్ష అభ్యర్థి కరువయ్యాడు. ◆

మైత్రి కొనసాగుతుందా!

ఆంధ్రప్రదేశ్‌లో టి.డి.పి., బి.జె.పి. మైత్రి కొనసాగుతుందా! లేదా!! అనేది గత వారం రోజులుగా మీడియాలో నడుస్తున్న చర్చ.

ఆ చర్చలు ఛానెళ్ళరేటింగ్ పెంచుకునేందుకు పనికొస్తాయేమో కాని వాస్తవాన్ని బయటకు తెచ్చేందుకు పనికిరాదు.

2014లో ఆ రెండు పార్టీలూ ఎందుకు జత కట్టాల్సి వచ్చిందో అవే పరిస్థితులు నేటికీ రాష్ట్రంలో నెలకొనివున్నాయి.

రాబోయే ఎన్నికలకు ముందు చేసుకునే సీట్ల ఒప్పందంలో పైచేయికోసం రెండుపార్టీలూ తెలివిగా పావులు కదుపుతున్నాయి.

అందుకే ఒకరేమో మా రాష్ట్రానికి అన్యాయం జరిగిందని గగ్గోలుపెడుతుంటే మరొకరేమో ఇవ్వాల్సినవన్నీ ఇచ్చాం, ఇంకా ఇస్తాం అంటూ సముదాయిస్తున్నారు. వీరి కోపతాపాలు ఆంధ్రుల ఇబ్బందులను తీర్చవు. అవి తీరాలంటే బహిరంగ హెచ్చరికలు సరిపోవు.

రెచ్చగొట్టి, చల్లబరచి, వెనక్కి లాగటం అన్నీ ఒకరి డైరక్షన్‌లోనే సాగటమే విశేషం.

యువ క్రికెట్ సంచలనం

అండర్ 19 వరల్డ్‌కప్ క్రికెట్ ఛాంపియన్స్ ఇండియా.న్యూజీలాండ్‌లో జరిగిన ఈ పోటీలో ఒక్క మ్యాచ్‌కూడా ఓడిపోక సెమీ ఫైనల్స్‌లో పాకిస్తాన్‌ని, ఫైనల్స్‌లో ఆస్ట్రేలియాని చిత్తుగా ఓడించి ప్రపంచ కప్‌ని కైవసం చేసుకున్న భారత్ జట్టుకు కెప్టెన్ పృథ్వీషా.

ఇప్పుడు ప్రపంచ క్రికెట్ మొత్తం భారతదేశానికి మరో లిటిల్ ఛాంపియన్ దొరికాడు అంటూ పొగుడు తోంది. సునీల్ గవాస్కర్‌తో మొదలైన లిటిల్ మాస్టర్ టైటిల్‌ని ఆ తర్వాత టెండూల్కర్ కొనసాగిస్తే,ఇప్పుడు ఆ ఇద్దరి వారసత్వాన్నీ అందిపుచ్చుకున్న క్రికెటర్‌గా జేజేలు అందుకుంటున్నాడు పృథ్వీషా.

క్రికెట్ ఆటగాళ్ళను చూస్తే అంత ఎత్తున, ఇంత లావుగా, బలంగా, దృఢంగా కనిపిస్తారు. వయసు 19 ఏళ్ళలోపే అయినా అటువంటి బలాఢ్యులేజట్టులో కనిపిస్తారు. అటువంటివారిని తన మాటమీద నడి పిస్తూ,ఆ గుంపులో కనిపించీ, కనిపించనంత ఎత్తులో అందరినీ ఏకతాటిమీద వుంచి గెలుపులు అందిస్తున్న పృథ్వీషాని చూసి మరో విరాట్ కోహ్లీ దొరికాడు ఇండియాకి అన్నారు.

విరాట్‌కోహ్లీకూడా గతంలో అండర్ 19 వరల్డ్ కప్‌ని భారత్‌కి గెలిపించిన కెప్టెన్. ఆ తర్వాత భారత్ జట్టులో స్థానం, ఆపైన ఇప్పుడు భారత్ సీనియర్ టీమ్ కెప్టెన్. పృథ్వీషా ఆ వరుసలో అలాగే పైకి వచ్చి తీరతాడన్నది అందరి నమ్మకం.

18 ఏళ్ళకే ప్రపంచమంతా గుర్తించే స్థాయికి ఎద గటం అంత సులువైన విషయం కాదు. ఎంత కృషి, ఎంత మద్దతు వుంటేగాని అది సాధ్యం కాదు. అటు వంటి మద్దతునిచ్చే తండ్రి దొరకటమే పృథ్వీషా అదృష్టం. ఆ తండ్రి పేరు పంకజ్‌షా.

కొడుకు నాలుగవఏట పంకజ్‌షా భార్య పోయింది. తల్లిలేని కొడుకును తాను దగ్గరికి తీసి ఓదార్చటమే కాదు- తల్లి లేని లోటు లేకుండా పెంచుతానన్న వాగ్దానం కొడుక్కి మనసులో చేశాడు.

ఆరేళ్ళ వయసులో చెక్క బ్యాట్, ప్లాస్టిక్‌బంతితో క్రికెట్ ఆడుతూ, బంతిని బలంగా, దూరంగా కొడు తున్న కొడుకును చూసి ఇక అతన్ని క్రికెటర్‌గా చెయ్య టమే లక్ష్యంగా పెట్టుకున్నాడు.

ఇక అక్కడినుండి ఆ తండ్రి కొడుకును ఎంత కష్టపెట్టాడో లెక్కలేదు. కొడుకు పడుతున్న కష్టం చూసి ఎంతగా దుఃఖించాడో లెక్కలేదు. అయినా కొడుక్కి తాను పెట్టిన లక్ష్యం అందుకోవటంకోసం మొత్తం జీవితాన్నీ త్యాగంచేశాడు. తాను చేస్తున్న చిన్న వ్యాపారాన్ని వదులుకున్నాడు.



పృథ్వీషా

పృథ్వీషా కుటుంబం నివాసం ముంబయి నగరపు వెలుపలిభాగంలోని విరార్‌లో. అక్కడినుండి తొలి లోకల్‌రైలు ఉదయం 4.30గంటలకు బయలుదేరు తుంది. ఆ సమయానికల్లా అన్నీ తయారుచేయాలి. వంటచేసి, స్కూల్ బ్యాగ్ సర్ది, క్రికెట్ కిట్ భుజాన వేసుకుని తండ్రీ, కొడుకు బయలుదేరేవారు.

లోకల్ ట్రైన్ ఎక్కి గంటన్నర ప్రయాణంతర్వాత దిగి, క్రికెట్ అకాడమీకి శిక్షణకెళ్ళేవాడు పృథ్వీషా.

పృథ్వీషా పొట్టి. అతని సైజుకు తగ్గ ప్యాడ్స్ దొరికేవి కావు. పెద్దవాళ్ళ ప్యాడ్స్ కొని వాటిని తండ్రి సహాయంతో తన సైజుకు కత్తిరించుకుని కట్టుకుని ఆడేవాడు. క్రికెట్ కిట్ కొనుక్కోవటం కూడా ఒక రకంగా ఆ కుటుంబానికి గగనమే.

అయినా తండ్రి పంకజ్ షా వెంటవుండి నడిపిం చాడు. స్కూల్ స్థాయి ఆటల పోటీలో ఐదేళ్ళక్రితం ఒక కొత్త రికార్డు సృష్టించాడు. ఏకంగా ఒక్కడే 546 పరుగులు సాధించటం నాటి సంచలనం.

అతని ఆట తీరు, క్రికెట్ నైపుణ్యం గమనించిన ముంబయి పెద్దలు శిక్షణకోసం ఇంగ్లాండ్ పంపిం చారు. ఇప్పటికే రెండుదఫాలుగా ఇంగ్లండ్‌లో శిక్షణ తీసుకున్నాడు. 16 ఏళ్ళ వయసులో 36 లక్షల కాంట్రాక్ట్ మీద సంతకం చేశాడు పృథ్వీషా.

ఒకప్పుడు సునీల్ గవాస్కర్, రాహుల్ ద్రావిడ్, వీరేంద్ర సెహ్వాగ్ వంటివారు ఎండార్స్‌చేసిన ఎస్.జి. సంస్థ కాంట్రాక్ట్ పృథ్వీషాకి దక్కింది.

17 ఏళ్ళ వయసు వచ్చేసరికి ముంబయి జట్టులో స్థానం సంపాదించాడు.ఏకంగా సెమీఫైనల్స్‌లో ఆడే జట్టులో బ్యాట్స్‌మెన్ అయ్యాడు.

తొలి ఇన్నింగ్స్‌లో తక్కువకే అవుటైనా రెండవ ఇన్నింగ్స్‌లో సెంచరీచేసి తొలి మ్యాచ్‌లోనే రంజీట్రోఫీ సెంచరీ సాధించినవాడయ్యాడు. తొలిమ్యాచ్‌లోనే మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు.

దులీప్ ట్రోఫీ పోటీలో కూడా పాల్గొన్న తొలి పోటీలోనే సెంచరీ సాధించి సచిన్ టెండూల్కర్ సర సన నిలబడ్డాడు. అక్కడినుండి వరుసగా సెంచరీలే చేశాడు పృథ్వీషా. వరుసగా ఐదు సెంచరీలు, ఆడిన తొలి వన్ డే పోటీలో సెంచరీ... ఇలా రికార్డులన్నీ తిరగ రాయటం మొదలుపెట్టాడు.

2018 ప్రపంచకప్ పోటీలకు పంపే భారత్ జట్టుకు కెప్టెన్‌గా పృథ్వీషానిఎంపికచేశారు. పోటీలలో అతను ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్‌గా సాధించిన సెంచరీ, ఆపైన జట్టును నడిపిన తీరు చూస్తే ఆ వయసులోనే ఎంతో పరిపక్వత కలిగిన క్రికెటర్ కనిపిస్తాడు.

పృథ్వీషాలోని టాలెంట్ చూసిన చాలామంది ప్రశంసించి వదలలేదు. భుజంతట్టి నడిపించారు. సహాయం అందించారు.

ముంబయిలోని ఒక శివసేన ఎమ్.ఎల్.ఎ. 2009లోనే పృథ్వీషాకి ఒక ఫ్లాట్ కొనిచ్చాడు.బాంద్రా క్రికెట్ అకాడమీకి వీలైనంత దగ్గరగావుండేవాకోలాలో ఆ ఫ్లాట్ ఇచ్చాడు.అదిఅతని జీవితాన్ని మార్చివేసింది. ఆ తర్వాత క్రికెట్ స్కాలర్‌షిప్ వచ్చింది. ఫలితంగా ఆ తండ్రీ కొడుకుల కష్టాలు తగ్గాయి.

నిద్ర, ఆహారాలు మాని తన క్రికెట్‌కోసం తండ్రి చేసిన త్యాగం మరువలేనంటాడు పృథ్వీషా.

తాను మైదానంలో ఆడుతుంటే చెట్టుకింద దూరంగా కూర్చుని, మైదానం మట్టి పీలుస్తూ, అన్ని రకాల ఇబ్బందులు భరించిన తండ్రి ముఖం గుర్తుకు వచ్చినప్పుడల్లా మరింతగా కష్టపడి ఆడాలని అను కునేవాడు పృథ్వీషా.

ఇప్పుడు తండ్రి కల ఫలించింది. పృథ్వీషా టీనేజ్ సంచలనం అయ్యాడు. పృథ్వీషా వరల్డ్ కప్ గెలిచిన భారత్ అండర్ 19 జట్టు కెప్టెన్. అతనిలోని ఆట గాడిని మెచ్చి ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్‌వారు ముంబయిలోని ఖరీదైన బాంద్రాలో ఇచ్చిన ఫ్లాట్ పృథ్వీషా కోసం ఎదురుచూస్తోంది.

న్యూజీలాండ్‌నుండి వరల్డ్ కప్‌తో భారత్‌కి వచ్చిన ఆ జట్టుకు ఘనస్వాగతం లభించింది.

అందరి అభినందనలు, బి.సి.సి.ఐ. నగదు బహు మతి,ప్రపంచ క్రికెట్ జట్టులో సభ్యత్వం...అన్నీ అతని ఇన్నాళ్ళ కష్టానికి ప్రతిఫలం. యువప్రతిభావంతుడైన క్రికెటర్ పృథ్వీషా భారత్ జట్టులో స్థానం సంపాదించ టానికి అట్టే కాలం పట్టకపోవచ్చు.

వీరి అందాల రహస్యాలు



వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ నేటితరం హాటెస్ట్ సెలబ్రిటీల సౌందర్య రహస్యాలు తెలుసుకుని వాటిని ఆచరించి తాము కూడా అనుసరించి సదరు అందాల రూపం స్వంతం చేసుకోవాలని ఉవ్విళ్ళూరుతుంటారు.

ప్రియాంకచోప్రా మాదిరిగానో, అమీజాక్సన్ లాగానో తమనుకూడా అందంగా మార్చేయగలరా అని సెలబ్రిటీలకు అందాలు దిద్దే ప్రొఫెషనల్స్‌ను అడుగుతుంటారు.

చాలామంది ఏ ఒక్క మ్యాజికల్ క్రీమో లేకపోతే డీలక్స్ ఫేషియల్‌లో తన రూపాన్ని పూర్తిగా మార్చేయగలదా అని అడుగుతుంటారు. ఇవన్నీ తమ చర్మ, కేశాల సమస్యలు పరిష్కరించి సౌందర్యానికి మెరుగులు దిద్దగలవని భావిస్తుంటారు.

సదరు క్రీమో, సౌందర్యానికి మెరుగులు దిద్దే ఫేషియల్సో తమ రూపాన్ని ఆసాంతం మార్చేసి సెలబ్రిటీల సరసన నిలబడగల ధీటయిన అందమయిన రూపం ఇవ్వగలవని ఆశపడతారు.

టెలివిజన్‌లలో, వెండితెరపై కనపడే స్టన్నింగ్ రూపం దక్కుతుందనుకుంటారు. కాని, ఫేవరెట్ బ్యూటీ ఐకాన్‌ల మాదిరి మారగల ఏకైక రహస్యం అంటూ ఏదీ వుండదు.

అసలు సిసలు వాస్తవం మంచి చర్మం కావాలంటే అందుకు తగిన హార్డ్‌వర్క్ కావాల్సివుంటుంది. అది సెలబ్రిటీలు కావచ్చు, ఇల్లాళ్ళు, టీనేజర్లు, అమ్మలు, అమ్మమ్మలు ఎవరైనా కావచ్చు.

రెడ్ కార్పెట్ పరవడానికి వీలయిన చర్మం కావాలంటే క్రమంతప్పకుండా చర్మసంబంధిత వైద్య నిపుణులను కూడా సంప్రదిస్తుండాల్సిందే.


చర్మం రంగు, రూపూ అన్నీ మారిపోయి నిగనిగలాడాలన్న తహతహ అయితే వుంటుందేమో కాని, అటువంటివారు సంవత్సరంలో ఏ ఒక్కసారో డెర్మటాలజీ విజిట్‌కు వెళతారు.

ఏదయినా సమస్య ఉన్నప్పుడు వెళ్ళడం, ఆ సమస్య తగ్గినతరువాత మానేయడం లేదూ మహా అయితే ఇంకోసారి వెళతారు- అంతే!

ప్రొఫెషనల్‌ను కలుస్తారు

మొటిమలు, మచ్చలు అని ఫీలయ్యేవాళ్ళు ఆరంభంలోనే నిపుణుల సలహాతో వాటికి ఉద్వాసన పలకాలని భావించరు. బాగా మచ్చలుపడి, చర్మానికి తీవ్రమైన హాని జరిగాక కాని వెళ్ళరు.

ఇటువంటి శాశ్వత మచ్చలను తొలగించి చర్మానికి పునరుత్తేజం ఇవ్వాలంటే చికిత్స లోతుగా జరగాల్సిన అవసరం ఉంటుంది. ఎన్నోసార్లు వెళ్ళాల్సివుంటుంది. ఇటువంటి చర్మానికి మరమ్మతుచేయకుండా వదిలేస్తే సమస్య మరింత జటిలం అయి, ఒక్కోసారి జరిగిన హాని శాశ్వతంగా వుండిపోతుంది.







ఈ విషయంలో సెలబ్రిటీలు చాలా అప్రమత్తంగా వుంటారు. క్రమంతప్పకుండా చర్మవైద్యనిపుణులను, ఇతర బ్యూటీ ప్రొఫెషనల్స్‌ను కలుస్తుంటారు. ఒక్కోసారి ఈ విజిట్స్ ప్రతి వారం వుంటుంటాయి కూడా. ముఖంమీదో, మెడమీదో పడే ముడతలు, ఫైన్‌లైన్స్‌కు ఎప్పటికప్పుడు అవసరం అయిన చికిత్స తీసుకుంటుంటారు.

డెర్మటాలజిస్ట్‌ను సంప్రదిస్తారు

మొండి మొటిమల తాలూకు ఆనవాళ్ళు అంత త్వరగా పోవు. అవి కొద్దిరోజులకే నయం కావు. దీర్ఘకాలిక విజిట్స్ వుంటుంటాయి.

అప్పాయింట్‌మెంట్స్ మిస్సవరు. ఏ చర్మసమస్య వున్నా డెర్మటాలజిస్ట్‌తో కనెక్ట్ కావాలి. సెలబ్రిటీల మెరుపులీనే చర్మరహస్యం అవే.

చిన్న సమస్యేకదా అదే పోతుందిలే అనే అలక్ష్యం చేయడం గ్లామర్ ప్రపంచంలో కనపడదు.

నిపుణులు సూచించిన చికిత్సలను తు.చ. తప్పక పాటిస్తుండాలి. ఏదైనా సూటవలేదనుకుంటే, ఫలితం కనపడడం లేదనుకుంటే స్వంతంగా లేబుల్స్ చదివేసి వాడే ఉత్పత్తుల్ని గబుక్కున మార్చేయకూడదు. చికిత్స చేసే నిపుణుల్ని ఉత్పత్తి సరిపడకపోవడం గురించి తరచుగా సంప్రదించాలి.

మంచి కమ్యూనికేషన్ ఉన్నప్పుడు సమస్య ఇట్టే పరిష్కారం కాగలదు. అలాగే వారు సూచించినవాటిని క్రమంతప్పక కొనసాగించాలి.

చర్మం లేదా శిరోజాల పరిరక్షణ క్రమంలో సింపుల్ ఫేస్‌వాష్‌నుంచి, మాయిశ్చరైజర్, క్రీమ్స్ వంటివి ఏవయినా క్లయింట్ల ఫిర్యాదులను బట్టి సూచించవచ్చు.

ఈ చిన్న చిన్నవాటినుంచి లేజర్ ఫేషియల్స్ దాకా అవసరం కావచ్చు. రెడ్ కార్పెట్ లుక్ కావాలనుకునే వారికి అందుకు తగినట్లు అవకాశాలు ఉంటాయి.

విభిన్న చికిత్సలు

లేజర్ టెక్నాలజీ, రేడియో-ఫ్రీక్వెన్సీటైటనింగ్ ప్రక్రియ,బొటొక్స్, ఫిల్లర్స్ వంటివన్నీ కూడా అందుబాటులో ఉన్నాయి.

సెలబ్రిటీలు అందరూ తమ రూపాన్ని మెయిన్‌టెయిన్ చేయడానికి ఏవోక చికిత్సలను అవసరాన్ని బట్టి తీసుకుంటుంటారు.

Courtesy : You & I

అంతేకాని ఏ బ్యూటీ ఐకాన్ కూడా ఓ నెల సింపుల్ ఎక్స్‌ట్రాక్షన్‌తో కాని, రోజుకో రెండుసార్లు హిమాలయ హెర్బల్ ఫేస్‌వాష్ లాంటిది వాడేసో రూపాన్ని మార్చేసుకోలేరు, మెయిన్‌టైన్ చెయ్యనూ లేరు. వారి అత్యధిక భాగం పని అందంగా కనిపించే ప్రయత్నాలు సాగించడం, తమ శరీరంపై ఎప్పటికప్పుడు గొప్ప పెట్టుబడులు పెట్టుకోవడం.





లేజర్లు, ఫిల్లర్లు ఆరంభించడం లేదా యవ్వనవంతమైన రూపం కోసం టైటనింగ్ చేయించుకోవడం ఆరోగ్యదాయకము కాదు అనేది చాలామంది అభిప్రాయం. కాని, ఈ అభిప్రాయం పూర్తిగా తప్పు.

యవ్వనరూపం కోసం ప్రయత్నించే చికిత్సలవల్ల ఎటువంటి ఇతర ప్రభావాలూ ఉండవు.

వయస్సు పెరిగిన ప్రభావం సెలబ్రిటీల చర్మంపై ఏమాత్రం కనపడకపోవడానికి కారణంచర్మ సంబంధిత చికిత్సలను పరిరక్షణలో భాగంగా ముందస్తుగా ఆరంభించడమే.



అంతేకాని, ప్రతి సెలబ్రిటీకి ఏ ఒక్క చికిత్సతోనూ మెరిసిపోయే చర్మం సాధ్యపడదు.

విభిన్న వ్యక్తులకు విభిన్న చికిత్సలు సూటవుతాయి. అందుకే, ఏ చికిత్స సూటవుతుంది అన్నది తెలుసుకోవటానికి ముందుగా అనేక కన్సల్టేషన్లు కావాల్సి వుంటుంది. సూర్యకిరణాలు, కాలుష్యం, అధిక వేడి వంటివి మనదేశంలో చర్మానికి ఇబ్బందులను కలిగించే ప్రధాన కారకాలు.

కనుక, వీటినుంచి ముందుగా చర్మాన్ని పరిరక్షించుకోగలగాలి. అప్పుడే తారామణులమాదిరి అందం స్వంతం అవుతుంది.

కె.హర్షిత

"అవును తల్లీ. నువ్వే మా ఆశాదీపానివి.నీకేమన్నా జరిగితే మేము తట్టుకోగలమా? ధైర్యంగా ఉండమ్మా. మేమంతా ఉండగా భయమెందుకు. నువ్వీ అంతఃపురం దాటి బయటికి రావద్దు. భద్రత మరింత పెంచుతాం" అంటూ రాజగురువు మున్నలూరు కృష్ణశాస్త్రిని చూసి "తను మరీ బెదిరి పోతోంది. మీర యినా చెప్పండి గురువర్యా" అన్నారు రాజావారు.

"అవును రాకుమారీ. మీకు ఇరవై అయిదో ఏట ప్రవేశించాకే శత్రువుల నుండి ప్రాణగండం ఉందని శాస్త్రం చెబుతోంది. దానికింకా మూడు మాసాల వ్యవధి ఉందిగాబట్టి ఎలాంటి భయాలూ వద్దు. ఎందుకైనా మంచిది ఆ స్ఫటికమాలను మెడలోంచి తీసి పక్కన పెట్టమ్మా" అన్నాడు కృష్ణశాస్త్రి.

మనిషిలో మనిషి

"లేదు లేదు" అంది వెంటనే సంజనా.

"సదా దీన్ని గళసీమనే ఉంచమని సత్యానంద స్వామీజీ మరీమరీ ఆనతిచ్చారు. దీన్నిలాగే ఉండ నీయండి" అంది సంజనా.

రాజావారు ఏ ధ్యాసలో ఉన్నారోగాని కృష్ణశాస్త్రి హెచ్చరిక పట్టించుకోలేదు. కాని కార్తికేయ ఆశ్చర్యంగా చూశాడు. కృష్ణశాస్త్రివంటి పండితుడు అనుభవశాలి వృధాగా ఏ మాటా చెప్పడు. స్వామీజీ ఇచ్చిన మాలను తీసేయమని ఏ ఉద్దేశంతో చెప్పాడు...?!

కృష్ణశాస్త్రి కూడా ఏదో చెప్పాడేగాని ఆయన మనసులో చాలా సందేహాలుత్పన్నమవుతున్నాయి. దేనికీ ఖచ్చితమైన సమాధానంగాని ఆధారంగాని లేదు. శత్రువు ఎవడు? వాడి వ్యూహం ఏమిటి?

ఏమాశించి రాకుమారికి ప్రాణహాని తలపెడుతున్నాడు. తెరవెనక ఏదో జరుగుతోంది. అదేదో తెలీక చీకట్లలో వెదుకులాడుతున్నట్టుంది అంతా. తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. ఈలోపల సూర్యప్రకాశ వర్మ కూడ సంజనాకు ధైర్యం చెప్పే ప్రయత్నం చేశాడు.



E-mail: Suryadevaranovelist@gmail.com

"కాఫీ టిఫిన్లు తీసుకున్నావా ఇంకాలేదా?" అడిగాడు కార్తికేయ.

"ఆకల్లేదు కార్తీ. తల భారంగా ఉంది. కళ్ళు తిరుగుతున్నాయి. కాసేపు పడుకుంటాను" అంది. ఆవులింతలు వస్తున్నాయి ఆమెకు. కళ్ళు అరమూతలు పడుతున్నాయి.

"ఎక్కువ టెన్షన్ పడుతున్నావు, అందుకే నీరసం. ఓకే లేచాక భోజనం చేయొచ్చు. ప్రశాంతంగా రెస్ట్ తీసుకో" అన్నాడు కార్తికేయ.

పాన్పుమీద పడుకుంది సంజనా.

కార్తికేయ చేతిని వదల్లేదు.

"నన్నొదిలి ఎక్కడికీ వెళ్ళకు కార్తీ. నా పక్కనే కూచో.నాకుధైర్యంగాఉంటుంది" అంది.

"ఓకే ఇక్కడే ఉంటాను నిద్రపో" చెప్పాడు.

మగతగా నిద్రలోకి జారుకుంటోంది సంజనా. కార్తికేయను అక్కడే వదిలి బయటికొచ్చేశారంతా. రాజావారితోబాటు మున్నలూరు కృష్ణశాస్త్రి, సూర్యప్రకాశవర్మ ముగ్గురూ వరండా చివరికొచ్చి నిలబడి పరిస్థితిని చాలాసేపు చర్చించారు.

సంజనా నిద్రపోగానే కార్తికేయ కూడాబయటికొచ్చి వారితో జాయినయ్యాడు. వచ్చేముందు అంతఃపుర పరిచారికలు ఆరుగుర్ని అనుక్షణం కనిపెట్టి చూడమని సంజనా వద్ద ఉంచి వచ్చాడు.

వాస్తవానికి ఆ ఉదయం శివాలయంలో ప్రత్యేక పూజలు చేయించి మొదటి శుభలేఖను శివసాన్నిధ్యంలో ఉంచి రావలసివుంది. ఆ పైన శుభలేఖల్ని పంచాల్సివుంది.



సూర్యదేవర రామ్మోహనరావు

జరిగిన కథ

కార్లో వెళుతున్న సంజనాను ఓ వ్యక్తి బైక్ మీద ఫాలోఅవడం చూస్తాడు కార్తికేయ.

పిస్టల్‌తో ఆ బైక్ టైర్‌ని షూట్ చేస్తాడు.

బైక్ మీద ఉన్న వ్యక్తి పడిపోతాడు. సంజనా తనని బావా అని సంబోధించడం ఆశ్చర్య మేస్తుంది కార్తికేయకు. సంజనాకు,కార్తికేయకు రాజావారిమాటమీద వివాహముహూర్తాన్ని నిర్ణయిస్తారు మున్నలూరు కృష్ణశాస్త్రి.

తాము కూర్చున్న గదిలోని టేబుల్‌కింద వైర్‌లెస్ హియరింగ్‌బగ్‌ఒకటి కనబడుతుంది కార్తికేయకు. అది ప్రత్యర్థులవని అని చెప్పిదాన్ని నాశనం చేస్తాడు కార్తికేయ.


మిగతాచోట్ల కూడా వెదికితే మరోపది హియరింగ్ బగ్‌లు బయటపడతాయి.

ఇటువంటి సమయంలో వివాహం వాయిదా వేసుకుందామని కార్తికేయ అంటే మున్నలూరు కృష్ణశాస్త్రి సంజనా ఒప్పుకోరు.

సంజనా పైకి చెప్పకపోయినా ఆమెను మృత్యుభయం వెంటాడుతుంది. సంజనా మెడలో వున్న స్వామి సత్యానంద ఇచ్చిన స్ఫటికమాల ఓ రోజు ఉదయం ఆమె లేచేసరికి సిందూరవర్ణంలోకి మారుతుంది. అది చూసి భయపడుతుంది సంజనా.

ఆమెకు ధైర్యం చెబుతాడు కార్తికేయ.

తర్వాత జరిగేది చదవండి.



దేశవిదేశాల్లోని సంస్థానాధీశులు బంధుమిత్రులకు పోస్ట్‌లో పంపించాలి. ఇక పర్లాకిమిడిలోను చుట్టుపక్కల నగరాలు పట్టణాలకు శుభలేఖల్ని మనుషుల ద్వారా పంపించాల్సి ఉంది. కార్తికేయ అభ్యర్థనమేరకు ఆ పనులు ప్రస్తుతానికి ఆపేశారు రాజావారు. అంతఃపురానికి భద్రత రెట్టింపుచేశారు.

ఆ రోజు మధ్యాహ్నం నిద్రలేచినతర్వాత అంతా వత్తిడి చేయటంతో ఎలాగో భోజనంచేసింది సంజనా. తిరిగి మగతగా పడుకుంది.

మువ్వలపట్టీలు ఘల్లుఘల్లున సద్దుచేస్తుండగా ఎప్పుడూ హుషారుగా తిరిగే యువ రాణి అలాస్తబ్దుగా బెడ్‌మీద పడుండటం చూస్తుంటే పరిచారికలకు చాలా బాధగా ఉంది. ఏం జరగనుందో అర్థంగాక కొట్టుమిట్టాడుతున్నారంతా.

"భోజనంచేసి పడుకున్న సంజనా తిరిగి లేవనే లేదు. మూడయింది... నాలుగయింది. క్రమంగా సంధ్యా సమయమైంది ఎంత తట్టిపిలిచినా ఉలుకూ పలుకూ లేదు. అంతా కంగారుపడుతున్నారు.

ఆందోళన పెరిగిపోయింది. ఏమైంది? ఏమైంది? ఎవరికివారే తర్కించుకొంటున్నారు. ఎందుకైనా మంచిదని ఫ్యామిలీ డాక్టర్‌కి ఫోన్ చేశారు రాజావారు.

ఈలోపల -సూర్యాస్తమయం అయింది.

పడమర అస్తమించాడు సూర్యుడు.

అప్పుడు... సరిగ్గా అప్పుడు.

ఉన్నట్టుండి తనుకుతానుగా లేచి కూచుంది సంజనా. చుట్టూ అందర్నీ ఎవరో తెలీనట్టు వెర్రి చూపులు చూసింది. అంతలో ఏదో భీకరదృశ్యాన్ని చూసి షాకయినట్టుగా ఒక్కసారిగా కెవ్వున అరిచి వెనక్కి వాలిపోయింది. అంతే ఇక లేవలేదు. ఎంత పిలిచినా లేవలేదు. ఆమె ఎంత గట్టిగా అరిచిందంటే ఆమె అరుపుతో ప్యాలెస్ మారుమ్రోగింది.

గుండెలు ఝల్లుమన్నాయి అందరికీ.

సరిగ్గా ప్యాలెస్‌లో లైట్లు వెలిగిన కొద్దిసేపటికి ఫ్యామిలీ డాక్టర్ వచ్చి సంజనా బాడీని చెకప్ చేశాడు. నాడి కొట్టుకుంటోంది. శ్వాస ఆడుతోంది.

హార్ట్‌బీటింగ్ నార్మల్‌గా ఉంది. బాడీ ఫంక్షనింగ్ యథావిధిగా ఉండి స్పృహకోల్పోవటం ఏమిటో డాక్టర్‌కి అర్థంకాలేదు. కోమాలోకి వెళ్ళిపోయిందేమోనని సందేహంకూడా ఏర్పడింది. జబ్బేమిటో తెలీకుండా వైద్యం చేయటం ఎలా?

వయస్సుదేముంది

ఓ ఏడాది వయస్సు పెరిగిందంటే అమ్మా యిలు అందునా సెలబ్రిటీలు 'అమ్మో' అను కుంటూదాన్ని దాచేసేప్రయత్నం చేస్తుంటారు.

కాని ఈ మధ్య ముప్ఫయ్ రెండో పడిలో పడ్డ శృతీహాసన్‌కు మాత్రం వయస్సు బెంగ లేనేలేదట. పైగా సంఖ్యలలెక్కలుగట్టడం 'సిల్లీ'అంటోంది.

"వయస్సు అనేది కేవలం ఓ నెంబర్ మాత్రమే. ప్రతి వాళ్ళ గురించిన ప్రస్తావనలోనూ ఓ బ్రాకెట్ కట్టేసి దాన్లో వయస్సు ఎందుకు పేర్కొంటారో నాకు అర్థంకాదు.

ప్రతి పుట్టినరోజుకూ మరపురాని మెమరీలు వుంటుంటాయి.నేను సహనంగా ఉండడాన్నిబాగా నేర్చుకున్నాను. ఇంతకుముందుతో పోల్చితే ఈ విషయంలో ఎంతో మెరుగయ్యా" అంటూమెరుపు వంటి నవ్వులు రువ్వింది శృతీహాసన్.



డాక్టర్ సలహా మేరకు సంజనాను వెంటనే పెద్ద ఆస్పత్రికి తరలించారు. అరడజను మంది డాక్టర్లు పరీక్షించారు. బాడీ మొత్తం స్కానింగ్ తీశారు.

తలభాగాన్ని ఎక్స్‌రే తీశారు. అర్ధరాత్రి దాటే సరికి రిపోర్ట్స్ వచ్చాయి.

కాని ఆశ్చర్యం.

నమ్మలేని నిజం.

ఏ రిపోర్టు చూసినా డాక్టర్లకు ఎలాంటి డిఫెక్టు కన్పించలేదు. ఒకటికి పదిసార్లు చెక్‌చేశారు. ఎలాంటి లోపం లేదు.

అంతా నార్మల్‌గా ఉంది.బాడీ ఫంక్షనింగ్ యథా విధిగా ఉండగా స్పృహలో లేకపోవటం ఏమిటి? తమవంతు ప్రయత్నం చేశారు.

ప్రయోజనం లేకపోయింది.

నిద్రపోతున్నట్టు పడుకుంది సంజనా.చాలాసేపు చర్చించుకొని డాక్టర్లు ఒక నిర్ధారణకొచ్చారు.

ఇది చాలా అరుదైన కేసు. నూటికో కోటికోగాని సంభవించదు. మాట్లాడుతూ మాట్లాడుతూనే తెలివితప్పి కోమాలోకి వెళ్ళిపోతారు.

వైద్యశాస్త్రానికే సవాలు విసిరే విచిత్రమైన వ్యాధి ఇది. ఏ మందులూ పనిచేయవు. ఈ కోమా స్టేజి నుండి ఎప్పటికి బయటపడతారంటే చెప్పలేం. నెల పట్టొచ్చు. సంవత్సరం పట్టొచ్చు.

కొన్ని సంవత్సరాల తర్వాత అనూహ్యంగా స్పృహ లోకి రావచ్చు. అంతవరకూ ద్రవాహారాన్నిస్తూ బాడీని కాపాడుతుండటం తప్ప మనం ఏమీ చేయలేం" అంటూ చేతులెత్తేశారు డాక్టర్లు.

మరునాడు సంజనాను ప్యాలెస్‌కు తీసుకువచ్చే శారు. సంజనాకు ద్రవాహారాన్ని ఇస్తూ సదా కనిపెట్టి చూసేందుకు ఇద్దరు నర్సుల్ని పంపించారు డాక్టర్లు.

రాకుమారి పరిస్థితికి ప్యాలెస్‌అంతటా విషాదం అలుముకుంది. ముఖ్యంగా రాజా విష్ణుచంద్ర గజపతి మహదేవ్ వారి దుఃఖానికి అంతులేదు.


శుభకార్యంజరగవలసినతరుణంలో ఈ అశుభం ఏమిటో అంతుబట్టక కొట్టుమిట్టాడుతున్నారాయన.

ఇటుచూస్తే కార్తికేయ పరిస్థితి అనూహ్యంగా ఉంది. సంజనా భయపడుతూనే ఉంది.

చివరికి భయపడినట్టు అయింది. తనను ఒంటరిని చేసి కోమాలోకి వెళ్ళిపోయింది. 'నన్నుదాటిగాని చావు నీ దరిచేరదు' అంటూ మాటిచ్చాడు. కాని ఏం చేయలేకపోయాడు.

ఎందుకిలా జరిగింది? ఎలా కాపాడుకోవాలి.

ఇదే ధ్యాసతో కుమిలిపోతున్నాడు కార్తికేయ.



సంజనా కోమాలోకి వెళ్ళిపోయిన మరుసటిరోజే రాజా వారు స్వామిసత్యానందగారికి ఫోన్ చేశారు. ఈ విపత్కర పరిస్థితిలో ఆయనే ఏదన్నా మార్గం చూపిస్తారని ఆశ. కాని స్వామి ఫోన్‌లో దొరక లేదు. స్విచ్ ఆఫ్ చేయబడుంది.

పీఠానికి ఫోన్‌చేస్తే స్వామి కోయంబత్తూరు వెళ్ళారని తెలిసింది. వరసగా ప్రయత్నిస్తూనే ఉన్నారు. నాలుగోరోజు స్వామీజీ లైన్‌లోకొచ్చారు.

"ఆయుష్మాన్‌భవ. ప్రభువులు సడన్‌గా ఫోన్ చేశారు. విశేషాలేమిటి? వరాన్వేషణ అయిందా?

వరుని జాతకం ఫ్యాక్స్‌లో పంపించమన్నాను. పంపించారా? అంతా బాగానే ఉందిగదా?" అంటూ పరామర్శించారు స్వామీజీ.

"ఏం బాగాలేదు స్వామి. మూడు రోజులుగా మీ కోసం ఫోన్ చేస్తుంటే ఇప్పటికి దొరికారు" అన్నారు రాజావారు.

"రాజావారు క్షమించాలి ఇక్కడ కోయంబత్తూరులో పక్షం రోజులపాటు అఖండ చండీయాగం నిర్వహించేందుకు పీఠాధిపతులు మఠాధిపతులు సంకల్పించారు. ఆ పనుల్లో బిజీగా ఉండి నాలుగురోజులుగా ఫోన్‌స్విచ్ఛాఫ్‌లో ఉంచాను. ఈరోజే యాగం ఆరంభమైంది. ఇంతకీ ఏమైంది?" అన్నారు స్వామీజీ.

రాజావారు జరిగిందంతా పూసగుచ్చినట్టుచెప్పారు రాకుమారి కోమాలో ఉన్న సంగతి విని స్వామీజీ చాలా బాధపడ్డారు.

ఈ సంభాషణ జరుగుతున్నప్పుడు మున్నలూరు కృష్ణశాస్త్రి కార్తికేయ అంతా రాకుమారి మందిరంలోనే ఉన్నారు."అరెరే.. ఎంతపని జరిగింది. వరుడ్ని ఎంపిక చేసి శుభలేఖలు కొట్టించాక ఇలా జరిగిందంటే ఒకటి వరుడి జాతకదోషమై ఉండాలి.

లేదా మీరనుకుంటున్నట్టు శత్రువు ఎవడో కక్ష సాధించేందుకు ఏదో ప్రయోగం చేసుండాలి.

కనీసం స్ఫటికమాల ప్రమాదాన్ని సూచిస్తూ ఎర్ర బారినప్పుడైనా మీరు వివాహ ప్రయత్నం ఆపాల్సింది" అన్నాడు స్వామీజీ.

"అదే అర్థంగావటంలేదు స్వామీజీ. మా కుమార్తె చేతనారహితంగా పడుండటం చూస్తుంటే మా గుండె తరుక్కుపోతోంది. మీరు వెంటనే ఒక పరి ఇక్కడికి వచ్చివెళ్తే బాగుంటుంది. డాక్టర్లు చేతులెత్తేశారు. మీరే ఏదన్నా దారి చూపాలి" రిక్వెస్ట్ చేశారు రాజావారు.

"ప్రభువులు క్షమించాలి. ఇక్కడ యాగం పరిసమాప్తి జరిగేవరకు మాకు కదిలే పరిస్థితిలేదు.

మీరు కంగారు పడకండి. యాగం ముగియగానే నేను బయలుదేరి సరాసరి పర్లాకిమిడి వస్తాను. రాకుమారికేమీ కాదు. నన్ను నమ్మండి" అంటూ నాలుగు ధైర్యవచనాలు చెప్పి ఫోన్ ఆపేశాడు స్వామీజీ.

రాజావారికి ఏం చేయాలో పాలుపోలేదు. ఇంకా పక్షంరోజులు ఆగితేగాని స్వామి సత్యానంద పర్లాకిమిడి రారు.

అంతవరకు తన గారాలపట్టి ఇలా

సామాన్యుడు గొంతువిప్పి మాట్లాడటం రాజస్థాన్‌తో మొదలైంది... అక్కడి ప్రజలు బి.జె.పి.కి తలాక్ చెప్పారు. -శత్రుఘ్నసిన్హా, బి.జె.పి. ఎం.పి.

శవంలాగా పడుండక ఇక తప్పదా! దుఃఖం ముంచు కొనివస్తోంది రాజగురువు కృష్ణశాస్త్రి స్వామీజీ ఫోన్‌లో ఏం చెప్పాడో విని విభ్రాంతిచెందాడు.

"వరుని జాతకదోషమా... నా జ్యోతిషాన్ని తప్పు పట్టడమే పనిగా పెట్టుకున్నాడా స్వామీజీ.

వధూవరులిద్దరివీ అద్భుతమైన జాతకాలు. పర్ఫెక్ట్ మేచ్. తెరవెనక ఏదో నడుస్తోంది.

సూత్రధారి ఎవడోగాని మనకి అర్థంగాకుండా అన్నిజాగ్రత్తలూ తీసుకున్నాడు.బహుశా స్వామీజీ ఈ విషయాన్ని చాలా తేలిగ్గా తీసుకునుండాలి. వైధవ్యయోగం లేదని ఎంత చెప్పినా వినకుండా తాంత్రిక క్రతువు జరిపించింది ఆయన.

దాంతో రాకుమారి ఎవరో ఎలా ఉంటుందో అందరికీ తెలిసిపోయేట్టు చేసిందీ ఆయనే. ఆ క్రతువు మూలంగానే సిద్ధుడు ఇచ్చిన రక్షాకవచంలాంటి తులసిమాలలను రాకుమారి పోగొట్టుకున్నారు. ఇవన్నీ తప్పని నేను వేలెత్తి చూపలేదు.

ఆయనమాత్రం నా జ్యోతిషాన్ని తప్పుపట్టడం విచిత్రంగా ఉంది. ప్రభూ నా మాట వినండి. ఇప్పటికయినా యువరాణి మెడలోని స్ఫటికమాలను తొలగించండి'' అంటూ హెచ్చరించాడు కృష్ణశాస్త్రి.

కృష్ణశాస్త్రి మాటల్లో ఆవేదన తెలుస్తోంది.


రాజావారు సంజనావంక చూశారు.

ఆమె మెడలో స్ఫటికమాల సిందూర వర్ణాన్ని కోల్పోయి ఇప్పుడు స్వచ్ఛంగా తెల్లగా మెరుస్తోంది.

"ఎలా గురువర్యా.... ఈ మాలను తీయొద్దని అమ్మాయే చెప్పింది. స్వామీజీ ఆనతి కూడా అదే గదా'' అన్నారు రాజావారు.

"కావచ్చు. కాని ఈ స్ఫటికమాల ద్వారా ఇక్కడ

> ఒకప్పుడు అవినీతి వ్యవస్థలో అంతర్భాగం... కాని నేడు ప్రజలు, ముఖ్యంగా యువత నిజాయితీని కోరుకుంటున్నారు. -అరుణ్‌జైట్లీ, కేంద్రమంత్రి



జరుగుతున్నదంతా పూజలో అవతలి అజ్ఞాత శత్రువుకు తెలిసిపోతుందని నా ఉద్దేశం. నా అనుభవం వృధాకాదు.వాడి మనుషులు తమ సిబ్బందిలో కలిసిపోయి ఇక్కడ తిరుగుతున్నారు...''

"అంటే మీరు స్వామీజీని అనుమానిస్తున్నారా?''

"ఎంతమాట ప్రభూ! నా ఉద్దేశం అదికాదు. కాని శత్రువు ఈ మాలను తనకు అనుకూలంగా ఉపయోగించుకొంటున్నాడని నా అనుమానం''

అంతవరకూ సంజనా పక్కన కూచుని మౌనంగా వింటున్నాడు కార్తికేయ. ఉన్నట్టుండి పెదవి విప్పాడు. "అవును ప్రభూ! అనుభవం పండిన గురువుగారి మాటల్ని కొట్టిపారేయలేం. తీసేస్తేనే మంచిదేమో చూద్దాం'' అంటూ కృష్ణశాస్త్రి మాటల్ని సమర్థించాడు. అంతేకాదు, తనే స్ఫటికమాలను సంజనా మెడ నుంచి తొలగించి రాజావారి చేతికిచ్చాడు.

రాజావారు ఇంకేం చెప్పకుండా ఆ మాలను ఒక చందనం పెట్టెలో ఉంచి తాళం వేసేశారు.

మంచికో చెడుకో తెలీదుగాని ఈ సంఘటన ప్యాలెస్‌లో మరో విషాదానికి దారితీస్తుందని ఆ క్షణంలో ఎవరికీ తెలీదు.

రాజగురువు మున్నలూరు కృష్ణశాస్త్రి ఆధారం లేకుండా గుడ్డిగా దేన్నీ నమ్మడు. ఆయనలో చాలా సందేహాలు ఉన్నాయి. ఆధారాల్లేవు.

సందేహాలు సాక్ష్యం చెప్పవు. అందుకే రాజావారిని అడగడానికో, చర్చించడానికో ధైర్యం చాలటంలేదు. ఎందుకంటే రాజావారు కూడా ఇంతే. ఆధారం లేకుండా దేన్నీ నమ్మరు.

రాజావారితో జాగ్రత్తగా మాట్లాడాలని కృష్ణశాస్త్రికి అనుభవం నేర్పిన పాఠం. అందుకే మరునాడు ఉదయం కోయంబత్తూరు ఫోన్ చేశాడాయన.

'అక్కడ రామసామి అని ఒక మిత్రుడు ఉన్నాడు. బట్టలమిల్లు ఓనరతను. కోయం బత్తూరులో ఎక్కడయినా పక్షంరోజులపాటు జరిగే అఖండ చండీ యాగం జరుగుతోందా? ఎక్కడ ఎప్పుడు? వివరాలు కావాలయ్యా...' అనడిగాడు.

అర్ధగంట తర్వాత అటునుంచి ఫోన్ చేశాడు రామసామి. అతడు చెప్పిన సమాచారం విని నిర్ఘాంతపోయాడు మున్నలూరు కృష్ణశాస్త్రి.

రామసామి చెప్పిన సమాచారం ఒక్కటే. ప్రస్తుతం కోయంబత్తూర్‌లో ఎక్కడా యాగాలుగాని, హోమాలుగాని జరగటం లేదు. అంటే స్వామి సత్యానంద అబద్ధం చెప్పాడు. ఆయన అసత్యం చెప్పటం మున్నలూరు కృష్ణశాస్త్రి నమ్మలేకపోతున్నాడు.

ఒక దైవపీఠానికి అధిపతయివుండి అనృతం పలకటమా... పలికాడు. ఇది నమ్మశక్యంగాని నిజం.

భలే మంచి అవకాశం

అప్పట్లో 'ఒకడుండేవాడు', 'పటేల్‌సర్' చిత్రాల్లో తళుక్కుమన్న తాన్యాహోప్ గుర్తుందో లేదో కాని, ఈ మలయాళీపిల్ల కన్నడలోకీ ప్రవేశిస్తున్నది.

ఉపేంద్ర నటిస్తున్న 'హోమ్‌మినిస్టర్' సినిమాలో ఈ అమ్మాయి సెకండ్ హీరోయిన్. "హోమ్ మినిస్టర్‌లో నాది ఇండిపెండెంట్ అమ్మాయి పాత్ర.

దక్షిణాదికి చెందినదాన్ని కాబట్టి ఇక్కడి సినిమాల్లో సౌకర్యంగానే ఫీలవుతున్నాను. ఉపేంద్ర గారి సినిమాలంటే నాకు ఎప్పటినుంచో ఇష్టం.

ఆయనతో కలసి నటించడం అంటే ఎగ్జయిట్ అయ్యాను. కాని, ఆయన నేను సౌకర్యంగా ఉండేలా సహకరించారు'' అని తెలిపింది.



స్వామీజీ కుమారశక్తిపీఠం ఆశ్రమంలోనే ఉన్నాడు. రాజావారితో కోయంబత్తూరులో ఉన్నట్టు అబద్ధం చెప్పాడు. రాజావారు ఫోన్ చేస్తారని ముందే తెలిసి వుండాలి. అందుకే మూడు రోజులు ఫోన్ స్విచ్ఛాఫ్‌లోనే ఉంచాడు. ఎందుకు?

రాకుమారి క్షేమంగా ఉండటం స్వామీజీకి ఇష్టం లేదా? అందుకే పట్టనట్టు ఊరుకున్నాడా? ఇక పర్లాకిమిడి వచ్చే ఉద్దేశం స్వామీజీకి లేదా?

రాకుమారి కోమాలోకి వెళ్ళిపోతుందని స్వామీజీకి ముందే తెలుసా? అందుకే ఫోన్ స్విచ్ఛాఫ్‌లో ఉంచాడా? ప్యాలెస్ సిబ్బందిలో కలిసిపోయిన శత్రు మనుషులు స్వామీజీ మనుషులా?

ప్యాలెస్‌లో హియరింగ్ బగ్స్ పెట్టించింది స్వామీజీయేనా? ప్యాలెస్‌కు అజ్ఞాత శత్రువు స్వామీజీయేనా లేక వేరొకడున్నాడా? ఉంటే వాడు ఎవడో ఖచ్చితంగా స్వామీజీకి తెలిసివుండాలి. తామరతంపరగా పుట్టుకొస్తున్న సందేహాలతో కృష్ణశాస్త్రి బుర్ర వేడెక్కిపోతోంది.

ఆలోచించేకొద్దీ తెరవెనక సూత్రధారి స్వామి సత్యానంద అనిపిస్తోంది. కాని నమ్మలేకపోతున్నాడు.

తనే నమ్మలేకపోతున్నాడంటే ఇక రాజావారు ఏం నమ్ముతారు? ఇలాంటి విషయాల్లో తొందరపడకుండా ఆచితూచి అడుగు ముందుకేయాలి. నోరు జారితే పాపం మొత్తం తన పీకను చుట్టుకునే ప్రమాదం ఉంది. పనిచేసే చేదుమందుకన్నా పని చేయని తీపి మందులంటేనే కొందరికి ఇష్టం.



అలాగని మౌనం వహించడానికీ మనసు అంగీకరించటం లేదు. జంటబాసిన పక్షిలా రాకుమారి కోసం విలవిల్లాడుతున్న కార్తికేయను చూస్తుంటే గుండె తరుక్కుపోతోంది.

చీమకయినా హాని తలపెట్టని ధర్మప్రభువు రాజావారు. కుమార్తె కోసం ఆయన పడుతున్న ఆవేదన కంటతడి పెట్టిస్తుంది. అపరంజి బొమ్మలాంటి రాకుమారికి పట్టిన దీనావస్థ చూస్తుంటే గుండె చెరువైపోతోంది.

ఏమి ఖర్మ ఇది. రాజకుటుంబానికి ఎలా సంక్రమించింది? ఏనాటి శాపఫలం? ఈ విషాదం చూడ్డానికి తను ప్యాలెస్‌కి వచ్చాడన్పిస్తోంది. ఎప్పట్నుంచో తన మనసులో ఒక అనుమానం ఉంది.

స్వామీజీ వ్యవహారం చూస్తుంటే తన అనుమానాన్ని బలపరుస్తున్నట్టే ఉంది. ఇప్పుడేం చేయాలి? రాజావారిముందు బయటపెడితే నమ్ముతారా?

స్వామీజీమీద గట్టి నమ్మకం రాజావారికి. తొందరపడకూడదు. ఈ విషయంలో ముందుగా రాజావారి బావమరిది సూర్యప్రకాశవర్మ సలహా తీసుకుంటే మంచిది అనిపించింది.

ఇక ఆలోచించకుండా వీలుచూసుకుని వచ్చి ఒకసారి తనను కలవమని సూర్యప్రకాశవర్మకు కబురు పంపాడు మున్నలూరు కృష్ణశాస్త్రి.

అంతఃపురం వెనకతట్టు బాల్కనీలో కూచుని దిగువన గార్డెన్‌లోకి చూస్తూ దీర్ఘాలోచనలో ఉన్నాడు కార్తికేయ.

ఆ సమయంలో లోన అంతఃపురంలో రాకుమారికి గొంతుగుండా లోనకు ట్యూబ్ పంపించి ద్రవాహారాన్ని పంపిస్తున్నారు నర్సులు, పరిచారికలు ఆరుగురూ సంజనాను కనిపెట్టుకుని అక్కడే ఉన్నారు.

శవంలా పడున్న సంజనాను చూడలేక వచ్చి బాల్కనీలో కూచున్నాడు కార్తికేయ. ఏమి జీవితం ఇది? ఎక్కడ మొదలయింది ఎక్కడ పోతోంది? లోకానికి మేలు చేయాలనుకున్నాడు.

తన మేధస్సుకు పదునుపెట్టి అవిశ్రాంతంగా కృషి చేశాడు. లోకోద్ధరణకు తన జీవితం అంకితమనుకున్నాడు. ఇంతలో అనుకోకుండా సెక్రటరీగా సంజనా తన జీవితంలోకొచ్చింది.

తన ఆరోప్రాణమైంది. తీరాచూస్తే ఆమె ఎవరో కాదు. పర్లాకిమిడి సంస్థాన వారసురాలు యువరాణి మేఘనా సౌందర్యానంద సహనాదేవి.


తన ప్రయోగాలు సక్సెస్ అయ్యాయి. లవ్ సక్సెస్ అయింది. తనకన్నా అదృష్టవంతుడు ఈ లోకంలో లేడు అనుకున్నాడు. ఆ సంతోషం అంతా ఇంతలోనే ఆవిరయిపోయింది. విచిత్రంగా సంజూ మంచాన పడింది. ఇక తన జీవితానికి ఏం మిగిలింది?

కార్తికేయకు అంతా అగమ్యగోచరంగా ఉంది. తన సంజూను కాపాడుకోవటం ఎలా...? సదా ఇదే ధ్యాసలో ఉంటున్నాడు అతడు.

డాక్టర్లేమో నూటికో కోటికో సంభవించే విచిత్రమైన వ్యాధి అంటున్నారు. ఒక్కోసారి అలా కోమాలో ఉండగానే మరణించే ప్రమాదం ఉందంటున్నారు.

ఇంకా ఉంది

కాంగ్రెస్, బి.జె.పిలు రెండూ తాము అధికారంలో ఉన్నప్పుడు కార్పోరేట్‌లు తమ పార్టీలకు మాత్రమే నిధులు ఇచ్చేలా చూస్తాయి.' -సీతారామ్ ఏచూరి, సి.పి.ఎమ్. ప్రధాన కార్యదర్శి



ఎల్లీ అవ్రామ్

గ్రీకు, స్వీడిష్ రూపాన్ని, సంస్కృతిని పుణికి పుచ్చుకున్నది ఎల్లీ అవ్రామ్.

అందం గురించి కదిలిస్తే తన వ్యక్తిగత అభిప్రాయాల్ని అనేకం ఏకరువుపెట్టింది.

▶ **బ్యూటీ ట్రెండ్స్‌ను :** ఎన్నింటినో ప్రయత్నిస్తాను. విభిన్న పాప్ ఐ షాడోలు ట్రై చేస్తుంటా

▶ **నేను అందుకున్న ఉత్తమ బ్యూటీ సలహా:** వీలయినంత సహజంగా ఉండడం ముఖ్యం అన్నది. తాజాగా, సింపుల్ మేకప్ చేసుకున్నప్పుడు నేను ఎన్నో ప్రశంసలు పొందాను

▶ **నాదగ్గర తప్పనిసరిగా ఉండే బ్యూటీ టూల్:** నా ఐ ల్యాష్ కర్లర్. నేను ఎప్పుడూ మస్కారా అప్లయ్ చేసినతరువాత కర్లర్ వాడుతుంటాను. చిక్కని, పొడవాటి ల్యాషెస్ నాకు ఇష్టం

▶ **నేను అనుసరించే బ్యూటీ లగ్జరీ :** గోల్డ్ ఫేషియల్, అసలుసిసలు 24 క్యారెట్ల బంగారంతో చేసేది

▶ **అందం విషయంలో స్ఫూర్తి :** సోఫియా లారెన్ చిన్నతనం నుంచి నాకు స్ఫూర్తి.

ఆమె ఇటాలియన్ అందం అంటే నాకు ఎంతో ఇష్టం. తను ఐ లైనర్ వాడే విధానం నాకు ఎంతో నచ్చుతుంది

▶ **నేను అనుసరించే అందాల కార్యక్రమం :** లామెర్ ఉత్పత్తులు అన్నీ వాడతాను. ఇవన్నీ నా చర్మంపై బాగా పనిచేస్తాయి. ముఖ్యంగా క్లెన్సింగ్ జెల్. ఇదో మ్యాజిక్ మాదిరి పనిచేసి తాజా రూపాన్ని ఇస్తుంది

▶ **నా బెడ్ సైడ్ టేబుల్‌పైన :** లిప్‌బామ్ ఉంటుంది. అప్లై చేస్తుంటాను. అలా నా అధరాల్ని ఎల్లవేళలా మృదువుగా ఉంచుకుంటుంటా

▶ **నా మెడిసిన్ క్యాబినెట్‌లో:** మాయిశ్చరైజింగ్ క్రీమ్‌తోపాటు రోజ్‌వాటర్ ఉంటాయి

▶ **నా హ్యాండ్‌బ్యాగ్‌లో ఎల్లవేళలా ఉండేవి :** ఐ లైనర్, కన్సీలర్, లిప్‌స్టిక్ ఉంటాయి. అవసరాన్నిబట్టి గబుక్కున మేకప్ చేసుకుంటుంటా

▶ **నా బ్యూటీ ఐకాన్ :** ఖచ్చితంగా మా అమ్మే. తను న్యాచురల్ బ్యూటీ. చక్కని మంచి ఫీచర్లతో ఎప్పుడూ అనుకూలమైన ఆలోచనలతో కాంతివంతంగా ఉంటుంది


అనిల్

Facts are many, but the truth is one.



Cambodia

900 years ago, Cambodia was a rich magnificent kingdom. If you visit Cambodia, you can still see the temples and sculptures they built long ago.



Silver Pagoda

In the Silver Pagoda, there is a golden Buddha statue with over 9000 diamonds on it! The statues around it are made of silver, bronze and marble.



Angkor Wat

Angkor Wat is a famous Hindu temple that is built to look like the Hindu holy mountain Meru. Its 5 towers are like mountain peaks and the moat around it is like the ocean! Its bas-relief carvings tell many stories.

Water Festival

Twice a year, the Tonle Sap River changes direction! Cambodians hold boat races during the Water Festival to celebrate.



bas-relief carvings

When the river flows backward, the forest nearby floods. When the river flows forward again, fish are sometimes left stuck in the trees!



Tonle Sap River

Cambodian dance

In Cambodian dance, almost all the dancers are women. Only the role of the monkey is played by a man!



fried insects

In Cambodia, you can have fried insects for lunch!



Try some sam chruk, made of pork and beancurd rolled in rice. You can dip it in fish sauce. The sauce is made by keeping salted fish in a pot for 3 months!

sam chruk

fish sauce

Happiness dies when not shared



రాజకుమార్తె నవ్వింది

ఒక రాజుకొక అందాల కూతురుండేది. ఆమె అందం గురించి పన్నెండు దేశాలలో చెప్పుకున్నారు. అనేకమంది రాజకుమారులామెను పెళ్ళాడతామని వచ్చారు. ఆమె వారిలోఒక్కరినికూడా చూడనైనా లేదు. అసలు సంగతేమిటంటే, ఈ అందాల రాజకుమార్తెకు మనుషులంటే పరమ అసహ్యం.

దానికి తోడు ఆమె ఎన్నడూ నవ్వదు, ఆఖరుకు ఆమె ముఖాన చిన్న చిరునవ్వుకూడా ఎన్నడూరాలేదు. ఎంతేసి గొప్ప రాజకుమారులనూ, అందగాళ్ళనూ తన కుమార్తె నిరాకరించటంచూసి రాజు విసిగిపోయి, తన కుమార్తెను ఎవరు నవ్విస్తే వారికామెనిచ్చి పెళ్ళి చేసి, అర్ధరాజ్యంకూడాఇస్తానని చాటింపు వేయించాడు.

ఆ చాటింపు విని రకరకాల హాస్యగాళ్ళూ, విదూషకులూ, ఇతరులూ నాలుగు దిక్కుల నుంచీ తండోపతండాలుగా వచ్చి, రాజకుమార్తెను నవ్వించటానికి పడరాని పాట్లన్నీ పడ్డారు. కాని వాళ్ళ శ్రమ యావత్తూ వృధా అయింది. రాజకుమార్తె నవ్వనేలేదు.

రాజుగారి ఇంటికి సమీపంలోనే ఒక కాపు నివసిస్తున్నాడు. ఆ కాపుకు ముగ్గురు కొడుకులున్నారు. అతను తన పెద్దకొడుకును పిలిచి "ఒరే, నిన్ను చూసి అందరూ తెగ నవ్వుతారు. రాజుగారింటికి వెళ్ళి, రాజకుమార్తెను నవ్వించావంటే మన పంట పండిందన్నమాటే!" అన్నాడు.

కాపు పెద్దకొడుకు రాజుగారి వద్దకు వెళ్ళి, రాజకుమార్తెను నవ్విస్తానన్నాడు. రాజుగారికి ఏమాత్రమూ నమ్మకం చిక్కలేదు. అయినా ప్రయత్నించమన్నాడు. కాపు పెద్దకొడుకు రాజకుమార్తెను నవ్వించటానికి ప్రయత్నించి, ఓడిపోయినందుకు శిక్షగా మూడు కొరడా దెబ్బలు తిని ఇంటికి చేరుకున్నాడు.

వెంటనే కాపు రెండో కొడుకు తాను ప్రయత్నిస్తానన్నాడు. వాడు చూడటానికే నువ్వు వచ్చేటట్టుంటాడు. వాడికి ఒక కాలు పొట్టీ, మరొక కాలు పొడుగూనూ, అందుచేత వాడు కాలు తీసి కాలు వేసినప్పుడల్లా దిబ్బ ఎక్కి దిగుతున్నట్టుంటాడు.

దానికి తోడు వాడు మాటకారి. అందుచేత తండ్రి వాణ్ణి కూడా రాజభవనానికి వెళ్ళనిచ్చాడు. అయితే వాడి అవతారమూ, మాటకారితనమూ రాజకుమార్తె మీద పారలేదు. వాడుకూడా కొరడాదెబ్బలు తిని ఇంటికి వచ్చేశాడు. ఆ తరువాత కాపు మూడో కొడుకు సంగడు తాను పోతానన్నాడు. వాడికి మామూలు తెలివితేటలు కూడా లేవు, బొత్తిగా ఏ పనీ చెయ్యలేడు. అందుచేత తండ్రి ఒప్పుకోలేదు. కాని సంగడు కాదు కూడదు వెళ్ళితీరాలని బయలుదేరాడు.

వాడు రాజభవనానికి వెళ్ళి "నేను రాజకుమార్తెను నవ్విస్తాను" అని అందరూ అన్నట్టు అనక, తనకేదైనా పని కావాలని అడిగాడు. వాడికి నది నుంచి కావడితో నీళ్ళు చేరవేసే పని ఇచ్చారు.

ఒకనాడు వాడు నదిలో బిందె ముంచేసరికి ఒక పెద్ద చేప బిందెలోకి వచ్చింది. వాడు కావడి ఎత్తుకుని తిరిగివస్తుండగా, ఒక ముసలిది ఒక పెద్ద బాతును వెంటపెట్టుకుని వస్తూ ఎదురుపడింది. ఆ బాతు



మేలిమి బంగారు రంగులో ఎంతో చూడముచ్చటగా ఉన్నది. సంగడామెను పలకరించి, "ఎంత అందమైన బాతు! దాన్ని నాకియ్యరాదా, అవ్వా?" అన్నాడు.

అవ్వ బిందెలో ఉన్న చేపను చూసి, "ఆ చేపనిచ్చి బాతును తీసుకో" అన్నది. సంగడు సంతోషంగా ఒప్పుకున్నాడు. అవ్వ చేపను తీసుకుని బాతును సంగడికిస్తూ, "ఈ బాతు మామూలు బాతుకాదు. దీన్ని ఎవరైనా తాకినప్పుడు, 'అంటుకుని వెంటరా!' అన్నావంటే ఆ మనిషి బాతుకు అంటిల్లా అయిపోయి, తప్పించుకోలేడు" అని రహస్యంగా చెప్పింది.

"మరీ మంచిది. అలాంటి బాతుంటే అంతులేని చేపలు పట్టవచ్చు" అని సంగడు బాతును తీసుకుని బయలుదేరాడు. దారిలో వాడికి మరొక ముసలిది కనిపించి, "ఎంత చక్కని బాతో! ఒక్కసారి దాన్ని నిమరనిస్తావా, బాబూ?" అన్నది.

"నిమురుగాని, ఈకలు లాగమాక!" అన్నాడు సంగడు.

ముసలిది బాతుమీద చెయ్యి వేసి నిమరనారంభించగానే వాడు, "అంటుకుని వెంటరా!" అన్నాడు. వెంటనే ముసలిదాని చేతులు బాతుకు అంటుకుపోయాయి. సంగడు బాతుతో సహా ముందుకు సాగాడు. ముసలిది విధిలేక వెంట నడిచింది.

వాళ్ళు అలా కొంత దూరం వెళ్ళేసరికి ముసలిదానిచేత మోసపోయిన ఒకడు దాన్ని చూసి, కసికొద్దీ కాలెత్తి ఒక్క తన్ను తన్నాడు. ఆ క్షణంలో సంగడు; "అంటుకుని వెంటరా!" అన్నాడు.

ఆ మనిషి కాలు ముసలిదానికి అంటుకుపోవటం చేత, వాడు ఒంటికాలుమీద గెంతుతూ తానుకూడా నడవసాగాడు. వాళ్ళు అలాగే రాచనగరు ప్రవేశించారు. అక్కడ ఒక కమ్మరి ఈ దృశ్యం చూసి, గెంతుతున్న మనిషిని గుర్తించి, వాడికి సాయంచేద్దామని వెనకనుంచి పట్టుకుని లాగాడు.

"అంటుకుని వెంటరా!" అన్నాడు సంగడు.

కమ్మరికూడా బారులో చేరిపోయాడు.

ఇలా వాళ్ళు రాజభవనం వెనకభాగం చేరేసరికి బయటి కోలాహలం విని రాజుగారి వంటలక్క గరిటతో సహా బయటికి వచ్చి, సంగడి చేతిలో బాతును చూసి, "ఎంత అందమైన బాతో! ఒక్కసారి నిమరనిస్తావా, సంగడూ?" అన్నది.

అది విని కమ్మరి, "దాన్నేం నిమురుతావు? నన్ను నిమురు!" అన్నాడు పరాచకంగా.

"ఏమన్నావురా, కోతివెధవా!" అంటూ వంటలక్క గరిటె పెట్టి కమ్మరి నడుంమీద ఒక్కటి పెట్టింది.

"అంటుకుని వెంటరా!" అన్నాడు సంగడు. వంటలక్క గరిటెతో సహా బారులో చేరింది. ఇంతమందినీ రాజభవనం ముందుకు తీసుకుపోయి సంగడు, అక్కడ గుండ్రంగా నడిపించసాగాడు. రాజుగారి కుక్కలు ఈ వింత దృశ్యాన్ని చూసి మొరిగాయి. జనం పోగై కలకలం చెయ్యసాగారు.

రాజుగారూ, రాజకుమార్తె, దాసీలూ మేడమీది కిటికీల వద్దకు వచ్చి బయటికి చూశారు. రాజకుమార్తె కింది దృశ్యాన్ని చూసి విరగబడి నవ్వసాగింది.

ఆమె పడిపోకుండా రాజుగారు పట్టుకోవలసి వచ్చింది. రాజకుమార్తె ఇంత కాలానికి నవ్వటం వేలాది జనం చూశారు. రాజుగారామెను సంగడికిచ్చి పెళ్ళిచేసి, అర్ధరాజ్యం కూడా ఇచ్చేశాడు.

బి.నాగేశ్వరరావు

సేకరణ : చందమామ



సుచిత్రా మెస్... సూపర్ మెనూ

వంటొచ్చిన మగాడు మొగుడయితే ఆ పెళ్ళానికొచ్చే కష్టం అంతా ఇంతాకాదు. ప్రతిరోజూ మెనూ డిసైడ్ చేయడమే కాదు.

కిచెన్‌లో పక్కనే నిల్చుని కొత్తిమీర వలుస్తూనో, కరివేపాకు చిదుముతూ ఏ కూరకి ఎంత మసాలా దట్టించాలో, ఏ పచ్చడి ఎలా చేయాలో లాంటి 'వంటింటి పాఠాలు' చెప్తూ చిత్రవిచిత్రమైన హింసలకు గురిచేస్తుంటాడు.

ఇంచుమించు ప్రతిరోజూ సుచిత్ర పడుతున్న అవస్థ అదే. రెణ్ణెళ్ళ క్రితం పెళ్ళిచూపుల్లో సుచిత్రను ఆసక్తిగా చూస్తూ అతడడిగిన మొట్టమొదటి ప్రశ్న "వంటొచ్చా?" అని.

సిగ్గుపడుతూ ఆమె 'రాద'ని చెప్పేలోపునే సుచిత్ర తల్లి కాత్యాయని ఆ సీన్‌ని హైజాక్ చేసేసింది.

"ఆడపిల్లలకి వంటరాకపోవడమేమిటి అల్లుడు గారూ!" అంటూ వరుస కలిపేస్తూ ఉన్నవి, లేనివీ కథలు కథలుగా చెప్పేసింది.

"అన్నట్లు చెప్పడం మరిచాను. ఈ స్వీట్లన్నీ ఎవరు చేశారనుకున్నారు?" టీపాయ్ మీద ప్లేట్లలో సర్ది ఉంచిన స్వీట్స్ వంక ఆబగా, ఆకలిగా చూస్తున్న పెళ్ళికొడుకుని ప్రశ్నించింది కాత్యాయని.

పరీక్ష హాల్లో తను చదవని పాఠం నుంచి వచ్చిన ప్రశ్నను అయోమయంగా చూసినట్లు చూశాడామె వంక సుకుమార్. 'మళ్ళీ ఇదేం ట్విస్ట్. ఈ స్వీట్లన్నీ పుల్లారెడ్డి స్వీట్‌షాపునుంచి తెప్పించినవేకదా?' అనుకుంది సుచిత్ర. "ఎవరు చేశారు?"ఆత్రంగా అడిగాడు సుకుమార్ ఆ సీన్లో ఏదోఒకటి మాట్లాడకపోతే బాగుండదనే ఉద్దేశంతో. "మా అమ్మాయే" అంది కాత్యాయని గర్వంగా.

సుకుమార్ సుచిత్రవైపు నవ్వుతూ చూస్తూ ఓ స్వీట్ నోట్లో పెట్టుకుని మనసులోనే అనుకున్నాడు 'ఇవి పుల్లారెడ్డి స్వీట్‌స్టాల్ నుంచి తెప్పించిన స్వీట్లలా ఉన్నాయ'ని.

అయితే, కాబోయే శ్రీమతిని అవమానపరచడం ఇష్టంలేక ఆవిషయం బయటకు చెప్పలేదతడు.

"అంతేనా! పండుగలూ పబ్బాలకు మా అమ్మాయి స్పెషల్స్ చేస్తుంది. సమ్మర్లో మామిడి కాయ పులిహోర చేసిందంటే కొంచెం కూడా వదలకుండా కంచం నాకేస్తారు" "ఏ కూర మీరు బాగా చేస్తారు?" అడిగాడు సుకుమార్. "ఆలూ కుర్మా"


"ఔనా... సూపర్బ్. నాకు ఆలుకుర్మా అంటే చాలా చాలా ఇష్టం" అన్నాడు నోట్లో లాలాజలం ఊరుతుండగా.

"బాబోయ్.. ఈ తిండి పిచ్చిమగాణ్ని తను తట్టుకోగలదా?" అప్పుడే భయపడింది సుచిత్ర. 'కతికితే అతకదనే సామెతను పట్టించుకోకుండా టీపాయ్ మీద ఉన్న ప్లేటులోంచి ఓ రవ్వలడ్డును ఒడిసి పట్టుకుని ఒక్క ఉదుటున నోట్లోకి విసిరి గబగబా నమిలి మింగేసి "ఓ... ఈ రవ్వలడ్డు కూడా మీరే చేశారు కదూ" అనడిగాడు.

అంతకుముందు చెప్పిన అబద్ధాన్నే తప్పని సరిగా కంటిన్యూ చేయాల్సిన పరిస్థితుల్లో సుచిత్ర కూడా 'ఔన'నేసింది.

"ఎంత బాగుందో? పెళ్ళయితే ప్రతి వీకెండ్‌లోనూ మీతో రవ్వలడ్డు చేయించుకోవచ్చన్నమాట"అన్నాడు ఆమె వంక పిచ్చిచూపులు చూస్తూ.

"అబ్బాయీ... నీ అదృష్టం కొద్దీ వంటొచ్చిన ఈ అమ్మాయి దొరికిందిరా? కట్నం చాల్లేదనో, మరో వంకతోనో కాదనుకుంటే భేషైన సంబంధం కాలదన్నుకున్నట్లే..." పెళ్ళికొడుకు నాన్నమ్మ బోళాగా మాట్లాడేస్తోంది.



పి.వి.డి.ఎస్. ప్రకాష్

ఆ తర్వాత కారప్పూసను ప్లేట్లో అస్సలుంచకుండా నోట్లో వేసుకుని పిండిమరను తిప్పినట్లు తిప్పి గుటుక్కున మింగేశాడు.

పక్కనే ఉన్న మరచెంబుడు మంచినీళ్లు గడగడా తాగేసి 'బ్రేవ్'మని తేన్చి... "కాదనడానికి అభ్యంతరమేమీ కనిపించడంలేదు" అన్నాడు.

ఆ మాటకే సుచిత్ర నాన్న వరదొచ్చిన గోదారిలా ఎగిరెగిరిపడుతుంటే.. చనువుగా 'అంకుల్' అంటూ వరుస కలిపేస్తూ 'మీ అమ్మాయినాకు బాగా నచ్చింది. ఇక, ముహూర్తాలు పెట్టుకోవడమే తరువాయి" అంటూ గ్రీన్ సిగ్నలిచ్చేశాడు.

ఆ తర్వాత నెల్లాళ్ళకే కుమారి సుచిత్ర శ్రీమతి సుచిత్రా సుకుమార్‌గా మారిపోయింది.

అగ్గిపుల్లతో గ్యాస్‌స్టవ్ కూడా వెలిగించడం చేతకాని తను వంటొచ్చిన మొగుడితో వేగగలదా. కనీసం కాఫీ కూడా కాచడం రాదే?

ఆయనగారు ఉద్యోగం చేస్తున్న ఊరిలో వేరు కాపురం పెట్టే సొంతంగా అన్నం వండి వడ్డించగలదా? అసలే తన మొగుడు భోజనప్రియుడు. ఆదివారాలు, సెలవుదినాల్లో ఇంట్లో ఉండి మరీ తనకిష్టమైన ప్రత్యేక వంటలు చేయించుకుంటానంటూ అప్పుడే అల్టిమేటం కూడా జారీ చేశాడు.

వంటరాదంటూ పెళ్ళిచూపుల్లో ఒక్క నిజంచెప్పేస్తే సరిపోయేది. ఆసద్దర్భంగా అబద్ధం చెప్పేయడంతో వరుసగా అబద్ధాలు ఆడేయాల్సిన పరిస్థితి దాపురించింది. సుచిత్ర క్షణక్షణం ఆందోళనపడుతోంది.

వారంలో పెళ్ళి జరగబోతోందనగా తల్లి కాత్యాయని కూతురు సుచిత్రకు పాకశాస్త్రంపై పాఠాలు నేర్పింది. అతి సులువుగా అన్నం వండడం, మూకుట్లో తరిగిన కూరలు వేసి వేయించి తగిన మోతాదులో ఉప్పూ కారం వేయడంలాంటి మెలకువలు నేర్పించింది. అంతేకాదు, సుచిత్ర సూట్‌కేసు సర్దుతూ "నీకు ఆపదలో అమ్మలా ఉంటుం"దంటూ ఓ రచయిత్రి రాసిన 'తెలుగింటి వంటకాల' పుస్తకాన్ని కానుకగా ఇచ్చింది.

ముచ్చటగా మూడు రాత్రులు పూర్తయి అత్తారింట్లో ఓ వారం ఉన్నతర్వాత హనీమూన్ అంటూ ఊటీ తదితర ప్రాంతాలు తిరిగి తిరిగి చివరాఖరికి భర్త ఉద్యోగం చేస్తున్న ఊరికొచ్చింది సుచిత్ర.

ఆఫీస్‌కి దగ్గర్లోనే సింగిల్ బెడ్‌రూమ్ పోర్షన్ పొందికగా అందంగా ఉండి చూడగానే సుచిత్రకు తెగనచ్చేసింది.

వచ్చినరోజు అలసట పేరుతో భర్త దగ్గరున్న దేవీమెస్ నుంచి భోజనం తీసుకువచ్చాడు.ఆ పూటకి గండం గట్టెక్కిందని హాయిగా ఊపిరి పీల్చుకోబోయేంతలోనే "రేపటినుంచి సుచిత్రామెస్‌లోనే మన భోజనం" అన్నాడు.

"సుచిత్రా మెస్సా?" గుండెల్లో పిడుగుపడ్డట్లు ఆందోళనగా చూసిందతడివైపు. "ఔను... సుచిత్రా మెస్. ఈ మెస్‌కి నా శ్రీమతి సుచిత్రా దేవీ ఓనర్" అన్నాడు గట్టిగా కౌగిలించు కుంటూ.

ఆ మాటతో ఆ కౌగిలి వెచ్చదనాన్ని కూడా మనసారా ఆస్వాదించలేకపోయింది సుచిత్ర.

రాత్రంతా కలతనిద్రే తోడైంది. ఆ మర్నాడు ఉదయమే జాగింగ్ అంటూ భర్త బయటకి వెళ్ళగానే పక్కింటి పార్వతి దగ్గరికి హుటాహుటిన పరుగు లంకించుకుని తన పరిస్థితి చెప్పి బతిమాలి మరీ తీసుకొచ్చి కాఫీ పెట్టించింది.

చెమటలు కక్కుతూ ఇంటికొచ్చిన భర్తని సోఫాలో కూచోమని ఆర్డరేసి ఓ పక్క తువ్వాలుతో తుడుస్తూ సపర్యలు చేస్తూనే వేడివేడిగా పొగలు కక్కుతున్న కాఫీని ప్రేమగా అందించింది సుచిత్ర.

కప్పులోని కాఫీని ఓ సిప్ చేసిన భర్త 'శభాష్'అంటూ అభినందనగా చూసేసరికి అయోమయంగా సుచిత్ర కిటికీలోంచి పక్కింట్లోకి తొంగిచూసింది. అక్కడ పార్వతమ్మ ఇంటిపని చేస్తూ కనిపించింది.

ఆ రోజు కూడా హోటల్ నుంచే భోజనం తెప్పించాడు సుకుమార్. ఆ సాయంత్రం దగ్గర్లో ఉన్న సూపర్‌మార్కెట్‌లోకి వెళ్ళారిద్దరూ.

కందిపప్పు, మినప్పప్పు, పెసరపప్పు రెండు కిలోల చొప్పున తీసుకుంటున్నాడు సుకుమార్. "ఈ సరుకులన్నీ ఇంటికేనా?" అడిగింది సుచిత్ర.

"కాదు... సుచిత్రా మెస్‌కి" అన్నాడు రెండు కిలోల సెనగపప్పును కూడా తీసుకుంటూ. "ఉన్నది మనమిద్దరమే కదా!"

"నేను ఇద్దరిపెట్టుసుమా?" అన్నాడు నవ్వుతూ.



భర్త జాగింగ్‌కి వెళ్ళినప్పుడు పక్కింటి పార్వతి సాయంతో కాఫీ కాయడం అతగాడు బాత్‌రూంలోకి దూరగానే ఎదురింటి పిల్లాడ్ని పిలిచి దగ్గర్లోని హోటల్ నుంచి ఆరు పాకెట్ల ఇడ్లీలు తెప్పించి ప్లేట్లలో డైనింగ్ టేబుల్‌పై అందంగా సర్ది తనింటి నుంచి తెచ్చిన పచ్చళ్ళ కాంబినేషన్‌తో కొసరికొసరి వడ్డిస్తూ అవి తనే చేసినట్లు బిల్డప్పివ్వడం...

మొగుడు ఆఫీసుకెళ్ళగానే దేవీమెస్ నుంచి భోజనం తెప్పించి హాట్ క్యారేజ్‌లో సర్ది ఉంచి లంచ్‌కి ఇంటికి రాగానే ప్రేమాప్యాయతలు కలిపి వడ్డించడం... "అద్భుతం.."

"ఏంటి?"

"సాంబారు. అచ్చం దేవీమెస్‌లోని సాంబారు లాగానే ఉంది" భర్త మెచ్చుకోలులోనూ ముల్లు గుచ్చుకుంటోంది సుచిత్రకి.

"దేవీ మెస్సా?" ముచ్చెమటలు పోస్తుండగా సుచిత్ర అడిగేది.

"ఓ... ఆ మెస్ నువ్వు చూల్లేదు కదూ! ఓసారి వెళ్దాం. ఇవాళ మా ఫ్రెండ్ మనింటికి గెస్ట్‌గా వస్తున్నాడు. వెజ్ బిర్యానీ అంటే వాడికెంతో ఇష్టం. ఇప్పుడే కాదు... మధ్యాహ్నం పన్నెండుగంటల ప్రాంతంలో ప్రిపేర్ చేస్తే వేడివేడిగా వడ్డించొచ్చు.

బిర్యానీలోకి కావాల్సిన సరుకులు తెలుసు కదా! ఆలుగడ్డలు, క్యారెట్లు, బీన్స్, ఆకుపచ్చ బఠానీలు, అల్లం, వెల్లుల్లి, ఉల్లిగడ్డలు, నెయ్యి సమపాళ్ళలో వేయాలి" చెప్పుకుపోతున్నాడు సుకుమార్.

"ఇవాళ మీకు ఆఫీసులేదా?" అడిగింది సుచిత్ర.

"లేదు.లీవ్ పెట్టాను.బిర్యానీ తయారీలో వెజిటబుల్స్ తరుగుతూ నీకు హెల్ప్‌చేస్తాను" అన్నాడు.

"నో... నో...! మీరు కిచెన్‌లోకి అడుగుపెట్టనని మాటిస్తేనే నే పనిచేస్తాను" ఖరాఖండిగా చెప్పేసింది తను.

"అదంతా సిగ్గే" అన్నాడు

సహజంగా సాగింది



కమర్షియల్ సినిమాలతోనే ఎదిగానని ఫ్రాంక్‌గా చెప్పుకోవడంలో తమన్నా ముందుంటుంది.

తనలోని నటిని వెలికితీసే పాత్ర అయితేనే అంటూ గిరిగీసుకుని కూర్చోకుండా, వచ్చిన ఆవకాశాల్లోనే గిర్రున తిరిగేస్తూ తిప్పులాడి వీలయినంత అందాలు ప్రదర్శిస్తూవస్తోంది.

"నా ప్రయాణం సహజంగా సాగింది. ఓ నటిగా అందరిదృష్టినీ ఆకర్షించాలని నేను ఏనాడూ ఉవ్విళ్ళూరలేదు. నటనపరంగా నా దాహం ఇంకా తీరలేదు. అది తీరదు కూడా. అందుకే నా ముందు ఇంకా సుదీర్ఘ ప్రయాణం కనిపిస్తూనే ఉంది" అంటున్నది మిల్కీ పాప తమన్నా.

రైతుల ఆదాయం 2022 నాటికి రెట్టింపు చెయ్యాలనుకోవటం మంచిదే... కాని అది సాధ్యమా! -మన్మోహన్‌సింగ్, మాజీ ప్రధాని

నిండుగా ఉంటేనే అందం



మిగతా హీరోయిన్ల మాదిరి తెరమీద గ్లామర్‌గా కనపడడం తన శరీరాకృతికి సరిపోదు కాబట్టి తనకు నచ్చదంటూ ఉన్న విషయాన్ని ఫ్రాంక్‌గా విప్పి చెప్పింది కీర్తి సురేష్.

"నేను నిండుగా వుంటేనే అందంగా వుంటాను. అదే నా అభిమానులకు, ప్రేక్షకులకు కూడా నచ్చుతుంది. నాక్కూడా ఆధునిక వస్త్రధారణకంటే చీరలంటేనే ఎక్కువ ఇష్టం. కథ విన్నాక ఆ పాత్రలో నన్ను నేను ఊహించుకుంటాను. సరిగ్గా సరిపోతానని అనిపిస్తేనే ఒప్పుకుంటాను.నన్ను వెతుక్కుంటూ వచ్చేవే నా డ్రీమ్ రోల్స్" అంటున్నది కీర్తిసురేష్.

సుకుమార్ ఆమెని వెనుకనుంచి కౌగిలించుకుంటూ.

"కాదు, మొహమాటం" అందామె.

"ఎన్నాళ్ళీ మొహమాటం" అడిగాడతడు.

"ఈమధ్యే కాపురానికొచ్చిన కొత్తపెళ్ళికూతుర్ని కదా! సర్దుకోవడానికి కాస్త సమయం పడుతుంది. ప్లీజ్!అర్థం చేసుకోరూ"చటుక్కున బుగ్గపై ఓ ముద్దు ఇస్తూ అంది సుచిత్ర.

"ఓసారి అలా అలా ఏ లైబ్రరీకో వెళ్ళిరండి. ఈ లోపున మీకు నచ్చేలా వెజ్ బిర్యానీ చేస్తా"అంటూ అతడి ఒంటికి షర్టూ ఫ్యాంటూ తగిలించి బలవంతంగా వీధిలోకి నెట్టి తలుపు గడియవేసింది.

ఆ తర్వాత పెరట్లోంచి గబగబా బయటపడి ఎదురింటి పిల్లాడిని దొరకపుచ్చుకుని వాడి చేతిలో అయిదొందల రూపాయల నోటు పెట్టిదగ్గర్లో ఉన్న స్టార్ హోటల్ నుంచి వెజ్ బిర్యానీ తెచ్చివ్వమంటూ ఆర్డరేసింది.

అలా తెచ్చినప్పుడల్లా పదోపరకో పెడుతుండడంతో ఆ పిల్లాడు కూడా సంతోషంతో ఎగిరి గంతేసి మరీ సుచిత్ర చెప్పినట్లు చేస్తుంటాడు. అరగంట తర్వాత ఫ్రెండ్‌ని వెంటేసుకుని మరీ సుకుమార్ ఇంటికి వచ్చేశాడు. "నా చిన్ననాటి దోస్త్" సుచిత్రకు పరిచయం చేశాడు.

"ఎబ్రాడ్‌లో ఉన్నందువల్ల మీ పెళ్ళికి రాలేకపోయానమ్మా" అన్నాడు అతడు కలుపుగోలుగా మాట్లాడుతూ. "చూడచక్కని జంట" కితాబిచ్చాడు కూడా.

ఇద్దరూ హాల్లో కూచుని ఏవేవో మాట్లాడుతుంటే... లోన కిచెన్‌లో బిర్యానీ చేస్తున్నట్లు తెగ నటించేస్తోంది సుచిత్ర.

ఇంట్లో ఉన్న ఉల్లిగడ్డలు తరిగింది. గ్యాస్‌స్టవ్ వెలిగించి వేడెక్కిన పెనంపై ఇంత నూనె, ఇన్ని నీళ్ళు పోసింది. దాంతో, చిటపటలాడే శబ్దం వంటింట్లోంచి వస్తుంటే... సుకుమార్-

"మా ఆవిడ వంట బాగా చేస్తుందిరా" అంటూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నాడు.

"దేనికైనా పెట్టిపుట్టాలిరా.మా ఆవిడా ఉంది. ఇక్కడ చెంచా తీసి అక్కడ పెట్టడం కూడా రాదు. ఇక, వంట సంగతి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఆఫీసుక్యాంపులంటూ నెలలో మూడు వారాలు హోటళ్ళలోనే కడుపు నింపుకుంటాను.


మిగిలిన ఓ వారం ఇంట్లో ఉన్నా భార్య హోటల్ నుంచి తెప్పించే వంటకాలే శరణ్యం" నిట్టూర్చాడు అతడి ఫ్రెండ్.

"సుచిత్రా!అయిందా?" అడిగాడు సుకుమార్.

"మరో అయిదు నిముషాలు" చెప్పింది సుచిత్ర.

ఆ అయిదు నిముషాలు మరో అరగంట అయినా ఎదురింటి కుర్రాడి జాడేలేదు.

కిచెన్‌నుంచి బయటికి మాటిమాటికీ వెళ్ళి వీధి చివరిదాకా చూసి వాడు కనిపించక దిగులు చెంది భారంగా ఇంట్లోకి నడుస్తోంది.



పక్క భర్త సుకుమార్ "ఇంకెంత సేపు? నేనేమైనా సాయం చేసేదా?" అనడుగుతూ కిచెన్‌లోకి అడుగు పెట్టబోతే, నిరోధిస్తూ "మీరేం సాయం చేయక్కర్లేదు. రాక రాక వచ్చిన అన్నయ్యగారితో కబుర్లుచెప్తూ కాలక్షేపం చేయండి. ఐదే ఐదు నిముషాల్లో వేడివేడి బిర్యానీ వడ్డిం చేస్తా"అంది సుచిత్ర.

"ఆంటీ... ఆంటీ" ఎదురింటి కుర్రాడు కిచెన్ దగ్గరికొచ్చి గట్టిగా పిలుస్తున్నాడు. "అరవకురా, మా ఆయన ఇంట్లోనే ఉన్నాడు" చెప్తూనే "ఇంత ఆలస్యమైందేం?" అడిగింది.

"పక్క వీధిలోని స్టార్‌హోటల్ మూసివేశారు. మరో హోటల్‌కి వెళ్తే అక్కడ జనాలున్నారు. బిర్యానీ చేసి ఇచ్చేసరికి ఇంత లేటైంది" సంజాయిషీ ఇస్తున్నాడు వాడు. "సరే... సరే. ఈ వంద ఉంచు" అంటూ వాడి చేతిలో ఓ నోటు పెట్టి వెనక్కి తిరిగిందో లేదో పక్కనే సుకుమార్ ఉన్నాడు.

"ఎదురింటి కుర్రాడు మన పెరట్లోకి ఇందుకొచ్చాడన్నమాట.నేనెందుకో అనుకున్నాను" అన్నాడు విషయమంతా తెలిసిపోయిందన్నట్లు.మనసు తేలికపడగా."మరే..మరే..."ఏదో చెప్పబోయిందిసుచిత్ర. "పెళ్ళిచూపుల్లో చెప్పినట్లు నీకు వంటరాదు అంతేగా! ఆ సంగతి నాకెప్పుడో తెలుసు" "ఎలా?"

"ఇలా.. మినప్పప్పు పాకెట్ విప్పకుండానే ప్రతి రోజూ ఇడ్లీలు చేస్తుంటే తెలీకుండా ఎలా ఉంటుంది? నువ్వు వడ్డించిన సాంబారు తింటుంటే దేవీమెస్ సాంబారు రుచి గుర్తొస్తోంది.

నువ్వు ఏ వంటకం చేసినా ఏదో హోటల్లో తిన్న ఫీలింగ్ కలుగుతోంది. అంతేకాదు... ఓసారి నువ్వు తెప్పించిన హోటల్ బిల్లు కూడా నా కంటబడింది" అతడేదో ఇంకా చెప్తుంటే అప్పుడే ఆ గదిలోకి చనువుగా ప్రవేశించిన అతడి ఫ్రెండ్ జోక్యం చేసుకుని "అంత చాదస్తం పనికిరాదురా! తనకి వంటరాదు.

కానీ, నీకొచ్చుకదరా! ఎంచక్కా నీక్కావలసినవి నువ్వు చేసుకుంటూ పన్లోపనిగా ఆమెకూ నేర్పించు. ఈ కాలం ఆడపిల్లలకు వంట రాకపోవడం నేరం, ఘోరం కాదు. చదువులూ ఉద్యోగాల ధ్యాసలో పడి కిచెన్‌లో గడిపేందుకే వారికి తీరిక లేదు.

ఏదమ్మా... మా ఇంట్లోలాగే హోటల్ బిర్యానీని కంచాల్లో వడ్డించుకుని కబుర్లు చెప్పుకుంటూ తినేద్దాం" అంటూ వాతావరణాన్ని తేలికపరిచాడు.

"హమ్మయ్యా" అనుకుంది సుచిత్ర... ఇన్నాళ్ళూ దాచిన రహస్యం ఏ తుపానులు లేకుండా ప్రశాంతంగా బట్టబయలైనందుకు నిట్టూరుస్తూ.

ఆ మర్నాటినుంచే అసలు కథ మొదలైంది.

వంటొచ్చిన మగాడు మొగుడైతే ఆ పెళ్ళానికొచ్చే కష్టం అంతా ఇంతా కాదు. ప్రతిరోజూ మెనూ డిసైడ్ చేయడమే కాదు... కిచెన్‌లో పక్కనే నిల్చుని కొత్తిమీర వలుస్తూ, కరివేపాకు చిదుముతూ ఏ కూరకి ఎంత మసాలా దట్టించాలో, ఏ పచ్చడి ఎలా చేయాలో 'వంటింటి పాఠాలు' చెప్తూ భర్త సుకుమార్.

ఆయన చెప్పినవన్నీ శ్రద్ధగా వింటున్నట్లు నటిస్తూనే 'నీవంటే నాకెంతో ఇష్ట'మంటూ ముద్దుమురిపాలు పంచుతూ సుచిత్ర.

"ఔనౌను... నావంటే నీకిష్టం" ఉడికిపోతూ అతగాడు. జిహ్వ కోరుకునే రుచులతో వంటకాలుచేస్తూ...ఎంతో ఇష్టంగా తానారగిస్తూ... తనకింత పెడుతుంటే ఇల్లాలికి అంతకన్నా సౌఖ్యమేం కావాలి?

ఇంత పెద్ద లక్ష్యాలను పెట్టుకున్నా, అన్నిరంగాల అభివృద్ధికీ కట్టుబడి రూపొందించిన బడ్జెట్‌ని గతంలో నేనెన్నడూ చూడలేదు. -ఎల్.కె.అద్వానీ, బి.జె.పి. నేత



Courtesy : Health Action

ఘాటే మంచిది

ఆహార పదార్థాలకు మంచి రుచిని, రంగును ఇవ్వడంలో మిరపకాయలది ప్రత్యేక పాత్ర. మిరపకాయల్లో అనేక రకాలుంటాయి.

వీటిలో చిల్లీ పెప్పర్లు ప్రపంచమంతటా ప్రసిద్ధి గాంచాయి. చిల్లీ పెప్పర్ల ఫ్లేవర్ ప్రత్యేకంగా ఉంటుంది కాబట్టి స్పైస్ ప్రేమికులకు ఇది ఫేవరెట్. వీటిలోని కాప్సైసినాయిడ్స్ అనే ఆల్కలాయిడ్స్‌వల్ల ఘాటైన రుచి కల్గివుంటాయి.

కాప్సైసిన్ అనేది బయోయాక్టివ్ పదార్థం. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగివుంటుంది.

కింగ్ చిల్లీ :

నాగ చిల్లీ (క్యాప్సికం చైనీస్), సోలానాసియాక్ కుటుంబానికి చెందినది. ప్రపంచంలో ఘాటయిన మిరపలో ఓ రకం. భారతదేశంలోని ఈశాన్య ప్రాంతాలకు చెందినది. దీనిని పదార్థాల తయారీలోనే కాకుండా అనేక రుగ్మతల ప్రాచీన చికిత్సలలో కూడా వాడుతున్నారు.

129 సెంటీమీటర్ల ఎత్తు పెరుగుతుంది. గుబురుగా పెరిగి ఎన్నో కాయలు కాస్తుంటుంది. కాప్సైసిన్ వల్లనే మిరప కారంగా ఉంటుంది.

మిరపకాయలనుంచి శక్తివంతమైన ఆల్కలాయిడ్‌ను వెలికితీస్తారు. దీనిని 'ఒలియోరెసిన్'గా (చిక్కని నూనె) పిలుస్తారు. ఈ ఒలియోరేసిన్‌ను తెల్లని క్రిస్టలైన్ పౌడర్‌గా రిఫైండ్ చేస్తారు.

ఇది స్వచ్ఛమైన కాప్సైసిన్. చిల్లీ వెలికితీత ద్రావణాన్ని రుచి చూడడంద్వారా మిరప ఘాటును అంచనా వేస్తారు. చిల్లీ పెప్పర్లలో యాంటీ ఆక్సిడెంట్స్, కెరోటినాయిడ్స్‌వంటి బయోయాక్టివ్ పదార్థాలుంటాయి. అలాగే అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి.

పూర్తి కెరోటినాయిడ్‌లో ఎర్ర మిరపకాయలో యాభై శాతం ఆక్రమించివుంటాయి. పసుపు చిల్లీ పెప్పర్‌లో పూర్తి కెరోటినాయిడ్‌లో 37-68 శాతం ఉంటుంది. ఆకుపచ్చ అంటే పచ్చిమిరపలో ఎక్కువగా ఉండే లూటెన్ స్థాయిలు కాయ పెరిగేకొద్దీ తగ్గుతాయి. అత్యధిక లూటెన్ వినియోగం కంటి ఆరోగ్యానికి అవసరం.

కాప్సైసిన్ :

ఇది మిరపలో కారానికి, ఆరోగ్య ప్రయోజనాలకు బాధ్యత వహిస్తుంటుంది. తలనొప్పి, రేచీకటి, నొప్పులు, ఆస్త్మా, వెయిట్ మేనేజ్‌మెంట్, మైక్రోబియల్ ఇన్ఫెక్షన్ల చికిత్సలలో ఇది ఉపకరిస్తుంది.

సినోపిక్ యాసిడ్ :

ఇది యాంటీ ఆక్సిడెంట్. దీనిని సినాపెనిక్ యాసిడ్‌గా కూడా పిలుస్తారు. ఇందులో అనేక పొటెన్షియల్ ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి.

కాప్సైసిన్‌ను వివిధ ఫార్మలాజికల్ అప్లికేషన్లలో కూడా ఉపయోగిస్తారు. విభిన్న రుగ్మతల చికిత్సలకుగాను అసాధారణ లక్షణాలతో ఉంటుంది.

నొప్పి నివారణ చికిత్స :

ఫార్మా పరిశ్రమ నుంచి ఎకడమిక్ కమ్యూనిటీదాకా అనేకమంది పరిశోధకుల దృష్టిని ఆకర్షిస్తుంది. దీనిలో అనేక థెరపిటిక్ ఏరియాలలో ప్రయోజనాలు ఉండడమే కారణం. ముఖ్యంగా దీర్ఘకాలిక నొప్పికి సంబంధించిన ఉపశమన చర్యల్లో ప్రయోజనకరమైనది.

ట్రాపికల్ క్రీమ్స్ :

న్యూరాల్జియా, డయాబెటిక్ న్యూరోపతి సమస్యల్లో పోస్ట్ థెరపిటిక్ నొప్పుల చికిత్సలో కాప్సైసిన్‌ను ఉపయోగిస్తారు. కింగ్‌చిల్లీ ఆకులపేస్ట్‌ను ఆస్టియో ఆర్థ్రైటిస్, రుమటాయిడ్ ఆర్థ్రైటిస్‌ల చికిత్సలో వాడతారు. సొరియాసిస్, ప్రూరైటిస్‌వల్ల కలిగే నొప్పుల నివారణలో ఉపయోగకరమైనది. బ్లాడర్ ఇబ్బందులు, క్లస్టర్ తలనొప్పుల చికిత్సలోనూ వాడతారు.

స్థూలకాయ చికిత్స :

కాప్సైసిన్‌లో స్థూలకాయ విరుద్ధమైన ప్రభావం ఉన్నందున మరింతగా పరిశోధకుల దృష్టిని ఆకర్షిస్తుంది. రెడ్ పెప్పర్ తీసుకోవడంవల్ల ఎనర్జీ, లిపిడ్ ఆక్సిడేషన్ పెరిగి, ఆకలి తగ్గుతుంది. కాబట్టి బరువుతగ్గాలని భావించేవారికి మంచి ఆహారం.

క్యాన్సర్ నివారిణి :

అనేక చర్యలద్వారా విభిన్న మాలిగ్నెంట్ కణాల ఎదుగుదలను అణచివేసే గుణం కాప్సైసిన్‌లో ఉందని అధ్యయనాల్లో గుర్తించారు.

- కాప్సైసిన్ కార్డియోవాస్క్యులర్ సమస్యలను కూడా ఎదుర్కోగల గుణం కలిగివుంటుంది. బ్లాకులను అడ్డుకోవడంద్వారా కార్డియోవాస్క్యులర్ వ్యవస్థపై అనుకూల ప్రభావం చూపుతుంది.
- ఆక్సిడేషన్ రేటును నెమ్మదింపజేయడంద్వారా ఎల్‌డిఎల్ రెసిస్టెన్స్‌ను పెంచగల లక్షణం కాప్సైసిన్‌లో ఉంటుంది. నాలుగు వారాలు క్రమంతప్పకుండా మిరపను తీసుకుంటుంటే ఫలితం కనపడుతుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్ యాక్టివిటీ ఎక్కువగా ఉంటుంది.
- ఘాటు మిరపకాయలు డైటరీ యాక్సిడెంట్స్‌కు మంచి ఆధారం. విటమిన్ ఎ, ఆస్కార్బిక్ యాసిడ్, టొకొఫెరాల్స్ ఉంటాయి.
- క్యాప్సికం టిష్యూలను మైక్రోబియల్ ఇన్ఫెక్షన్‌వల్ల క్లిష్టమయ్యే సమస్యల చికిత్సలో, వివిధ చర్మసంబంధిత రుగ్మతల్లో, పాము, కుక్క కాట్లు, గాయాల చికిత్సలో ఉపయోగిస్తారు.
- కాప్సైసిన్‌లో యాంటీ-డయాబెటిక్ చర్య ఉంటుంది. వీటివాడకంవల్ల బ్లడ్‌గ్లూకోజ్ స్థాయిలు తగ్గుతాయి. మిరపను తాజా, ఎండురూపంలో, పొడిగా, పచ్చడిగా, ఊరగాయగా ఎలా ఉపయోగించినా దేని ప్రయోజనాలు దానికే దక్కుతాయి.

Unused knowledge becomes a burden. What isn't used is abused

సత్యాన్వేషణ



ఫాల్గున పంచమీవ్రతం
(తేదీ : 20.2.2018)

ఫాల్గునమాసంలో (ఫాల్గుణ అనకూడదు) శుక్ల పక్షంలో వచ్చే పంచమినాడు ప్రారంభించి ఈ పంచమి ఏ రోజున(వారం)వచ్చిందో ఆ వారాన్నే(ఆది సోమమంగళ... ఇలా)ప్రమాణంగా తీసుకుని 4 వారాలపాటు చేసేవ్రతం ఫాల్గున పంచమీవ్రతం.

వినాయకునికి అష్టోత్తరమో, సహస్రనామమో చదువుతూ ఎర్రని పుష్పాలతో, గరికెతో, దర్భలతో పూజ చేయాలి. పూజ ముగిశాక నువ్వుల్ని కలిపిన పులిహోర లడ్డూలు, జీడి (బెల్లం నువ్వులపొడితో చేసే పదార్థం) లేదా కేవలం నువ్వులపొడినీ ఆయనకి నైవేద్యంగా సమర్పించాలి.

ఇలా నాలుగు వారాల్లోనూ క్రమంతప్పక చేస్తే దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉంటూ విఘ్నాల పాలైన కార్యాలన్నీ చక్కబడతాయి.

సమస్యలు పరిష్కరింపబడతాయి. ❒

దుష్టచతుష్టయంలో ప్రథముడు

భారతగ్రంథకర్త అయిన వ్యాసుణ్ణి అడిగితే దుర్యోధనుణ్ణి దుష్టచతుష్టయంలో మొదటి వాడని చెప్తాడు.పుట్టినప్పుడు చెప్పలేనన్ని దుశ్శకునాలు హస్తిపురంలో ప్రజలందరికీ కన్పించాయి.

భీముణ్ణి ఏమీ చేయలేక క్షత్రియపుత్రుడై ఉండి కూడా భీముని సారథిని పీకపిసికి చంపాడు. భీముడికి విషాన్నాన్ని పెట్టి నదిలో తోయించాడు.

తల్లీదండ్రీ పెంపకంలో ఏనాడూ లేని కర్ణుని సహవాసాన్ని చేశాడు. తనకే రాజ్యం లేకుంటే జూదంలో పందాలని పెట్టాడు.

తనకు సంక్రమించని అంగరాజ్యాన్ని కర్ణునికి కట్టబెట్టాడు. అయోనిజ అయిన ద్రౌపదికి సంపూర్ణ వస్త్రాపహరణం చేయించదలిచాడు.

కలిపురుషుని అంశలో జన్మించడంచేత ఇన్ని పాపిష్టి లక్షణాలు వానికొచ్చాయి.

అభిమానం లేనివాడూ, సిగ్గు ఏమాత్రమూ లేనివాడూ,అహంకారం,మదం నిండుగా కలవాడూదుర్యోధనుడు. అలాటి లక్షణాల్లో ఏ ఒక్కటైనా మన సంతానానికొస్తోందేమో గమనించుకునేందుకు భారతాన్ని చదవాలి, వినాలి, ఆదర్శంగా తీసుకోవాలి. ❒

శ్లోకాలే ప్రమాణం

ఈ రోజుల్లో చిత్రవిచిత్ర విషయాలన్నీ ప్రచారం అయిపోతున్నాయి. దానిక్కారణం ప్రతి విషయాన్నీ విని, నిజమేనేమో అని అనుకునే మన అమాయకత్వం అజ్ఞానమున్నూ. అలాటివాటిలో ఒకటి, ఆంజనేయుని రెండు పాదాలనీ చూస్తూ గనుక నమస్కరిస్తే ఆ రెంటి మధ్య ఉన్న శనిదృష్టి మనమీద పడుతుందనేది.

దేన్నైనా నిజమని నమ్మాలంటే ఆ దైవానికి సంబంధించిన మంత్ర, స్తోత్ర,శ్లోకాలని ప్రమాణంగా తీసుకోవాలి. ఆంజనేయునికి సంబంధించిన స్తోత్రం, శ్లోకం, మంత్రం అష్టోత్తర సహస్రనామాల్లో ఎక్కడా కూడా ఆంజనేయుని పాదాలని చూస్తూ నమస్కరించకూడదని లేనేలేదు. గమనించుకోవాలి. చెప్పే అందరి మాటలనీ నిజమని నమ్మకూడదు. ❒

శ్రీ కన్యకాపరమేశ్వరీ ప్రార్థన

కళ్యాణ గుణసంపన్నాం
కరుణారస వాహినీమ్।
గౌరీం కాత్యాయినీం వందే
కన్యకా పరమేశ్వరీమ్॥

కళ్యాణ గుణసంపన్నురాలును, కరుణారసమును ప్రవహింపజేయు దేవియు, గౌరీదేవియు, కాత్యాయనియు అయిన శ్రీ కన్యకాపరమేశ్వరీదేవికి నమస్కరించుచున్నాను. ❒

{ మహాత్ములు ప్రతిష్ఠించినా రాతికి కూడా దైవత్వం సిద్ధిస్తుంది. }

యజ్ఞోపవీతం

ఏదో యజ్ఞోపవీతాన్ని వేసేసుకున్నాం అనుకోకూడదు. అవగాహన వుండాలి.

బ్రహ్మణోత్పాదితం సూత్రం విష్ణునా
త్రిగుణీకృతమ్।
రుద్రేణ దత్తో గ్రంథిర్వై సావిత్ర్యా
చాభిమంత్రితమ్।

పత్తినుండి వచ్చేదారంలో బ్రహ్మ ఉంటాడు. అలాటి దారాలు మూడు ఉంటే వాటిలో విష్ణువు ఉంటాడు. ఇలాటి మూడు దారాలకీ వేయబడే ముడిలో శివుడు ఉంటాడు.

ఇలాటి మూడుదారాలతో ఉన్న ముడులకీ మూడు రెట్లు-అంటే - తొమ్మిది దారాలూ మూడు ముడులూ ఉన్న యజ్ఞోపవీతం - గాయత్రీమాతకి సంబంధించిన మంత్రాన్ని స్వీకరించడానికి సిద్ధంగా ఉంటుంది. కారణం ఆ యజ్ఞోపవీతంలో ఆమె మంత్రరూపంలో ఉండడమే.

అంత గొప్పదీ నలుగురి సొత్తయినదీ యజ్ఞోపవీతం. దీన్ని నియమబద్ధంగా ధరిస్తే నలుగురు దేవతల అండ ఉంటుందన్నమాట. ❒

ఆచరణీయం

ఆయుర్వేదశాస్త్రం రోగిఐైనవానికి రోగం శాంతించే ఔషధాలనీ, వాటిని వాడే విధానాలనీ తెలియజేస్తూమధ్యలో ఓమాట గట్టిగా చెప్తుంది.

ఆప్తా విబుధా శ్శిష్టాస్తే, సత్యం వదంతి
నాన్నృతమ్।
రజస్తమోభ్యాం నిర్ముక్తాః ప్రవర్తయే ద్యథావిధి!

ఋషులయిన ఆ ఆయుర్వేద విద్వాంసులకి రోగుల పట్ల జాలి ఉన్న కారణంగా ఈ ఔషధాలనీ వాడేటువంటి పద్ధతుల్నీ చెప్తుంటే, వాటి విషయంలో సంశయ మెందుకు? రజస్తమో గుణాలకి అతీతులైన వాళ్ళకి అసత్యంతో పనేమిటి?

చెప్పింది చెయ్యి! అనవసర వాదం వద్దు! అని దబాయించి మరీ చెప్పింది శాస్త్రం. ❒

కేశవనామాలు

ఏ పూజని ప్రారంభించబోయినా కేశవ నారాయణ మాధవ అనే నామాలని ఉచ్చరించకుండా ఉండం.

కే-శ-వ అనే అక్షరాలు కంఠభాగం నుండి పలుకబడుతూ కంఠాన్ని శుద్ధిచేస్తుంటే, నా-రా-య-ణ అనే అక్షరాలు,నాలుకకొన నోటిలోపలి భాగాన్ని తగులుతున్న వేళ మాత్రమే పలుకబడుతూ నోటిలోపలి భాగాన్ని శుద్ధిచేస్తుంటే-

మా-ధ-వ అనే అక్షరాలు పెదవులని శుద్ధిచేస్తుంటే మొత్తమ్మీద ఈ నామాలు మూడూ కంఠం నుండి పెదవులవరకూ ఉండే భాగాన్ని పవిత్రం చేస్తాయి. ఎంత గొప్ప పూజావిధానం హైందవధర్మానిది.

మిగిలిన ఇరవై ఒక్క నామాలూ శరీరంలోని అన్ని అవయవాలనీ పవిత్రీకరిస్తాయి.

ఫర్ U

When love beckons to you, follow him, Though his ways are hard and steep

ఔషధాల గని

జీర్ణశక్తి సంబంధిత సమస్యలుగలవారికి పుదీనా ఆకులు మంచి ఔషధంగా పనిచేస్తాయి. పుదీనాపచ్చడిని ప్రతిరోజూ ఆహారంలో భాగంచేసుకోవడంవల్ల వికారం, పులితేన్పులు తగ్గి, జీర్ణప్రక్రియ సజావుగా వుంటుంది. పుదీనా ఆకులు నమిలి మింగుతుంటే చిగుళ్ళ సంబంధిత వ్యాధులు తగ్గుతాయి.

పుదీనా వేసి కాచి వడకట్టిన నీటితో పుక్కిలిస్తే గొంతులో మంట, నొప్పి తగ్గుతాయి. ఆకులు నలిపి వాసన చూస్తే తల తిరగడం తగ్గుతుంది.

కొన్నాళ్ళపాటు భోజనంలో తొలిముద్దలో పుదీనా పొడి కూడా (మార్కెట్‌లో లభిస్తుంది) కలుపుకుని తింటుంటే ఫలితాలు ఇట్టే కనపడతాయి. ◆

పగటి కునుకు

పగటివేళ పడుకుంటే లావయిపోతామనో, బద్ధకంగా వుంటుందనో అస్సలు భావించకూడదు. ఎందుకంటే పగటివేళ తీసే కునుకు ఎంతో మంచిదన్నది అధ్యయనాల సారాంశం.

పగటివేళ కొద్దినిమిషాలనుంచి ఓ గంట పడుకున్నా సరే తర్వాత ఓ పదిగంటలపాటు అలసట లేకుండా పనిచేసుకోగల శక్తి లభిస్తుంది.

వారంలో మూడురోజులు ఓ అరగంట చొప్పున పడుకున్నా గుండెసంబంధిత వ్యాధుల అవకాశం తగ్గుతుంది.నిజానికి స్థూలకాయం, ఇతరత్రా జీవన శైలి సంబంధిత రుగ్మతలకు నిద్రలేమికూడా ఓ కారణం. పగటినిద్రకు సమయం లేదనుకునే వారు ఓ ఐదునిమిషాలు కునుకుతీసినా చాలు. పావుగంట పడుకుంటే మెదడు చురుగ్గా వుంటుంది.పనిసామర్థ్యం, జ్ఞాపకశక్తి, సృజనాత్మకత వంటి విషయాల్లో పగటి నిద్రసత్ఫలితాలిస్తుంది. చాలా ప్రయోజనాలు ఉంటాయి. ◆

బీపీకి మందు

రక్తపోటు ఎక్కువగలవారికి ఆహార నియమాలు, వ్యాయామతీరులగురించి అందే సలహాలే ఎక్కువ. పరీక్షలు,మందులవాడకంతోపాటుప్రతిరోజూ శృంగారంలో పాల్గొనడంవల్ల బ్లడ్‌ప్రెషర్ దూరంగా ఉంటుందని బ్రెజిల్ నిపుణులు సిఫార్సు చేస్తున్నారు.

జీవితభాగస్వామితో ప్రతిరోజూ తప్పనిసరిగా కబుర్లు చెప్పడం, సన్నిహితంగా గడపడం అవసరమంటున్నారు.తాజా కాయగూరలు తింటూ, తగిన వ్యాయామాలు చేస్తూ, వైద్యులు సూచించిన మోతాదులో మాత్రల వాడకంవల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుందని సిఫార్సుచేస్తున్నారు. ◆

మినుములు మేలు

మినుములలో పీచు డెబ్బైశాతానికిపైగా వుంటుంది.మినుముల్లో రోగనిరోధకశక్తిని పెంచే గుణాలున్నాయి. శరీరానికి శక్తినిస్తాయి. వీటిలోగల పీచు ఆహారంలో చక్కెర నెమ్మదిగా విడుదల అయ్యేలా సహకరిస్తుంది. డయాబెటిస్‌గలవారికి మంచి ఆహారం. మలబద్ధకంనుంచి కాపాడతాయి.

ఇరిటబుల్ బౌల్ సిండ్రోమ్ ఎదుర్కొనేవారు మినుములతో చేసిన పదార్థాలు తింటుంటే ఈ సమస్యలు దూరమవుతాయి. కీళ్ళ నొప్పులనుంచి ఉపశమనం కలిగించడంలో ఉపకరిస్తాయి. ◆

సూపర్ ఫ్రూట్

అన్ని సీజన్లలో చౌకగా లభించే జామలో అనేక పోషకాలు, ప్రయోజనాలుంటాయి. ఎ, సి విటమిన్లు, ఫోలిక్‌యాసిడ్, పొటాషియం,మాంగనీస్, కాపర్, పీచు అధికంగా లభిస్తాయి. జామలో ఇన్‌ఫెక్షన్లతో పోరాడి, రోగనిరోధక శక్తి పెంచేగుణం ఉంది. జీర్ణకోశ వ్యాధి నుంచి పరిరక్షిస్తుంది. జామలో కడుపు నింపే గుణం ఉంది. S



Courtesy : SAHELI



AND సైకాలజీ



డా॥జి. సమరం



Courtesy : Lace-n-Lingerie

ఎల్.వి. — యలమంచిలి

నేను వారం రోజులక్రితం నా బాయ్‌ఫ్రెండ్‌తో సెక్స్‌లో పాల్గొన్నాను. ఇప్పుడు నాకు కడుపు వస్తుందని భయంగా ఉంది. ఎలా?

సెక్స్‌లో పాల్గొన్న 1-2 పూటల్లో లివోనార్జెస్ట్రిల్ బిళ్ళలు వేసుకుంటే గర్భం రాకుండా అవుతుంది. కాని మీ విషయంలో సమయం మించిపోయింది కనుక గర్భం వచ్చేదీ లేనిదీ వేచి చూడాలి.

రావలసిన సమయానికి మీకు మెన్సస్ రాకపోతే డాక్టర్ దగ్గరకి వెళ్ళి పరీక్ష చేయించుకుని ఒకవేళ గర్భం వచ్చినట్లు నిర్ధారణ అయితే డాక్టర్ సలహాపై బిళ్ళలు వేసుకోండి. గర్భస్రావం జరుగుతుంది.

ఎస్.సి. — శ్రీకాళహస్తి

నాకు ఇద్దరు భార్యలు. మొదట్లో మోజులో ఇద్దరి దగ్గరాబాగానే సెక్స్‌లో పాల్గొనేవాడిని.ఇప్పుడు సెక్స్‌లో డల్ అయ్యాను.నా రెండవ సెటప్ దగ్గర చాలా బాగా చేసేవాడిని. ఇప్పుడు సరిగ్గా ఉండకపోవడంతో ఆమె నన్ను చాలా ఇన్సల్ట్‌గా మాట్లాడుతోంది.

కనీసం నా రెండవ సెటప్ దగ్గర చక్కగా సెక్స్‌లో పాల్గొనాలంటే మందులు ఏం వాడాలి? నన్ను ఈ డైలమా నుండి బయటపడేయండి.

అందరికీ కొంతకాలానికి సెక్స్‌లో బలహీనత ఏర్పడుతుంది. అంతగా పాల్గొనలేకపోతారు. అది నేచురలే. డాక్టర్‌కి చూపించుకుని మీకు ఏమైనా షుగరు వంటివి ఉన్నట్లయితే మందులు వాడండి. లేని పక్షంలో డాక్టర్ సలహాపై సిలిడినాఫిల్, టాడాల్ఫిల్ వంటి బిళ్ళలు వాడండి. కొంతవరకు ఈ సమస్య నుంచి బయటపడవచ్చు.

కె.ఎల్. — సూర్యాపేట

నా వయస్సు 28 సంవత్సరాలు. రోజుకొక్కసారే సెక్స్‌లో పాల్గొంటున్నాను. నాకుగాని, నా భార్యకిగాని 3-4 సార్లు చేయాలనిఉంటుంది. ఎప్పుడైనా ఒక్కసారి కాకుండా 2-3 సార్లు చేస్తే ఆరోజు మాకు చెప్పలేనంత తృప్తి, ఆనందం కలుగుతాయి.కాని అది చాలా అరుదైన విషయం. మేము రోజూ సెక్స్‌లో 3-4 సార్లు పాల్గొనాలంటే ఏంచేయాలి?

Sex involved the body

పెళ్ళికి ముందు వెయ్యాల్సిన ప్రశ్నలు

పెళ్ళికి అవసరమైన అర్హతలు ఏమిటి! ఈ ప్రశ్నకు చాలామంది పెద్దలు చెప్పే సమాధానం వయసు. వయసు వచ్చింది ఇక పెళ్ళి సంబంధాలు వెతకటం మొదలుపెట్టాలి అనే హడావుడి మొదలుపెడతారే గాని, అవసరమైన ఇతర అంశాలు గురించి ఆలోచించరు.

వయసుతో రావాల్సిన ఇతర లక్షణాలు కూడా పిల్లలకు అవసరమని అనుకోరు.

వయసుతోపాటు రావాల్సిన మంచి, చెడు లైంగిక పరిజ్ఞానం లేకపోవటం, లైంగికపరమైన ఆశలు దంపతులలో ఒకే స్థాయిలో లేనందున చాలా సంసారాలు దెబ్బతింటున్నాయి.

ఎంతో కష్టపడి సంబంధం వెతికి,మరెంతో ఖర్చు పెట్టి ఘనంగా పెళ్ళి జరిపించాం కాని ఇలాఅయింది సంసారం అని చింతించే పెద్దలు సంసారసంబంధం విషయంలో తమ పిల్లల ఆలోచనలు ఎలావున్నాయో తెలుసుకోకపోవటం పెద్ద పొరపాటు.

డబ్బు,ఆస్తి, జీతం, ఉద్యోగం, హోదా, పని చేసే దేశం... ఇవీ నేడు పెళ్ళికోసం ఎంచుకుంటున్న అంశాలు. అవి అవసరం లేదని కాదు.

కాని వాటితో పాటుగా అవసరమైనది, కీలకమైనది లైంగికఅంశం.ఆ కీలకఅంశంలో అలవాట్లు ఎలావున్నాయి!! దానిమీద ఎలాంటి విశ్వాసాలు కలిగివున్నారు!! అనేది చూడటం లేదు.

సంసారబంధం బలపడేందుకు అవసరమైన ఆ అంశాన్ని వదిలేసి సమస్యలు తెచ్చుకుంటున్నారు.

దంపతులిద్దరూ ఈడూజోడుగా జీవించాలంటే ఇద్దరిలోనూ లైంగిక అంశాలు ఒకేలా వుండాలి. వారిలో ఒకరికి లైంగిక ఆసక్తి ఎక్కువగా వుండి మరొకరిలో ఆసక్తి కరువైతే వారి సంసారపు బండి సరిగా ముందుకు వెళ్ళదు.

ఇద్దరికీ పూర్తిగా ఒకే స్థాయిలో వుండదు, అలాగని ఒకరికి అస్సలు ఆసక్తి కరువైతే కష్టం. సెక్స్ అనేది కేవలం పిల్లల కోసమేగాని ఆనందించటానికి కాదనే నమ్మకం ఒకరిలో వుంటే చాలు సంసారబంధంలో ఇబ్బందులు తలెత్తటానికి.

లైంగిక ఆసక్తిమీద కాబోయే దంపతులు ఒకరికొకరు పరోక్ష ప్రశ్నలతో తెలుసుకోవటంలో తప్పు లేదు. ఒకరి ఇష్టాయిష్టాల గురించి పెళ్ళికి ముందే తెలిసివుండటం మంచిదైనపుడు ఆ ఇష్టాయిష్టాలు లైంగిక అంశాలకు సంబంధించినవి అయివుండటంలో తప్పేమిటి!

ఈ తరం యువతీయువకులు అటువంటి విషయాలు మాట్లాడుకునేందుకు పెద్దగా జంకటం లేదు. కాబట్టి వారికి అలా మాట్లాడుకునే అవకాశం కల్పించటంలో తప్పులేదు.

ఇదివరలో వున్న పలురకాల కట్టుబాట్లు నేడు లేవు. ఆ కట్టుబాట్ల ధిక్కారం మంచిదా! కాదా!అనే విషయంమీద ఏకాభిప్రాయం కష్టమే. మేము కట్టుబాట్లు దాటి ముందుకు వచ్చాం అనుకునే యువతీయువకులు వివాహానికి ముందున్న తమ అనుభవాలను చెప్పుకోవటంలో తప్పులేదు.

ఇటీవలి కాలంలో యువతీయువకులు గతం కన్నా తాము కలిసి జీవితం పంచుకోవాలన్న నిర్ణయం తర్వాత ఎలా వుండాలనేదానిమీదే దృష్టిపెడుతున్నారు. అదేవిధంగా లైంగికపరిజ్ఞానం ఏమేరకు వుంది దానిలో గర్భనిరోధకమార్గాల అనుసరణపట్ల వున్న అవగాహనవంటివన్నీ ఒకరి గురించి మరొకరు తెలుసుకోవటంలో తప్పులేదు.

అటువంటి లైంగికచర్చ జరగనందున తమలోని లోపాలను కప్పిపుచ్చుకుని వివాహబంధంలోకి దిగటంవల్ల అనవసరపు సమస్యలు తలెత్తుతాయి. ఏదైనా నిజాయితీగా చెప్పుకుని, అవతలివారిని ఒప్పించి వివాహం చేసుకోవటం మంచిది.

నేటి యువదంపతులమధ్య తలెత్తుతున్న సమస్యలలో బయటకు చెప్పుకోని అంశాలుఇవే.

లైంగికంగా ఒకేరకంగావుండని మనసులు కలవవు. లోపాలను ఎత్తిచూపుకుంటూ, ఎత్తిపొడుపులతో, ఒకరినొకరు బాధించేబాటలో సంసారాలు నెట్టుకువస్తున్నారు చాలామంది. అటువంటి ఇబ్బందికర వివాహబంధంకన్నా, ఆనందకర సంసార జీవితం కోసం ముందుగానే ఒకరినొకరు అర్థంచేసుకుని పెళ్ళిచేసుకుంటే మంచిది. ◆

కొందరికి సెక్స్ స్టామినా తక్కువగానే ఉంటుంది. అటువంటివాళ్ళు ఎక్కువగా సెక్స్‌లో పాల్గొనలేకపోతారు. కొందరిలో మాత్రం సెక్స్ హార్మోన్లు తక్కువగా ఉంటాయి.

దానివల్ల సెక్స్‌లో తక్కువ పాల్గొంటారు. మీరు ఒక్కసారి డాక్టర్‌కి చూపించుకుని ఏమైనా లోపం ఉన్నట్లయితే వెంటనే చికిత్స పొందండి.మీలో మార్పు రావచ్చు. అంతేకాకుండా రోజూ పళ్ళు తీసుకోండి. ఉదయం పూటగాని, సాయంత్రంపూటగాని చక్కని వాతావరణంలో హాయిగా వాకింగ్ చేయండి. వాకింగ్ కూడా సెక్స్‌కి మంచి టానిక్‌లాగా పనిచేస్తుంది.

ఎ.ఎస్. — హైదరాబాద్

నా స్నేహితురాలు ఒకబ్బాయిని గాఢంగా ప్రేమించింది. అతను చివరికి హ్యాండ్ ఇచ్చాడు. ఆ అబ్బాయి కనిపించడమే మానేశాడు. ఫోన్ చేసినా మాట్లాడటం లేదు. దాంతో పిచ్చిదానిలాగా మారింది. ఇప్పుడు ఆ అమ్మాయికి ఫిట్స్‌కూడా వస్తున్నాయి. ప్రేమలో ఫెయిలైనవాళ్ళకి ఫిట్స్‌కూడా వస్తాయా? ఏ మందులు వాడితే ఆ అమ్మాయికి ఫిట్స్ తగ్గుతాయి?

మనస్సులోని వేదనని బయటకి చెప్పుకోలేనప్పుడు కొందరికి హిస్టీరియా ఫిట్స్ వస్తాయి. ఇవి మామూలు ఫిట్స్ జబ్బు కాదు. మీ స్నేహితురాలు ప్రియుడిచ్చిన షాక్‌ని తట్టుకోలేకపోతోంది. ఆ అమ్మాయికి కావలసింది మందులు కాదు. కౌన్సిలింగ్ కావాలి. సమస్యని తట్టుకునే శక్తి కావాలి. కౌన్సిలింగ్ ద్వారా నిదానంగా మళ్ళీ ఆ అమ్మాయి మామూలు స్థితికి వస్తుంది.

ఎ.ఆర్. — నల్గొండ

నన్ను ఒక అమ్మాయి తనతో సెక్స్‌లో పాల్గొనమని ఎంతగానో అడుగుతోంది. నేనంటే తనకెంతో ఇష్టమట. ఆ అమ్మాయి కూడా చాలా సెక్సీగా ఉంటుంది. నాకు కూడా ఆమెను అనుభవించాలని మనస్సు ఎంతగానో తపించిపోతోంది.

ఆమెకు ఇతరులతో కూడా లైంగిక సంబంధాలు ఉండవచ్చు. ఒకవేళ ఆమెకు ఎయిడ్స్ ఉన్నప్పటికీ నాకు రాకుండా ముందుగానే ఏమైనా బిళ్ళలు వేసుకుని సెక్స్‌లో పాల్గొనవచ్చా?

సెక్సీగా ఉందని అపరిచితవ్యక్తులతో సెక్స్‌లో పాల్గొనడం రిస్క్ తీసుకోవడమే.

సెక్స్‌లో పాల్గొనేముందు ఏమైనా బిళ్ళలు వేసుకుని ఎయిడ్స్ రాకుండా జాగ్రత్తపడటానికి మందులు ఏమీ లేవు. కండోమ్ ఒక్కటే క్షేమకరమైన పద్ధతి. అయినప్పటికీ అపరిచితవ్యక్తులతో సెక్స్‌కి దూరంగా ఉండటం మంచిది.

కె.కె.ఆర్. — కాకినాడ

వృద్ధాప్యం వచ్చినవాళ్ళు సెక్స్‌లో పాల్గొంటే ఎముకలు బోలుసుగా మారతాయా? ఎందుకిలా అడుగుతున్నానంటే ఎముకలలోని గుజ్జు వీర్యంగా మారుతుందని, కొంతకాలానికి గుజ్జు మొత్తం ఖాళీ అయ్యి, ఎముకలు బోలుసుగా తయారవుతాయని ఒక దేశీయవైద్యుడు చెప్పగా విన్నాను.

అందుకనే వృద్ధాప్యంలో వీర్యంపడదని, వీర్యం పడినప్పటికీ చాలా తక్కువగా పడుతుందని ఆ వైద్యుడు చెప్పాడు. నిజమేనా? ఇప్పుడు నా వయస్సు 68 సంవత్సరాలు. సెక్స్ కోరికలు బాగానే ఉన్నాయి. సెక్స్ సామర్థ్యం కూడా ఉంది.

ఈ వయస్సులో నేను సెక్స్‌లో పాల్గొంటే త్వరగా ఎముకలు బలహీనమైపోతాయా?

ఆ దేశీయవైద్యుడు చెప్పినదాంట్లో ఏమాత్రం నిజం లేదు. ఎముకల్లోని గుజ్జు వీర్యంగా మారడమనేది ఒట్టిది. వీర్యం ఎలా తయారవుతుందో తెలిస్తే అతను చెప్పినదాంట్లో ఏమాత్రం అర్థంలేదని తెలుస్తుంది. మీ విషయంలో సెక్స్ కోరికలు, సెక్స్ సామర్థ్యంచక్కగా ఉన్నాయి కనుక నిర్భయంగా సెక్స్‌ని ఎంజాయ్ చేయండి. ఎటువంటి నష్టం కలగదు.

డా॥ జి.సమరం వాసవ్య నర్సింగ్‌హోమ్ బెంజిసర్కిల్ విజయవాడ 520 010 ఫోన్ 0866-2472370 E-mail drsamaram@hotmail.com www.gsamaram.com

సీరియల్

సామ్రాట్ సముద్రగుప్త

సి.శివరామమూర్తి

రాజ్యానికి నిజమయిన వారసుడు కచుడని, అతడి చేతిలోనే ఈ రాజ్యం మరింత పటిష్ఠంగా విస్తరించుకుంటుందని కశ్యపుడి విశ్వాసం.

నిరంతరం భోగలాలసుడయిన సముద్రగుప్తుడికి రాజార్హత లేదని, ఏ కారణంగా అయినా అతడు రాజు అయితే ఈ రాజ్యం బలహీనమయి శత్రువుల చేతికి జారిపోతుందని మహామంత్రి అంచనా.

అందువల్ల దేశానికి కాబోయే ప్రభువు కచగుప్తుడవుతాడని అతడికి ఆనతి కాలంలోనే అత్యంత సన్నిహితుడు, అంతరంగికుడయ్యాడు కశ్యపబ్రహ్మ. చంద్రగుప్తుడు భద్రకాళీ ఆలయానికి వెడుతున్న వార్తతోపాటు కాపాలికుడు ఆలయములో హోమం చేస్తున్నాడన్న మరో వార్త కూడా చేరింది.

వీటన్నింటికీ మించి ఆ ఇరువురూ విస్మయం కలిగించిన విషయం. రాజు ఒంటరిగా అంటే అంగరక్షకులు,ముఖ్య దండనాయకులు, తోడుగా ఆశ్విక యోధుల్ని మినహాయించి మరెవర్నీ తన వెంట తీసుకోకుండా బయల్దేరటం.

కచగుప్తుడు "కశ్యపా! సామ్రాట్ వెంట మనం కూడా వస్తున్నాము అని కబురు పంపుదాం" అన్నాడు.

"వద్దు, యువరాజా! అలా అంటే ప్రభువులు మనను వారించే ప్రమాదం ఉన్నది. ఆపైన మనం ఇక్కడనుంచి ఒక్క అడుగుకూడా కదలలేని అశక్తుల మవుతాం" అన్నాడు కశ్యపబ్రహ్మ.

"మరి....?"

"ప్రభువులను ముందు వెళ్ళనీ... ఆయనను ఆ తరువాత అనుసరిద్దాం..." ఇలా వీరిరువురూ తర్జన భర్జన పడుతుంటే సామ్రాట్‌నుంచి కబురొచ్చింది. ఆ ఇరువురునూ ఉన్నఫళాన రమ్మనమని. హుటాహుటిన చేరుకున్నారు కశ్యపుడు, కచగుప్తుడు.

సామ్రాట్ ఆదేశించాడు "వెంటనే మీరిరువురూ వైశాలీనగరానికెళ్ళాలి"

కచుడు, కశ్యపుడు మొహామొహాలు చూసుకున్నారు.

"వైశాలీ నగర పాలకుడు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నాడని వార్త. ఇందులో సత్యాసత్యాలు విచారించి, అవసరమైతే ఆ నగరపాలక నాయకుడ్ని తొలగించి మరొక నగర పాలకుడ్ని నియమించవలసివుంది"

"ఇపుడా... ఈ క్షణంలో..." కచగుప్తుడు నీళ్ళు నమిలాడు.

"అవును... ఇపుడే... తక్షణమే... తాత్సారాన్నిచేస్తే పదింతలు మూల్యాన్ని చెల్లించుకోవలసివుంటోంది. ప్రజాధనం దైవ ధనంతో సమానం. నిర్లక్ష్యం చేసి ప్రజలముందు, మన అంతరాత్మ ముందు దోషిగా నిలబడటాన్ని ఈ చంద్రగుప్తుడు సహించడు"

కశ్యపుడు, కచుడు మరోసారి మొహామొహాలు చూసుకుని మౌనంగా ఉండిపోయారు."బయట రథం సిద్ధంగా ఉంది. మీకు సహాయంగా దండనాయకులు, అయిదువేలమంది ఆశ్వికులు మీ అనుజ్ఞకోసం ఎదురుచూస్తున్నారు. తక్షణమే బయల్దేరండి"

వారివైపు చూడకుండా సామ్రాట్ నిష్క్రమించాడు. సామ్రాట్ఆజ్ఞతిరుగు లేని రామబాణం అని తెలుసు వారి ఇరువురికీ. ఆ ఆజ్ఞను ఉల్లంఘించే సాహసం దుస్సాహసమే అవుతుంది.

"ఏమిటీ వింత"కశ్యపుడు సామ్రాట్ వెళ్ళిపోయాక అన్నాడు.



"ఇది కాకతాళీయమా లేక ప్రభువులు మనాలోచనల్ని పసిగట్టారా!"

"మనిద్దరమూ ఒకరికొకరం ఆంతరంగికులమని ప్రభువులకు కూడా తెలుసు. కానీ ఈ క్షణంలో హఠాత్తుగా ఈ ఉత్తర్వులు జారీచేయబడ్డాయంటే నాకు ఎందుకనో నమ్మశక్యంకాకుండా ఉంది" కచుడులో ఆశ్చర్యం.

"మరి బయల్దేరండి యువరాజా!" కశ్యపుడి గొంతులో నిస్సహాయతతో కూడిన ఆత్మహేళన.

దండనాయకుడొచ్చాడు "బయట రథం, ఆశ్వికులు సిద్ధంగా ఉన్నారు యువరాజా! మీరు బయలుదేరడమే తరువాయి" అని నిస్సహాయంగా అడుగులు వేశారు ఆ ఇరువురూ.

కశ్యపుడు ఊహించినట్టుగా ఇది కాకతాళీయ సంఘటన కాదు. చంద్రగుప్తుడు ఈ సమయంలో వారిద్దర్నీ సుదూరంగా పంపించాలని కోరుకున్నాడు. కారణం మహామంత్రి కశ్యపబ్రహ్మసహస్రాక్షుడు,అఖండమేధావి.

అక్కడ కాపాలికుడిదగ్గర జరిగే తంతు చూశాడు అంటే కశ్యపబ్రహ్మ సమస్త విషయాలూ కూలంకషంగా ఆకళింపు చేసుకునే మహామేధావి అని సామ్రాట్‌కు తెలుసు.ఆ అవకాశం ఇస్తే తన అంతరంగంలో ఆలోచనల్ని పసికడతాడని సామ్రాట్ భయం.

ఓన్లీ వన్



సినిమా అంటే బోలెడన్ని పాత్రలు ఉండాలి.ముఖ్యంగా హీరో, అతని సరసన హీరోయిన్ వుండాల్సిందే. కాని, పొట్టిపిల్ల నిత్యామీనన్ మరోమారు తన ప్రత్యేకత నిలుపుకుంటోంది. 'ప్రాణ' చిత్రంలో నిత్య ఒక్కర్తే నటిస్తున్నది.

తెలుగు, మలయాళం, కన్నడ,హిందీ భాషల్లో ఒకేసారి తీసే ఈ సినిమాలో ఈమెతప్ప మరెవరూ కనపడరు.సమాజంలోని సమస్యలపై పోరాడే ప్రోగ్రెసివ్ రైటర్ పాత్రలో నటిస్తున్నది.

ఒకేసారి నాలుగు భాషలెలాసాధ్యం? అని అడిగితే "బెంగళూరులో ఉండడం వల్ల కన్నడతో సమస్య లేదు. మలయాళం నా మాతృభాష. తెలుగు వచ్చు. హిందీ అర్థమవుతుంది" అంటూ తేల్చేసింది. ఎంతైనా గట్టిదికదా!

Quality means doing it right when no one is looking



5

జరిగిన కథ

మహా సౌందర్యవతియైన లావినియా వచ్చి సముద్రగుప్తుడిని కలుస్తుంది. వేటనుండి వచ్చిన కచునికి రాజధానిలో జరిగిన విషయాల్ని తెలియజేయగా కపాలికుడి గురించిన సమాచారం విస్మయాన్ని కల్గిస్తుంది.

సముద్రగుప్తునివద్దకు వచ్చిన వృద్ధ జ్యోతిష్కుడు తన మరణం గురించి సముద్రగుప్తునికి చెప్పి మరణిస్తాడు. అతనికి తనేదహన క్రియలు చేయాలనుకుంటున్నానని సముద్రగుప్తుడుచెప్పేసరికి అతన్ని మాతామహి మహాదేవి మందలిస్తుంది. అదే సమయంలో ఎవరో కత్తి విసురుతారు.

సముద్రగుప్తుడు తప్పించుకుంటాడు. కత్తి విసిరిన ఆగంతుకులెవరో పసికట్టలేకపోతారు.

గంధపుపాడిమీద ఉన్న పాదాల ముద్రను సేకరిస్తాడు సముద్రగుప్తుడు. మాతామహి, రాజపురోహితుడు మైత్రేయుడు చెప్పిన విధంగా మరణించిన వృద్ధ జ్యోతిష్కుడి శవాన్ని గంగానదిలో వదిలేయిస్తాడు సముద్రగుప్తుడు.

చంద్రగుప్తుడు కాపాలికుడ్ని కలిసేందుకు భద్రకాళీ ఆలయానికి బయల్దేరతాడు. ఇక చదవండి.

ఛలో... ఛలో



'కిర్రిక్ పార్టీ'లో నటన చూసి 'ఛలో'లో నటించే అవకాశమిచ్చారంటూ రష్మికా మండన్న ఉత్సాహంగా చెప్తోంది.

'ఛలో' సినిమాతో టాలీవుడ్‌లో ప్రవేశించినందుకు ఆనందంగా ఉంది. నేను డిగ్రీ పూర్తిచేయడానికి బెంగళూరు వచ్చాను.అప్పుడే కన్నడ చిత్రం 'కిర్రిక్ పార్టీ'లో అవకాశం లభించింది. ఇప్పుడిక్కడ 'ఛలో' చిత్రం షూటింగ్‌లో బాగా ఎంజాయ్ చేశాం.

ముందుగానే డైలాగ్స్ పేపర్ తీసుకుని, బాగా ప్రిపేరయి షూటింగ్‌కు వెళ్ళేదాన్ని. అలా స్వంతంగా డబ్బింగ్ చెప్పగలిగాను. నాగశౌర్య కంఫర్టబుల్ సహనటుడు" అంటూ హుషారు చేసింది రష్మికామండన్న.

అందుకనే కశ్యపుడ్ని అతడి ఆంతరంగికుడైన కచగుప్తుడిని చాకచక్యంగా పక్కకు తొలగించాడు.

సామ్రాట్‌కు జ్యేష్ఠ కుమారుడు కచుడంటే అంతర్లీనంగా భయం.తన తరువాత రాజ్యానికి అతడే వారసుడవుతాడని కచగుప్తుడు ఆశలు పెంచుకున్నాడని తెలుసు. ఆ ఆశలు అడియాసలే అయితే 'తన మనుగడకు కూడా ముప్పువాటిల్లదు కదా!' అని కూడా రాజులో సంశయం.

కచుడు సుశిక్షితుడయిన రాజ యోధుడే. రాజ్యాంగ నిర్వహణకు అవసరమైన దక్షత ఉన్నవాడే.

దండనీతిని నిర్దాక్షిణ్యంగా అమలుపరచి శత్రువుల గుండెల్లో నిదురపోగలిగిన సమర్థవంతుడే. కానీ వీటన్నింటికీ మించి అతడిలో ఉన్న కఠినత్వమూ, క్రూరత్వమూ అంటే సామ్రాట్‌కు జలదరింపు. దీనికి కారణం లేకపోలేదు.

సుమారు పదిహేను సంవత్సరాల క్రితం అంటే కచుడికి పదునాలుగు సంవత్సరాల వయస్సులో జరిగిన సంఘటన-

కచగుప్తుడు సహాధ్యాయుడైన తోటి పిల్లవాడు ఒకడు, కచగుప్తుడి రత్నాంగుళీయాన్ని దొంగిలించాడు. ఆ దొంగతనం బయటపడి ఆ దొంగ దొరికిపోయాడు. కచగుప్తుడు ఆ పిల్లవాడ్ని పెడరెక్కలు విరిచి కట్టి తోటిపిల్లలందర్నీ సమావేశపర్చి వారందరిముందూ ఆ బాలుడు చేసిన నేరాన్ని ఏకరువు పెట్టి శిక్షను అమలుపరిచాడు.

అందరిముందూ ఆ బాలుడిని తూట్లుతూట్లుగా పొడిచి శరీరాన్ని ముక్కలు ముక్కలుగా కోసి రాబందులకు ఆహారంగా వేశాడు.

అపుడు కచగుప్తుడి వయసు పదునాలుగు సంవత్సరాలే. ఆ దృశ్యాన్ని చూసిన అనేకమంది పిల్లలు మూర్ఛపోయారు. ఆ తర్వాత కచుడ్ని చూస్తే సింహాన్ని చూసిన మేకపిల్లలులాగా తోటిపిల్లలంతా వణికిపోయేవారు.

గురుకులంలో గురువులకు పరిస్థితి చేయి దాటిపోయి సామ్రాట్‌తో మొరపెట్టుకున్నారు.

"సామ్రాట్! యువరాజును చూస్తూవుంటే మాకే వణుకు పుట్టుకొస్తోంది. నాలుకలో తడి ఆరిపోతోంది. పాఠాలు బోధించేందుకు అశక్తులమవుతున్నాం. అలాగే తోటిపిల్లలు కూడా భయభ్రాంతులై మూగవాళ్ళయిపోతున్నారు"

సామ్రాట్‌కు పరిస్థితి అర్థమైంది.

"పదునాలుగేళ్ళ బాలుడిలో ఇంతటి క్రౌర్యమా! ఈ సంఘటనను తనెలా తీసుకోవాలి. ఇది కచుడికి అర్హత అవుతుందా లేక అనర్హత అవుతుందా!" అనేక యుద్ధాల్లో రక్తపాతాన్ని చూసిన సామ్రాట్‌కే ఈ సంఘటన జలదరింపు కలిగించింది.

కచుడ్ని చేరదీసి సంజాయిషీ అడిగాడు సామ్రాట్. కచుడు నిర్భయంగా సమాధానమిచ్చాడు "ఈ చిన్నదొంగను వదిలేస్తే రేపు పెద్ద గజదొంగ అవుతాడు సామ్రాట్! అపుడతడు అనేక దొంగతనాలు, హత్యలు చేస్తే, నేరస్థుడికి తగిన శిక్షవేయని పాపం రాజుకు చుట్టుకుంటుందని నీతిశాస్త్రం చెప్తోంది"

"అని ఎవరు చెప్పారు?"

"ఇంకెవరు నాకు విద్య బోధిస్తున్న గురువులే!" అన్నాడు కచుడు.

తక్షణమే సామ్రాట్ గురువులను పిల్చి వారి వివరణను కోరాడు.

వాళ్ళు వణుకుతూ, నీళ్ళు నములుతూ సామ్రాట్‌తో "మహాప్రభూ! మా తప్పేమీ లేదు. నీతిశాస్త్రంలోని శ్లోకాలను యథాతథంగా బోధించాము" అన్నారు.

"ఏమని?"

"రాజధర్మం కోసం నిర్దాక్షిణ్యంగా దండనీతిని ఆచరించాలని, అలా ఆచరించక నేరాలు జరిగి అమాయక ప్రజానీకం బలి అయితే ఆ పాపం రాజుకు చుట్టుకుంటుందని చెప్పాము. ఇవి మా మాటలు కావు. నీతిశాస్త్రంలో వాక్యాలు. అంతేకాదు, కౌటిల్యుడు కూడా సరిగ్గా ఇదే బోధించాడు"

సామ్రాట్‌కు ఏం చేయాలో తోచలేదు. గురువులు తమ విధ్యుక్తధర్మాన్ని ఆచరించారు. వారి తప్పేమీలేదు. మరి కచుడికి అందులో విపరీతార్థములు తోచాయా! లేక అతడి స్వభావమే అలాంటిదా! రాజు తర్జనభర్జన పడి చివరకు తేల్చుకున్న విషయం "కచగుప్తుడు స్వాభావికంగా కఠినమయినవాడు.అతడిలో దాక్షిణ్యమన్నది ఏకోశానా లేదు"

వెంటనే కచుడ్ని గురుకులంనుంచి తప్పించివేశాడు సామ్రాట్.

ఆ తర్వాత ఒక్కడికే విడిగా చదువును బోధించే ఏర్పాటుచేశాడు. ఈ సంఘటన జరిగినతరువాత అనేక సంవత్సరాలు కచుడికి ఎదురుపడాలంటే సమస్త రాజపరివారం భయభ్రాంతులకు లోనయ్యేవారు.

మహారాణి కుమారదేవి కచుడిని లాలించి మార్దవాన్ని బోధించాలని ప్రయత్నించింది. కానీ ఆమె ప్రయత్నాలన్నీ బూడిదలో పోసిన పన్నీరయ్యాయి. ఈ సంఘటన గుర్తుకువచ్చినప్పుడల్లా యువరాజు అంటే సామ్రాట్‌కు అంతర్లీనంగా అలజడి, జలదరింపు.

అంతేకాదు, మారుమూలలో ఏదో అనిర్వచనీయమయిన భయం. దీనికి తోడు అగ్నికి ఆజ్యంపోసినట్లుగా కచుడికి ఈమధ్య కశ్యపబ్రహ్మతో సాన్నిహిత్యం. కశ్యపబ్రహ్మ బ్రాహ్మణుడు. మంత్రాంగంలో నిష్ణాతుడు. అంతే కాదు, అపర కౌటిల్యుడు.

పైకి మెత్తగా కనపడుతాడుకాని కుటిలనీతిలో అందెవేసిన చేయి. అడ్డువచ్చినవారిని నిర్దాక్షిణ్యంగా కుత్తుకలు కోసిన సంఘటనలు అనేకం. పైగా సామ్రాట్‌కు వివరణ ఇచ్చేవాడు.

"శత్రుశేషం, ఋణశేషం ఉండకూడదని రాజధర్మం ఘోషిస్తోంది సామ్రాట్! శత్రువులను దయతలచి వదిలివేస్తే రేపు పక్కలో బల్లెమయ్యే ప్రమాదం ఉన్నది. పృథ్వీరాజు గతి ఏమయింది?

పదిహేడుసార్లు యుద్ధంలో ఓడిపోయిన ఘోరీకి క్షమాభిక్ష, ప్రాణభిక్ష పెట్టి వదిలివేశాడు. కానీ చివరకు ఒక్కసారి యుద్ధంలో ఓడిపోయిన పృథ్వీరాజును అతడి క్షమాభిక్షను విస్మరించి కృతజ్ఞత లేకుండా నిర్దాక్షిణ్యంగా కళ్ళు పీకించాడు ఘోరీ.

చరిత్రను పునరావృతం చేస్తే ఆ భగవంతుడు క్షమించడు సామ్రాట్"

ఇలా తీరిక దొరికినప్పుడల్లా కశ్యపబ్రహ్మ సామ్రాట్‌కు అనేక సంఘటనలు చెప్పి నీతిశాస్త్రాన్ని బోధించేవాడు. అంతటి సామ్రాట్‌కు అయోమయావస్థ వచ్చేది. అప్పటినుంచి నీతిశాస్త్రాన్ని



భారతీయ ముస్లిమ్‌లకు ప్రత్యేక రాష్ట్రం కావాలని ఎవరు డిమాండ్ చేసినా దానిని ఖండిస్తాను.

-మెహబూబా ముఫ్తీ, కాశ్మీర్ సి.ఎమ్.

చెప్పేవాళ్ళంటే రాజుకు అదో రకమైన భయం ఉండేది. కచుడూ ఇలా చెప్పిన వాడే. కశ్యపుడూ ఇలా చెపుతున్నవాడే... వీరిద్దరూ కలిసి రేపు రాజ్యాన్ని నడిపిస్తే ఆ రాజ్యమెలా ఉంటుంది?

సామ్రాట్ ఎవరితోనూ చెప్పుకోలేని దుర్భర అవస్థ! తన రక్తాన్ని పంచుకొని పుట్టిన కచుడు. అలాగే అచంచల రాజ భక్తి కల్గిన రాజ్యానికి సేవచేస్తున్న అపర కౌటిల్యుడు కశ్యపుడు మరొకవైపు.

ఆ ఇద్దరూ చెప్పే విషయాలు అసత్యాలు కావు. కానీ... కానీ... సామ్రాట్‌లో ఏదో శంక! ఎంత ఆలోచించినా అతడిలో ఆ శంక ముడిగానే మిగిలిపోయింది. సామ్రాట్‌కు చిన్నవాడయిన సముద్రుడంటే వల్లమాలిన అభిమానం ఏర్పడటానికి ఈ శంక కూడా ఒక కారణం.

అంతేకాకుండా సముద్రగుప్తుడు సరసుడు. లాలిత్యం ఉన్నవాడు. సౌందర్య సంశోభితుడు. మృదువుగా మాట్లాడటం అతడి సహజ స్వభావం. అలాగే ఆ సిద్దార్దుడిలాగా కోమలమైన నవనీత హృదయం ఉన్నవాడు. అన్నింటికీ మించి పండితుడు.

అత్యద్భుతంగా వీణాగానం చేసి అందర్నీ మైమరపించేవాడు. కానీ ఏం లాభం? సాత్వికుడికి రాజ్యాన్ని నడపగల సామర్థ్యం ఉండదని సముద్రగుప్తుడి గురించిన మరొక శంక సామ్రాట్‌కు.

సామ్రాట్‌కు ఆలోచిస్తే కొన్ని సంవత్సరాలతరువాత సమాధానం దొరికింది. తన వ్యక్తిత్వంలో రెండు ముక్కలున్నాయి. అవి సత్త్వ రజోగుణాలు.

ఆ రెండుముక్కలే విడివిడిగాఅయి రెండు పుత్రులుగా ఆవిర్భవించారు. అందువల్ల వారి వ్యక్తిత్వంలో సమగ్రత ఏర్పడలేదు. కానీతానేం చేయగలడు. ఇది దైవేచ్ఛ! చంద్రగుప్తుడు రథంమీద ప్రయాణిస్తూ ఆలోచిస్తుండిపోయాడు. అతడిలో ఒక ఊహ! ఒక ఆశ! అంతకు మించిన ఆశయం!!!

'సముద్రగుప్తుడు రాజు అయితే బాగుండును. కానీ ఇతడిలో ఒక మహాయోధుడు కూడా ఉంటే ఇంకెంత అద్భుతంగా ఉంటుంది''

ఉన్నట్టుండి సామ్రాట్‌కు తన చేత కొరడాదెబ్బలు తిన్న జ్యోతిష్కులు గుర్తుకువచ్చారు. 'సముద్రగుప్తుడు మహాయోధుడు, శూరుడవుతాడుట. అతడి కాలంలో రాజ్యం విస్తరింపబడుతుందిట. భారత దేశంలో స్వర్ణయుగానికి బీజం వేస్తాడుట!''

సామ్రాట్ నిస్సహాయంగా నవ్వుకున్నాడు. ఉన్నట్టుండి కాపాలికుడు స్ఫురణకు వచ్చి చంద్రగుప్తుడిలో ఆశా కిరణం మెరిసింది.

'నీ సంకల్పాన్ని నేను నెరవేరుస్తాను' అని అతడు భరోసా ఇస్తున్నట్టుగా సామ్రాట్ కన్నులముందు మెరిసింది. కానీ సామ్రాట్‌లో వీడని చిక్కుముడి 'ఇదెలా సంభవమవుతుంది?'

అంతేగాకుండా ఈ మధ్యకాలంలో యువరాజు సముద్రగుప్తుడి మాటలు గుర్తుకొచ్చాయి. 'ప్రభూ! నాకు రాజ్యం మీద ఆకాంక్షలేదు.సోదరుడు కచగుప్తుడికే పట్టంకట్టాలని నా అభిలాష''

''కారణం తెలుసుకోవచ్చా యువరాజా'' అన్నాడు సామ్రాట్.

''ఆసక్తి లేకపోవటమే. అయినా సోదరుడు కచగుప్తుడికి తీవ్ర ఆకాంక్ష ఉన్నది. నాకు లేదు. ఇందులో సమస్య ఏమున్నది?''

'నిజమే సమస్య ఏమీలేదు!'అని మనసులో అనుకున్నాడు సామ్రాట్. ఎందుకనో తెలియదు సముద్రగుప్తుడంటే అనిర్వచనీయ వాత్సల్యం సామ్రాట్‌కు. దానికి కారణం లేకపోలేదు. సముద్రగుప్తుడిలోని లలితలాలిత్యహృదయం, అదొక అయస్కాంత కేంద్రం! అందుకనే బహుజనమనోభిరాముడు అయిన సముద్రగుప్తుడు, రాకుమారుడు అందరికీ అభిమానపాత్రుడయ్యాడు.

''అదికాదు సముద్రా! ఎన్నికోట్ల జన్మలు గడిచినతర్వాతనో ఈ మానవ జన్మ వస్తుంది. అందులో ఎన్ని యజ్ఞయాగాల ఫలితమో ఈ నరజన్మలో రాజుగా జన్మించటం జరుగుతుంది.

ధరణీ మండలానికి ప్రభువు కావాలనికొన్నికోట్లమంది ఉవ్విళ్ళూరుతున్నా ఈ అవకాశాన్ని ఆ ఈశ్వరుడు ఏవరో ఒక్కరికి మాత్రమే ఇస్తాడు. ఆ ఒక్కరూ ఎంతో అదృష్టశాలి. భాగ్యశాలి అయివుండాలి!''

సముద్రగుప్తుడిలో చలనం లేదు. ఎటువంటి ఉత్సుకతా లేదు. తనకు పట్టనట్లుగా కూర్చున్నాడు.

సామ్రాట్ ఆశ్చర్యపోతూ ''ఇంతకీ యువరాజుల అంతరంగం ఏమిటో తెలుసుకోవాలని నా కుతూహలం..'' అని అన్నాడు.

''ప్రభువులు చెప్పినదానితో వ్యతిరేకించవలసివుంటుంది''

''చెప్పు సముద్రా...! నీ వివరణ ఏమిటి?'' అన్నాడు.

''ఈ అదృష్టంవెనుక ఉన్న ముళ్ళ కిరీటాన్ని, ఆ బరువుబాధ్యతల్ని ఆలోచిస్తే అది నిజంగా అదృష్టమవుతుందా అని నా సందేహం''

సామ్రాట్ విస్మయంగా చూశాడు.

''ప్రభువులు చెప్పింది సత్యంకాదని నా మనవి. కారణం, మనిషిఆనందాన్ని హరించే ఏ విషయమయినా దురదృష్ట హేతువవుతుందని నా నమ్మిక''

''ఓహో! రాజుగాజన్మించిందికేవలం ఆనందాన్ని గ్రోలటానికేనా?''

''ఏ జన్మకైనా మూలసూత్రమదే!''

''బరువుబాధ్యతలను విస్మరించి జీవితంలో భగవంతుడిచ్చిన అమూల్యమైన నీ పాత్రను విస్మరించి భోగలాలసలో తేలియాడుతూ ఆనందాన్నే అనుభవించాలనుకోవటం ఆత్మవంచన కూడా యువరాజా!''

''బరువు బాధ్యతలపేరిట నెత్తిన ముళ్ళకిరీటాన్ని పెట్టుకొని, అనునిత్యమూ శంకలతో, భయంతో తాను ఒక 'రాజు' అనే ఒక అహంకారసంతృప్తి కోసం పదవీవ్యామోహంతో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో రాజ్యంలో జరిగే అవకతవకలకూ, అమాయక ప్రజానీకానికి జరిగే అన్యాయాలకూ బాధ్యుడు అవుతూ పాపాల మూటను మోసుకునే అధికారమంటే నాకిష్టంలేదు ప్రభూ''

సామ్రాట్ చకితుడయ్యాడు ''తన పాత్రను నిర్వహించడంలో పాపాల ప్రసక్తి ఏముంది యువరాజా!

మాంసాన్ని అమ్ముకుని జీవించేవాడు ధర్మవ్యాధుడు.అటువంటి ధర్మవ్యాధుడి దగ్గర కౌశిక బ్రాహ్మణుడు జ్ఞానోపదేశాన్ని పొందుతాడు. మాంసాన్ని అమ్మి పాపంచేసే ధర్మవ్యాధుడికి భగవంతుడు బ్రహ్మజ్ఞానం ఎలా అనుగ్రహించాడు యువరాజా!''

''.... ....''

''భగవంతుడు తనకు ఇచ్చిన పాత్ర నిర్వహణలో పాపపుణ్యాల ప్రసక్తిలేదు.

అంతా మంచే



'యు-టర్న్' తెలుగు, తమిళ రీమేక్‌లో అవకాశం కొట్టేసిన అక్కినేని సమంత ఆనందానికి హద్దులు లేకుండా ఉంది. ఈ కొత్త ఏడాదిలో తాను అనుకున్నవన్నీ జరుగుతాయని తనకుతానే జ్యోతిష్యం చెప్పుకుంటున్నది.

ఇప్పటికే 'యు-టర్న్' తీసేసుకుని, ''అందరూ అందిస్తున్న మద్దతుకు కృతజ్ఞురాలిని'' అంటూ ట్వీట్‌చేసి తన సంతోషాన్ని అభిమానులతో పంచుకున్నది. ఇటు వ్యక్తిగతం, అటు కెరీర్ రెండూ జోరుమీదున్నాయి కదా!



చైనా, రష్యాలనుండి ఎదురవుతున్న సవాళ్ళ నేపథ్యంలో అమెరికా మిలిటరీ వ్యవస్థ మరింత బలోపేతం చేసుకోవాలి. -డొనాల్డ్ ట్రంప్, అమెరికా అధ్యక్షుడు

ఈ విశ్వంలో ఉత్తమపాత్ర, నీచపాత్ర అనేదే లేదు. ఉన్నదల్లా ఆ పాత్రను నిర్వహించటంలో మనిషిదక్షతా, సామర్థ్యాలలోని హెచ్చుతగ్గులు మాత్రమే.

ఈ సృష్టిలో అందరూ అవసరమే. అలా అవసరం లేదు అనుకున్నప్పుడు భగవంతుడు అకారణంగా ఎందుకు సృష్టిస్తాడు?"

మొట్టమొదటిసారిగా సముద్రగుప్తుడు తండ్రిముందు నిరుత్తరుడయ్యాడు. తండ్రి చెప్పినదానిలో సత్యం వుంది. తన ఆలోచనలోనే ఏదో లోపించిందని యువరాజుకు తోచింది.

'పాండిత్యం కంటే జీవితానుభవం గొప్పది' అని మొట్టమొదటిసారిగా సామ్రాట్ సంభాషణలో అర్థమైంది.

సామ్రాట్ మళ్ళీ అన్నాడు- "మృగరాజయిన సింహం అడవిలో వేటాడుతాడు. అందువల్ల మృగరాజుకు పాపం వస్తుందా సముద్రా" చురుక్కుమని తండ్రివైపు చూశాడు.

సామ్రాట్ తనయుడివైపు ఆర్ద్రంగా, కరుణగా చూశాడు, 'పసివాడ్ని' చూసినట్టుగా.

యువరాజు మారుమాటాడకుండా గిర్రున వెనక్కితిరిగి వెళ్ళిపోయాడు.

జీవితంలో మొట్టమొదటిసారిగా సముద్రగుప్తుడు అనేక రోజులు ఈ విషయంగురించి తనలోతాను తర్కించుకున్నాడు. మధనపడ్డాడు.

చివరకు ఒకానొక రోజున సమాధానం దొరికింది. వెళ్ళి సామ్రాట్‌తో విన్నవించుకున్నాడు.

సముద్రగుప్తుడి వివరణ విన్న సామ్రాట్‌కు మతిపోయినట్టు అనిపించింది. నోట మాటరాక అనేక క్షణాలు అలా స్థాణువుగా వుండిపోయాడు సామ్రాట్ చంద్రగుప్తుడు!

సముద్రగుప్తుడు గంగానదీతీరాన నుంచి అశ్వారూఢుడై మరికొన్ని ఘడియల్లో రాజధాని నగరానికి తరలి వచ్చాడు. మార్గమధ్యంలో వారణాసి నగరంమీదుగా పోతున్న గంగానదీ పాయ. ఆ పాయలో ఆ వృద్ధుడి శవాన్ని మాతామహి చెప్పినట్లుగా దోనెపడవలో పెట్టివదిలేశాడు. 'రాబోయే నా జన్మకూ, నీకూ అవినాభావసంబంధం వున్నది సముద్రగుప్తా!" అన్నాడు.

లేచి నిలబడు. ధైర్యంగా, బలిష్ఠంగా వుండు. మొత్తం బాధ్యతనంతా నీ భుజస్కంధాలమీదనే వేసుకో. నీ భవిష్యత్తుకు నీవే బాధ్యుడవు అని తెలుసుకో. నీకు కావలసిన బలం, శక్తీ అన్నీ నీలోనే వున్నాయి.

'ఏమిటో ఆ అవినాభావసంబంధమూ, బంధమూ, సముద్రగుప్తుడు ఆలోచిస్తున్నాడు. వృద్ధుడు మాటలు మళ్ళీ గుర్తుకువచ్చాయి.

"ఇపుడు నీ వయసు ఇరవై అయిదు సంవత్సరాలు... కాని గడిచిపోయిన నీ జన్మగురించి నీకు తెలియదు. కానీ నాకు తెలుసు. అందుకే జ్ఞానార్థినై నీ వద్దకు వచ్చాను"

"మరినేనెవరు? క్రితం జన్మగురించి తనకు చెపుతానన్నాడు. అప్పటిలో తనకు నిరాసక్తత. ఇపుడు ఎందుకనో కుతూహలం కలుగుతోంది.

అసలీ జన్మపరంపర, ఆత్మ అనే వస్తువు, దీని నిరంతర ప్రయాణము అనేవి ఉన్నాయా!

ఉన్నాయని వేద వేదాంగాలు, ఉపనిషత్తులు ఘోషిస్తున్నాయి. తనకున్నది పాండిత్యమే కాని అనుభవం లేదు. నిజంగా ఈ ఆత్మానుభవం వున్న మహనీయులెవరైనా ఉన్నారా?

ఈ భారతావని అటువంటి మహనీయులకు ఆలవాలము అని చదివి వున్నాడు. అంతేకాదు, అంతటి మహాజ్ఞానుల సందర్శనకై ఎంతో అదృష్టం చేసికొనుండాలని విన్నాడు"

సముద్రగుప్తుడిలో పరిపరి ఆలోచనలు కలగాపులగంగా మెదులుతున్నాయి. మళ్ళీ అతడి ఆలోచనలు ఈ మధ్య జరిగిన సంఘటనలమీదకు మళ్ళాయి. వృద్ధుడి మరణం తర్వాత లావణ్య రాక, ఆమె ఆపదలో ఉన్నవైనం, గతరాత్రి తనపైహత్యాయత్నం.. ఒక్కరోజులో ఎన్ని విచిత్ర సంఘటనలు జరిగాయ్!

లావినియా గుర్తుకురాగానేసముద్రగుప్తుడిలో మళ్ళీ సంచలనం.

ఆ సౌందర్య దీపగుళికముందు తన అస్థిత్వం దహించుకుపోతుంది.

ఇప్పటికీ నమ్మశక్యంకాని విషయం మానవ లోకంలో దేవాంగనలు జన్మిస్తారా? లావినియా నిజంగానే అప్సరస. ఆమె తండ్రి శిల్పి అట. బహుశా ఆ శిల్పాచార్యుడు జీవితమంతా సౌందర్యారాధన చేసివుండాలి. ఆ ఆరాధనకు బహుమతిగా విధాత ఈ లావణ్యరాశిని అనుగ్రహించినట్టున్నాడు!

అంతేకాదు, ఆ విధాత అనేక వేల సంవత్సరాలు పరిపూర్ణ సౌందర్యసృష్టికి పరితపించి చేసిన తపోఫలమే ఈ మధుర మనోజ్ఞ సరస కళాచంద్రిక! రసఝరి!! నడచివచ్చిన మధురస్వప్నం!!! అని సముద్రగుప్తుడి ఊహలు.

లావణ్యకు ఆ భగవంతుడు ఆపదను సృష్టించాడు. అందుకు భగవంతుడికి తాను కృతజ్ఞుడై ఉన్నాడు. ఎందుకంటే ఈ ఆపదే రాకపోతే ఈసుందరి తనను ఆశ్రయించి ఉండేదికాదు.

ఈ అమూల్య వజ్రం తన కన్నుల ముందు సాక్షాత్కరించి ఉండేదికాదు. తన జీవితానికి సరికొత్త అర్థం లభించి ఉండేది కాదు.

ఈ సుందరిముందు జగత్తులో తాను ఇంతవరకూ చూసిన సౌందర్యం సూర్యుడిముందు వెలవెలబోయే దివిటీగా తోస్తోంది... మధురగానానికే సౌందర్య పరిమళం మేళవింపయి ఆవిర్భవించిన అందమయిన జాగ్రత్ స్వప్నమ్ ఈ లావణ్యరాశి!

'ఈ ఆపదను తాను చిటికెలో తొలగించగలడు. ఆమె హృదయానికి సాంత్వన ప్రసాదించగలడు. తర్వాత ఆమె హృదయాన్ని జయించగలడు.

ఆమె క్రీగంట చూపులలో తాను స్పృశించబడి కరగిపోయే ఆ అమృత ఘడియలు ఎపుడు వస్తాయో!' యువరాజు కలలు కంటున్నాడు.

ఊహలు ఎపుడూ చాలా అందంగా ఉంటాయి! అందులోనూ ఒక రాకుమారుడి ఊహలు ఇంకెంత మధురంగా ఉంటాయో చెప్పనక్కరలేదు.

ఇంకా ఉంది

చిలిపి



మెత్తగా ఉన్నవాళ్ళను చూస్తే మొట్టబుద్ధి వేస్తుందంటారు, ఎందుకని?
'నొప్పి' కలుగదుకాబట్టి!

తాత, నాయనమ్మలెందుకు?
'క్యాజువల్' లీవు కావాల్సిన రోజుల్లో వాళ్ళను చంపేసి సంపాదించటానికి.

యవ్వనంలో 'స్త్రీ' మందాకినీ జలపాతం!
ఈదబోతే మింగుతుంది అమాంతం.

అతిశయోక్తి అంటే?
సిటీబస్సెక్కి ఆఫీస్‌కి కరెక్ట్ సమయంలో చేరుకున్నానని కొయ్యడం.

ఒకసారి నిదానమే ప్రధానమంటారు? మరోసారి ఆలస్యం అమృతం విషమంటారు. రెంటిలో ఏది కరెక్ట్?
ఏ ఎండకాగొడుగు పట్టాలి.

మొరిగే కుక్క కరవదు అంటారు. ఎందుకని?
కరిచేటప్పుడు మొరగలేదు కనుక.

నేనెవరో తెలుసా!

ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు ఇన్‌లాండ్ కవర్‌పైరాసి స్వాతి చిరునామాకు 24 ఫిబ్రవరి 2018 తేదీలోగా పంపించండి. కరెక్టు సమాధానాలు రాసినవారిలో లాటరీ పద్ధతిద్వారా ఒకరిని విజేతగా ఎంపికచేసి ₹ 500/- నగదు బహుమతిని అందజేస్తాం.

తాడి ఎక్కేవాడు ఒకడైతే వాడి తలతన్నేవాడు మరొకరనే సామెత రాజకీయాలకు, సినిమాలకన్నా ముందే పుట్టినా ఆ సామెత అతికినట్టుగా సరిపోతుంది ఆ రెండు రంగాలకు. ఒకరిని మించిన ఎత్తుగడ మరొకరు వేస్తుండే రంగాలు ఆ రెండూ.

ప్రతిక్షణం డబ్బు లెక్కలు అతి వేగంగా జరుగుతుంటాయి. తక్కువ డబ్బుతో ఎక్కువ పని చేయించుకోవాలని నిర్మాత అనుకుంటే నిర్మాతనుండి ఎక్కువ డబ్బు గుంజాలనే నటులు అనుకుంటారు. ఈ యుద్ధంలో గెలిచిన ఒక నిర్మాత గురించి, ఆయన లెక్కలగురించి సినీరంగం ఇప్పటికీ చెప్పుకుంటుంది.

'ఐదువేలు ఇస్తాం నీ పాత్రకి మూడురోజులు షూటింగ్ వుంటుంది' అని చెపితే నటుడు అదేదో బాగలేదని 'నాకు రోజుకు మూడువేలివ్వండి' మీ ఇష్టం వచ్చినన్ని రోజులు షూటింగ్‌కి పిలవండి అన్నాడట ఒక నటుడు. సరేనని ఆ నటుడికి సంబంధించిన షాట్స్ అన్నీ పగడ్బందీగా ప్లాన్‌చేసి ఒక్కరోజులో షూట్‌చేసి, నువ్వు అడిగిన మూడు వేలివిగో అంటూ చేతిలో పెట్టి పంపాడట ఆ నిర్మాత.

ఆ దెబ్బకు ఆ నటుడికి దిమ్మతిరిగింది. ఒక నిర్మాతే అలా చెయ్యగలిగితే ఇక సినిమాకి నిర్మాత, దర్శకుడు, కథకుడు అన్నీ తానే అయినప్పుడు ఆయన ఎన్ని రకాల ఎత్తుగడలు వెయ్యగలడో ఊహించండి.

ఆ రోజుల్లో ఒక హీరోగారికి షూటింగ్ స్పాట్‌కి వచ్చేసరికి దర్శకుడువచ్చి స్వాగతంచెప్పాలి. లేకుంటే ఆయన షూటింగ్‌లోకి వచ్చేవాడు కాదు. ఆ స్టార్‌కున్న పాపులారిటీకి తల ఒగ్గి దర్శకులందరూ ఆయనకు స్వాగత గౌరవం ఇచ్చేవారు. కాని ఒకసారి ఒక దర్శకుడు సెట్‌లో తన పనిచేసుకుంటూ బయటకు రాలేకపోయారు. ఆయన రాలేదని ఆ హీరో తన కారులో వెనక్కి తిరిగి వెళ్ళిపోయాడు.

మరో దర్శకుడు నిర్మాత అయితే షూటింగ్ ఆగిపోతుందని, బోలెడంత డబ్బు వృధా అవుతుందని కంగారుపడేవారేమో! కాని ఆ దర్శకుడుమాత్రం చాలా కూల్‌గా ఆ నటుడికి ఫోన్‌చేసి తన పని ఒత్తిడి వివరించి, 'మీరు షూటింగ్‌కి రాకపోతే మీ పాత్రను ఏ కోతిగానో, పాముగానో మార్చి కథను మార్చుకుని షూటింగ్ కంటిన్యూచేస్తా' అనేసరికి సదరు నటుడు భయపడి షూటింగ్‌కి వచ్చాడట.

అలా కథను తనకు అనుకూలంగా మార్చుకుని, హీరోలను జంతువులుగా మార్చితియ్యగలిగిన దర్శకుడు ఆయన. తాను ఎంచుకున్న కథలు, ఆయన తీసిన సినిమాలు అటువంటివి.

నేడు గ్రాఫిక్స్‌లో మహాద్భుతాలు చేస్తున్నామని వందలకోట్ల బడ్జెట్‌తో సినిమాలు తీస్తున్నవారంతా ఆయన ఆ రోజుల్లో చేసిన మహాద్భుతాలు చూసి ఔరా అనుకోవాల్సిందే.

హాలీవుడ్ సినిమాలవారు నేడు చూపిస్తున్న గొప్పగొప్ప ఫిక్షన్‌సినిమాలకు ఏమాత్రం తగ్గని చిత్రీకరణ తన సినిమాల్లో చేశాడు.

మనుషులు గాలిలో ఎగరటం, అస్థిపంజరాలు నృత్యాలు కూడా చెయ్యటం, మంటల్లో కట్టెలు బదులు కాళ్ళుపెట్టటం, సలసలా మరిగే నీళ్ళలో మనుషులను ముంచటం, పెద్దపెద్ద కోటలు, దయ్యాలు,భూతాలు...ఇలా ఎన్నెన్నిరకాలుగా సినిమాలలో వింతలు జోడించి చూపించాడో లెక్కేలేదు.

నాటికే ఆయన అంత గొప్పగా ఆ టెక్నిక్‌లు ఎలా వాడాడబ్బా అని హాలీవుడ్‌వారూ సైతం ముక్కున వేలేసుకునేలా తీశాడు. అన్ని వయసులవారూ ఆయన సినిమాలకు ఎగబడేవారు. తెరమీద పాత్రలతో మమేకమయ్యేవారు. ఆయన సినిమాలు వచ్చిన అర నైలు, డెబ్బైలలో పిల్లలు కత్తియుద్ధాల ఆటలు ఆడుకోవటం ప్రతి ఇంట్లో కనిపించేది. అలా ఒకటి, రెండు తరాలను తన బ్రాండ్ సినిమాలతో అలరించారు.

ఆ తర్వాత అటువంటి సినిమాలు ఎవరు తీసినా ఆ సినిమాని ఆయన సినిమాగానే పిలిచేవారు.

అంత గొప్ప టెక్నిక్‌తో సినిమాలు తీసిన ఆయనకు ఎంతో విజ్ఞానం వుందని, సైన్స్ బాగా చదివి వుంటాడని అనుకునేవారు, ఆయన స్కూల్ స్థాయి విద్యకూడా ముగించలేదు.

చదువు వంటపట్టలేదు. మనసు నాటకాలమీద, వారి ప్రాంతంలో ఆడే యక్షగానాలమీద వుండేది.

తొమ్మిదవ ఏట ఇల్లు వదిలి తన బతుకు తాను బతకాలనుకుని వచ్చేశాడు. అక్కడనుండి వారి బంధువులతో కలిసి హోటల్ బిజినెస్ నడిపాడు. స్వాతంత్ర్యపోరాటంలో పాల్గొని క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో జైలుకు వెళ్ళాడు.

జైలులో నుండి బయటకు వచ్చిన తర్వాత టూరింగ్ టాకీసు అద్దెకు తీసుకుని సినిమాలు ఆడటం మొదలుపెట్టాడు. నాలుగు టూరింగ్ టాకీసు బృందాలను తయారుచేసి తమ చుట్టుపక్కల జిల్లాలన్నింటిలో సినిమాల వ్యాపారం చేశాడు. వేస్తున్న ప్రతి సినిమానీ జాగ్రత్తగా చూస్తున్న ఆయనకు ప్రేక్షకులు స్పందించే అంశాలు బాగా వంటపట్టాయి.

తానే సినిమాలు ఎందుకు తీయకూడదనుకున్నాడు.

నలుగురు స్నేహితులను కలుపుకుని వరుసగా సంవత్సరానికి రెండు సినిమాలు చొప్పున పద్దెనిమిది సినిమాలు నిర్మించాడు.

The energy of the mind is the essence of life.

క్రమంగా సినీ పార్ట్‌నర్స్ అందరూ తప్పుకున్నారు. ఇక లాభంలేదని తన సొంతపేరుతో ఒక కొత్త సినీ నిర్మాణసంస్థకు చెన్నపట్నంలో కొబ్బరికాయకొట్టాడు. తానే నిర్మాత, తానే దర్శకుడు. తొలిగా సందేశాత్మక, సాంఘిక సినిమాలుతీసి చెయ్యికాల్చుకున్నాడు. ఇలాంటి సినిమాలు ప్రేక్షకులను మెప్పించవని అర్థం కాగానే తన ట్రెండ్ మార్చుకున్నాడు.

సాంఘికం వదిలి జానపదం, పౌరాణిక అంశాన్ని తీసుకుని జానపద కథగా మార్చుకుని,తన బ్రాండ్ ప్రయోగాలకు అనుకూలంగా సినిమాలు తీశాడు. ఆ కొత్త బ్రాండ్ సినిమాలకు ఆద్యుడయ్యాడు.

తెలుగు సినిమాలో టాప్‌హీరోలచేత కత్తిసాములు, గుర్రపుస్వారీలు చేయించాడు. మంత్ర తంత్రాలు, మాయలు సృష్టించాడు.

స్టూడియోలోనే మహాద్భుతాలు ఎలా చెయ్యవచ్చో చూపించాడు. గ్రాఫిక్ అనే మాట తెలియని రోజుల్లోనే అటువంటి మ్యాజిక్‌లు చేశాడు. నాణ్యతాపరంగా తక్కువ స్థాయిలో వుండవచ్చేమో కాని అవి ఎలా చెయ్యగలుగుతున్నాడబ్బా అని సాటిసినీరంగ ప్రముఖులు అనుకునేలా చేశాడు. నాడు హీరోతో ఒక అస్థిపంజరం కత్తియుద్ధం చెయ్యటాన్ని తెర మీద చూసి ఆశ్చర్యపోనివారు లేరు.

నిజమైన కత్తులు చేయించి సాహస పోరాటాలు చేయించాడు. ఫాంటసీ అయినా హిట్ గ్యారెంటీ కాబట్టి ఆయన సినిమాలు చేసేందుకు టాప్ హీరోలు ముందుకు వచ్చేవారు.

తెలుగు ప్రముఖ హీరోలు ఇద్దరిని జానపద హీరోలుగా స్థిరపరిచింది ఆ దర్శకుడే.

ఆయన సినిమాలకు పేర్లు చిత్రంగా వుండేవి. ఒకే హీరోని కవలపిల్లలుగా చూపించటమే కాదు వారిలో ఒకరి ఫీలింగ్ మరొకరికి కలుగుతుందని ఆయన తొలిగా చూపించిన ట్రెండ్‌నే ఆ తర్వాత సాంఘికాల్లో వాడుకున్నారు నిర్మాతలు. 1980ల్లోనే 3డి సినిమాను నిర్మించిన సాహసి ఆయన.

అలా నాలుగు దశాబ్దాలపాటు వరుసగా సినిమాలు తీశాడు. ట్రెండ్ మారుతున్నా 1980ల వరకు ఆయన సినిమాలకు తిరుగులేకుండా పోయింది. ఇక ఆ తర్వాత ఆయన సినీరంగంలో వెనకపడినా ఆయన పేరును, ఆయన బ్రాండ్ సినిమాలను నేటికీ మరిచిపోలేదు.

మాతృభాష తెలుగు కాకపోయినా ఆయన తెలుగువాడు కాదంటే నమ్మలేనంతగా తెలుగు ఇండస్ట్రీతో కూడా మమేకం అయ్యాడు. అంతలా ఒక రకపు సినిమాలను ప్రభావితంచేశాడాయన. ఇంతకీ

1. దర్శకుడి పేరేమిటి?

2. ఆయన తీసిన 3డి సినిమా పేరేమిటి?

9.2.2018 సంచికలో ప్రచురించబడిన 'నేనెవరో తెలుసా!' శీర్షిక సమాధానాలు:

1. వి.ఎస్.రమాదేవి,
2. హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక.

విజేత : ఎ.వి.ఎస్.భాగ్యశ్రీ
డోర్ నెం. 2-1-291/ఎ, రోడ్ 4-బి,
నాగోల్, హైదరాబాద్ 500 068

అత్తని కంటే ఘనుడు



నేను, నా గురువు మాధవయ్య,ఆయన కొడుకు విశాల్ వాళ్ళ పెరట్లో మామిడి చెట్టుముందు నిలబడ్డాం. అది చాలా పెద్ద చెట్టు.దాన్నిండా కాయలు వేలాడుతున్నాయి. మనిషిమీద మనిషి నిలబడ్డా కాయలు చేతికందవు. చెట్టెక్కి కొయ్యాల్సిందే.

ఇక ఆ చెట్టు బోదె ఎత్తు సుమారు పదడుగులు. ఎక్కడానికి ఎక్కడా కణుపులు లేకుండా నున్నగా గుండ్రంగాఉంది.అలాంటి మామిడిచెట్లు అరుదట. "చెట్టెక్కరా...!" అన్నాడు మాధవయ్య కొడుకు విశాల్‌తో.

విశాల్ చెట్టు మొదట్లోకెళ్ళాడు. దాన్నే పరిశీలిస్తూ ఓ ప్రదక్షిణం చేశాడు. ఉన్నట్లుండి రెండు చేతులతో కాండాన్ని పట్టుకునిఉడతపిల్లలా చకచకా చెట్టెక్కి కొమ్మమీద కూర్చున్నాడు. "శబాష్" అన్నాడు మాధవయ్య.

"ఇప్పుడు చెరోచేత్తో చెరో కాయా కొయ్యి, పల్టీలు కొడుతూ నేలమీద వాలు. కాయ కింద పడకూడదు. కాళ్ళమీదే నిలబడాలి" అన్నాడు మాధవయ్య.

ఊపిరి బిగబట్టి చూస్తున్నాను. విశాల్ మాధవయ్య చెప్పినట్లే చేశాడు. ఆయన టైమ్ చూసుకుని "మొత్తం ఆరు నిముషాలు" అని నాకేసి తిరిగి "ఇప్పుడు నువ్వు!" అన్నాడు.

నేను వెంటనే తలెత్తి కొమ్మల్ని తీక్షణంగా గమనించాను. పల్టీలు కొడుతూ పైకెగిరి ఓ కొమ్మమీద వాలాను. రెండు కాయలు కోసి వెంటనే నేల మీదకు వాలాను. దీనంతకీ మూడున్నర నిముషాలు, అంతే!

మాధవయ్య ఆశ్చర్యంగా, "కిందనుంచి పైకి ఎగరడం నాకే సరిగ్గా రాదు. నీకెలా వచ్చింది?" అన్నాడు. "ఏమో, విశాల్‌కి భిన్నంగా చేసి మిమ్మల్ని మెప్పించాలనిపించింది. అంతే! పైనుంచి కిందకి చేసినప్పుడు, విన్యాసాలు కిందనుంచి పైకీ చెయ్యలేమా అనిపించింది" అన్నాను వినయంగా.

"అనిపించడం వేరు.చెయ్యడం వేరు.కొమ్మ విరగలేదు. ఆకు రాలలేదు. పక్షిలా వెళ్ళి వాలావు. ఇది అసామాన్యం. నీది సహజప్రతిభ. నువ్వీ విన్యాసాలతో చాలా గొప్పవాడివవుతావు..." అన్నాడు మాధవయ్య. "మరి నేను?" అన్నాడు విశాల్.

"నువ్వు చదువులో గోకుల్ తర్వాతే.ఆటల్లోనూ గోకుల్ తర్వాతే. మరి సాముగరిడీల్లోనూ అంతే!నువ్వు అశ్వత్థామ, వీడు అర్జునుడు. అదంతే!" అన్నాడాయన శిష్య పక్షపాతంలో ద్రోణాచార్యుడికి దీటొస్తూ.

అప్పుడు మేము ఎనిమిది చదువుతున్నాం. అప్పట్నించీ విశాల్ ఎందులోనో అందులో నన్ను మించాలని ప్రయత్నిస్తున్నాడు. కానీ వాడిది క్రీడాస్ఫూర్తి. నాది జీవితావసరం. ఎందుకంటే... చాలామందికి జీవితంలో ఎన్నో సవాళ్ళు ఎదురవుతాయి.

చిన్నప్పట్నించీ నాకు జీవితమే సవాలయింది. అమ్మానాన్నలకి ఒక్కణ్ణి. మధ్యతరగతికి ఓ మెట్టు దిగువన ఉన్నా అమ్మ నన్ను అల్లారుముద్దుగా చూసుకునేది.నా దురదృష్టం,నాకు ఎనిమిదేళ్ళప్పుడు నాన్నకి పేకాట వ్యసనమైంది.

క్రమంగా అప్పులపాలయ్యాడు. బాకీలు తీర్చడానికో మరెందుకో తెలియదు.పెద్ద తప్పు చేశాడు. జైలుకెళ్ళాడో, పారిపోయాడో తెలియదు. నాకు పదేళ్ళప్పుడు అమ్మ, నేను దిక్కులేని వాళ్ళమై రోడ్డున పడితే, మమ్మల్ని మామయ్య చేరదీశాడు. వెళ్ళినప్పట్నించీ అమ్మ ఆ ఇంట్లో వంట మనిషి. నేను జీతం, బత్తెంలేని పనివాణ్ణి ఐపోయాం. అదృష్టం చదువు కొనసాగుతోంది. ఇంటిగొడవల్లో పడి ఓ ఏడాది పోగొట్టుకున్నానేమో, అంతే!

అత్తయ్యకిద్దరు పిల్లలు. పెద్దవాడు రంగా నాకంటే రెండేళ్ళు పెద్ద. నాకంటే మూడు క్లాసులు ఎక్కువ. వాడు నాతో మాట్లాడడు.

చిన్నది కళ నా కంటే మూడేళ్ళు చిన్న. క్లాసులు నాలుగు తక్కువ. దానిది అన్నింటా అత్తయ్య పోలికే.

వసుంధర

చూడ్డానికి చాలా బాగుండేది. బడిలో ఎవరో ఒకరితో గొడవపడేది. దానికంటే చిన్నవాళ్ళు దరికి రానిచ్చేవారు కారు. పెద్దవాళ్ళు అడపా తడపా నాలుగు అంటించేవారు. ఇంటికొచ్చి గోల పెడితే "రోజూఎవరో ఒకరితో గొడవపడతావు.నలుగురితో కాస్త స్నేహంగా ఉండు" అని అత్తయ్య దాన్ని మందలించింది.

"ఎవరినో ఒకరిని దేనికోదానికి ఏదో ఒకటిఅనకపోతే నాకు తోచదు.నీకైతే ఆ సరదా ఇంట్లో తీరుతుంది. మరి నాకెక్కడ తీరుతుంది?"

అని కళ వాపోతే, "పోనీ, ఇంట్లోనే తీర్చుకో" అంది అత్తయ్య యథాలాపంగా. ఆ రోజునుంచీ కళ అయిందానికీ, కానిదానికీ నన్ను తిట్టడం మొదలెట్టింది. మొదట్లో కొన్నాళ్ళు ఊరుకున్నానుకానీ, కళకి వాళ్ళమ్మని అనుకరించడం అలవాటు.

నన్ను అది తిడితే అత్తయ్య అమ్మని తిడుతున్నట్లే అనిపించేది.కోపమొచ్చి మాటకుమాట అనేవాణ్ణి.కళ ఊరుకుంటుందా అత్తయ్యకిచెప్పి నన్ను తిట్టించేది. అప్పుడప్పుడు క్లాస్‌మేట్స్ కొందరు మాఇంటికొచ్చేవారు.మామూలుగా వాళ్ళుండగా కళ నా దగ్గరకొచ్చేది కాదు. ఓ రోజు దాని డ్రస్సు ఇస్త్రీ చెయ్యాలని అడగడానికొచ్చింది. తర్వాత చేస్తానన్నాను.

"వెంటనే చెయ్యరా, లం... కొడకా" అంది.

"ఇప్పుడు కాదన్నానా, లం...ముండా!" అనేశాను. అది ఏడుస్తూ వెళ్ళిపోయింది. నా మిత్రులు వెళ్ళిపోయాక "ఆడపిల్లని పట్టుకుని ముండా అంటావా?" అని చెంప ఛెళ్ళుమనిపించింది అత్తయ్య. తర్వాత మామయ్య కూడా నాకు బాగా దేహశుద్ధి చేశాడు.

"ఇక్కడుండలేం! వెళ్ళిపోదామమ్మా" ఏడుస్తూ అన్నాను అమ్మతో. అమ్మకి నేనంటే ప్రాణం. నామీద

అత్తయ్యా, మామయ్యల చెయ్యి పడేసరికి తట్టుకోలేక పోయింది. "మేము వెళ్ళిపోతాం అన్నయ్యా! ఈ పనులు ఇంకెక్కడైనా చేసుకుంటే గౌరవంగా బ్రత కొచ్చు" అంది మామయ్యతో.

మామయ్య అమ్మ చెయ్యి పట్టుకుని "నిన్నిక్కడికి తీసుకొచ్చానా, నాకు మన బంధు వర్గంలో పేరొచ్చింది. ఇప్పుడు నువ్వెళ్ళిపోతే మన వాళ్ళమధ్య తలెత్తుకోలేను. గోకుల్ భవిష్యత్తునిదృష్టిలో ఉంచుకో. వాణ్ణి ఇంజనీర్ని చేస్తాను. ఈరోజు చెయ్యి చేసుకున్నానని వాడంటే నాకిష్టంలేదనుకోకు.

వాణ్ణినా ఇంటల్లుణ్ణిచేసుకోవాలన్న దురాలోచనతో ఇక్కడికి తీసుకొచ్చాను. ఇంటర్ అయ్యేదాకా ఎవరేమన్నా కాస్త ఓరిమి వహించమను. మళ్ళీ వాడి వంటి మీద చెయ్యిపడదని నాదీ హామీ.

కాస్త నిదానించు.ఇవి చేతులుకావు" అన్నాడు. అప్పుడు నేను పక్కనే ఉన్నాను. కళంటే నాకే మాత్రం ఇష్టంలేకపోయినా,అత్తయ్య మా పెళ్ళికెలాగూ ఒప్పుకోదన్న ధైర్యంతో పట్టించుకోలేదు.

ఆయన మనసు కష్టపెట్టకూడదనుకున్నాను కానీ, కళ ఆగడాల్ని భరిస్తూ ఇంటరయ్యేదాకా అక్కడుండగలనన్న నమ్మకం లేదు.

ఈలోగానే నా కాళ్ళ మీద నేను నిలబడే ప్రయత్నాలు చెయ్యాలనుకున్నాను. స్కూల్లో చదువు, ఆటలతోపాటు మాధవయ్యదగ్గర సాము గరిడీలు సాధన చేస్తున్నాను. ఏదెప్పుడు అక్కరకొస్తుందో తెలీదు.

అన్నింటా ప్రథముడిగా ఉండాలన్నదే నాఆశయం. ఇప్పుడు మా ఊళ్ళో జూనియర్ కాలేజీలో ఇంటర్ ఫైనలియర్ పరీక్షలు రాశాను.

మార్కుల్లో నూటికి తొంభై దాటిపోతానని స్కూల్లో అంతా అనుకుంటున్నారు. అన్నీ బాగున్నాయి, కళ సమస్య తప్ప. పెద్దదవుతున్నకొద్దీ కళ ఆగడాలు మరింత పెరిగాయి. తనుచెప్పింది చెయ్యకపోయినా, తనమాటకి ఎదురుచెప్పినా దానికి ఇప్పుడు కొత్త అస్త్రం దొరికింది.

అది దాని వయసు. నేను దాన్ని అదోలా చూస్తున్నాననో, మీద చెయ్యి వేశాననో చెప్పిందంటే అమ్మే నన్ను ఏవగించుకోవచ్చు. ఎందుకంటే "అత్తయ్యని నమ్మించడమెలాగో నాకు తెలుసు" అని చాలాసార్లు కళ నన్ను బెదిరించింది.

నా భయానికి కారణం, మామయ్య దాన్ని నాకు కట్టబెట్టాలనుకోవడం. చిత్రమేమిటంటే అమ్మకీ కళ అంటే ఇష్టమే, ఒకసారి మామయ్య తనతో, "మన కళ చదువులో టెన్తు దాటుతుందనిపించదు. ఆ పైన మహాగడుగ్గాయి. గోకుల్ ఐతే భరిస్తాడు కానీ, ఇంకెవరు చేసుకున్నా ఆర్నెల్లు తిరక్కుండా మనింట్లో వదిలేసిపోతాడు"అన్నాడు. అప్పుడు తను, "వాడొప్పుకుంటాడా?" అనేసరికి నా గుండె గుభిల్మంది.

"తనని పైకి తీసుకొచ్చిన మననే కాదనే కృతఘ్నుడు కాదు నా మేనల్లుడు" అన్నాడు మామయ్య. కళని కాదంటే, నామీద పడే ముద్ర ఏమిటో అప్పుడే నాకర్థమై ఇంట్లోంచి పారిపోవాలనుకున్నాను.

కానీ "మామయ్య పట్ల కృతజ్ఞుణ్ణి కాలేను. ఆయన చేత కృతఘ్నుణ్ణి అనిపించుకోలేను... ఇప్పుడేం చెయ్యాలి?"అని మనసులో మథనం. ఆ సమయంలో ఆ దేవుడే నాకోసం పంపినట్లు మా ఊరికొచ్చిందో యాడ్ కంపెనీ... మా ఊరి చివర సింహాచలమంత పెద్ద కొండ. కొండమీద చిన్నసైజు అడవి.

భవన నిర్మాణాలకి అడవులు నాశనమౌతున్నాయని ఓ స్వచ్ఛంద సేవాసంస్థ పెద్దపెట్టున ఘోష పెట్టింది. దానికి ప్రభుత్వ వన్యసంరక్షణ శాఖామాత్యుడు సంజాయిషీ ఇచ్చుకోవాల్సొచ్చింది.

తనంత పెద్దవాళ్ళ జోక్యం కూడా ఉంది కాబట్టి భవన నిర్మాణానికి జరిగే అడవుల విధ్వంసాన్నాయన ఆపలేడు. కానీ ఆపినట్లు కనబడాలి. అందుకని,భవన నిర్మాణాలకి అవకాశం లేని అడవులెక్కడున్నాయీ అని ఆరా తీస్తే మా ఊరి అడవి గురించి తెలిసింది. వెంటనే, సంరక్షణ ఏ మాత్రమూ అవసరం లేని ఆ అడవి వన్యసంరక్షణ జాబితాలో చేరింది.

అక్కడో ఆఫీసు. కిందనుంచీ పైకి వాహనాలు వెళ్ళేందుకో పక్కారోడ్డు.

కొండకింద ఓ ఎంట్రీగేటు,సెక్యూరిటీ. అలా కొండ రికి ఉద్యోగాలు. క్రమంగా సినిమాలకీ, టీవీ ఛానెల్సుకి లక్ష్యమై కింద నుంచికార్లే కాక పైనుంచి హెలికాప్టర్లు కూడా తిరగడం మొదలైంది.

అలా ఓసారి 'హనుమాన్' ఎనర్జీ డ్రింక్ యాడ్ ఫిల్మ్‌వాళ్ళొచ్చారు.షూటింగ్ కొండమీద. కథేంటంటే కొండ అంచున నిలబడ్డ ఓ మనిషి వేలినుంచి బంగారు ఉంగరం జారిపోతుంది.

కిందకి చూస్తే పెద్ద అగాధం.నీరసంగానిట్టూర్చి ఊరుకుంటాడు. అంతలో ఏదో గుర్తొచ్చి పాంట్ రెండు జేబుల్లోంచీ రెండు సీసాలు తీస్తాడు. వాటిమీద 'హనుమాన్' బ్రాండ్‌నేమ్ ఉంటుంది.

ఓ సీసాలో డ్రింకు గటగటతాగి,సీసా కింద పెడుతుంటే ఉంగరం కనబడింది. 'అరే, ఇదిక్కడే ఉంది' అని తీసి వేలికి పెట్టుకోబోగా ఓ సీసా చేతిలోంచి జారిపోతుంది. ఆ వ్యక్తి వెంటనే కొండ మీంచి కిందకి దూకి గాలిలో విన్యాసాలు చేసి సీసాని పట్టుకుంటాడు. తీరాచూస్తే అది ఖాళీసీసా.

'ఖాళీదని నాకు ముందే తెలుసు.నాలో ఇప్పుడున్న ఎనర్జీకి, ఖాళీసీసాని మాత్రం ఎందుకొదులుకోవాలి?' అంటాడా వ్యక్తి. ఈ యాడ్‌ని నగరవాసనలుసోకని కొత్తవారితోచెయ్యాలని వచ్చామని ఊరంతా ప్రచారం చేశారు.

కొండమీంచి దూకడం ఈయాడ్‌లో ముఖ్యాంశం. దూకేముందా వ్యక్తి ముఖంలో ఉత్సాహమే తప్ప, భయోద్వేగాలు కనబడకూడదు.

అది ఈ యాడ్‌కి చాలా ముఖ్యం. ఇంతకీ కొండ మీంచి దూకిన మనిషిని మధ్యలో ఆపడానికి వలలు ఉన్నాయి. ఆ మనిషిరక్షణ మా బాధ్యత. పొరపాటు జరిగితే మేము శిక్షార్హులం"అన్నారు వాళ్ళు.

ఐనా యాడ్ వాళ్ళని కలుసుకున్నది,నేను,విశాల్‌తో సహామాధవయ్య శిష్యులం పదిమందిమి మాత్రమే! అందరినీ పరీక్షించాక విన్యాసాల్లో నిపుణులమని



ఈ ప్రశ్నకు బదులేదీ!

లైమ్‌లైట్‌లో ఎదుర్కొనే కష్టనష్టాల గురించి మిగతావారి మాదిరే యాంకర్, నటి అనసూయ భరద్వాజ్ గళం విప్పింది. లైమ్‌లైట్‌లో నివసించే తనకు ఎదురైన క్లిష్టతలను ట్వీట్‌చేసింది.

"ఒక్క నాకు మాత్రమే కాదు, నా భర్తకు, నా పిల్లలకు, నా తల్లిదండ్రులకు కూడా అగౌరవం ఎదురైన సందర్భాలున్నాయంటూ రుసరుస లాడింది. సంప్రదాయాలు, సంస్కృతి పేరిట తమ కుటుంబాన్ని అగౌరవపరిచారంటూ ట్వీట్‌చేసింది. "స్వేచ్ఛ అంటే ఏంటి?" అని మహిళలు తరతరాలుగా ప్రశ్నిస్తూనే ఉన్నారని, ఎప్పటికి తెలుస్తుందో? అంటూ ఆవేదన వ్యక్తం చేసింది.



నన్నూ,విశాల్‌నీ మాత్రం శిక్షణకితీసుకున్నారు వాళ్ళు. శిక్షణలో మాకు కొండమీంచి కిందకి వెడుతుంటే కనబడే దృశ్యాల వీడియోలు చూపించారు.

హెలికాప్టర్లోంచి షూట్ చేశారుట. కొండ పొడుగునా పైనుంచి కిందకు పెద్దా చిన్నా చెట్లున్నాయి. వాటి కొమ్మలు కొన్ని ముందుకు పొడుచుకుని వచ్చాయి. ఆ ఊరివాళ్ళమే అయినా అరుదైన ఆ దృశ్యాలు మేమూ అదే మొదటిసారి చూడ్డం!

శిక్షణలో అన్నింటా మేమిద్దరం సమఉజ్జీలుగా ఉన్నాం. ఇద్దరితోనూ వేర్వేరుగా యాడ్స్ తీసి, ఏది బాగుంటే అది ఫైనలైజ్‌చెయ్యాలని వాళ్ళనుకున్నారు. "యాడ్ బాగా వస్తే, మీలో ఒకర్ని మా బృందంలో చేర్చుకుంటాం. ఆ తర్వాత మీ జీవితమే మారిపోతుంది" అన్నాడు దర్శకుడు.

కొండమీద షూటింగురోజు వచ్చింది.మొదటి షాట్ నామీదంటే నామీదని మేమిద్దరం పోటీపడుతుంటే, టాస్ వేశారు. విశాల్ పేరు వచ్చింది. కొంచెం నిరుత్సాహపడ్డాను. ముందు వాడు చేసి,ఆ తర్వాత వాడు చేసిందే నేను చేస్తే చప్పగా ఉంటుంది. ఏం చెయ్యాలీ అని ఆలోచనలో పడ్డాను.

యాడ్ బృందం పదిహేనుమంది. అందులో నలుగురు హెలికాప్టర్ ఎక్కారు. అది గాల్లోకి లేచింది. నేను, విశాల్ కొండ అంచుకి వెళ్ళాం. ఇద్దరికీ వైర్‌లెస్ హెడ్‌ఫోన్స్ ఉన్నాయి.దర్శకుడి ఆదేశాలు అందులో వినిపిస్తాయి. హెలికాప్టర్ మా నెత్తిమీదే తిరుగుతోంది. కిందకుచూశాం. కళ్ళు తిరిగే అగాధం. విశాల్ క్షణంపాటు తడబడినా వెంటనే సర్దుకున్నాడు.

కెమెరామెన్ సిద్ధం కాగానే, కొండఅంచున మాఇద్దరికీ నాలు గైదు రిహార్సల్స్‌య్యాయి. వాటిలో కిందకి దూకడం ఒక్కటే మినహాయింపు. మా హావభావాలతోనూ, యాక్షన్ టైమింగ్‌తోనూ సంతృప్తి చెందాక,"యాక్షన్!" అన్నాడు దర్శకుడు.

నేను ఇవతలికి వచ్చాను. విశాల్ కొండ అంచున ఉన్నాడు. వేలినుంచి ఉంగరం జారికిందపడింది. ప్యాంటు జేబులోంచి డ్రింకు తీసి తాగడం నుంచి విశాల్‌కిందకు దూకే సన్నివేశం వచ్చింది. అప్పుడు ఉన్నట్లుండి 'కట్' అన్నాడు దర్శకుడు. కానీ అప్పటికే విశాల్ కిందకి దూకేశాడు.

"అరే! అలా దూకేశాడేమిటి? వలలు తెరుచుకోవడంలేదని ఇప్పుడే నాకు మెసేజ్ వచ్చింది" అన్నాడు దర్శకుడు. అందరి ముఖాల్లోనూ కంగారు, భయం! "ఇప్పుడేమౌతుంది?" అన్నాను కంగారుగా.

దర్శకుడు బదులివ్వలేదు... "మిస్టర్ విశాల్! ప్రోగ్రామ్ మారింది. ముందు మీరు డైవ్ చేసి ఏదైనా చెట్టుకొమ్మను పట్టుకోండి. మళ్ళీ నేను చెప్పే వరకూ కొమ్మని వదలకండి" అన్నాడు.

నాకు పరిస్థితి అర్థమైంది. హెలికాప్టర్ కొండ దరిదాపులదాకా వెళ్ళి విశాల్‌ని రక్షించలేదు. వలలు తెరుచుకునేందుకు నిముషాలు పట్టొచ్చు. గంటలు పట్టొచ్చు. ఈలోగా విశాల్ తనని తనే కాపాడుకోవాలి. హెలికాప్టర్ విశాల్ పరిస్థితిని వీడియో తీసి, దర్శకుడి ముందున్న స్క్రీన్‌మీదకి ట్రాన్స్‌మిట్ చేస్తోంది.



దాన్నిబట్టి మరీకిందకు వెళ్ళకుండానే విశాల్‌కి ఓ చెట్టుకొమ్మ దొరికిందని తెలిసింది.క్లోజప్‌లో చూస్తే ఆ కొమ్మ బలహీనంగా ఉంది. అప్పుడు నా బుర్రకి ఏదో తట్టింది. విశాల్ ఎక్కడ ఉన్నదీ అంచనా వేశాను. చటుక్కున కొండ అంచుకి పరుగెత్తి కిందకి దూకాను. నాలో భయం లేదు. ఉద్వేగం లేదు.

చెవుల్లో 'నీది సహజ ప్రతిభ' అన్న మాధవయ్య మాటలు గింగురుమంటున్నాయి. విశాల్‌ని రక్షించుకోవాలన్న తాపత్రయాన్ని మించి, నా ప్రత్యేకతని నిరూపించుకోవాలన్న తపన ఉంది.

విశాల్ ఎక్కడున్నాడో గుర్తించాను. వాణ్ణి డేగలా పట్టుకున్నాను. అదే ఊపుతో డేగలాగే పైకెగిరాను.

కొద్దిక్షణాల్లో మేమిద్దరం యాడ్ ఫిల్మ్ బృందం ముందు వాలాం. అంతవరకూ అయోమయంలో కొట్టాడిపోతున్న దర్శకుడు అప్రయత్నంగా "ఇన్‌క్రెడిబుల్" అన్నాడు. నాకు మాత్రం అంతా సహజంగా జరిగిపోయినట్లే ఉంది.

"నిన్ను మించడమే జీవిత ధ్యేయంగా, ఇన్నాళ్ళూ నన్ను నేను మెరుగుపర్చుకుంటూ వచ్చాను. ఇప్పుడు నా జీవితమే నువ్వు నాకు పెట్టిన భిక్ష.అందుకు విచారించడంలేదు. నీ ప్రతిభకు నా జోహార్లు" అన్నాడు విశాల్. "ఈ నా ప్రతిభ వెనుక, కళ అంటే భయం ఉంది. కళను తప్పించుకుపోవాలన్న తపన ఉంది" అన్నాను. ఏది ఏమైతేనేం నేనా యాడ్‌బృందంతో ఆ ఊరు వదిలాను.తర్వాత నా జీవితం మారిపోయింది. పేరు మార్చుకున్నాను. బాగా డబ్బు, పరువు సంపాదించాను. కానీ నాకో అసంతృప్తి ఉంది.

నేను ఇల్లొదిలి ఏడేళ్ళు గడిచినా అమ్మ ఇంకా మామయ్య దగ్గరే ఉంది. తనని నాతో తీసుకుని వెడదామంటే మామయ్యని కలవాలి.

కలిస్తే కళ ప్రళయం ఎదురౌతుంది. మామయ్యకి 'కృతజ్ఞుణ్ణి' కాలేను. ఆయనచేత కృతఘ్నుణ్ణి అనిపించుకోలేను. అందుకని ఆయనకి దొరక్కుండా తప్పించుకుని తిరుగుతున్నాను. ఐతే అనుకోకుండా నా సమస్య చాలా సులభంగా పరిష్కరించబడింది. ఒకరోజున దినపత్రిక చూస్తుంటే అందులో ఒకపేజీలో తెలిసినవారి ఫోటోల్లా అనిపించి చూశాను.

విశాల్... వాడు పెద్దగా మారలేదు.

పక్కనే ఓ యువతి. కింద పేరు చూశాక ఆమెని కళ అని గుర్తు పట్టాను. ఏడేళ్ళక్రితం కంటే ఇప్పుడు చాలా అందంగా ముగ్ధమనోహరంగా ఉంది.

ఆ జంటకి పెళ్ళయి ఏడాదయిందట.వేడుక చేసుకుంటు న్నారు. అంటే విశాల్, కళని పెళ్ళిచేసుకున్నాడా? నాకు కళ అంటే ఉన్న భయం తెలిసి తనకిప్రాణదానం చేసినందుకు కృతజ్ఞతగా నన్నూ మాఅమ్మనీ కలపడానికి తనామెని పెళ్ళిచేసుకున్నాడా?

లేక నేను భయపడే కళని పెళ్ళిచేసుకుని మొత్తం మీద తను నాకంటే ఘనుణ్ణని నిరూపించుకున్నాడా? నేను ఎక్కువ ఆలోచించలేదు. మామయ్య అంటే నాకు ఉన్న అపరాధభావం తొలగిపోయింది.

నిస్సంకోచంగా మా ఊరు వెళ్ళి అమ్మని నాతో తెచ్చుకోగలను.

కృతఘ్నుణ్ణి అనిపించుకోకుండా కృతజ్ఞుణ్ణి కాగలను మామయ్యకే కాదు, విశాల్‌కి కూడా!

నగదు బదిలీ పథకంవల్ల ప్రభుత్వానికి పెద్ద ఎత్తున నిధులు ఆదా అవుతున్నాయి. ఇప్పటివరకు 65 వేలకోట్లు ఆదా అయ్యాయి. -అమితాబ్ కాంత్, సి.ఇ.ఓ. నీతి ఆయోగ్



అన్నం పరబ్రహ్మమే



జీవించటానికి ఆహారం అవసరం. గాలి, నీరు తర్వాత ముఖ్యమైనది ఆహారం. గాలిని, నీటిని పవిత్రంగా చూసుకోవాలి. వాటిని పూజించి, గౌరవించాలి. కాలుష్యానికి బలికానివ్వకూడదు. ఈ విషయం ఇప్పుడిప్పుడే ప్రపంచం అర్థంచేసుకుంటున్నది. ఇక ఆహారం తీసుకోవటాన్ని ఒక యజ్ఞంలా భావించాలన్న పెద్దల మాటనే తెలుసుకోవాల్సివుంది.

యజ్ఞం అనగానే అందులోకి మతం జోడిస్తున్నారనేవారిని ఏమీ చెయ్యలేం.

యజ్ఞంలో పదార్థాలను ఆ పరమాత్మునికి సమర్పిస్తాం. అగ్నిద్వారా సమర్పించి ఆ దేవుడిని ప్రసన్నం చేసుకుంటాం. అటువంటిదే నోటికి ఆహారం అందించటం. కడుపులో ఆత్మారాముడు వుంటాడు. ఆకలి మండుతుంది. ఆ ఆత్మారాముని శాంతింపచేసేందుకే ఆహారం అందించాలి.

అది ఎంతో పవిత్ర కార్యంగా భావించి ఒక క్రమపద్ధతిలో తీసుకున్నప్పుడే ఆహార పదార్థాలు శరీరానికి వంటపట్టి ఆరోగ్యాన్ని ఇస్తారు. అన్నం బ్రహ్మదేవుడు. దానిలోని సారం విష్ణువు,అది తినేవాడు భోక్త. అతడు మహేశ్వరుడు.

అన్నం పరమాత్మ. మన శరీరంలోనిది పరమాత్ముడే. ఆ పరమాత్ములను ఏకంచేసేందుకు ఆహారం తీసుకుంటున్నాం. ఇందులో భాగమే ఆహారం పండించటం. అందుకు చేసే వ్యవసాయం పవిత్రమైనది.అయితే ప్రతి ఒక్కరూ పాటించాల్సిన విషయం వ్యాపార ప్రకటనల రూపంలో వచ్చే ఏ ఆహార పదార్థం జోలికీ వెళ్ళకండి. టీ.వీ. తెరలమీద, ఇతర మాధ్యమాలలో వస్తున్న ఆహార పదార్థాల జాబితాను చూడండి. వాటికి దూరం వుండండి.

మనిషికి సహజంగా పడే ఏ పదార్థాలకూ ప్రకటనలు అక్కరలేదు. అరటిపండ్లు, బత్తాయిలకు ఎక్కడైనా కోట్లు ఖర్చుపెట్టి వ్యాపార ప్రకటనలు ఇస్తాడా! కూరగాయలు, కొబ్బరినూనె, శనగనూనెలు,బియ్యం, కందిపప్పులకు ఎప్పుడైనా, ఎక్కడయినా గతంలో వ్యాపార ప్రకటనలు వున్నాయా!

అయితే తన ప్రకృతిసహజ ఆహార పదార్థాలమీద అర్థంలేని అపోహలు సృష్టించి తమ కొత్త ఉత్పత్తులను అమ్ముకోవటంలో విజయం సాధించాయి కొన్ని సంస్థలు. శనగనూనె వాడితే కొలెస్ట్రాల్ పెరుగుతుందని, కాబట్టి తాము అందించే స్వచ్ఛమైన మరో నూనెను వాడమని ప్రకటనల్లో చూపిస్తే నిజమేననుకుని సహజమైన మన పదార్థాలకు దూరంఅవుతున్నాం.

తరతరాలుగా గమనించి, అనుభవించి నిర్దేశించిన ఆహారపు విధానాలను వదిలి వ్యాపార ప్రకటనలతో బురిడీకొట్టి కొత్తరకపు వంటకాలవైపు ఆకర్షితులవుతున్నారు. అందులో ఏముందో తెలియదు.

ఎక్కడ పండిందో తెలియదు. ఏమి కలుపుతున్నాడో తెలియదు. అయినా విదేశీ ఆహార సంస్థల అమ్మకాలు ఆస్వాదిస్తున్నాం.


ఆయుర్వేద సూత్రం

పిజ్జాలు, బర్గర్‌లు, చికెన్ హబ్‌లు భారీగా సొమ్ము చేసుకుంటున్నాయి. డబ్బు వారి దేశాలకు తరలించుకుంటూ భారతీయ యువతకు అనారోగ్యాలను మిగులుస్తున్నారు.

ఆ అనారోగ్యాలకు లైఫ్ స్టైల్ డిసీజెస్ అంటూ పేరుపెట్టి, తిరిగి వాటినుండి భారతీయ యువతను బయటపడవేయగలిగేది మేమే అంటూ మరికొన్ని విదేశీ సంస్థలు రంగంలోకి వస్తున్నాయి.

'అడుసుతొక్కనేల, కాలు కడగనేల' అనేది మన పెద్దలు చెప్పిన మాట. అనవసరంగా విదేశీ ఆహార సంస్కృతిని అనుసరించటం ఎందుకు! కోరి అనారోగ్యాలు మూటకట్టుకోవటమెందుకు. ముప్పైఏళ్ళు రాకుండానే శరీర పటుత్వం కోల్పోవటం ఎంత

Gratitude is the mother of all virtues



Courtesy : INFINITHOUGHTS

ప్రమాదకరమో గమనించారా! తలమీద జుట్టు లేక, నడుంనొప్పి, మోకాళ్ళ నొప్పులు, డయాబెటిస్, గుండె సమస్యలతో బతికే బతుకుకు నిజంగా అర్థముంటుందా!

ఆరోగ్యం సరిగాలేకుండా అరవైల తర్వాత బతికి ఏం లాభం అనేవారు గతంలో.

ఇప్పుడు దానిని ముప్ఫైల వయసుకే వెయ్యాల్సిన ప్రశ్న అవుతున్నది. వేల సంవత్సరాలక్రితం ఆయుర్వేదం చెప్పిన శరీర తత్వం అనే పదానికి ఇప్పుడు తిరిగి అంగీకారం వస్తున్నది. ఆయుర్వేదం ప్రయోగించిన వాత, పిత్త, కఫ అనేవి అవి ఎవరి శరీరతత్వంలో ఎలా వుంటుంది అనేది, దానినిబట్టి ఆహారం, ఆరోగ్యమనే సూత్రాన్ని అంగీకరించక తప్పటంలేదు.

స్థానిక పదార్థాలే మేలు

ప్రాంతీయంగా లభించే ఆహార పదార్థాలనే తినమన్నది ఆయుర్వేద సూత్రం. ఒక ప్రాంతంలో నివసించేవారు తరతరాలుగా అక్కడ లభించే ఆహార పదార్థాలను తినటంద్వారా వారి శరీరతత్వం స్థిరపడుతుంది. అవే లక్షణాలు వంశపారంపర్యంగా వస్తాయి. కాబట్టి తమ శరీరతత్వానికి తగిన రీతిలో ఆహారం తీసుకోవటం మంచిది.

ఆహారం తీసుకోవటానికి పద్ధతులు ఏర్పరిచారు పెద్దలు. అన్నం తినటంకూడా యజ్ఞం చేసేటప్పుడు పాటించేంత పవిత్రంగా చెయ్యాలి.

కింద కూర్చుని, కాళ్ళను మడిచి తినాలి. పీటమీద కూర్చుని తిన్న రోజులను గుర్తుతెచ్చుకోండి. తీసుకునే ఆహారానికి శరీరాన్ని సిద్ధంచెయ్యాలి.

అందుకే ఆహారం ముందు ప్రార్థనా శ్లోకం చదువుతారు.ఆకలితో ఉన్న ఆత్మారామునికి నైవేద్యం పెడుతున్నామన్న భావనతో అన్నంతినాలి.అతిగా ఆహారం తినకూడదన్నది నియమం. ఇంకా కొంచెం ఖాళీ కడుపులో ఉండగానే భోజనం ముందునుండి లేవాలి.

మీరు తిన్న ఆహారం రెండున్నర గంటలలో జీర్ణం అయిపోయేలా వుండాలి. 12 నుండి 18 గంటలలో ఆ ఆహారంలో వ్యర్థమైనది శరీరంలోనుండి బయటకు వెళ్ళిపోయితీరాలి. అందుకే మన పెద్దలు బహిర్భూమికి వెళ్ళటం కూడా ముఖ్యమైంది, మలబద్ధకం రాకూడదు అంటూ హెచ్చరించేవారు.

ఇంట్లోని ప్రతి ఒక్కరికీ ఋతుమార్పిడి సమయంలో విరేచనాల మందువేసి, జీర్ణవ్యవస్థను శుభ్రపరిచేవారు. ఆకలితో వున్నప్పుడే మెదడు చురుకుగా పనిచేస్తుంది. పొట్టనిండుగా తింటే నిద్రవస్తుంది.

అందుకే చదువుకునే సమయంలో తక్కువ తినమనేవారు. ఆకలి సమయంలో విడుదలయ్యే గ్రెలిన్ మెదడులోని హిప్పోక్యాంపస్ భాగంమీద ప్రభావం చూపుతుంది. ఆ భాగమే మనిషిని చేతనంలో వుంచి, విషయాలను గ్రహించేలా, చేస్తున్న పనిమీద దృష్టి పెట్టేలా చేస్తుంది. అందుకే అవసరంమేరకే తిని శరీరాన్ని చురుకుగా ఉంచుకోమనేది.

పారెయ్యకూడదు

'అన్నం పరబ్రహ్మం'అని ఒక భక్తిని కలిగించిన మన పెద్దలు అన్నం పారేయటాన్ని అంగీకరించరు. అది ఒక పాపకార్యం.

ఎంత అవసరమో అంతే పెట్టించుకోవాలన్నది నియమం. ఎన్ని వేల టన్నుల ఆహార పదార్థాలు నేడు వృధా అవుతున్నదో లెక్కలేదు. ఆ ఆహారం పండించటానికి ఎన్నివేల లీటర్ల నీరు వాడుతున్నదీ తెలిస్తే ఆహారం వృధాచెయ్యరు.

ఆ విషయాన్ని ప్రతి ఒక్కరికీ వివరించే అవకాశం వుండదు కాబట్టి అన్నం పారెయ్యటం పాపం అనే సూత్రం బాల్యంనుండే పిల్లలకు నేర్పించారు.

ప్రకృతి సహజమైన ఆహార విధానానికి దూరంగా జరగటమే భారతీయులు చేస్తున్న తప్పు.

తాజా కూరగాయలు, పండ్లు అందుబాటులో వున్న దేశమయినా ఫ్రిజ్‌లో పెట్టుకుని, వారంరోజుల తర్వాత తినే సంస్కృతికి అలవాటుపడ్డాం. నిలవ వుండేకొద్దీ కాయగూరల్లో జీవం తగ్గుతుంది.

జీవమంటే పోషకపదార్థాలు, పచ్చికూరలు తినాల్సినవి తినాలి. ఉడికించి తినాల్సినవి తినాలి.

ప్రతిదానికీ ఒక పద్ధతి వుంది. ఎలా వండితే పోషక పదార్థాలు దెబ్బతినకుండా శరీరానికి అందుతాయో తెలుసుకుని ఆ పద్ధతిలో వండటం, తినటం మొదలుపెట్టాలి. హోమ్ సైన్స్ అంటూ విదేశీ విద్యా సంస్థలు మొదలుపెట్టిన కోర్స్‌లో నిజానికి మన పూర్వీకులు ఎన్నడో నిష్ణాతులైనవారు.

మన ఆహారం విషయంలో, ఆలోచనలో మార్పు తెచ్చుకోవాలి. ఆరోగ్యానికి ప్రాధాన్యతనివ్వాలి.

పి.దుర్గాభవాని



Courtesy : VANITHA

సీరియల్

"అంతా బాగానే ఉంది. కాని పాస్‌పోర్ట్స్ తయారుచేసేది ఎవరు. ఒకరోజులో పాస్‌పోర్ట్స్ సిద్ధంకావటం అసంభవం" అన్నాడు ప్రద్యుమన్.

"నాకు ఒక మనిషి తెలుసు. అతను చైనీయుడే ఐనా నేను చెప్పినట్టు వినే మనిషి. అతను రేపు ఉదయం వచ్చి మనకు పాస్‌పోర్ట్ తయారుచేసి ఇస్తాడు.ఫోర్జరీలో అతన్ని మించినవారు ఎవరూలేరు.

ఇంతవరకు పోలీసుల దృష్టిలో పడలేదు. కనుక మీరు వాటి గురించి భయపడవలసిన పనిలేదు" అన్నాడు సింగ్.

"ఈ రోజు రేపు బాగా కడుపునిండా తినండి. మళ్ళీ మీకు ఇంటి భోజనం ఎప్పుడు దొరుకుతుందో" అంది నవనీత్ కౌర్.

నిజమే అనిపించింది ప్రద్యుమన్‌కు. రేపు ఉదయం బయలుదేరుతున్నారు. మధ్యలో ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు. తమకు ఏమైనా ఫర్వాలేదు. కాని ఎంత కష్టమైనా ఎన్ని బాధలు పడినా బ్లాక్ కోబ్రా బ్లూప్రింట్ సిన్హా చేతిలో తప్పకుండా పడాలి. అప్పుడే తమ మిషన్ పూర్తయినట్టు.

భోజనం చేసిన తరువాత అందరూ విశ్రాంతిగా గదిలో కూర్చున్నారు. సింగ్ తన క్యాంటిన్‌కు వెళ్ళిపోయాడు. కౌర్ కిందికి వెళ్ళిపోయింది.


మిగతా ముగ్గురూ రేపు తాము చెయ్యబోయే ప్రయాణం గురించి చర్చించుకుంటున్నారు. అప్పుడే ఏదో హడావుడి వినిపించింది. ఎవరో పదిమంది మాట్లాడుకుంటున్నట్టు మాటలు వినిపిస్తున్నాయి. ప్రద్యుమన్ కిటికీ దగ్గరకి వెళ్ళి చూశాడు.

కౌర్ ఇంటికి కొంచెం దూరంలో ఒక పెద్ద మిలిట్రీ వ్యాన్ ఆగి ఉంది. అందులోంచి ఇరవైమంది మిలిట్రీ జవాన్లు దిగారు. వాళ్ళ తరువాత లీ దిగాడు.

అతన్ని చూడగానే ఒక్కసారిగా ఫ్రీజ్ అయిపోయాడు ప్రద్యుమన్. జరగబోతుంది ఏమిటో ప్రద్యుమన్‌కు అర్థమైంది. హౌజ్ టూ హౌజ్ చెక్ చేస్తున్నాడు లీ. సింగ్ చుట్టుపక్కల పది ఇళ్ళు ఉన్నాయి.

జై భారత్

చిత్ర వెంకటేశ్వర్



ఆ తరువాత మరికొన్ని విషయాలు చర్చించారు. ఆ తరువాత సింగ్ కిందికి వెళ్ళిపోయాడు.

మరునాడు ఉదయం మళ్ళీ అందరూ సింగ్ ఇంట్లో సమావేశం అయ్యారు. నిన్న రాత్రి సింగ్ చెప్పినట్లుగానే ఆ చైనీయుడు వచ్చాడు.

అతను వెంటనే ముగ్గురికి మేకప్ చేశాడు.

సుజికి పంజాబీ అమ్మాయిలా వేషం వేసి ఫోటో తీశాడు. ప్రద్యుమన్‌ను గౌతమ్‌ను సిక్కు యువకులుగా మార్చి వాళ్ళను కూడా ఫోటోలు తీశాడు.

తరువాత ఆ ఫోటోలను పాస్‌పోర్ట్ మీద అతికించాడు. చివరగా ఫోటో కింద పాస్‌పోర్ట్ అధికారి సంతకం చేశాడు. ప్రద్యుమన్ ఒరిజినల్ పాస్‌పోర్ట్‌లో అధికారి సంతకాన్ని చైనీస్ మనిషి పెట్టిన సంతకాన్ని పోల్చి చూశాడు. రెండూ మక్కికి మక్కి ఒక్కటే. కొంచెం కూడా తేడా లేదు.

సింగ్ అతనికి డబ్బు ఇచ్చి పంపేశాడు. అతను వెళ్ళిపోయాక ముగ్గురూ రేపు తమ ప్రయాణానికి అన్నీ సిద్ధం చేసుకున్నారు. మూడు రగ్ సాగ్‌లలో తమ సామాన్లు పెట్టుకున్నారు. మామూలు ప్రయాణానికి అవసరమైన వస్తువులతో పాటు తుపాకులు పిస్తోళ్ళు కూడా తీసుకున్నారు.


ఒకవేళ ఏదైనా మరచిపోయామా అనుకుని లిస్ట్ తీసి చూసుకున్నారు. అన్ని కరెక్టుగానే సరిపోయాయి. సామానులు సర్దటం పూర్తయిన తరువాత అందరూ కలిసి భోజనం చేశారు.ఆ పూట సింగ్ భార్య నవనీత్ కౌర్ చాలా స్పెషల్ ఐటమ్స్ చేసింది.

వాటిని పూర్తిగా చెక్ చెయ్యటానికి లీ కి ఎంతోసేపు పట్టదు. ఈలోగా తాము ముగ్గురూ ఇక్కడ నుంచి తప్పించుకోవాలి.

"ఏం జరిగింది ప్రద్యుమన్" అన్నాడు గౌతమ్.

"లీ తన మనుష్యులతో వచ్చాడు. వాళ్ళంతా హౌజ్ టూ హౌజ్ సెర్చి ఆపరేషన్ చేస్తున్నారు. మన దగ్గరికి రావటానికి వాళ్ళకు ఎంతోసేపు పట్టదు. ఈలోగా మనం తప్పించుకోవాలి" అన్నాడు ప్రద్యుమన్.

"కాని ఎలా? ఇంటిచుట్టూ మిలిట్రీ వాళ్ళుఉన్నారు. ఈ ఇంటికి ఒకటే దారి ఉంది. అది మెయిన్ గేటు వైపు. అక్కడనుంచి వెళితే వాళ్ళకు తప్పకుండా కనిపించి తీరుతాం. అలాగని ఇక్కడే ఉంటే వాళ్ళు



మనని తప్పకుండా పట్టుకుంటారు.

కనీసం ఇంట్లో ఎక్కడైనా దాక్కునే స్థలం ఉందో లేదో చూడాలి" అన్నాడు ప్రద్యుమన్.

గౌతమ్ ఏదో మాట్లాడబోయాడు. అప్పుడే కౌర్ కంగారుగా వచ్చింది. రండి అని చేత్తో సైగ చేసి బెడ్రూమ్‌లోకి వెళ్ళింది. నేలమీద ఉన్న తివాచీని పైకి లేపింది. కింద ఒక పెద్ద చెక్కతో చేసిన ట్రాప్ డోర్ కనిపించింది. ఆ తలుపు తెరిస్తే కిందికి వెళ్ళటానికి చెక్కమెట్లు కనిపించాయి.

"మీ రందరూ మీ సామానులు తీసుకుని లోపలికి వెళ్ళి దాక్కోండి. నేను లీతో మాట్లాడి పంపించివస్తాను" అంది.

ముగ్గురూ తమ సామానులతో లోపలికి వెళ్ళారు. లోపల డబుల్ కాట్ మంచాలు, ఫ్రిజ్ టీవీ సెట్ అన్ని సౌకర్యాలూ ఉన్నాయి. ఫ్రిజ్‌లో నెలరోజులకు సరిపోయే టిన్డ్ ఫుడ్స్ ఉన్నాయి.

బయట ఉన్న కౌర్ ఎందుకైనా మంచిదని చుట్టూ చూసింది. హాలులో కాని బెడ్‌రూమ్‌లో కాని ఆ ముగ్గురి బట్టలూ కనిపించలేదు. కాని బాత్రూమ్‌లో మాత్రం మగవాళ్ళ అండర్‌గార్మెంట్స్ ఉన్నాయి. వాటిని కూడా తీసి ప్రద్యుమన్‌కు ఇచ్చింది.

బయట ఏం లేవని తృప్తిపడిన తరువాత ట్రాప్ డోర్ మూసేసింది. దానిమీద యథాప్రకారం తివాచీతో కవరు చేసింది. పావుగంట తరువాత మిలిట్రీ జవాన్లు సింగ్ ఇంట్లోకి వచ్చారు.

జవాన్లు అందరూ హాలులో ఉండిపోయారు.

లీ మాత్రం ఠీవిగా పైకి నడిచాడు. మధ్యలో కౌర్ అతనికి ఎదురుపడి అందంగా నవ్వింది. ఆ నవ్వు లీని మెస్మరైజ్ చేసింది. సింగ్‌కు అందమైన భార్య ఉందని అతనికి తెలుసు కాని ఇంత అందంగా సెక్సీగా ఉంటుందని అతను ఊహించలేదు.

కౌర్‌లో అందంకంటే సెక్సీతనం ఎక్కువగాఉంది. ముఖ్యంగా ఆమె నడుం మడతలో కనిపించిన ఒంపు సొంపు చూసి గుటకలు మింగాడు.

"మేడమ్ మీ ఇంటిని సోదా చెయ్యాలి" అన్నాడు అతను. అతని చూపులు కాంక్షగా ఆమె గుండెల మీద ఉన్నాయి. ఈ విషయం కౌర్ గ్రహించినా గ్రహించనట్టుగా నవ్వింది. "ఎవరికోసం వెతుకుతున్నారు" ఏం తెలియనట్టు అడిగింది కౌర్.

"ఇద్దరు ఇండియన్ ఏజెంట్స్ మా దేశరహస్యాలు తీసుకుని పారిపోయారు. వాళ్ళకోసం వెతుకుతున్నాం. వాళ్ళతోపాటు సుజి అనే అమ్మాయి ఉంది. ఆమె కూడా మాకు కావాలి" అన్నాడు.

"ఇక్కడ ఎవరూలేరు. రాలేదు కూడా. అయినా మా ఆయన సింగ్ గురించి మీకు బాగా తెలుసు. దేశద్రోహులకు నేరం చేసినవాళ్ళకు ఆయన ఆశ్రయం ఇవ్వరు" అంది కౌర్.

లీ మాట్లాడకుండా తన అనుచరులవైపు సైగ చేశాడు. అందరూ ఇంట్లోకి దూసుకుపోయారు. తలా ఒకవైపు వెళ్ళారు. సింగ్ ఇంటిని మాత్రమే కాకుండా చుట్టుపక్కల కూడావెతి కారు.

చివరకు బాత్‌రూమ్‌ను కూడా విడిచిపెట్టలేదు. పదినిమి షాలపాటు వెతి కిన తర్వాత అందరూ నిరాశతో తిరిగివచ్చారు.

"సారీ మిసెస్ సింగ్. మీకు చాలా ఇబ్బంది కలిగించాం. కాని మేము మాత్రం ఏం చెయ్యం. మా డ్యూటీ మేము చెయ్యాలి కదా" అన్నాడు లీ.

కౌర్ మాట్లాడకుండా నవ్వి ఊరుకుంది. తరువాత లీ తన అనుచరులతో వెళ్ళిపోయాడు.

బస్సుమీద ఇండియన్ సిక్స్ కల్చరల్ ట్రూప్" అని ఇంగ్లీష్‌లో పెద్దపెద్ద అక్షరాలతో రాసి ఉంది. లోపల ఆ ట్రూప్ సభ్యులందరూ కూర్చుని ఉన్నారు. వాళ్ళంతా ప్రద్యుమన్, గౌతమ్, సుజి కోసం కాచుకుని ఉన్నారు.

"మేము బయలుదేరుతున్నాం సింగ్ బాయ్. మీ దంపతుల రుణం ఏమిచ్చినా తీర్చుకోలేం. మాకోసం మీరు ఎంతో రిస్క్ తీసుకున్నారు. అధికారులకు భయపడకుండా మాకు ఆశ్రయం ఇచ్చారు.

బతికి బాగుంటే మీ రుణం తప్పకుండా తీర్చుకుంటాం.ముఖ్యంగా బాబికి చాలా థ్యాంక్స్ చెప్పాలి. మీ చేతివంట తినే యోగం మాకు మళ్ళీ రావాలని ఆ దేవుడిని మనసారా కోరుకుంటున్నాం" అన్నాడు ప్రద్యుమన్.

"మీరు క్షేమంగా ఇండియా చేరుకుంటారు.

13

జరిగిన కథ

తన కూతురు స్వాతి కనబడటంలేదని విశాలాక్షి ప్రద్యుమన్ ఇచ్చిన నెంబరుని ఇన్‌స్పెక్టర్‌కి ఇస్తుంది. కిడ్నాప్ చేసిన ఆగంతకుడు స్వాతిని ఆమె కుటుంబం గురించి, ప్రద్యుమన్ గురించి వివరాలు అడుగుతాడు.

గౌతమ్ గురించిఎంక్వయిరీ తీయిస్తుంటాడు మాన్. ప్రకాశ్ అనే అతను గౌతమ్ ఎక్కడ వుందీ మాన్‌కి చెబుతాడు.అది వింటుంది సుజి. జరిగినదంతా గౌతమ్‌కి చెబుతుంది సుజి.

కిడ్నాపర్ స్వాతిని ఆమె ఇంటిలో వదిలేసి వెళ్ళిపోతాడు. సింక్‌లో ట్రాన్స్‌మీటర్ దొరికేసరికి అంతా ఆశ్చర్యపోతారు. ఒక ఇంగ్లీష్ ట్యూటర్ ఇండియన్ స్పై అని నమ్మలేకపోతారు. చైనీస్ అధికారులు ప్రద్యుమన్‌ని పట్టుకునేందుకు ఉరుకులు పెడతారు.

రహస్యంగా ఓ వ్యాన్ ద్వారా సింగ్ ఇంటికి చేరతాడు ప్రద్యుమన్. సింగ్ భార్య కౌర్ అతన్ని ఆదరిస్తుంది. ప్రద్యుమన్‌ని కనిపెట్టలేకపోయినందుకు అవమానంగా బాధపడతాడు లీ.

ప్రద్యుమన్ ఇండియన్ మిలట్రీఇంటలిజెన్స్ డిపార్ట్‌మెంట్‌లో మేజర్‌అన్న విషయం తెలుసుకుంటాడు మాన్. తర్వాత జరిగేది చదవండి.


ఉల్లి నచ్చదు

ముంబయి భామ అమీరాదస్తూర్ తెలుగులో ఏకంగా రెండు సినిమాలు చేస్తోంది. 'మనసుకు నచ్చింది', 'రాజుగాడు' సినిమాల హీరోయిన్.

ఏమాత్రం సినీనేపథ్యం లేకుండా మోడలింగ్ నుంచి చిత్రాల్లోకి చేరిపోయింది. నాన్న సర్జన్. అమ్మ ఎడ్వర్టైజ్‌మెంట్ నిష్ణాతురాలు. టీనేజీలోనే మోడలింగ్ పట్ల ఆకర్షితురాలైన అమీరా ఆహారంలో తన ఇష్టాయిష్టాలు వివరించింది.

"చాక్లెట్లంటే నాకెంతో ఇష్టం.లెక్కలు పెట్టక ఎన్నయినా తినేస్తా. ఒకప్పుడు నాన్‌వెజ్ బాగా తినేదాన్ని కాని, జంతువధపై ఓ వీడియో చూసి పూర్తి శాకాహారిగా మారిపోయా.

ఉల్లిగడ్డలంటే అస్సలు ఇష్టం లేదు. ఉల్లిపాయ వాడిన ఏ పదార్థాలూ తినను" అని చెప్పింది.



అందులో సందేహం లేదు. నేను ఈరోజే సిన్హాగారితో మాట్లాడతాను. జరిగిన విషయాలన్నీ చెప్తాను. బ్లాక్ కోబ్రా హైజాక్ చేసే అవకాశం మనకు లేకుండా పోయింది. కనీసం ఆ విమానం బ్లూప్రింట్ అయిన సిన్హాగారికి అందచెయ్యాలి.

అదే మన లక్ష్యం" అన్నాడు సింగ్.

ఆ దంపతుల దగ్గర చివరిసారిగా వీడ్కోలు తీసుకుని వెళ్ళి బస్సులో కూర్చున్నారు. క్షణం తరువాత బస్సు బయలుదేరింది.

ప్రద్యుమన్ సీటు వెనక్కి వాలికిటికీలోంచి బయటకు చూస్తున్నాడు. అతని మెదడునిండా మాప్ గురించిన ఆలోచనలు నిండుకున్నాయి.

అతని వెనుక కూర్చున్న గౌతమ్, సుజి ఒకరికి ఒకరు ఆనుకుని కూర్చున్నారు.ఏదో విషయంగురించి మెల్లగా మాట్లాడుకుంటున్నారు. రెండు గంటలు ప్రయాణించిన తర్వాత ఉన్నట్టుండి కీచుమంటూ చప్పుడు చేస్తూ బస్సు ఆగిపోయింది.

ముందు మిలిట్రీచెకింగ్ జరుగుతోంది. "మీ పాస్ పోర్ట్ ఐడెంటి కార్డులను పట్టుకుని సిద్ధంగా ఉండండి" అని కల్చరల్ అసోసియేషన్ నాయకుడు అన్నాడు.అందరూ తమ పాస్‌పోర్ట్‌లను చేతుల్లో పెట్టుకుని రెడీగా ఉన్నారు. క్షణాలు నిమిషాలు గడుస్తున్నాయి. ముగ్గురికీ చాలా ఉద్వేగంగా ఉంది. ఇది మొదటి మెట్టు మాత్రమే. ఇంకా ఇలాంటి మెట్లు



చాలా ఎక్కాలి.అప్పుడుకాని ఆ ముగ్గురూ సరిహద్దు చేరుకోరు. ముగ్గురూ బొమ్మల్లా కూర్చున్నారు.

పావుగంట తరువాత వీళ్ళ వంతు వచ్చింది. ఆ చెకింగ్ స్క్వాడ్‌లో లీ కూడా ఉన్నాడు. అతని మొహం కోపంతో చిటపటలాడిపోతోంది.

తనని ఇంత కష్టపెట్టినవాళ్ళను తలచుకుని అతని గుండెలు మండిపోతున్నాయి.

నాయకుడు అందరి పాస్‌పోర్ట్ తెచ్చి లీకిచ్చాడు. లీ ఒక్కొక్క పాస్‌పోర్ట్‌లో ఉన్న ఫోటోను బస్సులో ఉన్న మనిషితో పోల్చి చూసుకుంటున్నాడు. చివరగా ప్రద్యుమన్, గౌతమ్, సుజిల వంతు వచ్చింది.

లీ వాళ్ళ పాస్‌పోర్ట్‌లను తీసుకుని ముగ్గురి దగ్గరికీ వచ్చాడు. ముగ్గురినీ రెండు క్షణాలపాటు నిశితంగా చూశాడు. తరువాత తలపంకించి ఆ పాస్‌పోర్ట్‌లను నాయకుడికి ఇచ్చేశాడు. ముగ్గురూ తేలికగా గాలి పీల్చుకున్నారు. తరువాత లీ ప్రభుత్వం వాళ్ళకు ఇచ్చిన పర్మిషన్ ఆర్డర్‌ను జాగ్రత్తగా చూశాడు.

ఈ తతంగం అంతా ముగిసేసరికి ఇంకో ఐదు నిమిషాలు పట్టింది. తరువాత లీ తన అనుచరులతో దిగిపోయాడు. వెంటనే బస్సు తన గమ్యస్థానంవైపు సాగిపోయింది."వెంట్రుక వాసిలో తప్పించుకున్నాం. లీ గుర్తుపడతాడని చాలా భయపడ్డాను" అంది సుజి. గౌతమ్ ఏదో మాట్లాడబోయాడు.

అప్పుడే ప్రద్యుమన్ మెదడులో ఫ్లాష్ వెలిగింది.

మాప్ ఈ ఆర్డర్ ఇస్తున్నప్పుడు బస్సులో ఎంతమంది ప్రయాణం చేస్తున్నారో కూడా అందులో రాసి పెట్టి ఉంటాడు. అయితే అదృష్టం ఏమిటంటే ఒరిజినల్ కాపీలో ఆ విషయం రాసి ఉంది కాని డూప్లికేట్ కాపీలో రాయటం మరచిపోయి ఉండాలి లేకపోతే ఓవర్ లుక్ అయివుండాలి.

లీ ఒరిజినల్ కాపీతోటాలీచేసుకుని ఉంటే అసలు నిజం బయటపడేది. బస్సులో ప్రయాణం చేస్తుంది మామూలుగా పదకొండుమంది కాదని పధ్నాలుగు మందని బయటపడేది. కాని లీ ఆ పని చెయ్యలేదు. అదే అతను చేసిన పెద్ద పొరపాటు.

ఈ విషయం ప్రద్యుమన్ గ్రహించాడు. ఇప్పుడు కాకపోయినా కొద్దిగంటల్లో ఈ విషయం తెలిసిపోతుంది. లీ తన రిపోర్ట్‌ను మాప్‌కు ఇస్తాడు. తప్పు ఎక్కడ జరిగిందో మాప్ వెంటనే గ్రహిస్తాడు.

తన వాళ్ళతో ఈ బస్సును అడ్డుకుంటాడు. ఇందులో ప్రయాణం చేస్తున్నవాళ్ళందరినీ అదుపులోకి తీసుకుని అడుగుతాడు. వాళ్ళు ఏదో చెప్పి తప్పించుకోవచ్చు. కాని అనవసరంగా తమవల్ల ఇబ్బందిలో మాత్రం పడతారు అది నిజం.అందుకే ఏం చెయ్యాలో ప్రద్యుమన్ నిర్ణయించుకున్నాడు.

తమవల్ల ఈ మంచివాళ్ళకు సమస్యలు రాకూడదు. అందుకే మధ్యలో దిగిపోవాలని నిర్ణయించుకున్నాడు. ఇదే విషయాన్ని గౌతమ్, సుజిలకు కూడా చెప్పాడు ప్రద్యుమన్. "మధ్యలో దిగిపోతే ఎలా వెళతాం" అడిగాడు గౌతమ్.

"నడిచి వెళ్ళాలి. మనం ప్రాణాలతో ఉండాలంటే ఈ సాహసం చెయ్యక తప్పదు. మనవల్ల ఈ అమాయకులకు ఎలాంటి సమస్యా రాకుండా ఉండాలి.

అలా జరగాలంటే మనం మధ్యలో దిగిపోవటం మంచిది. సింగ్ ఎంతో రిస్క్ తీసుకుని మనకు సహాయం చేశాడు. మనవల్ల అతనికి, అతని స్నేహితులకు సమస్యలురాకూడదు" అన్నాడు ప్రద్యుమన్.


ప్రద్యుమన్ ఆలోచన అతనికి సబబుగానేతోచింది. అందుకే సరే అన్నాడు. మరో అరగంట ప్రయాణం చేసిన తరువాత బస్సును ఆపమని నాయకుడికి చెప్పాడు ప్రద్యుమన్.

"ఎందుకు" అని ఆశ్చర్యంగా అడిగాడు నాయకుడు. ప్రద్యుమన్ అతనికి అంతా విడమర్చిచెప్పాడు. "లీ వెళ్ళి మాప్‌కు రిపోర్ట్ ఇస్తాడు. ఆ రిపోర్ట్ బస్సులో పధ్నాలుగు మంది ప్రయాణం చేస్తున్నారని చెప్తాడు. ఒరిజినల్ కాగితంలో పదకొండుమంది ఉంటే ముగ్గురు ఎగ్‌స్ట్రా వ్యక్తులు ఎక్కడనుంచి వచ్చారు అని ఆరాతీస్తాడు.

అతనికి తప్పకుండా అనుమానం వస్తుంది.

వెంటనే తనవాళ్ళను బస్సును మధ్యలో ఆపి అదుపులోకి తీసుకోమని ఆదేశిస్తాడు. ఆ పని జరగటానికి ముందే మేము దిగిపోతాం. ఒకవేళ మిమ్మల్ని పట్టుకుని అడిగితే మాకేం తెలియదని చెప్పండి. అంతగా బలవంతం చేస్తే తుపాకులు

'బేటీ బచావో' కార్యక్రమం అందరికన్నా ముందు మొదలుపెట్టామన్న హర్యానాలోనే అత్యాచారకేసులు అధికంగా వస్తున్నాయి. -రణదీప్ సుర్జేవాలా, కాంగ్రెస్ నేత



అంతర్జాతీయంగా, చట్టపరంగా, న్యాయపరంగా ఎన్ని అవాంతరాలు వున్నా భారతదేశం మంచి స్థితికి చేరుకోగలదు.

-అమర్త్యసేన్, నోబెల్ బహుమతి విజేత

చూపించి మమ్మల్ని బెదిరించారు అందుకే బస్సులో ఎక్కించుకోక తప్పలేదని చెప్పండి. దానివల్ల మీకు భవిష్యత్తులో సమస్యలు రావు" అని నచ్చచెప్పాడు.

పరిస్థితి గ్రహించి నాయకుడు అలాగే అన్నాడు. కాని లోపల మాత్రం విపరీతంగా బాధపడ్డాడు.

సింగ్‌కు కావలసినవాళ్ళకు తను ఏ విధంగానూ సహాయం చెయ్యలేకపోయానని లోపల వాపోయాడు. గత్యంతరం లేదు కనుక సరే అన్నాడు.

అరగంట ప్రయాణం చేసిన తరువాత బస్సు ఒక చోట ఆగింది. నాయకుడు ప్రద్యుమన్ దగ్గరికి వెళ్ళి ఇంకో మూడు గంటలు ప్రయాణం చేస్తే కాని ఊరురాదని చెప్పాడు.

అక్కడికి చేరుకునేలోగా బాగా చీకటి పడుతుందని భోజనం సమస్య వస్తుదని చెప్పాడు. అందుకే భోజనం చేసిన తరువాత వెళ్ళమని చెప్పాడు.

సరే అనక తప్పలేదు ప్రద్యుమన్‌కు. వెంటనే వాళ్ళు భోజనం ఏర్పాట్లు మొదలుపెట్టారు. కొందరు పెద్దపెద్ద రాళ్ళు తెచ్చి పొయ్యి వెలిగించారు.

మరికొందరు చుట్టుపక్కల వెతికి కట్టెపుల్లలు తీసుకువచ్చారు. మరికొందరు వంటసామానులు బస్సుపై నుంచి కిందకి దించారు.

అందరూ ఒకరికి ఒకరు సహాయం చేసుకుంటూ సహకరించుకుంటూ ఉత్సాహంతో వంట పూర్తి చేశారు. మధ్యలో గౌతమ్, సుజి సహాయం చెయ్యటానికి ప్రయత్నించారు. కాని నాయకుడు ఒప్పుకోలేదు. మీరు మా అతిథులు. మీతో పనిచేయించుకోవటం మర్యాద కాదు అని సున్నితంగా వద్దని చెప్పాడు.

అందరూ కలిసి మాట్లాడుకుంటూ భోజనం పూర్తిచేశారు. పావుగంట విశ్రాంతి తీసుకుని తరువాత బయలుదేరారు ముగ్గురూ.

నాయకుడి దగ్గరికి వెళ్ళి అతనికి, అతనివాళ్ళకు మరీమరీ థ్యాంక్స్ చెప్పారు. వీలు ఉంటే వాళ్ళ ప్రదర్శనకు తప్పకుండా వస్తామని చెప్పారు. నాయకుడు ముగ్గురినీ ఆప్యాయంగా కౌగిలించుకుని సాగనంపాడు. ప్రద్యుమన్ మ్యాప్ తీసి స్టడీచేశాడు.

ఇంకో నాలుగు గంటలు ప్రయాణం చేస్తే ఒక పెద్ద పాడుబడిన బుద్ధుడి గుడి వస్తుంది. ఈ రాత్రికి అక్కడ తలదాచుకుంటే సరిపోతుంది. తెల్లవారిన తరువాత ఏం చెయ్యాలో ఆలోచించుకోవచ్చు.

ముందు సాధ్యమైనంత తొందరగా ఆ గుడిని చేరుకోవాలి. లేకపోతే ఈ రాత్రి అడవిలాంటి ప్రదేశంలో చాలా సమస్యలు ఎదుర్కోవలసివస్తుంది.

"పదండి, ఇది అడవిప్రాంతం. అడుగడుగునా పాములు,తేళ్ళు దర్శనమిస్తాయి.ఒక చేతిలోటార్చి లైటు ఇంకో చేతిలో వేటకత్తి పట్టుకుని నడవండి. ఎంత వేగంగా నడిస్తే మనం అంత తొందరగా ఆ గుడిని చేరుకుంటాం. పదండి" అంటూ ముందుకు కదిలాడు ప్రద్యుమన్.

మిగతా ఇద్దరూ అతన్ని అనుసరించారు.

"వాళ్ళు మధ్యప్రదేశ్‌వైపు వెళ్ళారు" అన్నాడు ప్రకాశ్. "నీకెలా తెలుసు" అడిగాడు మావ్.

"రెండు గంటలకు ముందు గౌతమ్ నాకు కాల్ చేసి తాము మధ్యప్రదేశ్‌వైపు వెళుతున్నామని అక్కడ నుంచి సరిహద్దు చేరుకుంటామని చెప్పాడు. ఆ మాటలు నాకు నిజమే అని తోస్తుంది.

మనం అటువైపు వెళితే మధ్యలో వాళ్ళను పట్టుకోవచ్చు" అన్నాడు ప్రకాశ్.

ఇద్దరూ మావ్ చాంబర్స్‌లో కూర్చుని ఉన్నారు. మావ్ గుండెలు కుతకుతలాడి పోతున్నాయి.ఇంత మందీ మార్బలం అధికారంఅతని చేతిలో ఉంది.ఐనా వాళ్ళను పట్టుకోలేకపోయాడు.

అది తలచుకుంటే అతనికి చాలా సిగ్గుగా ఉంది. మామూలుగా అయితే ప్రకాశ్ చెప్పిన విషయం వినగానే అతనికి ఉత్సాహంరావాలి.కాని మావ్‌కుఎందుకో ఆ మాటలు నమ్మబుద్ధికాలేదు.

గౌతమ్ తమని మిస్‌లీడ్ చెయ్యటానికి అలా చెప్పాడని తోస్తోంది. అందుకే ఏ మాత్రం ఉత్సాహం చూపించక స్తబ్దుగా కూర్చున్నాడు.

కాని ప్రకాశ్ చేతులు ముడుచుకుని కూర్చోలేదు. ఏ పుట్టలో ఏ పాముందో వెళ్ళి చూద్దామని పదేపదే మావ్‌కి చెప్పాడు. చివరకు ఎలాగో అతన్ని ఒప్పించాడు. రాజులు తలచుకుంటే దెబ్బలకు కొదవలేదని ఇంకోసారి రుజువైంది.

పావుగంటలో ఇద్దరూ మిలిట్రీ చోపర్‌లో మధ్యప్రదేశ్ వైపు సాగిపోతున్నారు. అరగంట ప్రయాణం చేసిన తరువాత వాళ్ళు దట్టమైన అడవి ప్రాంతం చేరుకున్నారు. రోడ్డుకు ఎదురుగా ఒక మైదానం లాంటి ప్రదేశంలో చోపర్‌ను ల్యాండ్ చేశారు.

మావ్ చోపర్ నుండి దిగి ఎదురుగా ఉన్న చిన్న బండరాయి మీద కూర్చున్నాడు. ప్రకాశ్‌చుట్టూ పరిసరాలను గమనిస్తూండిపోయాడు. అప్పుడప్పుడూ మెయిన్ రోడ్డువైపు చూస్తున్నాడు. వాళ్ళకు ఎదురుగా దట్టంగా పెరిగిన చెట్లు ఏపుగా పెరిగిన పొదలు తప్ప ఇంకేం కనిపించలేదు.

అప్పుడప్పుడు దూరం నుంచి ఏదో జంతువు అరిచిన అరుపు అస్పష్టంగా వినిపిస్తోంది.

"ఇంకా ఎంతసేపు ఉండాలి" అన్నాడు మావ్ చిరాకుగా.

"నా అంచనా ప్రకారం ఇంకో అరగంటలోపువాళ్ళు ఈ ప్రాంతానికి చేరుకోవాలి. నా కోసం కొంచెంసేపు ఓపికపట్టు"అన్నాడు ప్రకాశ్.అరగంట భారంగా గడిచింది. కాని ఆ ముగ్గురి జాడ మాత్రం లేదు.

"వాళ్ళు తప్పకుండా నిన్ను మిస్‌లీడ్ చేసిఉంటారు. నా ఉద్దేశం ప్రకారం వాళ్ళు అరుణాచల్ ప్రదేశ్ వైపు వెళ్ళి ఉంటారు. కావాలని నిన్ను తప్పుదారి పట్టించటానికి ఈ తప్పుడు సమాచారం చెప్పారు. అది నువ్వు నమ్మావు. నిన్ను నమ్మి నీతో రావటం నాది బుద్ధి తక్కువ" అన్నాడు మావ్.

తప్పని పరిస్థితి



మహిళలపై వేధింపుల గురించి ఈ మధ్య అదే పనిగా తారలు తమ అభిప్రాయాలు వెల్లడిస్తున్నారు. మంజిమా మోహన్‌ను కదిలిస్తే మొహమాటపడకుండా తన అభిప్రాయాలను చెప్పుకున్నది.

"ఒంటరిగా ప్రయాణాలు చేస్తున్నప్పుడు పెప్పర్ స్ప్రే బ్యాగ్‌లో పెట్టుకోమని నా సోదరుడు సలహా ఇస్తుండేవాడు. నేనప్పట్లో వాటిని కొట్టిపారేసేదాన్ని. కాని, ఇటీవలి సంఘటనలు చూస్తుంటే అదే మంచిదనిపిస్తున్నది. పెప్పర్‌స్ప్రేకు మించిన వస్తువుల్ని మహిళలు తనవెంట ఉంచుకోవాలేమో" అంటూ ఆవేదన వ్యక్తం చేసింది.

కొత్త అవతారమట!



సైసావసూల్ పోరి బెంగాలీ బొమ్మ కైరాదత్‌కు అదృష్టం తలుపుతట్టింది. 'గుంటూరు టాకీస్' సీక్వెల్‌లో హీరోయిన్‌గా సంతకాలు చేసింది.

ప్రాజెక్టు గురించి ఈ దశలో ఏమీ మాట్లాడ లేనంటూ క్లుప్తంగా సమాధానం ఇచ్చింది.

"అయితే ఇది 'గుంటూర్ టాకీస్' ఫ్రాంచైజీలో తాజా ఆరంభం. మంచి కథ. రొమాన్స్ ప్రధాన ఇతివృత్తమే అయినా కొత్త రుచులు కనపడతాయి. నేనెప్పుడూ కొత్తపాత్రల్ని ప్రయత్నించడానికి ఇష్ట పడతాను. 'గుంటూరు టాకీస్' సీక్వెల్‌లో ఇంతకు ముందెన్నడూ లేనట్లు కనపడతా" అంటోంది.

ప్రకాశ్ ఏదో చెప్పబోయాడు. అప్పుడే ఎవరూ ఊహించని అనర్థం జరిగింది. వాళ్ళకు ఎదురుగా ఉన్న పెద్ద పొదలలోంచి ఒక ఎలుగుబంటి కుప్పించి ముందుకు దూకింది.

నల్లగా ఎత్తుగా ఉంది. మామూలు ఎలుగుబంటి కంటే కొంచెం పెద్దగా, బలంగా ఉంది.

మావ్ వెంటనే రియాక్ట్ అయి తుపాకీ తీసి గురిచూసి ఎలుగుబంటిని కాల్చాడు. కాని గుండు గుండెలో తగలటానికి బదులు దాని చేతికి తగిలింది. రక్తం ఫౌంటెన్‌లా బయటకు చిమ్మింది.

దాని కుడిచెయ్యి రక్తంతో స్నానం చేసినట్టుగా ఉంది. అయినా అది భయపడలేదు, ఆగిపోలేదు. రెట్టించిన కోపంతో విసురుగా ముందుకు దూకింది.మావ్ విద్యుత్ వేగంతో కదిలి చోపర్‌వైపు పరిగెత్తాడు. కాని ప్రకాశ్‌మాత్రం అతని వేగాన్ని అందుకోలేకపోయాడు.

అప్పటికే అతను విపరీతమైన షాక్‌లో ఉన్నాడు. ఏంచెయ్యాలో తెలియని పరిస్థితిలో బొమ్మలా కదలకుండా ఉండి పోయాడు. ఎలుగుబంటి తన మీదకు దూసుకు వస్తుందని తెలియటంతో అప్పుడు రియాక్ట్ అయ్యాడు.వెనక్కి తిరిగి చోపర్ వైపు పరిగెత్తబోయాడు. ఒక్కక్షణం ఆలస్యం అయింది. బలమైన ఎలుగుబంటి చేతులలో అతని మెడ ఇరుక్కుపోయింది. తప్పించుకోవాలని ఎంతో ప్రయత్నించాడు. కానీ వీలుకాలేదు.

కట్టెపుల్ల విరిచినట్టు అతని మెడను విరిచేసింది ఎలుగు బంటి. ఇదంతా చూస్తున్న పైలెట్ "కామ్రేడ్ వెళ్ళి అతన్ని కాపాడండి" అన్నాడు.

"వాడివల్ల ఇప్పుడు కొంచెం కూడా ఉపయోగం లేదు. నేనే వాడిని చంపాలని అనుకున్నాను. నా చేతికి మట్టి అంటకుండా ఆ జంతువు పని పూర్తి చేసింది. పద వెళదాం" అన్నాడు మామూలుగా.

రోటర్స్ ఒక్కసారిగా పెద్దగా చప్పుడు చేస్తూ తిరి గాయి. చోపర్ మెల్లగా పైకి లేచింది. తరువాత ఆకాశంలోకి దూసుకుపోయింది.

చుట్టూ చిక్కని చీకటి ఆవరించుకుని ఉంది. ఎటువైపు చూసినా చెట్లు, పొదలు తప్ప ఇంకేం కనిపించటంలేదు. రూట్ మ్యాప్ ప్రకారం ఆ గుడిని చేరుకోవటానికి ఈ దారి మాత్రమే కాకుండా ఇంకో దారి కూడా ఉంది.

ఆ దారి మెయిన్ రోడ్డుమీద నుంచి వెళుతుంది. ఆ దారిన వెళితే సెక్యూరిటీ వాళ్ళకు తప్పకుండా కనిపించి తీరుతారు. అందుకే దారి ఎంచుకున్నాడు. కొంచెం రిస్క్ అయినా కొంచెం కష్టమైనా ఈదారిలో వెళ్ళటమే మంచిదని భావించాడు ప్రద్యుమన్.

ముగ్గురు టార్చిలైట్లు వెలిగించారు. తలో వేటకత్తి పట్టుకుని ముందుకు నడిచారు. అడ్డు వస్తున్న కొమ్మ లను పొదలను నరుకుతూ ముందుకు సాగిపో యారు. అరగంట గడిచిన తరువాత వాతావరణంలో ఊహించని మార్పొచ్చింది.



అంతవరకూ ఆకాశంలో దట్టంగా కమ్ముకున్న మబ్బులు పూర్తిగా తొలగి పోయాయి.నిండు చంద్రుడు దర్శనం ఇచ్చాడు.

దాంతో చుట్టూ వెలుతురు సంతరించుకుంది.ఇప్పుడు ముందున్న దారి ముగ్గురికీ స్పష్టంగా కనిపిస్తోంది.

కొంచెంసేపుకూడా విశ్రాంతి తీసుకోకుండా ఏక బిగిన నడిచారు.గౌతమ్‌కు, సుజికి కాళ్ళు, చేతులు విపరీతంగా నొప్పిపుడుతున్నాయి.

చెమటతో ఒళ్ళంతా తడిసిపోయింది.

కొంచెంసేపు విశ్రాంతి తీసుకుంటే బాగుంటుందని ఇద్దరికీ తోచింది. కానీ ఈ విషయం ప్రద్యుమన్‌కు చెప్పటానికి వాళ్ళకు సిగ్గువేసింది. ఇంతకష్టపడటం ఇద్దరికీ బొత్తిగా అలవాటు లేదు.

కాని ప్రద్యుమన్ ఇజ్రాయిల్‌లో కమెండో ఆప రేషన్ ట్రయినింగ్ తీసుకోవటం వల్ల ఈ నడక అత నికి పెద్ద కష్టంగా అనిపించలేదు.

వేగంగా ముందు నడుస్తున్న ప్రద్యుమన్ ఉన్న ట్టుండి చప్పున ఆగిపోయాడు. వెనుక వస్తున్న ఇద్ద రికీ ఆగిపోమని సైగ చేశాడు. ఇద్దరూ ఉన్నచోటునే బొమ్మలా నిలబడిపోయారు.

వాళ్ళకు ఎదురుగా నాలుగడుగుల దూరంలో ఒక పెద్ద పాము పడగ విప్పి నిటారుగా చూస్తోంది. దాని కళ్ళు అంతచీకటిలో సహితం మెరుస్తున్నాయి. అది మామూలు పాము కాదు. బ్లాక్ మొంబాసా.

కేవలం ఆఫ్రికా అడవుల్లో మాత్రమే కనిపించే అరుదైన పాము. రెండడుగులు గాలిలో ఎగిరి మరీ కాటు వేస్తుంది. దాని కాటు తిన్న మనిషి కాని, జంతువు కాని నిమిషంలో చనిపోతాడు. ఈ విషయం ప్రద్యుమన్ నెట్‌లో చదివాడు.

ముగ్గురూ కదలకుండా బొమ్మలా ఉండిపోయారు. ప్రద్యుమన్ కళ్ళు ఆర్పకుండా పామువైపు చూస్తు న్నాడు. అతని చెయ్యి వెనుక జేబులో ఉన్న పిస్తోలు మీద ఉంది.

ఒక క్షణం గడిచింది.

రెండో క్షణం భారంగా గడిచింది.

ఇద్దరూ ఒకరిని ఒకరు చూసుకుంటూ ఈజిప్షి యన్ మమ్మీలా కదలకుండా ఉండిపోయారు.

అప్పుడే ఉపద్రవం ఎదురైంది. పాము ఒక్కసారి హిస్‌మంటూ చప్పుడు చేసి గాలిలోకి ఎగిరి ప్రద్యు మన్ మీద దాడి చెయ్యబోయింది.

ఈ పరిస్థితి ముందే వస్తుందని ఊహించాడు ప్రద్యుమన్. ఒక సెకండు ఆలస్యం చేసి ఉంటే పాము కాటుకు గురి అయ్యేవాడు.

మెరుపు వేగంతో తుపాకి తీసి ధన్ ధన్‌మంటూ రెండుసార్లు కాల్చాడు. గుండ్లు గురితప్పకుండా పాము పడగలో దూసుకుపోయాయి. గాలిలోకి ఎగి రిన పాము గాలిలోనే నిర్జీవమైంది. దాని శరీరం అచేతనంగా నేలమీద పడింది.

ప్రద్యుమన్ పాము వైపు అభావంగా చూసి ముం దుకు కదిలాడు. పావుగంట గడిచిన తరువాత ప్రద్యుమన్ తన అలుపు తీర్చుకోవటానికి అన్నట్టుగా ఆగిపోయాడు.బ్యాగ్‌లోంచి మంచి నీళ్ళసీసా తీసి గొంతు తడుపు కున్నాడు. **ఇంకా ఉంది**

నాకు పిల్లలు కనేందుకు సమయం లేదు... అందుకే నా సినిమాలనే పిల్లలుగా చూసుకుంటాను. -విద్యాబాలన్, నటి



Model : Huma Qureshi Photo : VINEET VASHISHT
Courtesy : THE MAN



Courtesy : Naniyam Vikatan

హ్యాపీ బి హ్యాపీ

ఏ కుటుంబం అయినా సంతోషంగా, సంపూర్ణంగా సాగుతున్నదంటే అందుకు ఆ కుటుంబంలోని సభ్యులదే బాధ్యత. వారి ప్రయత్నాలు, వారి దృక్పథం కుటుంబ సంతోషానికి కారణమవుతుంటాయి.

అందుకోసం కుటుంబంలోని ప్రతిఒక్కరూ ఎంతో కొంత ప్రయత్నం చేయాలి. కుటుంబ లక్ష్యాలు అవసరం. ఏ పనీ, ఎటువంటి ప్రయత్నమూ, లక్ష్యం, గమ్యం లేకుండా సాగదు. అందుకోసం కొన్ని జాగ్రత్తలు, చర్యలు కావాలి.

కలసి భోజనం : పగలంతా ఎవరి పనులు వారివి. లంచ్ బాక్సులు, బయట పనులు షరా మామూలు. రాత్రివేళ మాత్రం అంతా కలసి డైనింగ్ టేబుల్ దగ్గరకు చేరాలి. పగటి విశేషాలకు, రేపటి కార్యక్రమాలకు, కబు ర్లకు ఇదే వేదిక.

పిల్లలకు సంబంధించిన విశేషాలు అడిగి తెల్సుకోవడానికి సరైన సమయం. ఈ విధంగా తల్లిదండ్రులతో రాత్రివేళ హాయిగా కలసి కాలంగడిపిన పిల్లలు మరునాడు స్కూలులో ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉంటారన్నది ఓ అధ్యయన సారాంశం.

అలాగే డిన్నర్ తయారీలో అంతా కలసి కొద్దిసేపయినా పాల్గొనడంవలన బాంధవ్య పునాదులు మరింత దృఢపడతాయి. టేబుల్‌దగ్గర ఆరోగ్యవంతమైన ఆహారపు అలవాట్లు కూడా ఏర్పడతాయి.

ప్రతిరోజూ ఇలా కుదరడంలేదనుకున్నప్పుడు కనీసం వారంలో మూడురోజులయినా రాత్రివేళ భోజనం కలసి చేస్తుండాలి.

చురుకుదనం: ఆధునిక జీవనం, తీరిక లేని పనులు, దానికితోడు సామాజిక మాధ్యమాలు, ఇవన్నీ కలసి ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంటాయి. కాబట్టి కుటుంబసభ్యులందరూ వీలైనంతగా కలసి వాకింగ్‌లు, వర్కవుట్లులాంటివి చేస్తుండాలి.

యోగా, ధ్యానం, నడకవంటివన్నీ చేయవచ్చు. వారాంతాల్లో బయటకు ఆహ్లాదకరమయిన సహజ ప్రకృతి నడుమకు వెళ్ళి ఎంజాయ్ చేయాలి.

కలసి పనులు : ఇంటినిర్వహణ ఒక్క ఇల్లాలిపైనే పడితే ఒత్తిడి తప్పదు. కుటుంబంలోనివారందరికీ తను ఒక్కర్తే పనిచేయడం, ఇంటి నిర్వహణ భారం పెంచుతాయి. ఇల్లు సర్దడం, వారాంతాల్లో క్లీనింగ్, బజారు పనులువంటివి షేర్‌చేసుకోవాలి. ఓ పావుగంట ముందుగా నిద్రలేచి సాయపడడంలాంటి విషయాల్లో ముందురోజు రాత్రే నిర్ణయించుకోవాలి.

సృజనాత్మకత : నేటి ఆధునిక జీవనశైలిలో సృజనాత్మకత విషయాల జోక్యం రానురాను తగ్గిపోతున్నది. ముఖ్యంగా ఈ తరం పిల్లల్లో కొంచెంకూడా సృజనాత్మకశక్తి ఉండడంలేదు. వాళ్ళకు క్రాఫ్ట్స్,పజిల్స్, సమస్యల పరిష్కారంవంటి అలవాట్లు నేర్పాలి.

కుటుంబసభ్యులు అందరూ ఇటువంటివాటిల్లో భాగం పంచుకుంటేనే అది సాధ్యపడుతుంది. పిల్లల బుర్రకు పదునుపెట్టే పనిలో పెద్దల మెదడూ చురుగ్గా, సృజనాత్మకంగా మారుతుంది.

దంపతుల సమయం : పనులన్నింటినీ, దృష్టిని పిల్లలపైనే కేంద్రీకరిస్తే సరిపోదు. భార్యాభర్తలు ఇద్దరూ తమకంటూ స్వంత సమయాన్ని కేటాయించుకుని గడపగలగాలి.

దంపతులనడుమ సాగే ప్రేమానురాగాల ప్రభావము పిల్లల ఆరోగ్యవంతమయిన ఎదుగుదలపై ఉంటుంది. అప్పుడే బాంధవ్యం తాలూకు ప్రాధాన్యాలు, ఆరోగ్యపూరిత జీవిత విలువలు పిల్లలకు అర్థమవుతాయి. భావిజీవితంలో వీటిని సాగించే పునాదిరాయి పడుతుంది.

ఆటల సరదాలు : ఆటలన్నవి పిల్లలకు మాత్రమే పరిమితమయినవికావు. పిల్లలతో కలసి వీకెండ్లు, ఖాళీ సమయాల్లో ఏ బోర్డ్ గేమ్‌లాంటివో ఇంట్లో ఆడుకుంటుంటే, సామాజిక నైపుణ్యాలను పరోక్షంగా పిల్లలకు బోధించినట్లవుతుంది. భావి విజయానికి విత్తనాలు పడతాయి.

సమాచారాన్ని, విజ్ఞానాన్ని పెంపొందించుకునే క్విజ్ సెషన్లూ సాగించుకోవచ్చు.

పుస్తక పఠనం : పుస్తకాలు చదువుకోవడంవల్ల కలిగే ప్రయోజనాలు అంతులేనివి. తెలివితేటల్ని పెంచుకోవడంనుంచి, భాషానైపుణ్యాలు, సృజనాత్మకశక్తి పెంపొందించుకునేవరకు పుస్తకాలవల్లసాధ్య పడుతుంది. పెద్దలు పుస్తకాలు గట్టిగా చదువుతుంటే పిల్లలు బాగా ఆలకిస్తారని, చిన్నతనంనుంచే అలవాటుపడతారని నిపుణులు చెప్తుంటారు.

ప్రతిరోజూ ఇంట్లోనివారంతా పుస్తక పఠనానికి కొంత సమయాన్ని అయినా కేటాయించుకోగలగాలి. పెద్దవాళ్ళకు అలవాటు ఉంటేనే పిల్లలు అనుసరించగలరని తెలుసుకోవాలి.

సాయపడే నైజం : ఇతరులకు సాయపడే తత్వం మంచిదన్నమాట అందరికీ తెలిసిందే. ఇవ్వడంలో గల మాధుర్యాన్ని కుటుంబం అంతా అనుభవించగలగాలి. అవసరం లేని వస్తువుల్ని అవసరం గలవారికి దానం చెయ్యడంలాంటి గుణాల పెంపుదలకు కుటుంబమే మూలం.

గ్రీనరీ : మంచి అలవాట్లకు ఇల్లే తొలిమెట్టు. ఇంట్లో అవసరం లేనప్పుడు లైట్లు కట్టేయడంనుంచి చెత్త నీట్‌గా పారేయడంవరకు, మొక్కల పెంపకం వంటి అలవాట్లకు ఇక్కడే శ్రీకారం చుట్టాలి. పెద్దలూ, పిల్లలూ ఒకరికొకరు సహకరించుకుంటూసాగాలి.

కుటుంబ బడ్జెట్, షాపింగ్ : ఇంటి ఆర్థికపరిస్థితులన్నవి సమష్టి బాధ్యత. పెద్దవాళ్ళ ఆర్థిక ప్రణాళికను పిల్లలూ అనుసరించాలి. అప్పుడే బడ్జెట్ అదుపులో ఉంటుంది. ఓ పద్ధతిగా సాగుతుంది. పొదుపు లక్ష్యాలుంటేనే భవిష్యత్ బావుంటుంది.

ముఖ్యంగా కుటుంబంలోనివారంతా ఎవరిష్టం వచ్చినట్లు వాళ్ళు కాకుండా ప్రణాళిక ప్రకారం కొనుగోళ్ళు జరుపుకోవాలి. ఆర్థికపరమైన అవసరాలను సర్దుకుంటూ బడ్జెట్ వేసుకుంటే, అది మిగతావారి జోక్యం లేకుండా సాధ్యపడదు.

టెలివిజన్ : కుటుంబసభ్యులందరూ కలసి గడపగల సమయాన్ని టెలివిజన్‌హరించివేస్తుంటుంది. అలాగే మిగతా సామాజిక మాధ్యమాలు కూడా.

ఈ విషయంలో ఇంట్లోనివారంతా తప్పనిసరిగా పరిమితులు విధించుకోవాలి.

ఇంటికి రాగానే ఎవరి ఫోన్లు వాళ్ళు పట్టుకుని కూర్చోవడం, టెలివిజన్ చూస్తూ డిన్నర్ ముగించేయడం ఎంతమాత్రం సమంజసం కాదు. ప్రతిరోజూ రాత్రివేళ అందరూ కలసి గడిపే సమయంలో కనీసం ఓ గంటసేపయినా రోటర్ ఆపేయడం అన్నివిధాలా ఉత్తమ చర్య. ఇంట్లో గాడ్జెట్ పనిచేయని జోన్ ఏర్పాటుచేసుకోవడం మరీ మంచి చర్య.

చిందరవందరలొద్దు : ఇంట్లో మరీ చెత్త వస్తువులు, పనికిరానివి పేరుకుపోవడం ఎంత మాత్రం సమంజసనీయ చర్య కాదు.

పనికిరాని వస్తువులు, పుస్తకాలువంటివాటిని పేర్చేయవద్దు. వాటిని అవసరం గలవారికి ఇచ్చివేయాలి లేదా పనికిరావనుకుంటే పారేయాలి. అవసరం లేని వస్తువులను అదేపనిగా కొనే గుణం ఇంటిలోనివారు ఎవరికీ ఉండకూడదు. ఎవరి వస్తువులు, దుస్తుల్ని వారు నీట్‌గా, ఓ పద్ధతి ప్రకారం సర్దుకోవాలి.

కుటుంబ వెకేషన్లు : ప్రయాణాలన్నవి ఉన్నత విద్యవంటివి. విభిన్న ప్రదేశాలు, ప్రజలగురించిన అవగాహన ప్రయాణాల్లో కల్గుతుంది. కుటుంబ సభ్యులందరూ కలసి ఏడాదిలో ఏదోక వెకేషన్‌లో వివిధ ప్రదేశాలు వెళ్ళిచూసే అలవాటుండాలి. దాని వల్ల కుటుంబసభ్యుల నడుమ సభ్యత్వ, అవగాహనతో పాటు విజ్ఞానం కూడా దక్కుతుంది. ఇటువంటి వెకేషన్ కుటుంబానికి రిలాక్సేషన్, రీఛార్జ్‌వంటిది.

ఫ్యామిలీ రొటీన్ : వారం వారం కుటుంబ కార్యకలాపాలు సాగిస్తూ, ప్రతిరోజూ పనులకు కావాల్సినంత మానసిక శక్తిని సమకూర్చుకోవాలి. అది పిజ్జా నైట్, ఇండోర్ క్యాంపింగ్‌నైట్, టెర్రాస్ నైట్ ఇలా ఏదైనా కావచ్చు. కేవలం కుటుంబసభ్యులకుమాత్రమే ఉద్దేశించినదయివుండాలి. చిన్నచిన్న విషయాలే చెప్పలేనంత సంతోషాన్ని, ఆనందాన్ని ఇస్తాయి.

కొత్త స్నేహితులు : జీవితం నిరంతర ప్రవాహం, కొత్తకొత్తవారు ఎప్పటికప్పుడు పరిచయమవుతూ ఉంటారు. ఈ పరిచయాల నుంచి అనుభూతులు, అనుబంధాలు ఏర్పడతాయి.

అప్పుడప్పుడు గెట్ టుగెదర్‌లు, సామాజిక బంధాలు, బాధ్యతలను పెంచుతాయి.

సామాజిక నైపుణ్యాలు ప్రతి ఒక్కరికీ అవసరం. సన్నిహిత బంధుమిత్రులవల్ల భద్రత, కాన్ఫిడెన్స్ లభిస్తాయి. కొన్ని సందర్భాలలో ఇవి నైతికబలాన్ని పెంచుతాయి. పరస్పర సహకారం, కమ్యూనికేషన్ మానసిక బలాన్ని పెంచుతాయి.

పెంపుడు జంతువులు : ఇంట్లో పెంచుకోగల పెంపుడు జంతువుల పని, పిల్లలకు అప్పజెప్తే వారిలో బాధ్యత, కరుణవంటి గుణాలు చిన్నతనంనుంచి పెరుగుతాయి. అంతేకాక, భావోద్రేకాల స్థిరీకరణ అలవడుతుంది. అలాగే ఇంటిలోని చిన్న గార్డెన్ పనులు వారికే అప్పగించాలి.

మంచి ప్రవర్తన, విలువలు : కుటుంబ సభ్యులు చక్కని విలువలు పాటిస్తుంటే, పిల్లలకు మంచి ప్రవర్తన అలవడుతుంది.



Courtesy : Jagaransakhi

ఇంట్లోని పెద్దవాళ్ళే పిల్లలకు స్ఫూర్తి, రోల్‌మోడల్స్ కావాలి. అతి ఆలోచనలు, ఆందోళన, ఆతృత, ఒత్తిడి అర్థవంతమైన జీవితంనుంచి మళ్ళిస్తాయి. అంతర్గతంగా ప్రశాంతత ఉన్నప్పుడు పిల్లలుకూడా అదే దారిలో నడుస్తూ వ్యక్తిగత, స్వీయ నియంత్రణకు కావాల్సిన నైపుణ్యాలు అభ్యసిస్తారు.

ఆధ్యాత్మిక ధోరణి : ఇంట్లో ఎంతో కొంత ఆధ్యాత్మిక వాతావరణం ఉండాలి. భోజనం చేసే ముందు, పడుకునేముందు ప్రతి ఒక్కరూ భగవంతుడికి కృతజ్ఞతలు చెప్పుకోవడం దైనందిన కార్యక్రమంలో భాగం కావాలి.

ఇవన్నీ ప్రతి కుటుంబంలో పాటించాల్సిన పద్ధతులు, అనుసరించాల్సిన మార్గాలు.

ఈ అలవాట్లవల్ల భావిపౌరులను ఉత్తమంగా తీర్చిదిద్దినవారవుతారు. అప్పుడు వాళ్ళు మరో మంచి కుటుంబానికి ఆధిపత్యం వహిస్తారు.

కె.సుదర్శన్

వారఫలం

ఫిబ్రవరి 15 నుండి 21, 2018 వరకు

పిడపర్తి వీరేశ్వరశాస్త్రి, పిడపర్తి భాస్కర సుబ్రహ్మణ్యశాస్త్రి
సెల్ : 94921 56064



మేషం: అశ్విని, భరణి, కృత్తిక 1వ పా. ఈ వారమందు మీదైన తరహాతో వ్యవహరించుకోగలరు. కుటుంబవ్యక్తులచే ఉత్సాహాలు ఉంటాయి. వృత్తి, ఉద్యోగాలందు ఆశించిన ప్రయోజనాలు పొందుతారు. గతంలో విరమించుకున్న పనులను పూర్తిచేసుకోగలుగుతారు.పలుకుబడిగల వ్యక్తులచే ప్రయోజనాలు పొందుతారు.ఆర్థికంగా మంచి ఫలితాలున్నా కొన్ని సర్దుబాటు చర్యలు అవసరం. వృత్తి, ఉపాధులకై యత్నించుకోతగ్గ సమయం. ఈ రాశివారికి శుక్ర, శని, బుధవారాలు అనువైనవి.



వృషభం: కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా. ఈ వారంలో మీరు అన్నిటా ప్రణాళికాయుతంగా సాగాలి. ముఖ్యంగా ఆరోగ్య విషయంలో బహుజాగ్రత్తలు అవసరం.ఆదాయాలు, వృత్తి, ఉద్యోగాలు పరవా లేని చందమున సాగగలవు. బంధుమిత్రులపట్ల ద్వేషపూరిత వ్యవహారాలకు దూరంగా ఉండాలి. ప్రతి అంశాన్నీ సునిశితంగా పరిశీలించుకోండి. మీ వ్యవహారాలు అపార్థాలకు తావివ్వనిగా ఉండేటట్లు చూసుకోండి. కుటుంబ వ్యవహారాలందు భాగస్వామి నిర్ణయాలకు ప్రాధాన్యతనీయండి. ముఖ్యమైన పనులు చేపట్టుటకు శుక్ర, శని, ఆది, సోమవారాలు మేలైనవి.



మిథునం: మృగశిర 3, 4పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా. ఒత్తిడులున్నా కార్యానుకూలతలు పొందుతారు.పరిష్కారాలు కోరుకుంటున్నవి అనుకూలించగలవు. ఆర్థికంగా ఎదరయ్యే సవాళ్ళకు ముందు జాగ్రత్తలు అవసరం. వృత్తి, ఉద్యోగాలలో ఉత్సాహాలు పెరుగుతాయి. విద్య, విదేశీయానంవంటి విషయాలలో మేలుతనం గోచరించగలదు. వ్యాపార, వ్యవహారరంగాలందు మంచి కదలికలు ఏర్పడతాయి. బంధుమిత్రుల ఉత్సాహాలలో పాలుపంచుకోగలరు. ఆది, సోమ, బుధవారాలు అనువైనవి.



కర్కాటకం: పునర్వసు 4వ పా, పుష్యమి, ఆశ్లేష. ఏకాగ్రతలతో వ్యవహరించుకోవాలి. బాధ్యతలు పెరుగుతాయి. కుటుంబ వ్యక్తులతో అకారణ కలహాలు సూచితం. సహాయ సహకారాలు అంతంత మాత్రమవ్వగలవు. వ్యయాలు పెరుగు సూచనలుగలవు. కొన్ని సందర్భాలలో మౌనంగానే సాగవలసి ఉంటుంది. బ్యాంకింగ్ పనులువంటివి పూర్తిచేసుకోగలుగుతారు.అధికారులు,పెద్దలు వంటివారితో సంయమనంతో సాగుట మేలు. ఈ రాశివారికి శుక్ర,శనివారాలలో అన్ని విషయాలలో మెలకువలు అవసరం.



సింహం: మఖ, పూర్వఫల్గుని,ఉత్తరఫల్గుని 1వ పా. ఈ వారమంతా తెచ్చిపెట్టుకున్న ఉత్సాహాలతో సాగవలసి ఉంటుంది.శ్రమలకుతగిన ప్రయోజనాలు పొందలేకపోతారు.ఆర్థికంగా సామాన్యతలు కొనసాగుతాయి. ఆశించిన ప్రయోజనాలకై పట్టుదలలతో సాగవలసి ఉంటుంది. కొన్నివిషయాలలో మిశ్రమఫలితాలతో సరిపెట్టుకోవలసిరావచ్చును.మనశ్శాంతిని ఏర్పరచే విధంగా కొంత విరామాలతో మీ యత్నాలను సాగించండి.సంతాన విద్యా విషయాలలో సంతృప్తిని పొందుతారు. గురు, శుక్ర, శనివారాలు అనువైనవి.



కన్య: ఉత్తరఫల్గుని 2, 3, 4పా, హస్త, చిత్త 1, 2పా.శుభఫలితాలు గోచరిస్తాయి. పనులు నెమ్మదిగా, పూర్తిఅవుతాయి. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలలో చిన్నతరహా ఒత్తిడులున్నా క్రమంగా వేగవంతమైన ఫలితాలు పొందుతారు. నూతన పనులలో సాధ్యాసాధ్యాలను గుర్తెరిగి వ్యవహరించుకోవాలి.అప్పులు,బంధుమిత్రుల సూచనలు కొన్నిట ఉపకరిస్తాయి. ముఖ్యమైన విషయాలందు కుటుంబసభ్యుల పాత్ర కీలకం అవ్వగలదు. శుభకార్యక్రమాలలో పాల్గొంటారు. శుక్ర, శని, ఆది, సోమవారాలు అనువైనవి.



తుల: చిత్త 3, 4పా, స్వాతి, విశాఖ 1, 2, 3పా. మానసికంగా హుషారుగా వ్యవహరించుకుంటారు. మీ నిర్ణయాలను వేగవంతం చేయండి. అవసరాలకు మించిన పనులకు దూరంగా ఉండండి. మీరూహించుకున్నవి అనుకూలింపచేసుకోగలరు. ముఖ్యమైన విషయాలను చేపట్టుకోగలరు. ఎదుటివారిని మెప్పించడానికి మొహమాటాలకు పోకండి. కుటుంబసభ్యులచే వాదోపవాదాలు పనికిరావు. వస్తు, వాహనాలు వంటివి ఏర్పరచుకోగలరు. కొన్ని ప్రభుత్వ అనుమతులువంటివి పొందగలరు. ముఖ్యమైన పనులు చేపట్టుటకు ఆది, సోమ, బుధవారాలు అనువైనవి.



వృశ్చికం: విశాఖ 4వ పా, అనూరాధ, జ్యేష్ఠ. ముఖ్యం అనుకున్న పనులను మాత్రమే చేపట్టి పూర్తిచేసుకోండి. సమస్యలను గుర్తెరిగి వ్యవహరించుకోవాలి. బంధుమిత్రవర్గంతో వ్యవహారాలలో తగ్గి ఉండుటయే ఉపకరించగలదు. పెద్దలు, కుటుంబవ్యక్తులువంటివారి సలహాలకు ప్రాధాన్యతనీయండి. అవగాహనలేనివాటికి దూరంగా ఉండండి. ఆర్థికంగా పరవాలేని స్థితులు కొనసాగుతాయి. ప్రయాణాలకు ముందు జాగ్రత్తలు అవసరం. ఈ రాశివారికి గురు, బుధవారాలు అనువైనవి.



ధనుస్సు: మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పా. పట్టుదలలతో పనిచేసుకుని పనులను సకాలంలో పూర్తిచేసుకోగల్గుతారు. కుటుంబవ్యక్తులు, బంధుమిత్రులు వంటివారు సహకరించగలరు. ఖర్చులకు తగినట్లుగా ఆదాయాలుంటాయి. భ్రాతృవర్గమున సమస్యలు వంటివి పైకి రాకుండా జాగ్రత్తలు అవసరం. వృత్తి, ఉద్యోగ, వ్యవహారాలందు పోస్టుపోన్‌మెంట్ విధానాలకు దూరంగా ఉండాలి. నూతన కార్యాచరణాలందు తొందరపడకుండా జాగ్రత్తలు అవసరం. చెల్లింపులను సకాలంలో పూర్తి చేసుకోగలరు. ఈ రాశివారికి శుక్ర, శని, ఆదివారాలు అనువైనవి.



మకరం: ఉత్తరాషాఢ 2, 3, 4పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2పా. ఈ వారమంతా మిశ్రమఫలితాలు ఉంటాయి. ప్రయత్నకార్యాలు మందంగా సాగుతాయి. ముఖ్య వ్యవహారాలను ఇతరులకు అప్పగించుటచే కొన్ని ఇబ్బందులను ఎదుర్కోవలసి రావచ్చును. మెలకువలు అవసరం. బంధుమిత్రుల రాకపోకలు, గృహంలో చిన్నతరహా విందులు నిర్వహించవలసి వచ్చుట వంటివి ఉంటాయి. విద్యార్థులకు వ్యాసంగాలు చురుకుగా సాగుతాయి. ఖర్చులు, ఆదాయాలు మీ ఊహలకు తగినట్లుగా ఉంటాయి. పోటీపరీక్షలలో అనుకూలతలు పెరుగుతాయి. గురు, శని, ఆదివారాలు అనువైనవి.



కుంభం: ధనిష్ఠ 3, 4పా, శతతార, పూర్వాభాద్ర 1, 2, 3పా. ఈ వారమంతా ఉత్సాహంగా సాగుతుంది. మీ సహాయాలచే ఇతరులకు ఉపకారాలు జరుగుతాయి. అధికారులతో వ్యవహారాలలో సంయమనములతో సాగండి. అదనపు ఆదాయాలకై చేసే యత్నాలు చట్టబద్ధంగా ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకోండి. వాహన, యంత్రాలకు మార్పులు ఏర్పరచగలరు. శుభకార్యయత్నాలు ఉపకరిస్తాయి. విదేశీ ఉద్యోగ యత్నాలలో ముందడుగు వేయగలరు. ఈ రాశివారికి శుక్ర, శని, బుధ వారాలు అనువైనవి.



మీనం: పూర్వాభాద్ర 4వ పా, ఉత్తరాభాద్ర, రేవతి. ఈ వారంలో పట్టుదలతో పనిచేసి మీ పనులను పూర్తిచేసుకోగలరు. చిన్నచిన్న ఆటంకాలు ఎదురైనా తెలివిగా అధిగమించగల్గుతారు. బంధుమిత్రులచే ఉత్సాహాలు ఏర్పడినా కొన్ని అసౌకర్యాలకుకూడా గురికాగలరు. పరిస్థితులకు తగ్గట్టుగా ఆలోచించుకోవాలి. ఆదాయం, ఖర్చు రెండూ సమపాళ్ళలో ఉంటాయి. ఆలోచనలను ముఖ్యులతోను-మిత్రులతోను సంప్రదించి అమలులో పెట్టుకోవాలి. విద్యార్థులు పట్టుదలలతో సాగవలసి ఉంటుంది. ముఖ్యమైన పనులు చేపట్టుటకు గురు, ఆది, సోమవారాలు అనువైనవి.

ప్రతి మనిషీ, తోటి మనిషికి ఉపయోగపడే
పని కనీసం ఒక్కటైనా చేయాలి.

ఈసారి మెంటర్ స్థానంలో

ఏడేళ్ళ కాలాన్ని వెనక్కి తిప్పితే రకుల్‌ప్రీత్‌సింగ్ మిస్ ఇండియా ప్రదర్శనలో ఓ పోటీదారు. ఇప్పుడామె ఆ ప్రదర్శనకు మెంటర్ స్థాయికి ఎదిగింది. అందాల ప్రదర్శనలో నెగ్గాలన్న కోరికతో ఈ ప్రయాణంలోగలవారందరికీ తాను సాయపడగలను అని చెప్తున్నది.

ఎఫ్‌బిబి కలర్ ఫెమినా మిస్ ఇండియా 2018కి రకుల్ సౌత్ జోన్ మెంటర్‌గా వ్యవహరిస్తుంది. పూజా హెగ్డె వెస్ట్‌జోన్ మెంటర్. పూజాచోప్రా ఈస్ట్ జోన్ మెంటర్. నేహాధూపియా నార్త్ జోన్ మెంటర్.

"నేను ఎక్కడినుంచి అయితే ప్రయాణం మొదలు పెట్టానో మళ్ళీ పోటీదారుల నడుమకు అక్కడికే చేరాను. ఇది ఓ సర్కిల్ పూరించినట్లు అన్నమాట. ఎన్నో ఏళ్ళు అయిపోయిందన్న ఆలోచన నా బుర్రలో లేదు. 2011 నాటి విషయం. ఇప్పటికే ఏడేళ్ళు అయి పోయింది. ఇలా మళ్ళీ అందాల పోటీదారుల మధ్యకు రావడం గొప్పగా ఉంది" అంటూ సంబరంగాచెప్తోంది రకుల్‌ప్రీత్‌సింగ్.

"నేను మెంటర్‌గా వచ్చాను.కాని,నేను ఈ ప్రయాణాన్ని ముందుచూపుతో చూస్తున్నా. ప్రతి ఒక్కరి నుంచి ఉత్తమాన్ని రాబట్టాలన్నది నా ప్రయత్నం. అప్పట్లో నేనా పోటీల్లో పాల్గొనడం నా జీవితాన్ని మార్చేసింది. చిన్నపిల్ల మాదిరి ఉండేదాన్ని.

తొలిసారి పాల్గొన్న ప్రదర్శన. వెలుపలి ప్రపంచం ముందుకు వెళ్ళడానికి ఇదెంతో సాయపడిందని భావిస్తున్నాను. సినిమాల్లో పనిచేయడం ఆరంభించినప్పుడు ఎందరో కొత్తవారిని కలవాల్సివుంటుంది. కాబట్టి ఆ వయస్సులో నాకు ఎక్స్‌పోజర్‌కు అవసరమైన వేదిక అది.అప్పటినుంచి జీవితం చాలా గొప్పగా ఉంది" అని చెప్పింది.

దక్షిణాది చిత్రాల్లో, హిందీ పరిశ్రమలో బిజీ కెరీర్ కొనసాగించే రకుల్‌ప్రీత్‌సింగ్ మిస్ ఇండియా పునాది వేదికలాంటిది అని చెప్తుంటుంది.

ఆత్మవిశ్వాసం ముఖ్యం

'అందాల పోటీలో పాల్గొనేవారందరికీ ముందుగా కావాల్సింది ఆత్మవిశ్వాసం. చాలా చాలా కాన్ఫిడెన్స్ కావాలి' అంటూ సలహా ఇచ్చింది.

"ఇక్కడ విజేత అయ్యేది ఒక్కరే. కాబట్టి అస్సలు నిరుత్సాహపడకూడదు. నా టైమ్‌లో నేను గెలువలేదు. కాని, అది ముగింపు కాదు కదా. మీపట్ల మీకు నమ్మకం వుండాలి. గెలుపు ఓటములు అనేవి జీవితంలో భాగం" అంటూ కొత్తవారికి ధైర్యంతో కూడిన సలహాలు, సూచనలు ఇస్తున్నది.

గత ఏడాది హర్యానా అమ్మాయి మానుషి ఛిల్లర్ పదిహేడేళ్ళ తర్వాత ఇండియాకు మిస్ వరల్డ్ కిరీటాన్ని తీసుకువచ్చింది. ఎఫ్‌బిబి కలర్స్ ఫెమినా మిస్ ఇండియా 2018 తుది జాబితాలోనివారందరికీ పరిశ్రమలో బాగా నిపుణులైనవారితో తీవ్రమైన శిక్షణ, గ్రూమింగ్ సెషన్లు నిర్వహిస్తారు.

వీరికి జూన్‌లో గ్రాండ్ ఫినాలే నిర్వహిస్తారు.





డయాబెటిస్‌ని సరిగా అర్థంచేసుకోవటం అవసరం. అవగాహనాలోపం, అపోహలు కలగలిపి రోగులను ఇబ్బందుల్లో పడేస్తుంటాయి. వారి ద్వారా, వీరిద్వారా విన్నవాటిని మనసులో బలంగా నిలుపుకుని చికిత్స విషయంలో చేసే నిర్లక్ష్యంవల్ల ఎక్కువగా నష్టపోతున్నారు.

డయాబెటిక్ అపోహాలు



రక్తంలో చక్కెరలస్థాయి అధికమవటమే మధుమేహం.అలా అవటానికి కారణం ఏదైనా అవవచ్చు. ఫలితంమాత్రం ఒక్కటే. చిన్నపిల్లల్లోనే వచ్చే టైప్ 1 డయాబెటిస్, వయసుతో వచ్చే టైప్ 2 డయాబెటిస్‌లకు ఇబ్బందులపరంగా ఏమీతేడా వుండదు.ఇబ్బంది అనిపించగానే వైద్యుడి దగ్గరికి వెళ్ళకపోవటంలోనే అసలు తేడా వస్తుంది.

ఈలోగా పాతరోగులు, మిడిమిడి జ్ఞానపు మిత్రులు కలిసి పక్కదోవపట్టించే సలహాలిచ్చి, వెనువెంటనే వైద్యపరీక్షకు వెళ్ళనివ్వవు. రోగం ముదిరినతర్వాత చేసిన పనులన్నీ చేతులు కాలాక ఆకులు పట్టుకోవటం అవుతాయి. అందుకే అవగాహన పెరగాలి, అపోహలు తొలగాలి అంటారు వైద్యులు. ఇతర అనేక అనారోగ్యాల గురించి వున్న అపోహలే మధుమేహం గురించీ వున్నాయి. అటువంటివాటిలో ముఖ్యమైనవి నాకు రాదు అన్న నమ్మకం.లావుగా వున్నవారికే వస్తుందనేది మరొకటి.

రక్త పరీక్షకు పరిమితమైతే చాలని, నచ్చిన తర్వాత స్వీట్లు తినకూడదు. బియ్యపు అన్నం వదిలి గోధుమలే తినాలి.

ఒకసారి వస్తే తగ్గదు వంటి అర్థంలేని అపోహలు వదిలించుకుని, వాస్తవాలు తెలుసుకుని తమ డయాబెటిక్ జీవితంలో అతి తక్కువ ఇబ్బందులతో ముందుకు వెళ్ళే మార్గంలో ప్రయాణం చేయాలి.

తీపి తినకూడదు

డయాబెటిక్ అనగానే పిండి పదార్థాలు తినటం మానెయ్యాలి అనే ఆలోచన తప్పు. పిండిపదార్థాలు, తీపిపదార్థాలు రెండూ తినవచ్చు. కాని పరిమితంగా తినటం చాలా కీలకం.

మనం తీసుకునే ఆహారపదార్థాలలో ప్రొటీన్లు, కొవ్వులు, విటమిన్లు, లవణాలతో పాటు పిండిపదార్థాలు వుంటాయి. రక్తంలోచేరే చక్కెరలస్థాయిమీద ప్రభావం చూపించేవి పిండిపదార్థాలు. శరీరానికి శక్తిని ఇచ్చేవి అవే. మనం తీసుకునే రోజువారి ఆహారంలో 50 నుండి 60 శాతం క్యాలరీలు పిండి పదార్థాలనుండే వస్తాయి.

అందువల్ల పిండిపదార్థాలు తీసుకోవాలి. నాణ్యమైన పిండిపదార్థాలు తీసుకోవటం కీలకం.

గోధుమ, ఓట్స్, దంపుడు గోధుమ, బియ్యంతో చేసిన రొట్టెలు, చిక్కుడు, బఠాణీ, సోయా, కమలా, బత్తాయి, యాపిల్, ద్రాక్ష, ఆకుకూరలు, క్యాబేజీ, క్యాలీఫ్లవర్, కొవ్వుతక్కు వగావుండే పెరుగువంటివి పిండిపదార్థాలలో మంచివి.

పాలిష్‌పట్టిన బియ్యం, గోధుమ, తెల్లని రొట్టెలు, పండ్లరసాలు, సాఫ్ట్ డ్రింక్, షర్బత్, బంగాళాదుంప, మొక్కజొన్నలు, జామ్, పంచదార, జెల్లీ, కేక్‌లు, పేస్ట్రీలు, బిస్కెట్‌లు, పిజ్జాలు ఇబ్బందిని పెంచే కార్బోహైడ్రేట్‌లు (పిండి పదార్థాలు).

శరీరానికి ప్రొటీన్లు రోజువారీ ఆహారంలోపదిహేను శాతం వుండాలి. ఆహారంద్వారా అందే క్యాలరీలలో 25 శాతం మించకుండా కొవ్వులు వుండాలి.

డయాబెటిక్ వున్నవారికి గుండె జబ్బులప్రమాదం అధికం. కాబట్టివారు సరైన కొవ్వులను తగిన మోతాదులో తీసుకోవటం మంచిది.శరీరం సక్రమంగాపని చేయాలంటే విటమిన్లు, లవణాలవసరం.ఇవి మాంసాహారం, శాకాహారంద్వారా కూడా లభిస్తాయి.

కాబట్టి శరీరానికి అన్ని రకాల ఆహారపదార్థాలూ అవసరమే. ఒక్కొక్క తరహా పదార్థానిది ఒక రుచి. అన్ని రుచులూ నోటికి తగలాల్సిందే. పరిమితులకు లోబడి,శరీర ఆరోగ్యానికి తగినట్టుగా వైద్యుల సూచనలమేరకు దేనినైనా తీసుకోవచ్చు.

పిండిపదార్థాలు పూర్తిగా నిషేధం అనే ఆలోచన సరైనది కాదు. పదేపదే కాచిన నూనెలను వంటకాల తయారీకి వాడకండి.డయాబెటిక్ ఐనవారికి రోజువారీ 1200-1500 కిలోక్యాలరీల ఆహారం అవసరం.

వీటిలో 60 శాతం కార్బోహైడ్రేట్‌ల నుండి, 30 శాతం కొవ్వులు, మిగిలినది ప్రొటీన్లు ఇతరత్రా వచ్చేలా చూసుకో మంటారు. డయాబెటిక్ మేనేజ్‌మెంట్‌లో ఈ ఆహారపు నిష్పత్తే కీలకం.

పరీక్ష అక్కరలేదు...

రక్తంలో చక్కెరలస్థాయి ఏమాత్రం అటూఇటూ అయినా నాకు వెంటనే తెలుస్తుంది. ప్రత్యేకంగా పరీక్షలకు వెళ్ళాల్సిన అవసరంలేదు అనే అభిప్రాయంవున్నవారు కోరికష్టాలు తెచ్చుకుంటున్నట్టు.

రక్తంలో చక్కెరలు తగ్గినా, పెరిగినా శరీరంలో కొన్ని లక్షణాలు వస్తాయి.

ఆదుర్దా, చిరాకు, చెమటపోయటం, ఆకలి పెరగటంవంటి లక్షణాలు డయాబెటిక్ లక్షణాలే అయినా వాటినిబట్టి డయాబెటిస్ స్థాయి అంచనా కుదరదు. తప్పనిసరిగా రక్తపరీక్ష అవసరమే.

రక్తపరీక్షల్లో ఏదో ఒక సమయంలో రక్త నమూనా తీసుకుని చక్కెరకోసం చేసే పరీక్షను రాండమ్

భారీకాయం ఉంటేనే

డయాబెటిస్ అనేది రక్తంలో చక్కెరస్థాయి పెరగటంవల్ల వచ్చేదే కాని బరువు పెరిగినందున వచ్చేదికాదు. అయితే వంశపారంపర్యంగా డయాబెటిక్‌రావటం,వ్యాయామంలేకపోవటంవల్లడయాబెటిస్ వస్తుంది.లావుగా వున్నవారిలో లోపించే వ్యాయామం డయాబెటిస్ తీసుకురావచ్చు.

టైప్ ఒన్ డయాబెటిస్ శరీరంలోని గ్రంధి పని చేయుటం ఆగినందునవస్తుంది.ఇన్సులిన్ ఉత్పత్తి ఆగిపోయినప్పుడు డయాబెటిక్ అవుతారు. వయసుతో సంబంధం లేకుండా వచ్చే ఈ డయాబెటిస్‌వల్ల పిల్లలు సన్నపడతారు. దీనికి పరిష్కారం ఇన్సులిన్ ఇంజక్షన్ చేయించుకోవటమే.

టైప్ టు డయాబెటిస్ అనేది శరీరంలో తయారైన ఇన్సులిన్‌కి శరీరంస్పందించకపోవటం. చక్కెరల వినియోగంలో పాత్ర వహించే ఇన్సులిన్ క్రమంగా తగ్గిపోతుంది. పొట్టభాగంలో కొవ్వులు పేరుకున్నవారికి ఈ సమస్య త్వరగావస్తుంది.

మిగిలిన భాగాలు సన్నగా వున్నా పొట్ట పెరిగితే ప్రమాదమన్నది గుర్తించాలి.పొట్టభాగంలోచేరిన కొవ్వులు ఇన్సు లిన్ హార్మోన్ పనికి అడ్డుపడతాయి. ఫలితంగా రక్తంలో చక్కెరలు పెరుగుతాయి. పొట్టలో పేరుకునే కొవ్వు పలు పొరలు. మొదటిది చర్మంకిందనే వుండేది. రెండవది పొట్ట భాగంలో మూడవది కాలేయంలో.

ఆ మూడురకాల కొవ్వులు టైప్ 2 డయాబెటిస్‌కి దారితీస్తాయి.

మగవారి పొట్టకొలత 90 సెంటీమీటర్లుదాటినా, స్త్రీలలో 80 పైబడినా వారిపొట్టలో కొవ్వులు పేరుకున్నట్టు లెక్క.వారికి డయాబెటిస్ వచ్చే అవకాశం అధికం. భారీకాయులందరూ డయాబెటిస్‌కి గురవరు. బరువుతగ్గటం, పొట్టని తగ్గించుకోవటం చేస్తే డయాబెటిక్ ఇబ్బందివుండదు.

గ్లూకోజ్ టెస్ట్ అంటారు. ఆ పరీక్షలో చక్కెరలు 200 మి.గ్రా./డి.ఎల్. లేదా అంతకన్నా ఎక్కువ స్థాయిలో వుంటే అది డయాబెటిక్ వచ్చిందని.

అయితే ఆ ఒక్కపరీక్షతో కాకుండా రెండవ పరీక్షగా పరగడుపున రక్తపరీక్ష చేయించుకోవాలి. రాత్రి భోజనం తర్వాత 8-12 గంటల ఎడం తర్వాత రక్తంలో చక్కెరలను పరీక్షిస్తారు. ఆ సమయంలో 100-125 మి.గ్రా./డి.ఎల్. మధ్యవుంటే డయాబెటిక్ ముందస్తు దశగా, 125 మి.గ్రా./డి.ఎల్. పైన వుంటే డయాబెటిస్ వుందని అర్ధంచేసుకోవాలి.

మూడవ పరీక్షగా భోజనానంతర రక్తపరీక్షచేస్తారు. పిండిపదార్ధాలు కలిగిన భోజనం ముగించిన 2 గంటల తర్వాత చేసే రక్తపరీక్షలో చక్కెరలస్థాయి అధికంగా నిలిచివుంటే అది డయాబెటిక్ వచ్చిందన్న నిర్ధారణ. గ్లైకేటెడ్ హీమోగ్లోబిన్ లేదా హెచ్‌బిఎ1c పరీక్ష అనేది గత రెండు, మూడు నెలలకాలపు రక్త చక్కెరల నియంత్రణకు సంబంధించిన పరీక్ష.

ఈ పరీక్షకు ఉపవాసముండనక్కరలేదు. ఏ సమయంలో అయినా చేయవచ్చు. ఈ పరీక్షలో 5.7-6.4 శాతం వస్తే ప్రీడయాబెటిస్‌గాను 6.5 శాతం దాటితే డయాబెటిస్‌గాను గుర్తిస్తారు.

ఇవే కాక అవసరాన్నిబట్టి ఇంటిలోనే గ్లుకోమీటర్‌తో పరీక్షలు, 24 గంటలు నిరంతర చక్కెర పరీక్షలు చేయిస్తారు. దీనివలన రక్తంలో చక్కెరల స్థాయి ఎలా మారుతున్నది, 24 గంటల కాలంలో వస్తున్న హెచ్చుతగ్గులను నిక్కచ్చిగా పసిగట్టే పరీక్ష అది.

ఒకసారి వస్తే తగ్గదు

డయాబెటిస్ రాకూడదు, వస్తే ఇక జీవితకాలమంతా దానిని భరించాల్సిందే. అయితే భారీకాయం వారికి కొవ్వు తొలగింపు ద్వారా, మిగిలినవారికి తక్కువ స్థాయి క్యాలరీల ఆహారంద్వారా వెనక్కి తీసుకురావటం సాధ్యమేనంటున్నారు.

తక్కువ స్థాయి క్యాలరీల ఆహార పదార్ధాలు తీసుకుంటే రక్తంలో చక్కెరలస్థాయి తగ్గుతుంది. ప్రతిరోజూ వ్యాయామం జత అయితే డయాబెటిస్ అదుపులో వుంటుంది. బరువు తగ్గితే రక్తపోటు, చక్కెరలతోపాటు కొలెస్ట్రాల్, ట్రైగ్లిసరైడ్‌ల స్థాయి తగ్గుతుంది. తక్కువ క్యాలరీల ఆహారం అనేది వైద్యుడి సంప్రదింపులతో జరగాలి.

క్యాలరీలు తక్కువగా వుండే ఆహారంగా గ్రీన్‌టీ నిమ్మనీరు, పిండి పదార్ధాలు తక్కువ వుండే కూరగాయలు తీసుకోవాలి. బేకరీ ఉత్పత్తులు, జంక్ ఫుడ్, సాఫ్ట్ డ్రింక్స్, వెన్న, జున్ను, మత్తు పానీయాలు, పశుమాంసాలకు దూరంగా వుండాలి.


టైప్ 2 డయాబెటిస్


రెండుసార్లు వరుసగా చేసిన రక్తపరీక్షల్లో చక్కెరస్థాయి అధికంగా వున్నట్టు తేలినప్పుడు ఆ వ్యక్తిని ప్రీడయాబెటిక్ దశలో వున్నట్టు చేస్తారు. ప్రీడయాబెటిస్ పరీక్షలో గ్లూకోజ్ తాగకముందు, తాగిన తర్వాత రక్తం తీసుకుని చక్కెర స్థాయిని చూస్తారు. ఆ పరీక్షలనుబట్టి ప్రీడయాబెటిక్ నిర్ధారణకి వస్తారు వైద్యులు.

ఆ స్థితిలో తమ జీవనవిధానాన్ని మార్చుకుని, ఆహారపు నియంత్రణ పాటించినవారికి టైప్ 2 డయాబెటిస్ రావటాన్ని నివారించగలుగుతారు. టైప్ 2 డయాబెటిస్ రాకుండా వుండాలంటే-

- సంపూర్ణపోషకపదార్ధాల ఆహారం తీసుకోవాలి.
- పీచుపదార్ధాలు అధికంగా వుండే పండ్లు, కూరగాయులు తీసుకోవాలి.
- దంపుడు ధాన్యం ఉపయోగించాలి.
- కూల్‌డ్రింక్ తాగవద్దు.
- ప్రతిరోజూ కనీసం అరగంట సమయం వ్యాయామానికి కేటాయించాలి.
- ప్రతి సంవత్సరం వైద్యుని దగ్గరికి వెళ్ళి పరీక్ష చేయించుకోవాలి.
- పొగతాగే అలవాటు, మత్తు పానీయాల అలవాటు వదిలించుకోవాలి.

డా॥ కె.వేణుగోపాల్‌రెడ్డి
Cell : 93467 96260





అదినాకో గిఫ్ట్

న్యాయవాదిగా కొంతకాలం సాగాక కాని కన్నడభామ శ్రద్ధా శ్రీనాథ్‌కు సినిమాల పట్ల తనకుగల ఇష్టం అర్థంకాలేదు.

'యు.టర్న్' చిత్రంతో ఈమె కెరీర్ మలుపు తీసుకున్నది. తమిళ, మలయాళ పరిశ్రమల్లోనూ చోటు దక్కించుకున్నది. ఆమెతో ఇంటర్వ్యూ.

మీరు పూర్తిగా భిన్నమైన రంగం నుంచి సినిమాల్లోకి ప్రవేశించారేం...?

మా నాన్నగారు ఆర్మీ ఆఫీసర్. అమ్మ టీచర్. నా జీవితం అంతా కొత్తకొత్త ప్రదేశాలకు తిరుగుతూ సాగింది. ఎన్నో స్కూళ్ళు మారాను.

ఎందరో కొత్త స్నేహితులు. లా చదువుకోవడానికి బెంగళూరు వెళ్ళాను.

స్థిరంగా అంటే తొమ్మిది ఏళ్ళ పాటుగల ఏకైక ప్రదేశం అన్నమాట. లా స్కూల్‌లో ఉన్నప్పుడు థియేటర్ పరిచయం అయింది.

స్టేజ్‌మీద ఉండడం నాకు ఇష్టమని అర్థమయింది. నటించడం, కథలు చెప్పడం నాకు భలే నచ్చేవి. స్కూలు మారినచోటల్లా స్నేహితులుండేవారు.

మీ తల్లిదండ్రులు అంగీకరించారా?

ఈ అవకాశం నాకో గిఫ్ట్‌గా వచ్చిందని భావించాను. అమ్మా నాన్నలతో మాట్లాడాను.

నా వృత్తిపట్ల నాకున్న అసంతృప్తి గురించి వారికి వివరించాను. వాళ్ళను ఒప్పించడానికి మూడురోజులు పట్టింది. అందరి తల్లిదండ్రుల మాదిరే ముందుగా వాళ్ళు కూడా గ్లామర్ పరిశ్రమ అంటే భయపడ్డారు. తర్వాత సపోర్ట్ చేశారు.

మణిరత్నం సినిమాలో క్యామియో చేయడంపట్ల మీరు ఎలా ఫీలయ్యారు?

మణిరత్నం సినిమాలు చూస్తూ, ఆయన గొప్పతనాన్ని వింటూ పెరిగినవారికి ఆయన సినిమాలో పనిచేయగలగడం నిజంగా గొప్పగానే వుంటుంది. నాకు ఆయన ఆఫీసునుంచి కాల్ వచ్చినప్పుడు, క్యామియో అని చెప్పారు.

ఈ అవకాశం నా ప్రతిభను చూపగలిగింది కాదని తెలిసినప్పటికీ, లైఫ్‌టైమ్ ఛాన్స్‌గా భావించాను. మణిరత్నంగారి వద్ద పనిచేయడం ఇంటర్న్‌షిప్‌లాంటిదని ఇప్పటికీ నేను అందరికీ చెప్తుంటాను.

ఆయన డైరెక్షన్లు తీసుకోవడంతో నేను చాలా థ్రిల్లింగ్‌గా ఫీలయ్యా.

పుష్కర్ 'విక్రమ్ వేధ'లో పనిచేయడం గురించి మీరు ఏమంటారు?

2016 జనవరిలో నా తొలి కన్నడ సినిమా 'యు-టర్న్' ట్రైలర్ విడుదలయింది.

ఆ సినిమాకు మంచి రెస్పాన్స్ వచ్చింది. పుష్కర్, గాయత్రి నన్ను చూశారు. అలా మాధవన్ సరసన నటించే అవకాశం వచ్చింది.

ఓ నటిగా మీ ప్రయాణం బావుందని మీరు భావిస్తున్నారా?

(నవ్వేస్తూ). నా ప్రయాణం ఇప్పుడే మొదలైంది. పరిశ్రమకు పూర్తిగా కొత్తదాన్ని అయిన నాకు మాధవన్, విజయ్‌సేతుపతి, నివిన్ వంటి వారితో కలిసి పనిచేయగల అదృష్టం దక్కింది.

నేను ఇప్పటిదాకా కలిసి పనిచేసిన నటులందరికీ లెక్కలేనంత అభిమానుల సంఖ్య ఉంది.

వాళ్ళంతా నన్నూ చూశారు. వారితో కలిసి పనిచేయడం అద్భుతంగా ఉంది.

కెరీర్ మార్పు ఎలా జరిగింది?

ఓ కెరీర్‌కు స్వస్తి చెప్పి,మరోదానికి వెళ్ళడం సులువైన విషయం కాదు. పైగా లా, షో బిజినెస్ రెండూ విభిన్న రంగాలు.

లాయర్‌గా ఉన్నప్పుడు నా మనసు ఏదో కావాలని కోరినట్లనిపించేది. మంచి పేరున్న రియల్‌ఎస్టేట్ కంపెనీకి లాయర్‌గా పనిచేసేదాన్ని.

ప్రయాణాలు, మంచి ఎసైన్‌మెంట్లు, మంచి

డబ్బు అన్నీ వుండేవి. నా బాస్‌కు కూడా నా పని నచ్చేది. కాని మెకానికల్‌గా ఫీలయ్యేదాన్ని.

వయస్సుకు మించి రిస్కులు తీసుకున్నట్లు అనిపించేది. థియేటర్ ఫుల్‌టైమ్ పని కాదని, స్ట్రగుల్ కావాల్సివుంటుందని తెలుసు.

ఓ కన్నడ సినిమాకు నా పేరును షార్ట్ లిస్ట్‌చేసి నట్లు నాకు ఫేస్‌బుక్‌లో మెయిల్ వచ్చింది.

అప్పట్లో సినిమాలమీద ఆసక్తి లేదు.

ఎందుకు చెయ్యకూడదన్న ఆలోచనకు ఈ మెయిల్ శ్రీకారం చుట్టింది. వారంరోజుల్లో ఆడిషన్, ఎంపిక జరిగిపోయాయి.



మంచి చెడుల గురించి ఏం చెప్తారు?

రైట్, రాంగ్ అన్న విషయాల్లో నిజంగా నాకో ఐడియా లేదు. ఇదంతా అవగాహననుబట్టి ఉంటుందనేది నా అభిప్రాయం.

నేను సాధారణ మధ్యతరగతి కుటుంబంలో పుట్టి పెరిగాను. కాబట్టి నా దృక్పథం ఎప్పుడూ నేలమీదే ఉంటుంది. ప్రతి ఒక్కరికీ నైతిక విలువలు ఉండాలి అన్నది నా ఉద్దేశ్యం.

అదే దారిలో నడిచినప్పుడు రైటా? రాంగా? అన్న ఆలోచన ఎందుకు.



శాండల్‌వుడ్‌నుంచి కోలీవుడ్‌కు రావడం మీకు ఎలా అనిపించింది?

తమిళనాట నన్నెంతో ఆదరించారనే భావిస్తున్నాను. 'విక్రం వేధ' నాకెంతో గుర్తింపు ఇచ్చింది. నన్ను పాత పేరుతో 'ప్రియ'గా పిలిచే అభిమానులు ఏర్పడ్డారు.

నన్ను తమిళమ్మాయి మాదిరి ఉందంటూ ప్రశంసించారు.ఏ నటీనటులకైనా ప్రేక్షకుల తీర్పు ముఖ్యం. వాళ్ళంతా నన్ను ఆమోదించారు, ఆదరించారు. టెక్నికల్‌గా పరిశ్రమ ఎంతో అభివృద్ధి సాధించింది. తమిళనాడు సాంకేతిక వర్గం దేశానికి అంతటికీ పరిచితులు.



మీ భవిష్యత్ ప్రణాళికలు ఏంటి?

ప్రజలు నన్ను తెరపై చూడాలని కోరుకున్నంత కాలం నేను పనిచేస్తూనే వుంటాను. నేను చేసిన పాత్రలు ప్రేక్షకుల మదిలో గుర్తుండిపోవాలి.నేను చేసే సినిమాలు విభిన్నంగా ఉండాలి.

ఖాళీగా వుంటే ఏం చేస్తారు?

నాకు వీలు కుదిరినప్పుడల్లా వెకేషన్ తీసుకుంటాను.నా కుటుంబంతో కలిసి గడపడం నాకు ఎంతో ఇష్టం.

ఇంకా నాటికలు చూడడం, డిన్నర్‌కు వెళ్ళడం నాకు ఇష్టం.

ఎవరి దర్శకత్వంలో పనిచేయాలని మీరు అనుకుంటున్నారు?

బాలీవుడ్‌లో అనురాగ్ కాశ్యప్, కోలీవుడ్‌లో కార్తీక్‌సుబ్బరాజ్, గౌతమ్‌మీనన్, మణికందన్‌ల దర్శకత్వంలో చేయాలని వుంది.

మీ డ్రీమ్‌రోల్ ఏమిటంటారు?

నన్నీ ప్రశ్న చాలామంది అడిగారు. అడిగిన ప్రతిసారీ సమాధానం మారుతూనే ఉంది.

జయలలితపై సినిమా తీస్తే ఆమె పాత్ర పోషించాలని ఉంది. (నవ్వేస్తూ).

పలానాది లేకుండా ఉండలేను. అది తప్పనిసరి అనుకునేది ఏదైనా ఉందా?

పాటలు పాడడం నాకు ఎంతో ఇష్టం. సంగీతం వినకుండా ఉండలేను. ఎ.ఆర్.రెహమాన్ నా ఫేవరెట్ అంటూ ముగించింది శ్రద్ధా శ్రీనాథ్.

అయినపూరి సుజాత

హృదయం ఎక్కడున్నది...



యశస్వి కంప్యూటర్ ఆన్‌చేసి లాగిన్ అయ్యింది. మౌస్‌తో క్లిక్‌చేసి తన సిస్టమ్‌లో ఏయే సాఫ్ట్‌వేర్లు లోడ్‌చేసివుంచారో చూసుకుంది. ఇంట ర్నెట్ యాక్సెస్ కూడా ఉంది. తన మెయిల్ అకౌంట్ కూడా అప్పటికే క్రియేట్ చేసి ఉంది. వెంటనే తన తండ్రికి మెయిల్ పంపింది.

"నాన్నగారూ! మా ఆఫీసులో నేను నా కుర్చీలో కూర్చున్నాను. మీకు మొదటి మెయిల్ పంపుతున్నాను" అని.

డాక్టర్ బొమ్మదేవర నాగకుమారి

వెంటనే అటునుంచి టకీమని జవాబు వచ్చింది. "ఆల్ ది బెస్ట్! ప్రూవ్ యువర్ సెల్ఫ్!" అని.

ఆమె నవ్వుకుంది. తను చేయాలీ అనుకుంటున్న పనులన్నింటినీ ఒక లిస్ట్ ప్రిపేర్ చేసుకోసాగింది. ఇంతలోనే "లంచ్ టైమ్‌కదా! లంచ్‌కి వెళదాం వస్తారా?" వికాస్ వచ్చి అడిగాడు.

"ష్యూర్" అంటూ ఆమె లేచింది.

దారిలో వికాస్ గబగబా చెప్పాడు "మనకి లంచ్ ఫ్రీ, కొంచెం ఎక్కువసేపుంటే రాత్రికి డిన్నర్ ఫ్రీ! ఉదయాన్నే ఇంకొంచెం ముందు వచ్చేస్తే బ్రేక్‌ఫాస్ట్ కూడా ఫ్రీ" చెప్తున్న అతని గొంతునిండా ఉద్వేగమే. ఎప్పుడెప్పుడు తినేద్దామా అన్న ఆత్రుత.

ఆదిత్య, వనిత, ఉదయ్ అప్పటికే అదే బిల్డింగ్‌లో రెండవ అంతస్థులో ఉన్న పెద్ద కేఫటేరియాలో తమ కోసం ఎదురుచూస్తూ కనిపించారు.

అబ్బాయిలు ముగ్గురూ అక్కడ ఉచితంగా లభిస్తున్న నాన్‌వెజ్ ఆహార పదార్థాల గురించి మాట్లాడుకోసాగారు. వారితో వనిత కూడా చేరింది.

"యశస్విలో బెంగ మొదలయింది. ఈ ఉచితంగా వచ్చే ఫుడ్ అంతా తింటూ పోతే తను బాగా వెయిట్ పెరుగుతుంది.

ఇంటర్మీడియట్‌లో ఇలానే అయ్యింది. పరీక్షల టైమ్‌లో తింటూ, చదువుకుంటూ, నిద్రపోతూ, తింటూ... చాలా బరువు పెరిగింది.

తర్వాత ఆ బరువు తగ్గటానికి నానా తంటాలు పడింది. వద్దొద్దు! ముందునుంచీ చాలా జాగ్రత్తగా ఉండాలి" అని నిర్ణయించుకుంది.

అందరూ ముందు ఒక రౌండ్ తిరిగి చూశారు. వెంటనే అబ్బాయిలు దండయాత్ర మొదలుపెట్టారు. వనితమాత్రం "లెట్‌మి ట్రై! ఫస్ట్ డే కదా?" అంటూనే స్టయిల్‌గా చిప్స్, చికెన్ పఫ్‌లు తీసుకుంది.

యశస్వి కేవలం వెజ్ సాండ్‌విచ్ తీసుకుంది.

"డైట్ చేస్తున్నావా?" వనిత అడిగింది. ఆమె చిరునవ్వు నవ్వింది.

అబ్బాయిలు ఒకళ్ళనొకళ్ళు చూసుకుని ఏవో సంకేతాలు ఇచ్చుకుంటూ నవ్వుకున్నారు.

అందరూ ప్లేట్లల్లో వడ్డించుకుని వచ్చి ఒక టేబిల్ దగ్గర కూర్చున్నారు.

తినడమే తమ జీవిత ధ్యేయమన్నట్టుగా అందరూ తినటం మొదలుపెట్టారు.


తినటం పూర్తయినతర్వాత అందరూ ఒకచోట చేరి కాసేపు కబుర్లు చెప్పుకున్నారు.

నేనొచ్చేశా...



హిందీలో 'జాలీ 2'తో అదృష్టాన్ని పరీక్షించుకునే ప్రయత్నాలుచేసి, తిరిగి దక్షిణాదికి చేరిన రాయ్ లక్ష్మి 'అయామ్ బ్యాక్' అంటూ ఉత్సాహపడుతున్నది. తమిళంలో 'నీయా 2' సినిమా చేస్తోంది.

ఏడాది తర్వాత వచ్చిందేమో, తన రాకను ధూమ్ ధూమ్ అంటూ తెలియజేస్తున్నది. "ఈ ఏడాది తమిళ, తెలుగు, మలయాళ ప్రాజెక్టులకోసం బ్యాక్ టు బ్యాక్ షూట్‌లో పాల్గొంటున్నాను" అని చెప్పింది. 'నీయా 2'లో రాయ్‌లక్ష్మితోపాటు మరో ఇద్దరు హీరోయిన్లు నటిస్తున్నారు.



మార్కెట్‌లో ఎవర్‌గ్రీన్ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌గా కీర్తించబడుతున్న 'జావా'ని బీట్ చేస్తున్న 'పైతాన్' గురించి మాట్లాడుకున్నారు.

తర్వాత ఎవరెవరు ఎక్కడెక్కడ ఉంటున్నారో ఒకర్నొకరు అడిగి తెలుసుకున్నారు.

ఒకరి ఫోన్ నెంబర్లు ఒకరు తీసుకున్నారు.

లంచ్ టైమ్ పూర్తవటంతో ఎవరి సీట్లలోకి వాళ్ళు వెళ్ళి కూర్చున్నారు.

ప్రతిరోజూ ఆఫీసు వదిలి వెళ్ళేముందు తనకు రిపోర్ట్ చేయాలి అని ఉదయమే జాన్సన్ చెప్పాడు. అందుకే ఆ అయిదుగురూ కలిసి అతని దగ్గరకు వెళ్ళారు. అతను మరికొన్ని హింట్స్ ఇచ్చాడు.

ఆఫీస్‌లో ఎవర్నీ 'సర్' అనికానీ 'మేడమ్' అనికానీ సంబోధించవద్దనీ, అందర్నీ పేరుతోనే పిలవాలనీ, వీలయినంతవరకు ఇంగ్లీష్‌లోనే మాట్లాడమని ఒక ఉచిత సలహా కూడా ఇచ్చాడు.

తర్వాత వారు మరుసటిరోజు చేయాల్సిన పని గూర్చి వివరంగా చెప్పాడు.

మొదటిరోజుకాబట్టి వెళ్తూ వెళ్తూ విష్ణుని కలిసి వెళ్ళమని చెప్పాడు.

లిఫ్ట్‌దగ్గర యశస్వితో మాట్లాడి, తన ఛాంబర్‌లోకి వచ్చిన విష్ణు స్థిమితంగా కూర్చోలేకపోయాడు.

తనకు ఏమయ్యింది? ఎందుకింతగా డిస్టర్బవుతున్నాడు? తనకెంతోమంది అమ్మాయిలు పరిచయమయ్యారు. సోషల్ నెట్‌వర్క్ మీడియాల్లో తన ఫ్రెండ్స్, ఫాలోయర్స్ సంఖ్యకైతే పరిమితి లేదు.

తనకు విడిగా బయట కూడా చాలామంది స్నేహితురాళ్ళు ఉన్నారు. కానీ వాళ్ళెవ్వరూ తనని ఇంతగా ఇంప్రెస్ చేయలేదు.

అతని కళ్ళముందుకి మాటిమాటికీ యశస్వి రూపమే వచ్చి కదులుతోంది.ఆ అమ్మాయిని చూసిన క్షణంలోనే తన గుండె లయ తప్పింది.

తను ఇంత కాలంగా వెతుకుతున్న 'మిస్ రైట్' ఆమే అనిపించింది. మరి ఆ అమ్మాయి సంగతేమిటి? ఆ అమ్మాయి నిజంగానే స్టన్నింగ్ బ్యూటీ.

ఎంతమందిలో నిలబడినా అందరి దృష్టి ఆ అమ్మాయిపైనే పడుతుంది. అలాంటి అమ్మాయికి ఇప్పటిదాకా బాయ్‌ఫ్రెండ్స్ ఉండివుండరా?

ఈ తరం అమ్మాయిలు హైస్కూల్ రోజుల్లోనే బాయ్‌ఫ్రెండ్స్‌ని మెయిన్‌టెయిన్ చేస్తున్నారు.

నేరుగా 'ఎవరితోనైనా కమిటయ్యావా?' అని అడిగిస్తే ఆమె ఆత్మాభిమానం దెబ్బతింటుందేమో!? అయినా కంగారు ఎందుకు? క్యాంపస్ ప్లేస్‌మెంట్ తర్వాత ఆ అమ్మాయి పై చదువులకో, విదేశాలకో, ఇంకో ఉద్యోగానికో వెళ్ళిపోలేదు.

తను కోరుకున్నట్టుగా ఆ అమ్మాయి తమ ఆఫీస్‌లో వచ్చి చేరింది.

ఇక్కడ తను ఆమెకన్నా పైస్థాయిలో ఉన్నాడు. ఇప్పటికే రెండుసార్లు ఆన్ సైట్ ప్రాజెక్ట్‌మీద అమెరికా వెళ్ళివచ్చాడు.

తన కెరియర్ గ్రోత్, శాలరీ ప్యాకేజ్ బాగున్నాయ్! ఈ ఆఫీస్‌లో తనది మంచి పొజిషన్. టోటల్‌గా ఆమెని ఇంప్రెస్ చేయగలిగే అవకాశాలు తనకు ఎక్కువగా ఉన్నాయ్! ఇంకేం?

అలాగని తను తొందరపడి ఆమెపై ఎలాంటి ఒత్తిడీ చేయకూడదు. ఆతృతతో ప్రవర్తిస్తే అమ్మాయిలకు నచ్చదు. అది తనకు బాగా తెలుసు! వాళ్ళంతట వాళ్ళుగా ఇష్టపడి ముందుకు రావాలి.

అప్పటిదాకా ఓపికగా వెయిట్ చెయ్యాలి. అది కాకుండా తాను చేయగలిగింది ఒక్కటే ఉంది. అది దేవుణ్ణి ప్రార్థించటం.

తన ఆలోచనకు తానే నవ్వుకున్నాడు. ఈలోగా మొబైల్ మ్రోగింది.

'అమర్ కాలింగ్' అని డిస్‌ప్లే అవుతోంది! ఇంజనీరింగ్‌లో తన ఫ్రెండ్! ఈ మధ్యే పెళ్ళి కుదిరింది. వాట్సాప్‌లో వెడ్డింగ్ కార్డ్ పంపించాడు.

రిమైండర్ కాల్ కాబోలనుకుంటూ ఆన్ చేశాడు. అనుకున్నట్టుగానే అతను పెళ్ళికి తప్పనిసరిగా రమ్మని మరీ మరీ ఆహ్వానించాడు.

జరిగిన కథ

ప్రపంచంలో ఏ ఆడపిల్ల కూడా ఒకేసారి ఇద్దరు అబ్బాయిల్ని ఒకే గాఢతతో ఒకేరకంగా ప్రేమించలేదు. మనస్సులో ఇద్దరికి చోటివ్వలేదంటాడు విష్ణు. మిగతావాళ్ళ సంగతి నాకనవసరం. నేను మీరిద్దర్నీ ప్రేమిస్తున్నానని చెబుతుంది యశస్వి. ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో యశస్వికి బెంగళూరులో ఉద్యోగం వస్తుంది.

తండ్రి ఫాదర్, తల్లి పద్మావతి, యశస్వి బామ్మ దిగులుపడతారు. వాట్సాప్, స్కైప్, వీడియో కాలింగ్ ఇన్ని వుండగా ఒకరిమీద ఒకరు బెంగ పెట్టుకోవాల్సిన పనే లేదని బామ్మకు ధైర్యం చెబుతుంది యశస్వి. కూతుర్ని బెంగళూరు బయల్దేరతీస్తాడు శ్రీధర్.

అన్న విష్ణుకి కొంతమంది అమ్మాయిల ఫోటోలు చూపి ఎవరైనా వచ్చారా అని అడుగుతుంది అతని చెల్లెలు రేష్మా. అందరికీ వంకలు పెడతాడు విష్ణు. బెంగళూరు చేరిన యశస్వి తను వెళ్ళవలసిన ఫ్లాట్‌కి లిఫ్ట్‌లో వెళుతుండగా విష్ణు తారసపడి పరిచయం చేసుకుంటాడు. మనం హైదరాబాద్‌లో కలిశామని చెప్పి గుర్తుపట్టి షేక్‌హ్యాండ్ ఇస్తుంది యశస్వి.

ఆఫీసులో జాయిన్ అవుతుందామె.

తర్వాత జరిగేది చదవండి.

సంపాదనకు తగ్గ ఖర్చులు

సైలెంట్‌గా తన సినిమాలు తాను చేసుకుపోతుండే రాధికా ఆప్టే చేతిలో దాదాపు ఏడు సినిమాలు ఉన్నాయి.

ఈ సినిమాలు అన్నీ ఈ ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు వస్తాయి. ఇక సంపాదన సంగతి కదిలిస్తే, చేతినిండా సినిమాలతో తెగ సంపాదించేస్తున్నానని అంతా అనుకోవచ్చు కాని, నిజానికి అంత సీన్ లేదంటున్నది.

"హీరోయిన్‌గా చెయ్యడమన్నది ఖరీదయిన ఉద్యోగం. ఎంత సంపాదన ఉన్నా అదే స్థాయిలో ఖర్చు ఉంటుంది.

అందాన్ని కాపాడుకోవడం మొదలుకుని వస్త్రధారణ, యాక్ససరీలదాకా అంతా ఖరీదుగానే సాగుతుంటుంది. ఇవన్నీ చాలామందికి తెలియని సంగతులు" అంటున్నది.



విష్ణు పెళ్ళిగురించి అడిగి ఆట పట్టించాడు. చనువుగా జోక్ వేశాడు.

"సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్నావ్! అక్కడ అంత మంది అందమైన అమ్మాయిలుంటారు. ఇంకేం?"

"నిజమే! బ్యాంక్‌లో పనిచేస్తున్న నీ కళ్ళముందు కూడా కోట్లరూపాయల డబ్బు కదుల్తావుంటుంది. కానీ అందులో ఒక్క రూపాయి కూడా నీది కాదన్న స్పృహతో నువ్వు వుండాలిగా డ్యూడ్?"

"అంతే! అంత డబ్బుని కళ్ళారా చూశామా? సంతోషపడ్డామా? మర్చిపోయామా? అని అన్నట్టు వుండాలి" అతను ఒప్పుకున్నాడు.

"ఇక్కడ మేమూ అంతే!"

"అబ్బా! కొట్టావురా! అయినా నీకేంరా? నువ్వు మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్‌వి! పోనీ ఆఫీస్‌లో నీకు ఎవరన్నా నచ్చితే డైరెక్ట్‌గా ప్రపోజ్ చేసిచూడు! ఐ బెట్ నిన్ను ఎవ్వరూ కాదనరు!" చెప్పాడు.

"వాళ్ళ మనస్సు తెలుసుకోకుండా మనం అలా ప్రపోజ్ చేస్తే, ఈ ఆడపిల్లలు హెరాస్‌మెంట్ క్రింద కేస్ పెట్టేసి హయ్యర్ ఆఫీషియల్స్‌కి కంప్లయింట్ చేస్తారు. చట్టం ఎటూ వాళ్ళవైపే ఉంది" చెప్పాడు.

అవతలనుంచి అతను ఏదో చెప్పబోతూవుండగా "మే ఐ కమిన్?" అని అంటూ యశస్వి తలుపు తీసుకుని లోపలికి వచ్చేసింది.

"నేను మళ్ళీ కాల్ చేస్తాను" అని అంటూ విష్ణు కాల్ కట్ చేశాడు.

ఆ ఆఫీస్‌లో ఉద్యోగస్థులు అందరికీ క్యూబికల్స్ కేటాయించినా విష్ణుకి విడిగా ఛాంబర్ ఉందని గ్రహించింది. అతను కూర్చునివున్నా చాలా పొడగరి అని తెలుస్తోంది.

"ప్లీజ్ బి సీటెడ్...!" కుర్చీ చూపించాడు అతను.

ఆమె కూర్చుంది.

"ఆఫీస్‌లో నీ మొదటి రోజు ఎలా గడిచింది?" అని అడిగాడు.

"చాలా ప్లెజెంట్‌గా!" ఆమె చెప్పిన జవాబులోనే కాదు, ఆ సంతోషం ఆమె ముఖం అంతటా కనిపిస్తోంది. అతను ఒక టెక్నికల్ ప్రశ్న అడిగాడు.

అందుకు సంబంధించి ఆమె చదువుకుంటున్న రోజుల్లోనే ఓ పది ప్రాజెక్ట్స్‌దాకా చేసివుండటంతో ఆ ప్రాజెక్టుల గురించి, వాటిని రూపొందించడానికి తను ఉపయోగించిన సాఫ్ట్‌వేర్ గురించి చాలా టూకీగా టకటక చెప్పేసింది.



ఆమెలో ఎక్కడలేని వెలుగూ, ఉత్తేజం! ఆ మాటల్లో ఉత్సాహం, ఏదో సాధించాలి అన్న తపన, చక్కటి కమ్యూనికేషన్ స్కిల్స్ చూస్తూంటే తమ ఎంపిక సరయినదేనని అతనికి బాగా రూఢీ అయ్యింది.

మరిన్ని మంచి ఫలితాలు సాధించటానికి ఏయే జాగ్రత్తలు, మెళకువలు తీసుకోవాలో చెప్పాడు.

"థ్యాంక్ యు సోమచ్!" అని చెప్పింది. తను వెళతాను అని చెప్పాలా? అతను వెళ్ళమని చెప్పే వరకు ఆగాలా? అని సందిగ్ధంగా చూసింది.

ఆమె అప్పుడే ఎక్కడ వెళ్ళిపోతుందో అన్న బెంగ అతనిలో మొదలయింది.

ఇంకేమ్మాట్లాడాలి? "నీ హాబీస్ ఏమిటి?" అని చాలా కుతూహలంగా అడిగాడు.

"అదేమిటో ఒక్కో టైమ్‌లో ఒక్కో హాబీమీద చాలా ఇంట్రెస్ట్ ఉంటుంది! కొంతకాలం స్విమ్మింగ్ చాలా శ్రద్ధగా నేర్చుకున్నాను. తర్వాత కొన్నాళ్ళు డ్యాన్స్ బాగా నేర్చుకున్నాను.

కొన్ని పోటీల్లో బహుమతులు కూడా వచ్చాయి. ఆ తర్వాత కొంతకాలం వయొలిన్ కూడా నేర్చుకున్నాను. జాకాఫ్ ఆల్..." మెరిసే కళ్ళతో, చిరునవ్వుతో చెప్పింది ఆమె.

"దటీజ్ రియల్లీ ఆసమ్!" చెప్పాడతను.

"థ్యాంక్ యు!" నవ్వుతూ చెప్పింది.

"నీ చదువంతా హైదరాబాద్‌లోనే జరిగిందా?"

"అఫ్‌కోర్స్ నేను పక్కా హైదరాబాదీ! అక్కడే పుట్టి అక్కడే పెరిగాను" హైదరాబాద్‌ని ఓన్ చేసుకోవటంలో అదోలాంటి అతిశయం!

"మరి హైదరాబాద్‌వదిలి బెంగళూర్ వచ్చావ్ కదా? ఫ్రెండ్స్‌ని మిస్సవుతున్నావా?"

ఆ కళ్ళల్లో వింత కాంతి! అందంగా అయస్కాంతంలా ఆకర్షణీయంగా చలాకీగా ఉంది.

యాటిట్యూడ్ బావుంది. ఎక్స్‌ప్రెస్సివ్‌గా ఉంది. ఇలాంటి అమ్మాయ్‌కి బోయ్‌ఫ్రెండ్స్? గ్గాడ్ ఎలా అడగడం?! అనుకున్నాడు.

"అందరమూ సోషల్ నెట్‌వర్క్ సైట్స్‌లో టచ్‌లో ఉంటాం కదా? ఎక్కడున్నా పెద్దగా మిస్సయ్యేదేమీ లేదు"చాలా మెచ్యూర్డ్‌గా సమాధానాలు చెబ్తోంది.

వెంటవెంటనే ప్రశ్న తర్వాత ప్రశ్న అడగటంలో అతను దిట్ట! "మీ ఫ్రెండ్స్ ఎవరయినా ఇక్కడ బెంగళూరులో ప్లేస్ అయ్యారా?" అడిగాడు విష్ణు.

"నో! ఇక్కడ ఎవ్వరూ ప్లేస్ అవ్వలేదు. నా క్లోజ్ ఫ్రెండ్స్ ఇద్దరు అమ్మాయిలుమాత్రం ఎమ్మెస్ చేయటానికి యుఎస్‌కి వెళ్ళారు" చెప్పింది యశస్వి.

"ఓ ఐసీ! ఇక్కడ ఎకామడేషన్ అదీ కంఫర్టబుల్‌గా ఉంది కదా?"

"పర్‌ఫెక్ట్!" వెంటనే చెప్పింది.

"ఓకే! గుడ్‌లక్!" చెప్పాడతను.

ఆమె చిరునవ్వుతో సెలవు తీసుకుంది.

ఫ్లాట్‌కి వెళ్ళగానే యశస్వి ముందుగా ఇంటికి ఫోన్ చేసి అందరితో వరుసగా మాట్లాడింది.

"అప్పుడే నువ్వు వెళ్ళి రెండురోజులయిందే తల్లీ! ఎలా ఉన్నావ్...?"

తమిళనాడులో జాతీయ పార్టీలకు చోటు లేదు. 1967 నుండి ఇక్కడ ద్రవిడ పార్టీలదే అధికారం.

-ఓ.పన్నీర్ సెల్వం, తమిళనాడు ఉపముఖ్యమంత్రి

నానమ్మ చాలా బెంగగా అడిగింది.

"అయితే స్కైప్‌లోకి వచ్చెయ్ నానమ్మా!" అని పిలిచింది. స్కైప్‌లోకి రాగానే నానమ్మ మొదలు పెట్టింది.

"నేను చెప్పినా విన్లేదు. 'ముప్పైరోజుల్లో కన్నడం' పుస్తకం తీసుకెళ్ళమంటే తీసుకెళ్ళలేదు"

"నువ్వు మరీను! ఊర్కో నానమ్మా!" నవ్వింది.

"అయ్యో! నీకేమో కన్నడ భాష రాదు. అక్కడ వాళ్ళతో ఎలా వేగుతున్నావో?"

"ఏం ఫర్లేదు నానమ్మా! ఇక్కడందరికీ తెలుగు వస్తుంది" అని చెప్పింది.

"నిజంగానా?"

"కృష్ణదేవరాయలవారేమన్నారు? 'దేశభాషలందు తెలుగులెస్స' అన్నారుకదా మరి?" నవ్వింది.

"అవునవును!" అంటూ ఆవిడా నవ్వేసింది.

అలా ఇద్దరూ చాలాసేపు కబుర్లు చెప్పుకున్నారు. తర్వాత మెయిల్ చెక్ చేసుకుంది.

మైత్రేయి నుంచి వచ్చిన మెయిల్‌ని చూడగానే ఆనందం కలిగింది.

తమ ఫ్రెండ్స్‌లో మైత్రేయి, బిందు ఇద్దరే ఎమ్.ఎస్ చేయటానికి అమెరికా వెళ్ళారు.

ఆ ఇద్దరూ మరీప్రాణస్నేహితులు! ఒకళ్ళు ఇద్దరయితే వాళ్ళగురించి, వారి విపరీత స్నేహంగురించి కామెంట్ చేసేవాళ్ళు. ముఖ్యంగా హాస్టలర్స్! తను అంతగా పట్టించుకునేది కాదు.

పాపం! వాళ్ళిద్దరూమాత్రం ఒకరి ప్రాణం ఒకరు అన్నట్టుగా ఉండేవాళ్ళు!

అయితే ఇక్కడ ఆశ్చర్యపోవాల్సిన విషయం ఏమిటంటే ఈ అమ్మాయ్‌వల్ల తమ అమ్మాయ్ పాడయిపోతుందని ఆ ఇద్దరమ్మాయిల తల్లిదండ్రులు పరస్పరం దూషించుకునేవాళ్ళు! ద్వేషించుకునేవాళ్ళు!

అందుకే ముందుగా ఎవరికీ చెప్పకుండా వాళ్ళిద్దరూ కూడబలుక్కుని, ఎంతో జాగ్రత్తగా ప్లాన్ చేసుకుని, అన్నిరకాల పరీక్షలూ రాసి, ఏర్పాట్లన్నీ పూర్తి అయినాక పై చదువుల కోసం అమెరికా వెళుతున్నామని చివరి నిముషంలో ఉత్సాహముగా అందరికీ చెప్పారు.



అటు మైత్రేయి అమెరికా వెళుతున్నట్టు ఇటు బిందు ఇంట్లో, ఇటు బిందు అమెరికా వెళుతున్నట్టు అటు మైత్రేయి ఇంట్లో తెలీదు.

ఆగష్టులో అమెరికా వెళ్ళిన మైత్రేయి తనకి మెయిల్ ద్వారా టచ్‌లో ఉంది. ఆ రోజు ఆమె దగ్గరనుంచి వచ్చిన ఆ మెయిల్ మరింత ఆశ్చర్యాన్ని కలిగించింది. చివర్లో ఆ పారాగ్రాఫ్ మళ్ళీ ఒకసారి చదువుకుంది.

'యశూ! నీకు తెలుసా?! ఇది చాలా స్వేచ్ఛా ప్రపంచం! ఇద్దరు అమ్మాయిలు లేదా ఇద్దరు అబ్బాయిలు కలిసి తిరుగుతున్నా, ఒకే ఇంట్లో ఉంటున్నా ఎవరికీ ఎటువంటి అభ్యంతరమూ ఉండదు.

చాలామంది అమ్మాయిలు 'లెస్బియన్స్'! అలాగే అబ్బాయిలు 'గే'లు! ఇక్కడ ఇది చాలా కామన్! చాలా చాలా నాచురల్!

ఇద్దరు అమ్మాయిలు ఒకరిని ఒకరు పెళ్ళిచేసుకుంటారు. అలాగే అబ్బాయిలుకూడా!

తమని భార్యాభర్తలుగా గుర్తించమని తమకీ అన్ని హక్కులు కావాలని పోరాటాలు చేస్తున్నారు. వింటుంటే, చూస్తూంటే మనకు చాలా ఆశ్చర్యంగా ఉంటుంది. మన దేశంలో కూడా హిజ్రాలు వాళ్ళ హక్కులకోసం పోరాడుతున్నారు.

ఇప్పుడిప్పుడే ఆ సంగతి మనం గుర్తిస్తున్నాం. అయినా మనం ఎంతసేపూ చదువుల ధ్యాసలో, ర్యాంకుల యావలో పడిపోయి ఇలాంటి విషయాలను ఇప్పటివరకు పట్టించుకోలేదు.

అందుకే మనకు ఇవన్నీ చాలా కొత్తగా ఉంటాయ్! బోర్ కొట్టిందా? నువ్వు అర్థంచేసుకుంటావని ఇవన్నీరాశాను" అంది మైత్రేయి.

ఈలోగా యశస్వి రూమ్‌మేట్ నీతూ వచ్చింది, "డిన్నర్ చేద్దామా?" అంటూ...

మాటల మధ్యలో అడిగినట్టుగా అడిగింది- "కొత్త ఆఫీస్! కొత్త జాబ్! కొత్త బాస్! బై ది బై మీ బాస్ ఎలా ఉన్నాడు?"

"అందరి బాసుల్లాగే నార్మల్‌గా ఉన్నాడు. నథింగ్ స్పెషల్!" మామూలుగా చెప్పింది.

"హి ఈజ్ వెరీ హ్యాండ్‌సమ్ అని,అమ్మాయిలంతా 'ఫిదా' అయిపోయి పడిపోతారని విన్నానే?" నీతూ నిజంగానే ఆశ్చర్యం వెలిబుచ్చింది. 'ఇక్కడ యశస్వి!' మనస్సులో గర్వంగా అనుకుంది.

విష్ణు ఉదయాన్నే తయారైపోయి, ఆఫీస్‌కి హుషారుగా కారులో బయల్దేరాడు. 'ఆమెని చూడబోతున్నాను' అన్న ఆలోచనే ఆనందాన్నిస్తోంది!

'ఒక్కోరోజు ఉదయం పూట కూడా ఇంత రద్దీగా ఎందుకుంటుందో?' మనసులో అనుకుంటూ పెరిగిపోయిన ట్రాఫిక్‌ని చూస్తూ డ్రైవ్ చేయసాగాడు. సిగ్నల్ దగ్గర రెడ్‌లైట్ పడింది. కారాపాడు.

'ఇక ఒక పట్టాన ట్రాఫిక్ కదలదు' అనుకుంటూ విండోలోంచి విసుగ్గానే బయటకు చూశాడు. విండో ప్రక్కగా యశస్వి బైక్ కనిపించింది.

నిన్ననే ఆఫీస్ పార్కింగ్ ప్లేస్‌లో తను మొదటిసారిగా గమనించాడు. అది ఫ్యాన్సీ నెంబర్! పైగా తెలంగాణా రిజిస్ట్రేషన్! అందుకే అతను వెంటనే ఆ నెంబర్‌ని గుర్తుపట్టాడు.

'ఐ లవ్ బైక్ రైడింగ్! అండ్ ట్రావెల్ ఎ లాట్!' ఆమె ఇంటర్వ్యూలో చెప్పిన మాట గుర్తుకువచ్చింది. కానీ ఆ బైక్ మీద ఇద్దరున్నారు. ముందు హెల్మెట్ పెట్టుకున్న వ్యక్తి కచ్చితంగా యశస్వి! కానీ ఆ వెనక వ్యక్తి ఎవరు ఆమె ఫ్రెండా? అతనికి అర్థంకాలేదు.

చిన్నపిల్లల్లా చూసుకున్నారు



దర్శకుడు వినాయక్‌గారి టేకింగ్ అద్భుతంగా ఉందని, తన పాత్ర మరీ మరీ బావుందని లలిత కోమలాంగి లావణ్య త్రిపాఠి 'ఇంటిలిజెంట్'గా మాట్లాడుతున్నది.

తను కలిసి పనిచేసిన ఈ చిత్రబృందాన్ని ప్రశంసలతో ముంచెత్తింది.

"సాయిధరమ్ తేజ్ చాలా సరదాగా ఉంటాడు. నేను పనిచేసే హీరోల్లో తను చాలా కంఫర్ట్.

వినాయక్‌గారు వెరీ సింపుల్. మా అందరినీ చిన్నపిల్లలమాదిరిగా చూసుకున్నారు. కల్యాణ్ గారికి సినిమా అంటే ఫ్యాషన్. ఎప్పుడూ సెట్స్‌లో వుంటూ షూటింగ్ చాలా ఎంజాయ్ చేసేవారు" అంటూ సందడి సందడిగా చెప్పింది.

మా 'పద్మావత్' సినిమా సక్సెస్‌మీద మాకెన్నడూ సందేహం లేదు. నిరసనల గురించిన భయం లేదు... భయపడింది కేవలం సినిమా రిలీజ్ తేదీమీదే.

-సంజయ్‌లీలా భన్సాలీ, దర్శకుడు

గ్రీన్ సిగ్నల్ పడగానే కారుని వేగంగా ముందుకు పోనిచ్చాడు. ఆమెది టూ వీలర్ కావటంతో ఆమె ఇంకా వేగంగా ముందుకు వెళ్ళింది. ఎవరు? ఎవరై ఉంటారు? ఊరు కాని ఊళ్ళో ఆమెతో ఉన్నది ఎవరు? విష్ణులో గొప్ప అసహనం! వేగంగా వెళదామంటే ఓవర్ టేక్ చేయటానికి వీల్లేని ట్రాఫిక్!

అలానే ఏకాగ్రతతో ఆమె బైక్ మీద నుంచి దృష్టి మరల్చకుండా ముందుకు వెళ్ళసాగాడు. ఎలాగైతేనేం? ఇంకొంచెం ముందుకు వెళ్ళాక, ఆఫీస్ రాబోతుందనగా ఆమె ఎడమవైపు తిరిగి బైక్ స్లోచేసి ఆపింది.

వెనక కూర్చున్న వ్యక్తి బండి దిగి ఆమెకు 'థ్యాంక్స్' కాబోలు చెప్పి ముందుకు కదలబోతున్నాడు.

ఈలోగా విష్ణు వేగంగా వెళ్ళి ఆమె బైక్ ముందు తన కారుని ఆపాడు.

అతడ్ని చూసి యశస్వి మామూలుగా నవ్వుతూ విష్‌చేసింది. అతను ఆమెని పట్టించుకోకుండా, తల తిప్పి ఆమె బైక్‌మీదనుంచి దిగిన వ్యక్తివైపు చూశాడు. అతను ఎవరో కాదు. చక్రి! తన కజిన్!

సరిగ్గా అదే సమయంలో విష్ణుని చూసిన చక్రి ఆనందంగా "హాయ్ బ్రో!" అన్నాడు.

విష్ణుకి మతిపోయినంత పనయ్యింది.

చెన్నయ్‌లో సత్యభామా ఇంజనీరింగ్ కాలేజ్‌లో చదువుతున్న తన కజిన్ ఆమెకు ఎలా తెలుసు? "యు నో హర్?" ఆశ్చర్యంగా చక్రిని అడిగాడు.

అతను తల అడ్డంగా ఊపాడు.

"బన్నేర్‌గట్టి రోడ్డు ఎక్కడా? అని అడిగాను. నేను అటువైపే వెళుతున్నాను రండి డ్రాప్ చేస్తానన్నారు" చెప్పాడు.

నవ్వుతూ చూస్తున్న యశస్వివైపు తిరిగి 'ఔనా?' అన్నట్టు అపనమ్మకంగా చూశాడు.

"అడ్రస్ అడిగాడు. అందులోనూ తెలుగులో అడిగాడు. మన తెలుగు సోదరుడు కదా? నేను ఎలాగూ ఇటే వస్తున్నాకదా?" అని నవ్వుతూ చెప్పిందామె.

"సర్‌ప్రైజింగ్! వీడు మన ఆఫీస్‌లో ఇంటర్న్‌షిప్ చేయటానికే వచ్చాడు. యు నో? హి ఈజ్ మై కజిన్ చక్రి! చక్రీ షి ఈజ్ యశస్వి! మన ఆఫీస్‌లోనే కొత్తగా రిక్రూటయ్యింది" ఒకరికొకర్ని పరిచయం చేశాడు.

ఊరుకాని ఊళ్ళో ముక్కూ ముఖం తెలీని ఓ అబ్బాయ్ అడ్రస్ అడిగితే తన బైక్‌మీద ఎక్కించుకుని తీసుకువచ్చిందా? మైగాడ్! అంటే ఆ అమ్మాయ్ సైకాలజీ ఏమిటి? తనకు తెలిసిన అమ్మాయిల్లో ఎవరూ ఇలాంటివాళ్ళు లేరే!

ఆ అమ్మాయ్ స్వభావం అర్థంగాక ఆలోచిస్తూ అయోమయంలో పడిపోయాడు. అంతలోనే లోలోపల్నుంచి ఇంకో ప్రశ్న!

ఆ అమ్మాయ్ ఇంకో అబ్బాయ్‌తో బైక్‌మీద కన్పిస్తే ఉదయాన్నే తానెందుకంత టెన్షన్‌కి గురయ్యాడు? జవాబు తెలిసీ ఒప్పుకోలేని ఆ ప్రశ్నకు ఉక్కిరిబిక్కిరయ్యాడతను. నవ్వుకుంటూ ఆఫీసు లోకి అడుగుపెట్టాడు.

ఆఫీసులో క్రొత్త ప్రాజెక్టు మొదలయ్యింది. విష్ణు సూచనల మేరకు ఒక సీనియర్‌ని టీమ్‌లీడ్‌గా ఎంపిక చేసి ఇంకొక సీనియర్‌ని, యశస్విని, వికాస్‌ని ప్రాజెక్ట్‌లో మెంబర్స్‌గా ఉంచారు.



నరేంద్రమోడీ ప్రతిపాదిత 'ఆయుష్మాన్‌భవ' పథకం అద్భుతమైనది... కాని దాని అమలుకు నిధులేవీ!

-మనీష్ తివారీ, కాంగ్రెస్ నేత

వికాస్ ప్రాజెక్ట్ గురించి పెద్దగా పట్టించుకోలేదు. అతనికి ఏ నిర్ణయం తీసుకుంటే ఎక్కడ ఏ సమస్య వస్తుందో అని అనుమానం. వీలైనంతగా ఇతరులు చెప్పిన పని మాత్రమే చేసేవాడు. తనకు తానుగా ఏదీ ప్రయత్నించి చేసేవాడు కాదు.

ఉదయ్ సీనియర్. అతనికి అదోరకమైన నిరాసక్తత. యశస్వికి రానురాను అర్థం కాసాగింది. అతనికి సీనియారిటీ ప్రకారంగా అమెరికా వెళ్ళే అవకాశం ఇవ్వలేదన్న దుగ్ధ ఉందనీ అందుకే ఈసారి ప్రాజెక్ట్ వర్క్‌లో ఏమాత్రం ఆసక్తి చూపించటంలేదనీను!

క్రొత్తవాళ్ళకి పని నేర్పించాలి అన్న ఉత్సాహంకూడా లేదు. ఆమెకేమో పని బాగా నేర్చుకోవాలన్న ఆసక్తీ, ఉత్సాహం అధికంగా ఉన్నాయ్! అందులోనూ తాము చేస్తున్న ప్రాజెక్ట్‌కి ఎంతో స్కోప్ ఉంది.

తనకి ఎసైన్ చేసిన వర్క్‌లో పట్టుదలతో ఇంకా క్రొత్త రకంగా ఎలా కోడింగ్ చేయొచ్చా అని ప్రయత్నిస్తూవుండేది. ఆమె ప్రశ్నలు అడుగుతుంటే అతనికి నచ్చేది కాదు.

అతను ఏదోరకంగా ఆమెని నిరుత్సాహపరిచేవాడు. 'ఇక్కడ ఇది అవసరంలేదు' అనేవాడు.

ఇంకేదన్నా అడిగితే చెప్పీచెప్పనట్టుగా దాటవేసేవాడు. ఆమె మరుసటిరోజు ఏదైనా వర్క్ చేస్తే "నిన్న నేను చెప్పింది ఇది కాదు" అంటూ ముఖం మాడ్చేవాడు. తన సీనియారిటీని నిలబెట్టుకోవటానికి రకరకాల వంకలు పెట్టేవాడు.

ఆమె ఆశ్చర్యపోయేది. ఈ సంగతులన్నీ ఎవరితో డిస్కస్ చేయాలో ఆమెకి అర్థమయ్యేది కాదు.

ఎవరికైనా చెప్తే చాడీలు చెప్పినట్టుగా ఉంటుంది. కానీ ఎవరికీ చెప్పకపోతే తన అసహాయత ఎలా అర్థమవుతుంది? ఏదేమయినా తొందరపడకూడదని నిర్ణయించుకుంది. అయితే ఇంటర్నెట్ సహాయంతో, ఫ్రెండ్స్ సహాయంతో ఆమె కొద్ది కొద్దిగా వర్క్ చేయటం మొదలుపెట్టింది.

ఒకరోజు అందుకు సంబంధించి నీతూ గ్రూప్‌లో జరుగుతున్న వర్క్ గురించి ఆమెని అడిగి తెలుసుకుంది. తరువాత వారితో చర్చించి ఆ వర్క్ చేయటానికి ప్రయత్నించింది. అది వర్కవుటై ఆమె ఆ సమస్యని విజయవంతంగా పరిష్కరించగల్గింది. అంతే!

"వావ్! ఇటీజ్ వండర్‌ఫుల్!" అంటూ ఆఫీస్‌లో అందరూ యశస్విని ఆకాశానికి ఎత్తేశారు. ఆఫీస్‌లో సీనియర్స్‌కూడా పరిష్కరించలేని ఒక సాంకేతికపరమైన సమస్యని ఆమె పట్టుదలతో నాలుగు రోజుల్లో పరిష్కరించిందని అందరూ బేషరతుగా ఒప్పుకున్నారు.

ఇంకా ఉంది

Whats App

ఓ ఇంట్లో దొంగతనంచేసి, పిల్లిలా మెల్లగా అడుగులో అడుగులు వేసుకుంటూ వెళ్తున్నాడు దొంగ. ఇంతలో నిద్రపోతున్న పిల్లాడు మెల్లగా కళ్ళు తెరచి లేచి దొంగచెవిలో గుసగుసగా ఇలా అన్నాడు.

"మర్యాదగా నా స్కూల్ బ్యాగ్ కూడా తీసుకు వెళ్ళు, లేదంటే అరచి గోలచేస్తా"



- గాలి ఉచితం అని నమ్మాను లేస్ చిప్స్ కొనే వరకు.
- అగ్గిపుల్ల కాంతి, అమ్మాయిని ప్రేమించాక మనశ్శాంతి ఎక్కువకాలం వుండవు.
- బద్ధకస్తుల లక్షణాలు;
  27483 83 65 48 6398.
  మీరు పైనున్నసంఖ్యను చదవలేరు.
- ప్రపంచంలో రెండు రకాల మనుషులున్నారు.1. మధ్యాహ్నం ఒంటిగంటకు లంచ్ చేసేవాళ్ళు, 2.బ్రేక్‌ఫాస్ట్ మధ్యాహ్నం ఒంటి గంటకుచేసేవాళ్ళు.
- నేను సంవత్సరానికి రెండుసార్లే మందు కొడతాను. 1. పుట్టినరోజునాడు, 2.పుట్టిన రోజు కాని రోజు.
- జీవితంలో చాలా స్నేహాలు సముద్రంలో అలల్లా వచ్చిపోతుంటాయి. మంచి స్నేహితులు జలగల్లా పట్టి వదలరు.
- ఏడుపుగొట్టు మనుషులతో జాగ్రత్తగా ఉండాలి. వారి దగ్గర ప్రతి జవాబుకూ ఒక ప్రశ్న రెడీగా ఉంటుంది.
- "డాక్టర్‌గారి భార్య రోజుకో యాపిల్ తింటే ఏమవుతుంది?"
- ఈ విశ్వం, మనిషి మూర్ఖత్వం రెండూ అనంతం. విశ్వంగురించి నాకు పూర్తిగా తెలియదు. -ఆల్బర్ట్ ఐన్‌స్టీన్

☺ ఓ అసెంబ్లీ స్పీకర్‌గారికి తీవ్ర అనారోగ్యం చేసింది. శాసనసభ్యులు సమావేశమై ఇలా తీర్మానంచేసి ఆయనకందించారు.

"మీరు తొందరగా కోలుకోవాలని 42 ఓట్ల ఆధిక్యంతో తీర్మానించబడింది"

☺ భార్య మంచి మూడ్‌లో వుండగా భర్త అడిగాడు "మీ అమ్మగారి దగ్గర కమ్మగా గారెలు వేయటం నేర్చుకోవచ్చుగదే" అన్నాడు.

భార్య "అలాగే, మీరు, మా నాన్న దగ్గర పిండి రుబ్బటం ముందుగా నేర్చుకోవాలి మరి"

☺ జడ్జి "60 ఏళ్ళ కాపురం తర్వాత ఇప్పుడు మీ భార్యతో విడాకులు కావాలా" అని ప్రశ్నించాడు 96 ఏళ్ళ జంబులింగాన్ని.

"చచ్చే ముందైన కాస్త ప్రశాంతంగా చద్దామని యువరానర్" వినయంగా విన్నవించాడు జంబులింగం.



☺ ఏవండీ! ఈ నెలంతా నేను అన్నం తినకపోవటం వల్ల బియ్యం ఖర్చు ఓ రెండు వందలు రూపాయలుమిగిలిదండీ! అంది భార్య.

భర్త "అదినిజమేనోయ్. కానీ పండ్ల షాపువాడికి ఓ వేయిరూపాయలు బాకీపడ్డాను" అన్నాడు.



☺ పెళ్ళాం : ఏమండీ! పసిదాన్ని ఎందుకండీ కొట్టారు?

భర్త : దాన్ని గాడిదపై ఎక్కించి తిప్పాలిట ఇప్పుడు నేనెక్కడినుంచి గాడిదని తేను?

పెళ్ళాం : కాసేపు మీ వీపు ఎక్కించి తిప్పండి మారాం మానేస్తుంది.

☺ "నాకు రేచీకటి వచ్చిందని మీ అమ్మకు చెప్పకే అండాళ్ళు" అంటూ గుసగుసగా చెప్పాడు మదన్. "నేను మీ అత్తగారిని బాబూ!" అంటూ వెంటనే మోగింది కంచుకంఠం.

☺ అమెరికాలో "How to change your wife in 30 days" అనే పేరు గల పుస్తకం. దాని పేరులో తప్పును రచయిత గమనించేలోపు వారం రోజుల్లో రెండు మిలియన్ల పుస్తకాలు అమ్ముడుపోయాయట.

ఆ పుస్తకం అసలు పేరు "How to change your life in 30 days" పేరు సవరణ తరువాత నెల రోజుల్లో కేవలం మూడు పుస్తకాలు మాత్రమే అమ్ముడు పోయాయట.

☺ "గ్లాస్‌లో సగం వైన్ వుంది" అన్నాడు ఆశావాది.

"సగం ఖాళీగా వుంది" అన్నాడు నిరాశావాది. గ్లాస్ ఎత్తి గబగబా తాగి వెళ్ళిపోయాడు అవకాశవాది.

☺ భర్త : ఏమైందోయ్ మన ఇంటి ముందు ఇంత మంది జనం ఉన్నారు.

భార్య : ఏం లేదండి! మన అల్లుడు ముంబయి నుండి వస్తున్నాడు అని ఎదురింటి పిన్నికి వినిపించేలా చెప్పాను అంతే...


భర్త : అలా చెప్తే ఇంతమంది ఎందుకు వస్తారు? ఏమన్నావో కాస్త వివరంగా చెప్పు?

భార్య : ఏం లేదండీ! ఈ మధ్య నేను ఇంగ్లీషు నేర్చుకుంటున్నాను కదా! అదే ఎదురింటి పిన్నికి వినిపించేలా ఇంగ్లీషులో చెప్పా!

భర్త : అదేంటో ఏడుపు.

భార్య : "టుడే సన్నీలియోన్ ఈజ్ కమ్మింగ్ టు మైహోమ్ ఫ్రామ్ ముంబయి"

భర్త : నీ ఇంగ్లీష్ తగలెయ్య అది సన్నీలియోన్ కాదే... సన్ ఇన్ లా.



కదిలే బొమ్మల కబుర్లు



పాటకోసం ఫీట్లు

పాత్రకోసం మైనపుబొమ్మ కత్రినాకైఫ్ ఎంత కష్టం అయినా పడుతూనే వుంటుంది.

'థగ్స్ ఆఫ్ హిందోస్థాన్' సినిమాలో పాట కోసం అష్టకష్టాలు పడుతూ ప్రాక్టీస్ చేస్తున్నదట. ఈ పాటలో గాలిలోకి ఎగిరే స్టెప్ ఉంటుందట. దానికోసం కత్రినా ఏకంగా గాలిలోకి తేలిపోతున్నది.

కఠినమైన స్టెప్స్ కావడంతో కత్రినా కైఫ్‌తో పాటు అమీర్‌ఖాన్, ఫాతిమా సనా షేక్‌లు కూడా జతకలిసి అదే పనిగా వీరప్రాక్టీస్ చేసేస్తున్నారు. ఎంతయినా ఈమెకు నిబద్ధత కాస్తంత జాస్తే. ◆

ఎలా ఆడుతున్నాయి?

- 'ఛలో' సినిమా మంచి విజయం సాధించింది. ఆ సినిమా బడ్జెట్‌మేరకు, విడుదలమేరకు చూసుకుంటే మంచి విజయం కిందే లెక్క.
ఫస్ట్ వీక్‌లో ఆరుకోట్ల రూపాయలకుపైగా షేర్ వసూలు చేసింది. ఓవర్‌సీస్‌లో ఆరులక్షల డాలర్లు వసూలు చేసింది ఈ సినిమా.
- 'టచ్ చేసి చూడు' మంచి ఓపెనింగ్స్ సాధించినా తరువాత తరువాత డల్ అయిపోయింది.
- 'భాగమతి' సినిమా ఫస్ట్ వీక్ తరువాత కాస్త డల్ అయినా మళ్ళీ తేరుకుని మంచిఫలితాలు నమోదు చేయడం విశేషం. ఆ సినిమా ఇప్పటికి ముప్పై కోట్లు షేర్ సాధించింది.
- ఇక ప్రీ సమ్మర్ అంటే ఎగ్జామ్స్ డేట్స్ దగ్గరకు వస్తున్నాయి. అందువల్ల రాను రాను బాక్సాఫీస్ డల్ అవుతుంది కానీ, పుంజుకోదు. మళ్ళీ సమ్మర్ సీజన్‌వస్తే థియేటర్లు కళకళలాడాయి. ◆

Review

ఇదేం సినిమా... బాబోయ్

సినిమా అంటే తెరమీద పదిమంది కనిపిస్తూ, నటించారు అనిపిస్తూ, కొండకచో నవ్విస్తూ, పాటలు, ఫైట్లు వచ్చిపోతూ వుంటే చాలు అనుకుంటే, 'ఇంటిలిజెంట్' కూడా ఓ సగటు సినిమానే.

అలా కాదు వివి వినాయక్ లాంటి డైరెక్టర్, సి.కళ్యాణ్ లాంటి ప్రొడ్యూసర్, సాయి ధరమ్ తేజ హీరో, లావణ్య త్రిపాఠి హీరోయిన్, సప్తగిరి కమెడియన్ అని లిస్ట్ బయటకు తీస్తే మాత్రం, ఇదీ సినిమానేనా? అన్న అనుమానం కలుగుతుంది.

ఇదంతా ఈ వారం విడుదలైన 'ఇంటిలిజెంట్' సినిమా గురించే. హీరో దొరికాడు. నిర్మాత రెడీగా వున్నాడు. ఏదో ఒకటి చుట్టేసి చేతిలో పెట్టేయాలి అంటే ఇలాంటి సినిమానే బయటకు వస్తుంది.

ఆలా కాకుండా తమ పేరు నిలబెట్టుకునే సినిమా తీయాలి అంటే అది వేరేగా వుంటుంది. కానీ 'ఇంటిలిజెంట్' సినిమాలో అలాంటి అక్కర్లేని పట్టుదలల పోకడలు ఎక్కడా కనిపించవు.

'ఇంటిలిజెంట్' కథ పరమ రొటీన్ కథ. అనగనగా ఓ హీరో.అతను అభిమానించే ఓ పెద్దాయన. ఆయన కంపెనీని లాగేసుకోవాలనుకునే దుష్టుడు. వాడి కారణంగా ఈ పెద్దాయన చనిపోతాడు.

అప్పుడు సదరు హీరో పగతీర్చుకున్నాడు.

నిజానికి మాస్ సినిమా అంటే ఇంతకన్నా ఏమీ వుండదు. న్యాయంవైపు ఒకడు.అన్యాయంవైపు మరొకడు. ఇద్దరి మధ్య ఎక్కడో సంఘర్షణ లింక్. అయితే ఇలాంటి లైన్‌కు అల్లుకునే కథనంలోనూ, సన్నివేశాల్లోనూ బలం వుండాలి. కొత్తదనం వుండాలి.

అంతేకానీ పాత లైనుకు పాత సీన్లే జోడిస్తాం అంటే బాగుండదు. ఇక్కడే దర్శకుడు వివి వినాయక్ చాలా అంటే చాలా నిర్లక్ష్యంగానో లేదా బద్ధకంగానో వ్యవహరించారు అనుకోవాల్సివస్తుంది 'ఇంటిలిజెంట్' సినిమా చూస్తే.

కథ మీద సరే, సన్నివేశాలమీదకూడా పెద్దగా కసరత్తు చేసినట్లు కనిపించదు.

అసలు సినిమా సబ్జెక్ట్‌ను డీల్ చేసిన విధానం, చూపించిన పద్ధతే చాలా దారుణంగా వుంటుంది.

యా... లైట్ తీస్కో బాస్. ఈ మాత్రం చాల్లే, అని అనుకున్నట్లు సీన్లు అల్లుకుంటూ,తీసుకుంటూ వెళ్ళిపోయారు. ఇంతోటిదానికి మళ్ళీ అండర్ కరెంట్ మెసేజ్. సినిమా ఎత్తుగడ దగ్గరనుంచి చివరివరకు ఈ సీన్ భలే తీశాడ్రా లేదా, ఈ సీన్ భలేగా వుందిగా? అని అనుకునే ఛాన్స్ ఆడియన్స్‌కు పొరపాటున కూడా ఇవ్వకుండా చేయడంలో దర్శకుడు చాలా జాగ్రత్తపడ్డాడు.

ఏ ఒక్క సీన్‌లో కూడా సోల్ వుండి, రక్తికట్టిన దాఖలా కనిపించదు. దానికి తగినట్లే వుంది కాస్టింగ్ కూడా. సినిమా తొలిసగం ఎత్తుగడనుంచే దానిలోని డొల్లతనం బయటపడుతూ వస్తుంది.



ంగ్ సీన్ దగ్గరనుంచి, ఎంత వేగిరం చకచకా
గించేద్దామా అన్న తాపత్రయం కనిపించడం
వుతుంది. స్క్రీన్‌ప్లే ఒకటి ప్లస్ ఒకటి ఈజీ
అనే పడిగట్టు ఆన్సర్ మాదిరిగా పరమపాత
టీన్‌గా వుంటుంది.
ంభంలో వచ్చే కామెడీ సీన్లు కొత్తగా లేక
, సప్తగిరి లాంటి నటుడి వల్ల కాస్త బాగుంది
టే...ఆ తరువాత ఆ బాగుకూడా మాయమై
. హీరోయిన్ పరిచయం, పాట, విలన్ రాక,
లో మలుపు విశ్రాంతి. ఇలా సినిమా తొలి
ుగిసిపోతుంది.
సగం మరీ అన్యాయం. ఎవరికీ ఏవీ అంతు
ా హీరో ఇంటిలిజెంట్‌గా పనులు చేసినట్లు

చూపిద్దాం అనుకున్నారు. కానీ అసలు నిజంగానే ఏమీ అంతుపట్టకుండా వుంటుంది ఆ వ్యవహారాలు అన్నీ పరిశీలిస్తే. విలన్ అనేవాడు క్రూరుడిగా వుంటాడు తప్ప బలమైనవాడుగా మాత్రం కాదు.

దాంతో కథలో ఇంక ఆసక్తి ఏముంటుంది? హీరోనే అంతా చేస్తున్నాడని తెలుసు. విలన్ పట్టుకోలేకపోతున్నాడనితెలుసు.ఇంక ఉత్కంఠ ఏముంటుంది? ఇలా ద్వితీయార్థం కూడా 'హమ్మయ్య తీసేశాం' అని ఊపిరి పీల్చుకుని, పక్కకుపోయినట్లు వుంటుంది.

ఇలా ఈ సినిమా గురించి ఎన్ని లైన్లు, ఎన్ని పేరాలు రాసుకున్నా, నెగెటివ్‌నే మాట్లాడుకోవాలి.

ముచ్చటించుకోవాలి తప్ప, ఒక్క పాజిటివ్ పాయింట్ కనిపించదు. అలా కనిపించకుండా చూడడంలో మాత్రం దర్శకుడు వివి వినాయక్ చాలా కష్టపడి విజయం సాధించారు.

ఇలాంటి సినిమాలో సాయిధరమ్ తేజ, డబ్బులు తీసుకున్నందుకు పాట అంటే పాట, ఫైట్ అంటే ఫైట్ చేయాలి కదా? అన్నట్లు చేసేశాడు.

లావణ్య త్రిపాఠి అయితే ఒప్పుకున్నమేరకు పాటల్లో డ్యాన్స్‌లు చేసేసి పక్కకు వెళ్ళింది.

మిగిలిన వారంతా కూడా అంతే.

వీళ్ళకు తగినట్లే సాంకేతిక నిపుణులు కూడా.

అద్భుతమైన అవుట్‌పుట్ ఏమీ ఇచ్చేయలేదు. ఇలాంటి సినిమా గురించి ఎంత తక్కువ రాస్తే అంత మంచిది.

ప్లస్‌పాయింట్స్...
సారీ

మైనస్‌పాయింట్స్...
సినిమా నిండా అవే

పంచ్‌లైన్
తెలివితక్కువ సినిమా ◆



ఎంత బాగా చేసింది!

ఎంతైనా సినీ వారసత్వాన్ని బాగా పుణికిపుచ్చుకున్నదేమో 'ధడక్'లో శ్రీదేవి కూతురు జాహ్నవి డ్యాన్స్ చూసిన సెట్‌లోనివారంతా 'ఔరా' అనేసుకుంటున్నారు. ముంబయిలో ఈమధ్య జాహ్నవి సోలో సాంగ్ షూటింగ్-చేసింది.

రేసి సాంగ్‌లో ఈ లేత 'గులాబీ' చేసిన నాట్యం చూసినవారికి నోటి మాటే రాలేదట.

షూటింగ్‌కు ముందు రెండురోజులు బ్రహ్మాండంగా హోమ్‌వర్క్ చేసి మరీ వచ్చిందట.ఒక్క మూవ్‌మెంట్‌లో కూడా తేడా లేకుండా, చివరకు పాట బ్రేక్స్ టైమ్‌లో సైతం ప్రాక్టీస్‌చేస్తూ భలేగా చేసిందని కొరియోగ్రాఫర్ పొగడ్తలతో ముంచెత్తేశాడు. ◆



కొత్త గెటప్

ఆరంభంలో బాగానే క్రేజ్ సంపాదించుకోగలిగినా అదాశర్మ కెరీర్ ప్లానింగ్ సరిగ్గా లేదేమో ఆ తర్వాతంతా తడబడిపోతూనే సాగుతున్నది. ఏదో ఒక సినిమాలే, అసలు పాత్రంటూ వుంది కదా అన్న ధోరణిలో ఉందేమో, కెరీర్ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందాన ఉండిపోయింది.

బాలీవుడ్‌లో ఓ అడుగువేసి 'కమాండో 2' చేసింది. ఆపైన మరేం లేదు. ఇలా అయితే ఎలా అనుకుందేమో గెటప్ సాంతం మార్చేసింది.

అదాటున అదాను చూసినవారంతా ఎవరీ విదేశీ బొమ్మ అని ఖంగుతినాల్సిందే. వస్త్రధారణ, హెయిర్ స్టైల్ అన్నీ మార్చేసింది. కొత్త గెటప్ అయినా కలిసి వస్తుందేమో చూడాల్సివుంది. ◆



ఏంజరుగుతుందీ...?

'కంచె' కోమలాంగి ప్రగ్యా జైస్వాల్ ఇతర భాషల్లో ఏ అవకాశాలూ లేకపోవడంవల్లనో ఏమో దృష్టంతా టాలీవుడ్‌పైనే కేంద్రీకరించింది కాని, పెద్దగా ఉపయోగం లేకపోయింది.

'గుంటూరోడు', 'ఓం నమో వెంకటేశాయ', 'నక్షత్రం'లాంటి చిత్రాలు అంతంతమాత్రంగానే గుర్తింపు ఇచ్చాయి. నిరాశను కప్పిపుచ్చేసి చేసే చిత్రాలతో అయినా మంచిరోజులు రాకపోతాయా అని ఆశపడుతున్నది. 'ఆచారి అమెరికా యాత్ర'లో ప్రగ్య సోలో హీరోయిన్.

'సైరా నరసింహారెడ్డి' సినిమాలోనూ ఓ ముఖ్య పాత్ర పోషిస్తున్నది. ఈ రెండూ పైకి లేపితే ఓకే... లేకుంటే..? ◆




ఆమెరుపులు ఏవి

ఆ మధ్య అదే పనిగా మెహరీన్ పేరు మారుమోగిపోయింది. మొదటి సినిమా తర్వాత కొంచెం గ్యాప్ వచ్చినా ఏకంగా నాలుగు అవకాశాలు దక్కించుకున్నది. అన్నీ వరుసగా విడుదలయ్యాయి.

'మహానుభావుడు', 'రాజా ది గ్రేట్' చిత్రాలతో ఆమె కెరీర్ పరుగు అందుకుంటుందని అంతా అదే పనిగా చెప్పుకుంటూ వచ్చారు.

స్టార్ హీరోలతో నటించగలదని అంచనాలు వేసేశారు.కాని, ఏదీ జరగలేదు. తర్వాతి రెండు సినిమాలు 'కేరాఫ్ సూర్య', 'రాజా ది గ్రేట్' సోసో అయ్యాయి. ప్రస్తుతం చేతిలో ఒకే ఒక్క చిత్రంతో మెహరీన్ మెరుపు తగ్గిపోయింది. ◆



అదో ప్రగాఢ కోరిక

చారెడేసి కళ్ళతో కళకళలాడే నవ్వులతో, మిలమిల మెరుపులతో వెరసి బాపుబొమ్మలా వుండే ప్రణీతకు గ్లామర్ విషయంలో సెంట్‌పర్సెంట్ మార్కులు పడిపోతాయి.

కళ్ళతోపాటు శరీరాన్నీ ఎంచక్కా ఎటుపడితే అటు ఒంపులు తిప్పేయగల ఈ వయ్యారి తెలుగు, తమిళ, కన్నడ భాషలన్నింటిలోనూ ట్రైచేస్తూనే వుంది.

ఇవన్నీ అలా వుంటే, ఏదో ఒక భాషలో డాక్టర్ పాత్ర చేయాలన్న ప్రగాఢమైన కోరిక ఉందట.

"మా అమ్మా నాన్నలిద్దరూ డాక్టర్లు. దాంతో వాళ్ళు సహజంగానే నన్ను డాక్టర్‌గా చూడాలనుకున్నారు. కాని, నేను గ్లామర్ పరిశ్రమకు వచ్చేశానుకదా.

అందుకే ఏదో ఒక సినిమాలో డాక్టర్‌గా నటించి అటు వారి కోరిక, ఇటు వారి ముచ్చట తీర్చుకోవాలని అనుకుంటున్నాను" అని చెప్పింది.

చివరి రోజుల్లో...



నోస్ట్రడామస్ (1503-1566)

పదహారవ శతాబ్దపు కాలజ్ఞాని నోస్ట్రడామస్. 1503లో పుట్టిన నోస్ట్రడామస్‌ది ఫ్రాన్స్ దేశం. వారిది వాస్తవంలో యూదుమతం. ఐతే ఆ కాలంలో క్రైస్తవంలోకి మారాలన్న ఒత్తిడి తీవ్రంగా ఉండేది. దానికి తలవొగ్గి ఆయన తండ్రి, తాతలు సంప్రదించుకుని క్యాథలిక్ క్రైస్తవం స్వీకరించారు.

నోస్ట్రడామె అనే వారి ఇంటి పేరు క్రైస్తవం స్వీకరించటంవల్ల వచ్చినది. నోస్ట్రడామె అంటే 'అవర్ లేడీ'. ఆమెకి చెందిన రోజున మతం మారినందున అది వారి ఇంటిపేరు అయింది.

ఇప్పుడు క్రమంగా నోస్ట్రడామస్ అంటే ముందు జరగబోయేది చెప్పగలిగిన శక్తి వున్నవాడన్నగా స్థిరపరిచాడు అతగాడు. అతడి పుట్టినరోజు స్పష్టంగా తెలియదు. తొలి పదిహేను సంవత్సరాల జీవిత వివరాలు బయటకు రాలేదు.

వైద్యవృత్తిలోకి వెళ్ళాలనివుండేది. కాలేజీలో చేరాడు కూడా. కాని అప్పటికే మందుల తయారీ, వాటితో వ్యాపారం చెయ్యటం చేస్తున్నాడు నోస్ట్రడామస్.

చేతితో మందుల తయారీ, రసాయనాలను కలపటం అనేది నాటి వైద్య కళాశాల నిబంధనలకు విరుద్ధం. కాబట్టి అతన్ని కాలేజీలో నుండి బహిష్కరించారు. నోస్ట్రడామస్ రకరకాల రసాయన ప్రయోగాలతో గుళికలు తయారుచేసేవాడు.

అలా ఆయన తయారుచేసిన 'గులాబీమాత్ర' ప్లేగ్‌వ్యాధికి విరుగుడుగా అంగీకారం పొందింది. భార్యాపిల్లలు ప్లేగ్ వ్యాధితో మరణించటంతో అలా గ్రీకు దేశం ఆ చుట్టుపక్కల తిరిగి, మనసు కుదుటపరచుకుని మరొక ఆవిడను పెళ్ళిచేసుకున్నాడు.

అలా మధ్యధరా సముద్రతీర ప్రాంతంలో తిరిగిన సమయంలో అతనిలో ఏదో మార్పువచ్చింది. నాటి వరకు ఉన్న నమ్మకాలు సడలి కొత్త నమ్మకాలు మొదలయ్యాయి. తాయెత్తులు కట్టటం మొదలు పెట్టాడు. జాతకాలు చూసి చెప్పేవాడు. ఇంకా పలు రకాల మంత్రవిద్యలు ప్రదర్శించేవాడు.

నాటివరకు నిన్న నోస్ట్రడామె అనే ఫ్రెంచ్ పేరును లాటిన్ భాషకు అనుగుణంగా నోస్ట్రడామస్‌గా మార్చుకున్నాడు. ఆ తర్వాత 1550లో తన 47వ ఏట తొలి సారిగా పంచాంగం రాశాడు.

వచ్చే సంవత్సరమెలా ఉండబోతున్నదీ అందులో వివరించాడు. ఆ పంచాంగాన్ని ప్రజలు విశేషంగా ఆదరించారు. ప్రజలు మెచ్చుకున్నారుకాబట్టి అక్కడ నుండి ప్రతి సంవత్సరం పంచాంగం తయారుచేయసాగాడు. మరుసటి సంవత్సర విశేషాలను ముందుగానే చెపుతున్న పండితుడయ్యాడు.

తన 47వ ఏట అంటే 1550లో తొలిసారిగా పంచాంగం రాశాడు. వచ్చే సంవత్సరం ఎలా ఉండబోతున్న అందులో వివరించాడు. ఆ పంచాంగాన్ని ప్రజలు విశేషంగా ఆదరించారు. ప్రజలు మెచ్చుకున్నారు కాబట్టి అక్కడనుండి ప్రతి సంవత్సరం పంచాంగం తయారుచేయసాగాడు. మరుసటి సంవత్సర విశేషాలను ముందుగానే చెపుతున్న పండితుడయ్యాడు.

అది చూసిన ఐరోపాఖండ రాజులు, చిన్న చిన్న సంస్థాన పాలకులు తమ వ్యక్తిగత జాతకాలను చెప్పమని వచ్చేవారు. ఆయన చెప్పిన జాతకాలను ఫ్రాన్స్ రాణి నమ్మింది. తన కొడుకుల జాతకాలు చెప్పమని పిలిపించింది. వాస్తవాలు చెపితే శిరచ్ఛేదనంచేస్తారని భయపడ్డాడు. కాని రాణి అతన్ని ఆస్థాన జాతకకారుడిగా తర్వాతి కాలంలో నియమించింది.

అయితే 1555 నుండి నోస్ట్రడామస్‌కి ఒకవైపు పాపులారిటీ పెరిగినా మరోవైపు అతడు మంత్రగాడని, సైతాను విధేయుడు అంటూ క్రైస్తవులు ముద్రవేసి వేధించటం మొదలైంది.

తాను చెప్పదలచుకున్న కాలజ్ఞాన అంశాలను నేరుగా చెపితే శిక్ష వేస్తారని భయపడ్డాడు. అందుకని గ్రీకు, లాటిన్ వంటి ఇతర భాషాపదాలను వాడుతూ, చెప్పదలచుకున్నది సూటిగా కాక సూచనప్రాయంగా చెప్పాడు. ప్రతి విషయాన్నీ మన కందపద్యంవలె నాలుగు పంక్తుల్లో చెప్పేవాడు.

అది అర్థంచేసుకునేవారికి వారి బుద్ధికి తగ్గట్టుగా అర్థమయ్యేలా రాశాడు అంటారు. అలా భవిష్యత్తులో ఏం జరుగుతుందో ప్రపంచంలో ఎటువంటిమార్పులు వివిధ రంగాలలో వస్తాయో నోస్ట్రడామస్ ముందుగానే పసిగట్టి రాశాడు అంటారు.

నేటికి కూడా వాటిని తలచుకుంటూనేవున్నారు. 21వ శతాబ్దపు అంశాలు ఆ రోజుల్లోనే చెప్పాడంటారు. క్రైస్తవమత పెద్దలు మాత్రం నోస్ట్రడామస్‌ని 1561లో శిక్షించి జైలుకు పంపారు. తాము వద్దనిచెప్పినా 1562 సంవత్సరపు పంచాంగం ప్రచురించటం నేరమని చర్చి పెద్దలు శిక్షించారు.

జైలునుండి బయటకు వచ్చిన నోస్ట్రడామస్‌కి కష్టాలు మొదలయ్యాయి. ఆరోగ్యం చెడింది. తీవ్రమైన కీళ్ళనొప్పులు పట్టుకున్నాయి. పాదం బొటన వేలు కీలు బాగా వాచేది. ఎర్రగా మారేది. మిగిలిన కీళ్ళ భాగాలు అదేవిధంగా బాధించేవి.

నడవటం ఇబ్బంది. శరీరం కదిలించటం కష్టంగా ఉండేది. దాదాపు నాలుగు సంవత్సరాలపాటు తీవ్రముగా నొప్పులతో బాధపడ్డాడు. ఈలోగా శరీరంలో నీరు చేరటం మొదలుపెట్టింది.

కాళ్ళవాపు.. ఏనుగు పాదాలవలె తయారవుతున్నాయనేవాడు. పాదాన్ని పిశాచం పట్టుకుని పీక్కుతింటున్న బాధగా వర్ణించాడు.ఎందరి జాతకాలో సునాయాసంగా చెప్పిన ఆ కాలజ్ఞానికి తన జీవిత చరమాంకం అర్థంచేసుకోవటం అంత పెద్ద కష్టంకాదు.

1566లో తన మరణం తప్పదని భావించాడు. అందుకే ఆ సంవత్సరం జూన్‌లో న్యాయవాదిని పిలిచి తన విల్లు తయారుచేయించాడు. తన రెండవసారి వివాహం చేసుకున్న భార్య, ఆమెద్వారా తనకు కల్గిన ఆరుగురు సంతానానికి తన సంపాదన చెందేలా రాస్తూనే కొన్ని నిబంధనలు పెట్టాడు.

భార్య మరో పెళ్ళి చేసుకుంటే ఏంచెయ్యాలో కూడా అందులో ప్రస్తావించాడు. అదేవిధంగా మగపిల్లలకు 25 ఏళ్ళువచ్చినతర్వాతే, ఆడపిల్లలకు పెళ్ళి తర్వాతే ఆస్తులు దక్కాలంటూ రాశాడు.

నాటివరకు ఇతరులకు జాతకాలు చెప్పిన నోస్ట్రడామస్ ఇప్పుడు తన జాతకం, తన కుటుంబం జాతకం ఎటువంటిదో తెలుసుకునే యత్నం చేస్తున్నాడు అన్నారు చూసేవారు.

జూలై వచ్చింది. ఆ రోజు సాయంత్రం తన సెక్రటరీ జేన్‌ని పిలిచాడు. 'తెల్లవారేసరికి నేను బ్రతికి వుండను. ఇవ్వాళే ఈ లోకంలో నా చివరి రోజు, రేపటి సూర్యోదయం చూసే అవకాశం లేదు' అంటూ పడకగదిలోకి వెళ్ళిపోయాడు.

సరిగా మరుసటిరోజు ఉదయం వచ్చి సెక్రటరీ తలుపు తడితే పలకలేదు. తలుపులు తీస్తే మంచం మీద విగతజీవిగా పడున్నాడు. కాని నోస్ట్రడామస్ రాసిన కాలజ్ఞానం ద్వారా నాలుగువందల సంవత్సరాల తర్వాత కూడా బ్రతికేవున్నాడు.

ఈ శీర్షిక మీదే

ఉత్తమప్రశ్న-సమాధానం

➤ ఎ.ముత్యాలరావు, రాయకుదురు

తెలుగువాడికి?

ఆంగ్లంలో చెబితే కాని అర్థం కాదు.

ఉత్తమ ప్రశ్నకు ₹ 500
ప్రతి ప్రశ్నకు ₹ 300 బహుమతి

➤ డి.వి.చంద్రశేఖర్, కర్నూలు

తెలివైన బట్టల షాపు యజమాని?

రంగు పోని చీరలున్నాయా అని అడిగితే, తెల్ల చీర చూపించేవాడు.

➤ కె.హెచ్.రామకృష్ణారెడ్డి, బెంగళూర్

అమ్మాయిలకు బడికి వెళ్ళితే రానిది 'కళాశాల'కు వెళితే వచ్చేది?

కళ.

➤ కె.ఎస్.శ్యామ్‌ప్రసాద్, విశాఖపట్నం

కొడుకు ప్రోగ్రెస్‌కార్డ్ చూడడానికి తండ్రి కళ్ళజోడు పెట్టుకున్నాడంటే?

ప్రోగ్రెస్‌కార్డులో మార్కులు చూడడానికి 'రెండు కళ్ళూ' చాలవని అర్థం.

➤ బి.సూర్యనారాయణ, విశాఖపట్నం

'బ్లడ్‌గ్రూప్' మనకిచ్చే సందేశం?

'బి పాజిటివ్'.

➤ కె.జ్యోతి, సికింద్రాబాద్

చేదు అనుభవం ఎప్పుడు ఎదురవుతుంది?

'మాత్ర'లు వేసుకునేటప్పుడు.

ఈ కార్టూన్ మీదే



➤ ఆర్.ప్రశాంతి, విజయనగరం

చమత్కారి?

అపార్ట్‌మెంట్‌లో చివరి ఫ్లోర్‌లో ఫ్లాట్ తీసుకున్న వారిని కొత్తింట్లోకి ఎప్పుడు 'ఎక్కుతున్నారు' అని అడిగేవాడు.

➤ కె.వి.ఎస్.ఎస్.ఎల్.ఎన్.నగేష్, విశాఖపట్నం

'ముక్కోటి' దేవుళ్ళు ఎందుకు?

భక్తులకు కలిగే 'శతకోటి' కోర్కెలు తీర్చేందుకు.

➤ పి.యోబు, ముదునూరు

నేత్ర వైద్యుడు బాగుచెయ్యలేనిది?

ఇతరులను 'చిన్నచూపు' చూడడం. ◇

B హ్యాపీ

"మీరు చెప్పినట్టే కోటీశ్వరరావుగారింటికి వెళ్ళి 'లక్ష ఆర్జించటం' ఎలా అనే పుస్తకం అమ్మబోయానండీ... అది చూసి తిట్టి పంపించాడు"

"ఏం... ఏమైంది!"

"ఆయన ఇప్పటికే కోటీశ్వరుడట మరి"

భార్యాభర్తలు బాగా కీచులాడుకున్నారు. భర్తకు సహనం చచ్చిపోయి... "ఇన్నాళ్ళూ... నాలోని మంచిని మాత్రమే చూశావు... ఇప్పుడు ఇక నాలోని పశువును చూపిస్తా" అన్నాడు ఆవేశంగా.

"చాల్లెద్దూ... కుందేళ్ళను చూసి ఎవడు భయపడతాడు" అంటూ వెళ్ళిపోయింది భార్య అక్కడినుండి.

"**మీ**కు షుగర్‌వ్యాధి వచ్చింది... మీరు కొంచెం స్వీట్స్ తినటం తగ్గించాలి" అని డాక్టర్ చెప్పగానే ఫారెస్ట్ ఆఫీసర్ చంద్రం అలా ఆలోచనలో పడ్డాడు. "ఏమిటి స్వీట్లు ఎలా మానెయ్యాలనా..." అన్నాడు డాక్టర్.

"లేదు డాక్టర్...చెరకుగడలే ఎప్పుడూ తినే ఏనుగులకు రాని షుగర్ జబ్బు మనుషులకే ఎందుకు వస్తుందా! అని ఆలోచిస్తున్నా"

"**నా** బాధ నాది కాదు... ఈ తరం గురించి కాదు. అన్యాయమైన రాష్ట్రంలోని ముందుతరాల గురించే నా బాధ, ఆవేదన" అంటూ నేత ప్రసంగిస్తున్నాడు.

"అదేంటి వచ్చే తరాలవరకు మీరు మీ ప్రసంగాలు ఇలానే చెపుతుంటారా!" అంటూ లేచి వెళ్ళిపోయారు జనం.

బద్ధకస్తుడని తెలిసినా తన కూతురు ప్రేమించిందని చెపితే సుబ్బారావుకి ఇచ్చి పెళ్ళిచేశాడు కోటీశ్వరుడు బాబూరావు.

"నా ఫ్యాక్టరీలు, ఇతర వ్యాపారాలలో మీకు సగం వాటా ఇస్తున్నా... హాయిగా సంపాదించుకోమను" అంటూ కాగితాలు కూతురు చేతిలో పెట్టాడు.

గంటలో వెనక్కి వచ్చి కాగితాలు వెనక్కి చేతిలోపెట్టి "నేను చెప్పానా నాన్నా ఆయనకు బద్ధకంఎక్కువని... తన వాటాని మీరు కొనుక్కుని డబ్బులిస్తే కాపురం చేస్తానంటున్నాడు" అని వాపోయింది కూతురు.

"**హి**ప్నాటిజం అంటే ఏమిటి" అని బెర్నార్డ్ షా భార్యను అడిగాడు.

అంత పెద్ద ఇంగ్లీషు పండితుడు బెర్నార్డ్ షాకి ఒక పదం తెలియక తనను అడిగానని గర్వపడుతూ "ఆ మాత్రం తెలియదా... ఒక మనిషిని మనం వశం చేసుకుని వారిచేత మన పనులన్నీ చేయించుకోవటమే హిప్నాటిజం" అంది భార్య.

"అలా చేయించటాన్ని 'హిప్నాటిజం' అని కాదు కదా మేరేజ్ అంటారు కదా" అని బెర్నార్డ్ షా అమాయకంగా అడిగేసరికి భార్య బిత్తరపోయింది. ◇

పొదుపు చేయవలసిన చోట ఖర్చు చేయకు, ఖర్చు చేయవలసినచోట పొదుపు చేయకు.

SWATI SAPARIVARA PATRIKA PRINTED AT ANIL SWATI PRESS AUTONAGAR VIJAYAWADA
RNI 38008 / 1984 REGD NO.VJ / 025 / 2018-20

